తాళ్లపాక పదసాహిత్యం - సంపుటం - 1

# అధ్యాత్మ సంకీర్తనలు

(తాళ్లపాక అన్నమాచార్య విరచితములు)

పరిష్కర్త

**కీ॥ శే॥ గౌరిపెద్ది రామసుబ్బశర్మ**

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు

**1998**

ప్రథమ ముద్రణ : 1980
ద్వితీయ ముద్రణ : 1998

© తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

ప్రతులు : 2,000

ప్రచురణ :
శ్రీ M.K.R. వినాయక్, I.A.S.
కార్యనిర్వాహణాధికారి
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

ముద్రణ :
త్రివేణి ఆఫ్‌సెట్ ప్రింటర్స్
14/264, ఈడేపల్లి
మచిలీపట్నం - 1
ఆంధ్రప్రదేశ్

# విన్నపము

ఇందరికి అభయంబు లిచ్చు చేయి
కందువగు మంచిబంగారు చేయి ॥

కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరుని వైభవాన్ని, మాహాత్మ్యాన్ని, తత్త్వాన్ని 32,000 అధ్యాత్మ, శృంగార సంకీర్తనలుగా రచించినవాడు తాళ్లపాక అన్నమాచార్యులు. ఇందులో మనకు సుమారు 13,000 సంకీర్తనలు మాత్రమే లభించాయి. వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, మనుమడు తాళ్లపాక చినతిరుమలాచార్యులు పదకవులే ! తాళ్లపాక కవులు క్రీ॥శ॥ 15-16 శతాబ్దాలకు చెందినవారు. వీరి స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని కడపజిల్లా రాజంపేట తాలూకా తాళ్లపాకగ్రామం.

క్రీ॥శ॥ 15వ శతాబ్దంలో వైష్ణవమత ప్రచారం కోసం తిరుమలను కేంద్రంగా చేసుకొని శ్రీ వేంకటేశ్వరాంకితంగా వేలకొలది సంకీర్తనలను, ఇతర సాహిత్య ప్రక్రియలను రచించినవారు తాళ్లపాకకవులు. శ్రీ వేంకటేశ్వరస్వామివారి సేవలో తరించిన ధన్యమూర్తులు.

తాళ్లపాక పదకవిత్రయంగా కీర్తిగడించిన తాళ్లపాక అన్నమాచార్యుల, తాళ్లపాక పెదతిరుమలయ్య, తాళ్లపాక చినతిరుమలయ్యల సంకీర్తనల రాగిరేకులు తిరుమలలో శ్రీవారి ఆలయంలో 'తాళ్లపాక అర'లో లభించాయి.

తాళ్లపాక కవుల సంకీర్తనల భాండాగారం గూర్చిన మొదటి శాసనం క్రీ॥శ॥ 1530 సంవత్సరంలో కనిపిస్తుంది. తదుపరి క్రీ॥శ॥ 1545, 1547, 1554, 1558 సంవత్సరాల నాటి శాసనాల్లోను సంకీర్తనభాండాగారం గూర్చిన ప్రస్తావన కనిపిస్తుంది. ఇవి తిరుమల తిరుపతి దేవస్థానాల శాసనాలు.

తిరుమల తిరుపతి దేవస్థానములవారు క్రీ॥శ॥ 1922 సంవత్సరం నుండి తాళ్లపాక కవుల సంకీర్తనల ముద్రణకు పూనుకొన్నారు. క్రీ॥శ॥ 1922 సంవత్సరం నుండి క్రీ॥శ॥ 1992 సంవత్సరం వరకు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాల ముద్రణలో వివిధ దశలు కనిపిస్తాయి.

1922 సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానాలవారు రాగిరేకుల్లోని తాళ్లపాక కవుల సంకీర్తనలను వ్రాతప్రతుల్లో వ్రాయించటానికి పూనుకొన్నారు.

1935-38 సంవత్సరాల్లో తాళ్లపాక లఘుకృతులు, తాళ్లపాక కవుల సంకీర్తనలు సంపుటాలుకొన్ని వెలువడ్డాయి.

1947-65 సంవత్సరాల్లో తాళ్లపాక కవుల అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు కొన్ని సంపుటాలు ముద్రించబడ్డాయి.

1947-1965 సంవత్సరాల మధ్యకాలంలో నిరాఘాటంగా కొనసాగిన తాళ్లపాక పదకవుల సంకీర్తనల ముద్రణ తరువాత ఒక దశాబ్దంపాటు కొనసాగలేదు.

1975-1986 సంవత్సరాల మధ్యకాలంలో తాళ్లపాక పదకవుల సంకీర్తనలు కొన్ని సంపుటాలు వరకు, మరియు అధ్యాత్మ సంకీర్తనలు కొన్ని సంపుటాల పునర్ముద్రింపబడ్డాయి.

తదుపరి 1992 సంవత్సరంలో ఒక సంపుటం ముద్రింపబడినది.

ఇంతేకాక తాళ్లపాక అన్నమాచార్యుల జీవిత చరిత్ర, తాళ్లపాక కవుల ఇతర సాహిత్య ప్రక్రియలను ఈ దశల్లోనే తిరుమల తిరుపతి దేవస్థానం ముద్రించింది.

ఈ వివిధ దశల్లో తాళ్లపాక పదకవుల సంకీర్తనలను రాగిరేకులనుండి పరిష్కరించిన మహాపండితులు కీ॥శే॥ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి, పండిత విజయరాఘవాచార్య, వేటూరి ప్రభాకరశాస్త్రి రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ, పి.టి. జగన్నాథరావు, గౌరిపెద్ది రామసుబ్బశర్మ, శ్రీయుతులు ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారలు.

తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించినప్పటినుండి తాళ్లపాక అన్నమాచార్య సంకీర్తనలకు దేశవ్యాప్తంగా విశేషవ్యాప్తి ఏర్పడింది. తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు సాహితీవేత్తలకు, సంగీత విద్వాంసులకు వరకవిత్వ వాణీవీణా నినాదాలైనాయి. ఈ సంకీర్తనలు భక్తులకు మోక్ష మార్గాన్ని తెలిపే విశిష్టరచనలు. పరిశోధకులకు, సాహిత్యచరిత్రకారులకు కొంగుబంగారమై విలసిల్లుతున్నాయి. తాళ్లపాక కవుల సంకీర్తనలకు సంగీత, సాహిత్య, భక్తలోకంలో నేడువున్న ఆదరణ ఎనలేనిది.

ఈ ఆవశ్యకతను గుర్తించి వివిధ దశల్లో పరిష్కరింపబడి, ముద్రించబడిన తాళ్లపాకకవుల సంకీర్తనలను ఒక్కసారిగా సమగ్రరీతిలో ముద్రించడానికి తిరుమల తిరుపతి దేవస్థానాల యాజమాన్యం సంకల్పించింది.

ప్రథమతః తాళ్లపాక కవుల సంకీర్తనలను సమగ్రంగా 29 సంపుటాలుగా లోకానికి అందిస్తున్నాం.

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళిక రూపొందించుటలో సహకరించిన శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులుగారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త) విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందం గారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు, తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి (డీన్, హ్యూమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) డా॥ ఆచార్య ఎం. శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరెక్టర్, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాసంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యపరంగా నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా॥ముదివేడు ప్రభాకరరావు M.A.,Ph.D గారికి, (పరిశోధకులు, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతి) హృదయపూర్వక కృతజ్ఞతాంజలులు అర్పిస్తున్నాము.

దీని తర్వాత తాళ్లపాక కవుల లఘుకృతులు, ఇతర కావ్యాలు వెలువరించడానికి ప్రణాళిక సిద్ధంచేస్తున్నాం.

ప్రస్తుతం వెలువడుచున్న తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృపా కటాక్షంచే భక్తజనామోదం పొందగలవని విశ్వసిస్తున్నాం.

**M.K.R. వినాయక్**

కార్యనిర్వహణాధికారి

తిరుమల తిరుపతి దేవస్థానములు

# నివేదిక

క్రీ॥శ॥ 15వ శతాబ్దంలో భక్తి, ప్రపత్తి, దేహాత్మైక విచారాదులను తెలిపే అధ్యాత్మసంకీర్తనలు; జీవాత్మ, పరమాత్మల ఐక్యాన్నిచాటే అమలిన దివ్య శృంగార సంకీర్తనలు రచించినవారు తాళ్లపాక కవులు. సకల దేవతా స్వరూపమైన శ్రీ వేంకటేశ్వరస్వామి తత్త్వాన్ని ఎన్నోవేల సంకీర్తనలద్వారా లోకవిదితంచేసి ఆత్మకల్యాణంతోపాటు లోక కల్యాణం సాధించిన వారు తాళ్లపాక అన్నమాచార్యులు, వీరి పుత్రుడు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, మనుమడు తాళ్లపాక చినతిరుమలాచార్యులు. శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వంగా భావించి ఉభయ విభూతినాయకుడైన ఆ స్వామి కల్యాణగుణాలను ఎన్నోవేల సంకీర్తనల్లో కీర్తించారు. శరణాగతి తత్త్వాన్ని ప్రబోధించారు.

క్రీ॥ శ॥ 15వ శతాబ్దంలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి నందకాంశ సంభూతుడుగా తాళ్లపాక అన్నమాచార్యులు జన్మించాడు. తన పదహారవయేట శ్రీ వేంకటేశ్వరుని సాక్షాత్కారం పొంది స్వామి ఆదేశంతో సంకీర్తనరచనకు శ్రీకారం చుట్టి ఆనాటినుండి జీవితాంతంవరకు దినమునకు ఒక్క సంకీర్తనకు తక్కువ కాకుండా సంకీర్తన రచన సాగించాడు. పల్లవి, చరణాలతో కూడిన సంకీర్తన రచనకితడు మార్గదర్శకుడై 'పదకవితాపితామహుడ'ని కీర్తి గడించాడు. అన్నమయ్య పదాలలో సంగీతం, సాహిత్యం, భగవద్భక్తి త్రివేణీ సంగమంలా మేళవించాయి.

శ్రీ వేంకటేశ్వరుని పరతత్త్వమూర్తిగానే కాకుండా వివిధ ఆగమ సంప్రదాయాల్లో వినుతుడైన వైభవమూర్తిగా కూడా అన్నమయ్య కీర్తించాడు. ఆంధ్రవాగ్గేయకారుల్లో అనేక వైష్ణవ క్షేత్రాలను సందర్శించి ఆయాక్షేత్ర మూర్తులపై వివిధ సంకీర్తనలను రచించిన ఘనత తాళ్లపాక అన్నమాచార్యులదే!

అన్నమయ్య భగవత్తత్త్వాన్ని అనేక జానపద గేయరీతుల్లో రచించి సామాన్యులకు అందించే ప్రయత్నంచేశాడు. అన్నమయ్య గ్రాంథిక, శిష్టవ్యావహారిక, వ్యావహారిక భాషాశైలులలో సంస్కృతాంధ్ర సంకీర్తనల్ని రచించాడు. జానపదుల జీవద్భాషను సర్వతంత్ర స్వతంత్రంగా వాడి సంకీర్తనల రచనాశైలిలో తర్వాతి వాగ్గేయకారులకి మార్గదర్శకుడైనాడు.

అన్నమయ్య పదాలు శ్రీ వేంకటేశ్వరముద్రాంకితాలు. వీరి బాటను అనుసరించిన వారు తాళ్లపాక పెదతిరుమలాచార్యులు, తాళ్లపాక చినతిరుమలాచార్యులు.

ఇహపర శ్రేయోదాయకమైన తాళ్లపాక అన్నమాచార్యులు, ఇతర తాళ్లపాకకవుల సంకీర్తనలను భక్తజనానికి అందించాలని తిరుమల తిరుపతి దేవస్థానములు 1978 సంవత్సరంలో సంకల్పించి అన్నమాచార్య ప్రాజెక్ట్ స్థాపించింది. అప్పటినుండి అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే గానంచేయబడిన తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలు ఆంధ్ర ప్రదేశ్‌లోనే కాక, ఆంధ్రేతర రాష్ట్రాలలో కూడా బహుళ ప్రచారం, ప్రాచుర్యం పొందాయి.

అన్నమాచార్య ప్రాజెక్ట్ తాళ్లపాక అన్నమాచార్య, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనల ప్రచారం-పరిశోధన -రికార్డింగ్ శాఖల సమన్వయంతో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే వేలకొలదిగా సంగీత సభలు, పరిశోధకులచే సాహితీసమావేశాలు నిర్వహించింది. మరియు తాళ్లపాక కవుల సంకీర్తనలను ఆడియో క్యాసెట్లుగా విడుదలచేసి బహుజనామోదం పొందింది.

తిరుమల తిరుపతి దేవస్థానంచే 1949 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం అన్నమాచార్య వర్ధంతి ఉత్సవాలు, 1978 సంవత్సరం నుండి అన్నమాచార్య జయంతి ఉత్సవాలు జయప్రదంగా నేటికీ నిర్వహింప బడుచున్నవి. మరియు అన్నమాచార్య సంకీర్తనోత్సవాలు కుగ్రామ స్థాయినుండి మహానగరాలస్థాయివరకు జరుగుచున్నాయి. అన్నమాచార్య ప్రాజెక్ట్ వివిధ విశ్వవిద్యాలయాల

సమన్వయంతో తాళ్లపాక కవుల సాహితీ సదస్సులు నిర్వహిస్తున్నది. తిరుమల తిరుపతి దేవస్థానం 1978సం॥ నుండి తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సాహిత్యంపై వివిధ విశ్వవిద్యాలయాల్లో పరిశోధన చేసేవారికి ఉపకారవేతనం ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. ఈ ప్రణాళిక క్రింద ఇప్పటివరకు దాదాపు 50 సిద్ధాంతవ్యాసాలు సమర్పింపబడ్డాయి.

తాళ్లపాక అన్నమాచార్యుల, ఇతర తాళ్లపాక కవుల సంకీర్తనలపట్ల నానాటికీ పెరుగుచున్న ప్రజాదరణ, మరియు 1935వ సంవత్సరం నుండి వివిధ దశల్లో ముద్రింపబడిన తాళ్లపాక అన్నమయ్య, తాళ్లపాక పెదతిరుమలయ్య, తాళ్లపాక చినతిరుమలయ్య సంకీర్తనల సంపుటాలు ఏనాడో చెల్లిపోయిన కారణంగా నేడు తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు సమగ్రంగా పునర్ముద్రించవలసిన ఆవశ్యకత ఏర్పడింది.

పూర్వముద్రణ సంపుటాల్లోని పూర్వపరిష్కర్తల పీఠికలు యథాతథంగా ముద్రింపబడుచున్నాయి. పరిష్కర్తచే పీఠికలో సూచింపబడిన సంపుటాల సంఖ్యలు పూర్వముద్రణకు సంబంధించినవి. తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలు మొదటిసారిగా సమగ్రంగా పునర్ముద్రితమవుతున్నందువల్ల ముద్రణ, పాఠకుల సౌకర్యార్థం క్రమపద్ధతిలో వుండాలనే వుద్దేశ్యంతో పూర్వముద్రణ సంపుటాల సంఖ్యలు మార్చబడినవి. సంపుటాల సంఖ్యల మార్పులు ప్రత్యేకంగా పట్టికలో చూపబడింది.

తిరుమల తిరుపతి దేవస్థానానికి రాగిరేకుల్లో లభించిన తాళ్లపాక కవుల సంకీర్తనలు మొత్తం నేడు ముద్రించబడుచున్నందువల్ల సమగ్రమనే పదం సూచికంగా వాడబడింది.

భక్తిభావ విలసితాలైన తాళ్లపాక కవుల సంకీర్తనల సంపుటాలను సమగ్రంగా ముద్రించుటకు ఆమోదించిన తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తృత్వమండలి అధ్యక్షులు శ్రీకలిదిండి రామచంద్రరాజుగారికి, మరియు ధర్మకర్తృత్వమండలి సభ్యులకు మా హార్దిక కృతజ్ఞతాంజలి.

ఈ సంపుటాల ముద్రణకు అధికారికమైన ఆమోదాన్ని తెలిపిన తిరుమల తిరుపతి దేవస్థానముల కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం.కె.ఆర్.వినాయక్ I.A.S. గారికి కృతజ్ఞతాంజలి.

తాళ్లపాక పదకవుల సంపుటాల పునర్ముద్రణ ప్రణాళికరూపొందించుటలో సహకరించిన శ్రీ ఉదయగిరి శ్రీనివాసాచార్యులు గారికి (తాళ్లపాక వాఙ్మయపరిష్కర్త), విద్వాన్ శ్రీ సింగరాజు సచ్చిదానందంగారికి (విశ్రాంత తెలుగు అధ్యాపకులు, తిరుమల తిరుపతి దేవస్థానాలు) ఆచార్య కె. సర్వోత్తమరావుగారికి (డీన్, హ్యూమానిటీస్ & ఎక్స్‌టెన్షన్ స్టడీస్, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) ఆచార్య ఎం. శ్రీమన్నారాయణమూర్తిగారికి (డైరక్టర్, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాసంస్థ, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి) మరియు ఈ సంపుటాల ముద్రణలో సాహిత్యపరంగా నిర్మాణాత్మకమైన సూచనలందించిన డా॥ముదివేడు ప్రభాకరరావు M.A.,Ph.D గారికి, (పరిశోధకులు, శ్రీ వేంకటేశ్వర ప్రాచ్య పరిశోధనాలయం, తిరుపతి) మా హార్దిక కృతజ్ఞతాంజలులు.

ఈ సంపుటాల ముద్రణలో సాంకేతికపరమైన సహకారాన్ని అందించిన తిరుమల తిరుపతి దేవస్థానముల ముద్రణాధికారి శ్రీ ఎం. లక్ష్మణరావుగారికి, వారి సిబ్బందికి, తి.తి.దే పౌరసంబంధ శాఖాధికారి శ్రీ పి. సుభాష్‌గౌడ్ గారికి కృతాజ్ఞతాంజలులు.

డా॥ మేడసాని మోహన్ M.A., Ph.D
డైరక్టర్
అన్నమాచార్య ప్రాజెక్ట్
తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి.

తేది : 10-2-98

# తాళ్లపాక పదకవుల సంకీర్తనల సంపుటాలు

## సంఖ్యా వివరణ పట్టిక - 1998

| సంపుటాలు | మునుపటి సంఖ్య | ఇప్పటి సంఖ్య | సంకీర్తనాచార్యుని పేరు |
|---|---|---|---|
| అధ్యాత్మ సంకీర్తనలు | 1 | 1 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 2 | 2 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 3 | 3 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 10+11(1,2భాగాలు) | 4 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 12 | 5 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 4 | 6 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 13 | 7 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 14 | 8 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 15 | 9 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ, శృంగార సంకీర్తనలు | 16 | 10 | తాళ్లపాక చినతిరుమలాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 17 | 11 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 18 | 12 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 19 | 13 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 20 | 14 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| అధ్యాత్మ సంకీర్తనలు | 21 | 15 | తాళ్లపాక పెదతిరుమలాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 22 | 16 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 23 | 17 | తాళ్లపాక పెదతిరుమలాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 24 | 18 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 25 | 19 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 26 | 20 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 27 | 21 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 28 | 22 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 29 | 23 | తాళ్లపాక అన్నమాచార్యులు |

| | | | |
|---|---|---|---|
| శృంగార సంకీర్తనలు | 30 | 24 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 31 | 25 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| శృంగార సంకీర్తనలు | 32 | 26 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| *శృంగార సంకీర్తనలు | 33 | 27 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| *శృంగార సంకీర్తనలు | 34 | 28 | తాళ్లపాక అన్నమాచార్యులు |
| *శృంగార సంకీర్తనలు | 35 | 29 | తాళ్లపాక అన్నమాచార్యులు |

* తాళ్లపాక పదసాహిత్యం మొదటిసారిగా సమగ్రంగా పునర్ముద్రణచేయబడుచున్నది. ఈ సందర్భంగా సంకీర్తనల సంపుటాల సంఖ్యలు క్రమపద్ధతిలో ఉండాలనే వుద్దేశ్యంతో మార్పులు చేయబడి, పై పట్టికలో చూపబడినవి. పై పట్టికలోని మునుపటి సంఖ్య వరుసలో సూచింపబడిన 33, 34, 35 సంపుటాలు ఇంతవరకు ముద్రింపబడలేదు. ఇప్పుడు ప్రథమంగా ప్రచురింపబడుతున్నాయి. అయినప్పటికి ప్రస్తుతం 1998 సం॥లో క్రొత్తగా 1వ సంపుటం నుండి ఇవ్వబడిన క్రమ సంఖ్యలు ఈ ప్రథమ ముద్రణ సంపుటాలకు చేర్చబడినవి. వివిధ దశలలో 5, 6, 7, 8, 9 సంపుటాలు ప్రస్తుతం 1, 2, 3 సంపుటాలుగా గ్రహింప వినతి. వివరములకు ఆయా సంపుటాల పీఠికలు చదువగలరు. ఈ మార్పును సహృదయ పాఠకులు గమనించగలరు.

# పీఠిక

వేంకటేశపరబ్రహ్మ రసతుందిలమానసం।
అధ్యాత్మవిద్యామర్మజ్ఞం అన్నమార్యం నమామ్యహమ్॥

తాళ్లపాక అన్నమాచార్యుల అధ్యాత్మ కీర్తనలుగల మొదటి-వంద రేకులకు సంబంధించినది యీసంపుటము. ఈవందలో 51 నుండి 60 వరకు గల 10 రేకులు, 71 నుండి 77 వరకుగల 7 రేకులు, వెరసి 17 రేకులు లేవు. కాగా 83 రేకులలోని పాటల సంపుటమిది.

ఈ 83 రేకులలో 54 రేకులలోని 331 పాటలను కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు 22-6-1950 నాటికి "అన్న-మాచార్యుల అధ్యాత్మకీర్తనలు" అనుపేరుతో 5 వ సంపుటముగ ప్రకటించిరి. మిగిలిన 29 రేకులలోనిపాటలు 173గా కీ॥ శే॥ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు, తాము ప్రకటించిన 11 వ సంపుటములో 3-వ భాగముగ 30-3-1955 నాటికి ముద్రింపించి ప్రకటించిరి. వీరు ప్రకటించిన రేకులలో 69 వ సంఖ్యగల రేకునకు సంబంధించిన రెండుపాటలు వీరిముద్రణమున జారిపోయినవి. కాగా వీరు ప్రకటించిన 29 రేకులలోనివిగా వీరనినట్లు 173 మాత్రమే కాక. పూర్వముద్రితములో జారిపోయిన రెండుపాటలతో కలిసి 175 పాటలు కాగలవు. ప్రభాకరశాస్త్రిగారి 331 పాటలూ, రాళ్లపల్లివారి 175 పాటలూ వెరసి 506 పాటలు ఈసంపుటమున ప్రకటింపబడినవి.

అన్నమాచార్యఅధ్యాత్మకీర్తనల మొదటివంద రేకలలోని-పాటలు పైతెలిపినవిధముగ అస్తవ్యస్తముగ ఎందుకు కీ॥ శే॥ శాస్త్రి

గారు కీ॥ శే॥ శర్మగారు వరుసగా 5, 11 సంపుటములలో ప్రకటింప-వలసివచ్చినదో తెలుపుట నాకు దుర్లభము.

ఈ రేకులలోని తాళ్లపాక కవులసారస్వతము గడ్డకు తీసికొని వచ్చుటకు ప్రయత్నముచేసినవారలలో మొట్టమొదటివారు శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. పెద్దరేకులు తప్ప తక్కిన రేకులలోనిపాట-లన్నీ 1922-23 సంవత్సరములలో శ్రీ సాధు సుబ్రహ్మణ్యశాస్త్రి-గారు, అప్పటి అధికారులఅండతో ఎత్తివ్రాయించి పెట్టినట్లును, ఏదో కారణముగ ఆవ్రాతప్రతులు శిథిలములైనట్లును, శ్రీ సాధు సుబ్ర-హ్మణ్యశాస్త్రిగారే స్వయముగ నాతో చెప్పిరి. ఇట్లు నష్టమై పోయినవ్రాతప్రతులలో హతశేషములుగా మిగిలిన కొన్నింటిని, 'The Minor works of Tallapaka Poets" (తాళ్లపాకకవులలఘు-కృతులు)అనుపేరుతో మొదటిసంపుటముగా పండిత విజయరాఘవా-చార్యుల పరిష్కరణముతో 1935 లోను, "అన్నమాచార్య అధ్యాత్మ సంకీర్తనలు" అనుపేరుతో రెండవసంపుటముగా 1936 లోను. "అన్నమాచార్య శృంగార సంకీర్తనలు" అనుపేరుతో మూడవ సంపుటముగా 1937 సంవత్సరమునందును కొన్ని ముద్రింపించి ప్రకటిం పబడినవి. ఈ మూడుసంపుటములకు పరిష్కర్త కీ॥ శే॥ పండిత విజయరాఘవాచార్యులుగారే. ఆ తర్వాత, ముద్రణమునకు వ్రాత ప్రతులు లేకపోవుటచేతనో, మరెందుచేతనో ఆముద్రణకార్యము స్తంభించినట్లున్నది.

తర్వాత కీ॥ శే॥ ప్రభాకరశాస్త్రిగారిసంబంధము ఈ రాగి-రేకులసారస్వతమున కబ్బినది. పై తెల్పినమూడుసంపుటములపరి-ష్కారప్రకటనములు కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారికి రుచింపక పోవుటచేకాబోలు, ఆ రేకుల నన్నిటిని కవులవారిగా, అధ్యాత్మ, శృంగార సంకీర్తనలవారిగా వింగడించుకొని, ఆసారస్వతమును వారు వరుసగా ప్రకటించుటకు పూనినట్లు 1947 న శ్రీ శాస్త్రిగారు

వెలువరించిన 4వ సంపుటముపీఠికవలన తెలియుచున్నది. వారు 4వ-సంపుటములో అన్నమాచార్యుల శృంగారసంకీర్తనములను కొన్నింటిని 1947 న ప్రకటించి, తరువాత 5 వ సంపుటములో పై తెల్పిన-విధముగా అన్నమాచార్యుల అధ్యాత్మకీర్తనలను ప్రకటించిరి. విజయరాఘవాచార్యులపరిష్కరణముతో వెలువడినసంపుటములలో రేకులసంఖ్యగాని, నేటి వ్రాతకుతగినట్లు వ్రాతమోడిగాని పాటింపబడలేదు. అందువలననే కీ॥ శే॥ శాస్త్రిగారు ఇవి-యివి ఫలానా ఫలానా వారి రేకులు అని విభజించి, పాతవారు రెండవ సంపుటముగా ప్రకటించిన అధ్యాత్మకీర్తనలలో తాము (కీ॥ శే॥ శాస్త్రిగారు) నిర్ణయించిన రేకులక్రమములో లేనివానినిమాత్రమే 5 వ-సంపుటమున పరిష్కరించి ముద్రింపించిరి. తాము నిర్ణయించిన-రేకులక్రమమునకు చెందినపాటలు రెండవ సంపుటమున ఉన్నచో, అవి పరిష్కృతములుగానే భావించి వదలిపెట్టిరి.

కీ॥ శే॥ శర్మగారు, శాస్త్రిగారి రేకులక్రమమునే పాటించుచు, శాస్త్రిగారు పరిష్కరించి 5వ సంపుటమున ప్రకటించిన రేకులను వదలి, శాస్త్రిగారి రేకులక్రమము ననుసరించి రెండవ సంపుటములో ఉన్న మొదటి వందరేకులలోని పాటలను 11 వ సంపుటములో 3-వ భాగముగా ప్రకటించిరి. దీనికి కారణముగా (శ్రీ) శర్మగారు "1936 లో తిరుమల తిరుపతి దేవస్థానమువారు ప్రచురించిన 'The works of Tallapaka poets vol-II' అను దానిలోని అన్నమాచార్యుల అధ్యాత్మకీర్తనల ముద్రణము చాలా అసడ్డగా జరిగినది. పైని రేకులను వ్రాతప్రతులను పరిశీలించి సరియైనపాఠములతో వానిని మరల పచురించుట అత్యావశ్యక మనిపించినది. అట్లు చేసి సవరించిన 173 అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనలు ఈ సంపుటమున మూడవభాగముగా ప్రకటింపబడినవి". (11 వ సంపుటము పీఠిక 1955) అని సెలవిచ్చిరి

అందువలన మొదటి వంద రేకులలోని పాటలు 5, 11 సంపుటములలో శాస్త్రిగారి, శర్మగారి పరిష్కరణములతో వెలువడినవి. ఈచరిత్ర తెలియనివారికి ఇది అస్తవ్యస్తముగ కనబడునని నేనిది వ్రాయవలసివచ్చినది.

కీ॥ శే॥ శాస్త్రిగారు, శర్మగారలు ప్రకటించిన 5, 11 సంపుటములలోని రేకులవివరము: —

| శాస్త్రిగారు 5–వ సంపుటములో ప్రకటించిన రేకులు | | శర్మగారు 11 వ సంపుటము 3–వ భాగములో ప్రకటించిన రేకులు | |
|---|---|---|---|
| 1 నుండి 10 రేకుల వరకు | 10 | 11 నుండి 20 రేకుల వరకు | 10 |
| 21 నుండి 30 ,, వరకు | 10 | 31 నుండి 36 ,, వరకు | 6 |
| 37 నుండి 50 ,, వరకు | 14 | 61 నుండి 70 ,, వరకు | 10 |
| 81 నుండి 100 ,, వరకు | 20 | 78 నుండి 80 ,, వరకు | 3 |
| మొత్తం రేకులు | 54 | మొత్తం రేకులు | 29 |

51 నుండి 60 వరకుగల 10 రేకులు, 71 నుండి 77 వరకుగల 7 రేకులు, వెరసి 17 రేకులు లేవని ముందే తెలిపియున్నాను. మొదటివంద రేకులలో శాస్త్రిగారు వదలిన రేకులలోని పాటలు 2 వ సంపుటమున గలవు. ఆ పాటలనే శర్మగారు 11 వ సంపుటము మూడవభాగమున ప్రకటించిరి.

సుప్రసిద్ధులగు శాస్త్రిగారు, శర్మగారు విడివిడిగ పరిష్కరించి ముద్రింపించిన అన్నమాచార్యుల అధ్యాత్మకీర్తనల మొదటివంద-రేకులలోనిపాటలు ఒకసంపుటముగ నేనిపుడు పరిష్కరింపవలసి వచ్చినది. అన్ని విధములు పెద్దలగు వారిద్దరు పరిష్కరించిన భాగములను నేను పరిష్కరింపబూనుట సాహసమే.

శ్రీ శాస్త్రిగారిపరిష్కరణములో కొన్ని రేకుపాఠములు స్వతంత్రముగ రూపాంతరము ధరించినవి. ఈ రేకులవ్రాతలో అరసున్నలు, శకటరేఫలు పట్టువదలక వున్నప్పటికీ వ్రాయసకాండ్రమెలకువో, చెప్పి వ్రాయించినవారి మెలకువోగాని ఆ రెండును పలుతావుల పట్టుదప్పినట్లు రేకులవ్రాతలో నున్నవి. 'అందరి, ఇందరి' మొదలగు స్థలములలో పలుతావుల సాధురేఫమే కలదు. శాస్త్రిగారిపరిష్కరణములో గ్రాంథికదృష్టితోకాబోలు పెక్కుతావుల అది శకటముగా మారినది. ఇప్పుడు అవన్నియు రేకులప్రకారము సాధురేఫములుగా మారినవి. తెనుగునకు ఈ సాధుశకట రేఫలు పెద్దతీట. 'ఎవని తరమౌను తిక్కనయే భ్రమించె' అన్నారు, తిరుపతి వేంకటకవులు. అట్లనే పదములు కొన్ని, యతిప్రాసస్థానములు కొన్ని గమనింపబడలేదు. గ్రాంథికవ్యావహారిక భాషలు పాలునీరువలె కలిసి సాగినఈవాఙ్మయములో మనము వ్యాకరింప కుండుట మంచిదేమో. అన్నిటికిని అక్కడక్కడనే పాదదీపికలో (foot notes) పూర్వముద్రితపాఠము (పూ. ము. పా.), రేకుపాఠము (రేకు) ఇత్యాదిగా చూపియున్నాను.

1. రేకులో అపపాఠముండి పరిష్కర్తల పరిష్కరణములలో మంచి పాఠమెక్కియున్నచో ఆ పాఠమునట్లే నిలిపి 'రేకు' అని పాదీపికలో చూపియున్నాను.

2. రేకులోనిపాఠము వ్యావహారికముగనో, మాండలికముగనో ప్రసిద్ధార్థమైయున్నప్పుడు, పరిష్కర్తలు దానిని మార్చియున్నచో రేకుపాఠమును పైనచూపి, పూర్వముద్రితపాఠము (పూ. ము. పా.)ను పాదదీపిక (foot notes) లో చూపియున్నాను.

3. రేకునందును, పరిష్కర్తలపాఠములోను కొంత వింతగా కనపడినప్పుడు మంచిగా నాకు తోచినపాఠమును పైనచూపి పాద

దీపికలో, 'పూ.ము.పా , రేకు' అని చూపియున్నాను. నా యీ-పరిష్కరణములో ఏ పాఠముగాని తొలగింపబడలేదు. మూలపాఠమును స్వతంత్రముగ మార్పుచేయలేదని మనవి చేయుచున్నాను. నా చూపినపాఠములలో దోషము లున్నను పాఠకులు పరిశీలించి తెలిపినచో సవరించుకొనుటకు, తప్పొప్పుకొనుటకు వెనుకాడను. అసలు పాఠములను చూపక, స్వేచ్ఛగ పాఠములను మార్చుట మంచిదికాదని నేను పెద్దలవలన విన్న మాట.

శర్మగారిపరిష్కరణములో పెక్కుతావుల స్పష్టతకొరకు-కాబోలు పదాదినున్న యి, యె, వు, వూ, వొ, వో లు మొదలగునవి అచ్చులుగా మారినవి. అవి ఇప్పుడు రేకులప్రకారము నిలిచి-నవి. పాటను, పాఠమును, అర్థమును గమనించి పని సాగించుట వారిపద్ధతి. ఈ విషయము నాకు వారిబహుకాలసాహచర్య-ముతో సుదృఢముగ తెలిసినది. ఈ పరిష్కరణమున వారిపాఠ-ములన్నియు తాళపత్రాకృతిలో నున్న నిడురేకులు (ని. రే.), కడియాలు వేసిన పెద్దరేకులు (పె. రే.), పెద్దసంఖ్యలోనున్నసాధారణరేకులు (సా. రే.) చూచి నిర్ణయింపబడినవి. అందువలననే వారిపరిష్కరణ-ములో పాదదీపికలు (foot notes) ఎక్కువ అసహాయముగ పై తెల్పిన మూడువిధములరేకులను చూచి అనితరసాధారణముగ సాగించిన వారిపాదదీపికలను తొలగింపలేక పోయితిని. మనము చేయలేకపోయినను ఒకరు చేసినదొడ్డపనిని యథారూపమున నుంచుట మంచిదని భావించితిని. శాస్త్రిగారిపరిష్కరణములో అపు-రూపముగా, శర్మగారిపరిష్కరణములో విరివిగా పాదదీపికలు (Foot notes) కలవు. దానికంతటికి వారుభయులు 1,2,3 మొదలగు-గుర్తులు, నక్షత్రముల (*) గుర్తును చూపియున్నారు. దానికి భిన్న-ముగా నాసవరణలన్నియు ౧,౨,౩,౪ మొదలగు తెలుగుఅంకెలలో చూపియున్నాను. పాఠకులు గమనింపగలరు.

# పరిష్కర్త బాధ్యత

వ్రాతప్రతులు మొదలగు వానిలోనున్న అక్షరములను అచ్చులోకి తెచ్చుటమాత్రమే పరిష్కర్తబాధ్యత కాదని పెద్ద లెఱిగినదే. సుబోధ-దుర్బోధములగు భావములను, సుగ్రహ-దుర్గ్రహములగు పదములను, దురన్వయ-దూరాన్వయములగు వాక్యములను గమనించి వివరించి, కామాలు (,), సెమికోలన్లు (;) etc, అయాసందర్భములకు తగినవిరుపుగుర్తులను చూపి, పాఠకునిమనస్సు రసాస్వాదనమునకు మళ్లించుటకూడ పరిష్కర్తబాధ్యతలలో ముఖ్యమైనది. పాత కాలమందు సాధారణముగ ప్రతికవికి కొందరు వ్రాయసకాండ్రు ఉండుట సహజము. కవి ఉచ్చరించినదానిని లేఖకులు సరిగ గమనించి వ్రాయవచ్చు, వ్రాయలేకపోవచ్చు. అందులోనితప్పొప్పులను గమనించియో, గమనింపకయో మూలగ్రంథమునుండి ఎత్తివ్రాసికొన్నవారు పలువురుందురు వారివ్యుత్పత్తిప్రకారముకూడ కొన్ని పాఠాంతరములు పుట్టుచుండును. కావున మూలప్రతియొకటి, దానిపుత్రికలు చాలా. ఒక్కొక్కదానిలో అక్కడక్కడా పాఠభేదములు ఉండుట సహజము. మూలప్రతిలోనివ్రాత గజిబిజిగా నున్నచో దానిపుత్రికలలోనిపాఠములకు కొదువే వుండదు. అందువలననే భారతాదిగ్రంథములు నేటికిని బహుపాఠసంకలితములై అచ్చగుచున్నవి. ఇట్టివారిని చూచియే అప్పకవి:—

'నన్నయముఖ్యసత్కవిజనంబులకావ్యములందు లేఖకుల్
గొన్నియుఁ,బాఠకాధములు గొన్నియుఁ బోకడఁబెట్టఁ,దక్కువై
యున్నెడఁ గాంచి జానపదు లొడకదిద్దినతప్పుత్రోవలె-
ల్ల న్నిజమంచుఁ గైకొనిన, లక్షణవేత్తలు సమ్మతింతురే.,

(అప్ప. 3-202)

అని వాపోయినాడు. వ్రాయసకాండ్రుకూడ అహంకరించక తాము వ్రాసిన ప్రతికడపట:-

1. క॥ వ్రాలా శబ్దలు తప్పులు
చాలంగల వేమ శబ్దసంగతు లెరుగన్
కేలింబెట్టక నవ్వక
పోలంగా దిద్దరయ్య బుధజనులారా॥

2. క॥ యతిగణనియమము లెరుగను
అతిశబ్దలు వ్రాలు చూడ నన్నియు తప్పుల్
ప్రతి చూచి వ్రాసినాడను
మతిమంతులు తప్పు దిద్ది మన్నించరయా॥

3. క. వ్రాలా శబ్దలు తప్పులు
చ్చాలంగల వేమ శబ్దసంగతు లెరుగన్
గేలిం బెట్టక నవ్వక
ప్రోలంగా దిద్దరయ్య బుధజనులారా॥

4. శ్లో॥ యాదృశీ పుస్తకం దృష్ట్వా తాదృశీ లిఖితం మయా
అబద్ధత్వా సుబద్ధత్వా మమ దోషో న విద్యతే॥

ఇత్యాదిగా వ్రాయుట కలదు. ౧ ఈ పై చూపిన పద్యములలోనే వ్రాయసకాండ్రవ్యుత్పత్తి తెల్లమగుచున్నది. పాతకాలములో అక్షరరమ్యతనుమాత్రము ఆదరించి వ్యుత్పత్తిని గమనింపక వ్రాయసకాండ్ర నుంచుకొనుట ఒకఅలవాటుగా సాగినది స్వయముగా కవులే వ్రాసినతాళపత్రప్రతులు నేటికి వ్రేళ్లమీద లెక్కింపవలసినవిమాత్రమే కలవేమో? ఈ పద్ధతి తాళపత్రి గ్రంథములను పరిష్కరించువారందరికి సువిదితమే.

౧. పై తెల్పిన 1, 2, 3, 4 సంఖ్యగల పద్యములు 'వరాహపురాణము' (హరిభట్ట ప్రణీతము)ను పరిశోధించి ముద్రించిన డా॥ దేవళ్ల చిన్నికృష్ణయ్య ఎం. ఏ., ఎం. లిట్., పి. హెచ్ డి. వారిపీఠికనుండి గ్రహించినవి.

ఇట్లు పెక్కుప్రతులు గలపుస్తకములు ముద్రించుటలో కొంతసౌకర్యము కలదు. ఏదో ఒకదానిలోనైన అర్థానుకూలమగు- పాఠము కనపడవచ్చు. కాని ఒకేమాతృక కలిగినపుస్తకములను పరిష్కరింపవలసివచ్చినచో ఆ పరిష్కర్తయాతన చెప్పనక్కరలేదు.

దుర్బోధములగు అపపాఠములతో నిండిన "హంస వింశతి" ని పరిష్కరించి ముద్రింపించిన కీ॥ శే॥ మద్దులపల్లి వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి (నంద్యాల)గారితో పాఠచర్చ చేసినప్పుడు, పూజ్యులు కీ॥ శే॥ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారితో కలిసి 'పాండురంగ మాహాత్మ్యమును' అన్నమయ్యకీర్తనల కొన్ని సంపుటములను పరిష్కరించినపుడు నాకీశ్రమ బాగా అర్థమైనది. పరిష్కర్త వ్యుత్పన్నుడై మెలకువగలిగి పాఠపరిశోధనమునందు తాను బాగా పరిశ్రమిస్తే పాఠకునకు కొంత ఊరట తప్పక కలుగును. పరిష్కర్త, వ్రాతప్రతి- లోనిఅక్షరములనుమాత్రము అచ్చులోనికి తెచ్చిపెట్టుటకో, పెద్ద- వాడనిపించుకొనుటకు మూలపాఠములను చూపక యథేచ్ఛగ సవ- రించుటకో పూనుకొన్నచో పాఠకునియాతన చెప్పనలవికానిది. తన- వ్యుత్పత్తితో సవరించుటకుగాని, అర్థము వింగడించుటకుగాని వలను- పడనప్పుడు తనకది అర్థము కాలేదని వ్రాయుట మర్యాద. అట్లు వ్రాసినచో తన పాండిత్యమునకు వెలితగునేమోయని కొందరు వ్రాయలేరు. ఉన్న పాఠములనిచ్చి తనకు తోచినపాఠములను తెలిపి, ఇది యిట్లర్థము కావచ్చునని చూపినచో సహృదయులు దానిని మెచ్చినచో గ్రహింతురు లేకున్న దిగవిడుతురు.

ఈ తాళ్లపాకకవుల పదవాఙ్మయమునకు రేకులపాఠ- మొక్కటే మూలప్రకృతి. ఈ వాఙ్మయమంతయు గ్రాంథికవ్యావ- హారికభాషలతో సంకీర్ణము. వారికాలమునాడు మాండలిక

ముగ వ్యావహారికముగ నున్న పదరాశినంతటిని జంకుగొంకులేక వాడినారు. మన మీవాఙ్మయమును పరిష్కరింపవలసివచ్చునప్పుడు చాల వింతవింతసమస్యలు ఎదురగుచుండును. సంధులు, సమాసములు, కారకములు ఇత్యాదులలోకూడ వీరివ్యావహారికదృష్టి పట్టువిడువలేదు.

వీరి వాఙ్మయసాగరమున కొంతకాలము మునిగితేలినవ్యుత్పన్నునికిగాని దీనిలోతు తెలియుట కష్టము. మామూలు వాఙ్మయమును చూచిన దృష్టితోకాక దీనిని విశేషదృష్టితో గమనింపవలసినఅవసర మెంతైన గలదు. ఈవిషయమున నాఅల్పమతికి వెలుగుచూపినవారు కీ॥ శే॥ పూజ్యులు రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ గారు. వారిభిక్షయే ఈవిషయమున నాఆకలి తీర్చినది. సుప్రసిద్ధులైనమహాకవులరచనలలో ఒక్కొక్కదానిలో ఒక్కొక్కవింత, ఒక్కొక్కగొప్పదనము, ఒకఅభ్యాసము తప్పక కన్పట్టును. ఆకవివాఙ్మయమును తదేకధ్యానముగ పరిశీలించినవారికిగాని దానిలోనిమర్మము అంతుచిక్కదు. బహుగ్రంథపరిశీలకులందరుకు ఈవిషయము సుప్రసిద్ధమే.

పై తెల్పినరీతిగ నాస్వల్పమతికి తోచినది అక్కడక్కడ పాదదీపికలో (Foot notes) చూపుకొనియున్నాను. పూర్వముద్రిత ప్రతులలో వారుచూపిన విశేషములను నేనెక్కడా తొలగింపలేదు. వానికితోడు తెలుగుఅంకెలతో నా తెలిపినవియు గలవు. విరుపుగుర్తులు పూర్వముద్రితప్రతులలో ఎక్కడా లేవు. అవన్నీ నావే.

ఈ వాఙ్మయమున సాధారణముగ ప్రపాదమున కాపాదము అన్వితమై, ఒక్కొక్కచరణమంతయు ఒక వాక్యముగ ఏర్పడి, పల్లవిలోనిసంగ్రహాభావమును పోషించుచుండును. కొన్ని కొన్ని పెద్దపాటలలో, సంగ్రహముగ రచించిన చిన్నపాటలలోను, అక్క

డక్కడ విరామచిహ్నములు (Punctuvations) లేకున్నచో అన్వయ మంతసులభముకానట్లు తోచినది. అందువలన వాక్యాన్వయమును సులభముచేయుటకై చూపిన విరామచిహ్నములన్నియు నావే.

ఈ పదవాఙ్మయమంతయు సంగీత సాహిత్యముల సమష్టి-పంటగా వెలిసినది. అందువలన సాహిత్యదృష్టితో అనవసరముగ తోచినదీర్ఘములు కొన్ని వ్రాతలలో కలవు. నేనేకాక పూర్వపరి-ష్కర్తలందురుకూడ సాహిత్యానురూపముగ ఆదీర్ఘములను అక్క-డక్కడ హ్రస్వములుచేసినపద్ధతియు గలదు. ఐతే సముచ్చయాత్మక మగు దీర్ఘమును లయకనుగుణముగ విధిగా అన్ని చరణములందు పాటింపబడిన దీర్ఘముమాత్రము నేనెక్కడా హ్రస్వము చేయలేదు.

గానమునకు అవసరమైనదీర్ఘము మనము లిపిలో చూపినను చూపకున్ననూ, సంగీతానుగుణముగ గాయకులు దీర్ఘములను చేర్చి వాడుకొనుట పరిపాటి. దానివలన లిపిలో దీర్ఘమున్నను, లేకున్నను వారిస్వాతంత్ర్యమునకు భంగము రాదు.

## పరిశ్రమ

ఈ రేకులవ్రాతలో హ్రస్వదీర్ఘములకు నేటివ్రాతమాదిరి విడి విడిగ గుర్తులు లేవు. "అ(హల్లులపైకూడ) నూ, మీ, మూ, మో, యూ, యో, లూ, వూ" తప్ప దీర్ఘాక్షరములు కానరావు, పై చూపినవికాక తక్కిన హల్లులపై ఇ, ఈ కారములను, ఎ, ఏ కార ములను, ఒ, ఓ కారములను మనమే వింగడించుకొనవలెకాని వ్రాతలో ప్రత్యేకచిహ్నలు లేవు. 'మో' 'యో' లుమాత్ర మంతటా దీర్ఘముగనే యుండును. 'మోగి' 'మోక్కు' 'యోక్క' ఇత్యా దులలో, కురుచ చేయుట మనపని. నేటికాలముమాదిరి, పూర్వ-కాలములందలివ్రాతలలోను విరామచిహ్నలువగైరా వుండనేవుండ-

వనుట అందరికి తెలిసినదే. దీనివలన గ్రాంథిక వ్యావహారికసంకీర్ణమైన- ఈ భాషలో సందర్భానుగుణముగ మన మే పదస్వరూపమును, విరామ- చిహ్నములను గురుతించుకొనవలసియుండును. పై తెలిపిన గజిబిజితో ఒక్కొక్కప్పుడు పదవిభాగ మేకూడ శ్రమసాధ్యమైయుండును. ద్విత్వ హల్లునకు ముందున్న పూర్ణానుస్వారము పూర్ణానుస్వారముగా, ద్విత్వరహితమైన హల్లునకు ముందున్న నిండుసున్న అరసున్నగా గ్రహింపవలసియున్నది. ఈ అనుస్వారపద్ధతులు ఊష్మ, రేఫ సంయుక్త మహాప్రాణాక్షరములకుమాత్రము లేదు. అవి మామూలు గనే జరుగుచుండును తాళపత్రములందును ఈ క్రమ సమానమే, పరిష్కర్తలందరికీ ఇది అనుభవ నిరూఢమే. దీనివలన పటుతావుల పద వాక్య సమాస నిర్ణయములు సులభములు కావు. వ్రాతప్రతులను చూచివ్రాయుపరిష్కర్తలందరిపరిశ్రమ ఒక్కసారి అనువాదము- చేయుటమాత్రమే నా ఉద్దేశము.

## రేకుల గజిబిజి

23 వ సంపుటము పుట 303 to 308 లలో పెదతిరుమలయ్య అధ్యాత్మకీర్తనల 98 వ రేకులోని పాటలను 527 to 532 పాటలుగా పరిష్కర్తలు ముద్రించినారు.

అన్నమాచార్య, పెదతిరుమలాచార్య, చినతిరుమలాచార్యుల- అధ్యాత్మ-శృంగార సంకీర్తనల రేకులలెక్కను ఆనాటిలెక్కప్రకా- రము తొలుత 1947 లో 4 వ సంపుటమున చూపినవారు కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. వీరి లెక్కలో అన్నమాచార్య- అధ్యాత్మకీర్తనల రేకుల మొదటి వందలో 51—60 వరకు (10). 71 నుండి 77 వరకు (7). వెరసి 17 రేకులు లేవు అట్లే పెదతిరుమలా- చార్యుల అధ్యాత్మకీర్తనల మొదటివంద రేకులలో 11, 30 సంఖ్యగల

రేకులు (2), 78 నుండి 100 దాకగల (23) రేకులు, వెరసి 25 రేకులు లేవు. కాని పెదతిరుమలాచార్యుల అధ్యాత్మసంకీర్తనల రేకు-లలో 98 సంఖ్యగల రేకు ఒకటి కలదని నా భావము. అధ్యాత్మసంకీర్త నలరేకులపైన 'అ', శృంగారసంకీర్తనల రేకులపైన '(శ్రీ)' గుర్తుం-డుట పద్ధతి. ఈ గుర్తులుగలరేకులలో అధ్యాత్మకీర్తనలరేకులలో శృంగారకీర్తనలు, శృంగారకీర్తనలరేకులలో అధ్యాత్మకీర్తనలు ఒకటి రెండు చెదురుముదురుగా అక్కడక్కడ కన్పించుచున్నవి. నాపరిష్కరించిన శృంగారసంకీర్తనల సంపుటములలో పై విధముగ దొరలినఅధ్యాత్మకీర్తనలను గురుతించియున్నాను. కాని పెదతిరు మలాచార్యుల శృంగారసంకీర్తనల వందరేకులలో 98 వ రేకుపై పై చెప్పినట్లు '(శ్రీ)' వున్నది. కాని ఆ రేకులోని ఆరు పాటలు అధ్యాత్మకీర్తనలే. రేకంతా అధ్యాత్మకీర్తనలుండి, రేకుపైన '(శ్రీ)' అని వ్రాయుట వ్రాయసకానిపొరపాటని భావింపవచ్చు. 28 వ సంపుటమును పరిష్కరించినవారు ఈవిషయమును పేర్కొనియున్న బాగుండెడిది.

'(శ్రీ)' 98 అనురేకులోని అధ్యాత్మకీర్తనలను గుర్తించి,రచనా శైలినిబట్టి అవి పెదతిరుమలయ్యవిగా ఉండవచ్చునని భావించి '(శ్రీ)' పొరపాటుగా దానిపైన పడినదని తలచి, 1974 లో ఈ రేకులను పర్వరచునపుడు, పై '(శ్రీ)' 98 ని పెదతిరుమలయ్య అధ్యాత్మ-కీర్తనరేకులలో చేర్చి 'అ' 98 అను రేకును అన్నమాచార్యుల అధ్యాత్మ కీర్తనలరేకులలో చేర్చి, రేకులగణన చూపునప్పుడు 98 '(శ్రీ)' అను రేకు పెదతిరులాచార్యుల శృంగార సంకీర్తనరేకులలో పొరపాటుగా చేరియుండవచ్చునని వ్రాసితిని. '(శ్రీ)' 98 రేకులోని అధ్యాత్మ-కీర్తనలను ఈ సంపుటము కడపట విడిగా ముద్రించి తెలుపుకొను చున్నాను. పై నా భావము సరియైనది. కానిది రసికు లూహింప గలరు. ఆ రేకుపై '(శ్రీ)' పొరపాటుగ బడినదనియే ఇప్పటికిని నా

భావము. 1974 లో రేకుల గణనపట్టిక క్రింద ఈవిషయ మియ్యాదలచి గుర్తించుకొంటినిగాని, 1975 అన్నమాచార్యవర్ధంతిఉత్సవమునకు 22 వ సంపుటము వెలువరించుపనితొందరలో ఆసంపుటము పీఠికలో ఈ విషయము వ్రాయుటకు మరచితిని.

రేకులపైనున్న 'అ' '(శ్రీ)' అను సంకేతాక్షరములను, సంఖ్యను మాత్రము గుర్తించి పాటలలోని విషయమును, రచనా పద్ధతిని, గమనింపనికారణముగ ఈ ప్రమాదము జరిగియుండవచ్చునని తలచుచున్నాను. రేకులపైనున్న సంకేతాక్షరములు(అ, (శ్రీ)) లతోనే ఇవి అధ్యాత్మకీర్తనలు, ఇవి శృంగారకీర్తనలు అని నిర్ణయింప వలసివచ్చినచో, ఏ గుర్తులేని 89, 90 సంఖ్యలుగలరేకులు, అన్నమా చార్యుల అధ్యాత్మకీర్తనలలో చేర్చియుండుట వింత కాగలదు. ఆపని తొలుత కీ॥ శే॥ శాస్త్రిగారు చేసినారు. తరువాత వచ్చిన పరిష్కర్త లందరకు శాస్త్రిగారి రేకులలెక్కయే మూలాధారము. 1974న నా. పరిష్కరించిన 22 వ సంపుటములో ఈ రేకుల గజిబిజిని గూర్చి కొంత వ్రాసియున్నాను. ఏగుర్తులేని 89, 90 రేకుల పాటలరచనాపద్ధతిని, పాటలలోనివిషయమునుబట్టి అవి అన్నమాచార్యుల అధ్యాత్మ-కీర్తనరేకులు కాగా, '(శ్రీ)' గుర్తుగల 98 రేకు పెదతిరుమలా చార్యుల అధ్యాత్మ కీర్తనలరేకుగా, విషయమునుబట్టి ఏల నిర్ధరింప-రాదు? రేకులను వ్రాయించినవారు, వ్రాసినవారు కూడా మానవులే. మానవసహజములైన భ్రమప్రమాదములు వారికీ వుండవచ్చు. ఇంత పెద్దవాఙ్మయమును మోసిన ఈ రేకులు రెండుమూడింటిలో ప్రమాదవశమున సంకేతాక్షరములు లేకుండుట, మారుట సంభవింప కూడదా? దానిని మనము గుర్తింపవలసిన అవసరమున్నదని మాత్రమే నామాట. మనమూ ప్రమాదము పడకూడదా అన్నచో అదీ సహజమే.

కీ॥ శే॥ శాస్త్రిగారిచ్చిన రేకులలెక్క, వారిచ్చిన కొలతల ప్రకారమేకూడ తడబడుచున్నదని 22 వ సంపుటముననే తెలుపు

కొన్నాను. కాని శాస్త్రిగారు అమాత్రముశ్రమ తీసికొనకుండినచో రేకులవిషయమున ఈపాటినిర్ధారణగూడ నేటికిని కుదిరియుండదు. వారి జాగ్రత్త చాల మెచ్చుకొనదగినది. అయా రేకులను ఫలానా ఫలానా వారివి అని తెల్పుటకు రేకులోని-"పాటల మొదళ్లు" అని కూడ 5 వ సంపుటమున వారిపీఠికలో గురుతించియున్నారు.

ఒక పెద్దవారు నిశ్చయించినదానిని హేత్వాభాసములతో తారుమారు చేయుట మంచిసంప్రదాయము కాదు. అన్నమయ్య కీర్తనలుగలకొన్ని రేకులలో అన్నమయ్యను అన్నమయ్యయే స్తుతించుకొన్నట్లు కొన్ని పాటలు గలవు. ఇదంతా చూస్తే మొదలు వ్రాసిపెట్టినకీర్తనలను, రేకులకెక్కించుసందర్భములో కొంత ప్రమాదము జరిగి యుండవచ్చుననక తప్పదు. ఇంత పెద్ద వాఙ్మయము ఒకేవంశమునకుచెందినకవులరచనలను, ఇంతగొప్పశ్రద్ధతో శాశ్వ-తముగ నుండునట్లు రేకులకెక్కించునట్టి దొడ్డపరిశ్రమలో అమాత్రముతడబాటు తోయరానిదే. అంతమాత్రమున వారిశ్రద్ధను కార్యదీక్షను తక్కువ చేయరాదు. అది మహాపచారము కాగలదు.

ఈ ప్రమాదము ఈ దొడ్డపనికి పూనుకొన్న పెద్దలదైనా కావచ్చు. లేక ఈ వాఙ్మయమును రేకులపై చెక్కువ పోగరపనివారి దైనా కావచ్చు.

## అన్నమయ్య వేదాంతము

అన్నమయ్య, తత్పుత్ర పౌత్రులు రచించిన సంకీర్తనల రాశి-నంతటిని అధ్యాత్మకీర్తనలని, శృంగార కీర్తనలని రెండువిధములుగ విభజించియున్నారు. ఈ విభజనము కవులదే. రేకులందే ఫలానా వారు విన్నపముచేసిన 'అధ్యాత్మ సంకీర్తనలు', 'శృంగారసంకీర్తనలు' అని కలదు. వేదాంతమునకు, భక్తికి, లోకనిందకు (సంసార

నిందకు) ఇత్యాదులకు సంబంధించినకీర్తనలు అధ్యాత్మకీర్తనలని, దూతి, నాయికా-నాయక, సపత్నీ వ్యవహారములతో నిండి, విభావానుభావ సంచారిభావములతో పండి, ఉభయవిధ (సంయోగ-వియోగ) శృంగారములు పరిమళించుకీర్తనలు శృంగారసంకీర్తనలని వీరినిశ్చయము.

క॥ పదములు శృంగార వధూ
మృదుమధురమనోజ్ఞవాక్యమిశ్రములైనన్
విదితార్థగ్రామ్యోక్తులు
పదిలముగాఁ బొంకమెఱిఁగి పలుకఁగఁజెల్లున్ —56

క॥ పల్లవనారీమ్లేచ్ఛా
ద్యుల్లాస మనోజ్ఞ బంధురోక్తులు చవియై
చెల్లును గ్రామ్యములైనను
హల్లీసకముఖ్యనాటకాదికఫణితిన్ —58

క॥ దేహాత్మేశవివేకో-
త్సాహంబును లోకవేదధర్మాధర్మా-
ద్యూహాపోహంబులఁగల-
యాహరిసంకీర్తనంబు లధ్యాత్మంబుల్ —61

—సంకీర్తన లక్షణము—56, 58, 61 చినతిరుమలాచార్యులు.

పై తెల్పిన 61 వ పద్యము ప్రకారము దేహము, ఆత్మ (జీవాత్మ) ఈశ (పరమాత్మ) ఈమూడింటి విభాగమునందును, లోకమునందు, వేదమునందు కానవచ్చెడి ధర్మాధర్మముల బలాబలములు మొదలగునవి గలిగినహరిసంకీర్తనములు అధ్యాత్మసంకీర్తనములని తెలియుచున్నది.

అన్నమయ్యకు గలిగిన ఈభక్తి, ఈపాండిత్యము, ఈరచనాశక్తి ఇవన్నియు జన్మసిద్ధములే. పెద్దగ గురువులవద్ద చదివి సంపాదించినవి

కావు. అందువలననే భాషాప్రయోగమునందు ఈత డతిస్వతం-త్రుడుగ కనపడుచుండును. ఈతనికి గురూపదేశము నిమిత్తము మాత్రమే. జన్మసిద్ధమై వెలికి ఉబుకపోవుచు గట్టులొరచుకొను చున్న శక్తి, జ్ఞాన ప్రవాహములకు ఆగురూపదేశము అడ్డుకట్ట మాత్రము తొలగించినది. విద్యలన్నియు

"తాం హంసమాలాః శరదీవ గంగాం మహౌషధిం నక్తమివాత్మభాసః।
స్థిరోపదేశాముపదేశకాలే ప్రపేదిరే ప్రాక్తనజన్మవిద్యాః॥

(కుమారసంభవము 1-30)

అన్నట్లు కాలము కాచుకొనియుండి, గురూపదేశము నెపముగా తమకుతామే లోకముపై విసరుకొని వచ్చినవి. క్రొత్తగా ఈతని ఆత్మలో జ్ఞాన ముత్పాదింపబడలేదు. ఈతనికి గురువైనమహాత్ముడు ధన్యుడు. అల్పపరిశ్రమతో అనల్పమైనఫలమును సాధింపగలిగి-నాడు. అదే మనకు లభించినఈసంకీర్తనల రాశి.

శరీర జీవాత్మపరమాత్మలచర్చయే ప్రధానముగ వేదాంత మునకు సంబంధించినది. తక్కిన లోకనిందమొదలైనవి, తనకున్న విరక్తికి సూచకములుగా, హేతువులుగా మాత్రమే ఉపయోగపడు చుండును. జన్మము (దానికి సంబంధించిన శరీర సంసారచింత), మరణము (దానికి సంబంధించిన రోగనరక పునర్జన్మములు), జ్ఞానము (దానిని పొందుటకు దగిన జ్ఞాన-ధ్యాన-భక్తి-యోగ సంకీర్తనాది క్రమము) ఇవన్నీ అన్నమయ్యకీర్తనలలో విపులముగ చర్చింపబడినవి. ఈ దేహాత్మైకచర్చ అన్ని వేదాంతములకు సమమైనను, ముక్తిస్వరూ-పము, దానికి సంబంధించినసాధనసంపత్తిమాత్రము ప్రతిమతము-నందును భిన్న భిన్నముగ మారుచుండును. మతము లెన్నియో పుట్టినవి పుట్టు చున్నవి. చచ్చినవి చచ్చుచున్నవి. కాని శ్రుతి స్మృతి ప్రమాణ బలముతో నిలిచిన మతములు ద్వైతాద్వైత విశిష్టాద్వై-తములు మూడే

జీవాత్మ పరమాత్మలు శాశ్వతముగ వేరు వేరని చెప్పినది ద్వైతము. జీవాత్మ పరమాత్మలకు దశాభేదమే కాని వస్తువు ఒక్కటే అనునది అద్వైతము. జీవాత్మ పరమాత్మలు ఒక్కటే అయినను వాటి-సంబంధము శరీరశరీరిభావముతో కూడినది. శరీరి ప్రధానము శరీరమప్రధానము. శరీరము శరీరిని ఆశ్రయించియుండునది అని చెప్పునది విశిష్టాద్వైతసిద్ధాంతము. ఇదియే అన్నమయ్యమతము.

శ్రీరాగం

దేహము దా నస్థిరమట దేహి చిరంతనుఁడౌనట
  దేహపుమోహపునేఁతలు తీరుట లెన్నఁడొకో. ॥ పల్లవి ॥

కన్నులఁ బుట్టినకాంక్షలు కప్పికదా దుర్వేధల
  కన్నులు మనసునుఁ దవియక గాసిఁబడిరి జనులు
  తన్నెఁక నెరుఁగుట లెన్నఁడు తలఁపులు దొలఁగుట లెన్నఁడు
  తిన్ననిపరవశములచేఁ దిరుగుట లెన్నఁడొకో ॥ దేహ ॥

సిగ్గులుదొలఁగనియాశలఁ జిక్కకదా దుర్మానపు-
  సిగ్గులయెగ్గులచేతను చిక్కువడిరి జనులు
  సిగ్గులు దొలఁగుట యెన్నఁడు చిత్తములోనౌటెన్నఁడు
  తగ్గులమొగ్గులనేఁతలు తలఁగుట లెన్నఁడొకో ॥ దేహ ॥

మనసునబుట్టినయాతఁడు మనసునఁ బెనగొని తిరుగఁగ
  మననే తానగుదైవము మరచిరి యందరును
  అనయము తిరువేంకటపతి యాత్మఁ దలఁచి సుఖింపుచు
  ఘనమగు పరమానందము కలుగుట లెన్నఁడొకో ॥ దేహ ॥

(ఈసంపుటము. పాట 136)

దీనినే వైష్ణవ సిద్ధాంతమనికూడ చెప్పుచుందురు. విష్ణువు తప్ప మిగతా ప్రపంచమంతా (సర్వదేవతలతో సహా) ఈమతమున అప్రధానమే. ఇతరదేవతారాధనము అపచారముగనే భావింపబడుచున్నది.

బౌళి

అన్నిటా నీ వంతర్యామివిఅవుట ధర్మమే అయినాను
యెన్నఁగ నీవొక్కఁడవేగతియని యెంచికొలుచుటే ప్రపన్న
సంగతి ॥ పల్లవి ॥

యేకాంతంబున నుండినపతిని యెనసిరమించుటే సతిధర్మంబు
లోకమురచ్చలోనుండినపతి లోఁగొని పైకొని(న?) రానట్లు;
యీకొలఁదులనే సర్వదేవతలయిన్నిరూపులై నీవున్నప్పుడు
కై కొని నిను బహుముఖములఁ గొలుచుట గాదు పతివ్రత
ధర్మంబు ॥ అన్ని ॥

పూనినబ్రాహ్మణులలోపలనే నినుఁ బూజించుట వేదోక్తధర్మము
శ్వానకుక్కుటాదులలోపల నిను సరిఁ బూజించఁగరానట్లు,
యీనియమములనె ప్రాకృతజనులను యీశ్వర నీశరణాగత
జనులను
కానక, వొక్కట సరిగాఁజూచుట కాద(దీ?) వివేకధర్మంబు
॥ అన్ని ॥

శ్రీవేంకటపతి గురువనుమతినే సేవే నాకును శిష్యధర్మము
అవలనీవల నితరమార్గములు యాత్మలోన రుచిగానట్లు.
భావింపఁగ సకలప్రపంచమును బ్రహ్మం సత్య జ్ఞాన మనంతము
కై వశమై యిన్నిటా వెనుతగులు కాద(దీ?)వివేకధర్మంబు
॥ అన్ని ॥

(ఈసంపుటము. పాట 386)

వీరికి అన్నిటికంటె హరిభక్తిమిన్న, అన్నిటికంటె వైష్ణవము మిన్న.

సామంతం

సులభమా మనుజులకు హరిభక్తి
వలనొంది మరికదా వైష్ణవుఁడౌట ॥ పల్లవి ॥

కొదలేనితపములు కోటానఁగోటులు-
నదన నాచరించి యటమీఁద
పదిలమైనకర్మబంధములన్నియు
వదలించుకొనికదా వైష్ణవుఁడట ॥సుల॥

తవివోవియోగతంత్రములు లక్షలసంఖ్య
అవఘుఁడై చేసినయటమీఁద
జననములన్నిట జనయించి పరమపా-
వనుఁడై మరికదా వైష్ణవుఁడౌట ॥సుల॥

తిరిగితిరిగి పెక్కుతీర్థములన్నియు-
నరలేక సేవించినటమీఁద
తిరువేంకటాచలాధిపుఁడైనకరిరాజ-
వరదునికృపఁగదా వైష్ణవుఁడౌట ॥సుల॥

(ఈ సంపుటము. పాట 144)

వైష్ణవమునకు తానూహించిన లక్షణములను ఈ క్రింది విధముగ అన్నమయ్య పాడినాడు.

ఆహిరి

మదమత్సరము లేక మనసుపేదైపో
పదరినయాసలవాఁడువో వైష్ణవుఁడు ॥పల్లవి॥

ఇట్టునట్టుఁ దిరిగాడి యేమైనాఁ జెడనాడి
పెట్టరంటాఁ బోయరంటాఁ బెక్కులాడి
యెట్టివారినైనా దూరి యెవ్వరినైనఁ జేరి
వట్టియాసలఁబడనివాఁడువో వైష్ణవుఁడు ॥మద॥

గడనకొరకుఁ జిక్కి కాముకవిద్యలఁ జొక్కి
విడిపి నేమైనాఁ గవి నిక్కినిక్కి
వొదలిగుణముతోడ వుదుటువిద్యలఁ జాల
వదదాఁకి బదలనివాఁడువో వైష్ణవుఁడు ॥ మద ॥

అవల వారులఁ జెడనాడఁగ వినివిని
చేవమీరి యెవ్వరినిఁ జెడనాడక
కోవిదు శ్రీవేంకటేశుఁ గొలిచి పెద్దలకృప
వావివర్తనగలవాఁడువో వైష్ణవుఁడు ॥ మద ॥

(ఈసంపుటము. పాట 59)

ఈలక్షణము ఇంచుమించు అధ్యాత్మికిని సంబంధించినదే.

వేదాంతులకు సహజమైనసంసారనింద ఈతని అధ్యాత్మ-కీర్తనలలో విశిష్టమైనస్థానము నాక్రమించియున్నది. ఈతని సంసార-దూషణమును వినినచో మహాభోగికూడ విరక్తుడుకాక తప్పదు. దీని సారమేనేమో కవికర్ణరసాయనములోని ఈ క్రిందిపద్యము.

గీ॥ యతి విటుఁడు గాకపోవు పెట్లస్మదీయ-
కావ్యశృంగారవర్ణ నాకర్ణనమున
విటుఁడు యతిగాక పోఁడు వెస మదీయ-
కావ్య వైరాగ్యవర్ణ నాకర్ణనమున

(కవికర్ణరసాయనము. పీఠిక - 22.)

అన్నమయ్యకు తన గురువులవలన వచ్చిన వైష్ణవమతభక్తి. దానివలన తాను సాధించినసుగతి, చాలగొప్పగా తెలియుచున్నది. ఆమతదీక్ష తనను ఎంతవానిగా జేసినదో

శ్రీరాగం

అదిగాక నిజమతం బదిగాక యాజకం-
బదిగాక హృదయసుఖ మదిగాక పరము ॥ పల్లవి ॥

అమలమగువిజ్ఞానమనుమహాధ్వరమునకు-
నమరినది సంకల్పమనుమహాపశువు
ప్రమదమనుయూపగంబమున విశసింపించి
విమలేంద్రు(ద్రి?)యాహుతులు వేల్పంగవలదా ॥ అది ॥

అరయ నిర్మమకార మాచార్యుఁడై చెలఁగ
వరుసతో ధర్మదేవత బ్రహ్మగాఁగ
దొరకొన్న శమదమాదులు దానధైర్యభా-
స్వరగుణాదులు విప్రసమితిగావలదా ॥ అది ॥

తిరువేంకటాచలాధిపునిజధ్యానంబు
నరులకును సోమపానంబు గావలదా
పరగ నాతనికృపాపరిపూర్ణ జలధిలో
నరుహులై యవభృథం బాడంగవలదా ॥ అది ॥

(ఈసంపుటము, పాట 40)

అనుపాటవలన తెలియుచున్నది. ఇందులో పేర్కొన్నవిషయము-లన్నియు యోగవాసిష్ఠాదులలో తపస్వి లక్షణములుగా చెప్పబడినవి. విశిష్టాద్వైతమతదీక్ష లోకోత్తరమగుతపమే అని అన్నమయ్యా-విశ్వాసము. ఇందు జ్ఞానము, సంకల్పము, ఆనందము, ఇంద్రియములు, నిర్మమకారము, ధర్మదేవత, శమదమాదులు, వేంకటేశ్వరుని ధ్యానము యివన్నియు యజ్ఞమునకు వలసినసర్వాంగములుగా రూపింపబడి, ఆయావస్తువులకు తగినక్రియలతో పరిపుష్టములై యజ్ఞపరి-సమాప్తిలో జరుగుఅవభృథస్నానము తీర్థముగా, స్వామికృప పరి

పూర్ణ జలధిగా పర్యవసించినది. ఇంతటి మహాయాగము జరిగి, ఈ-యవభృథము ముగిసిన వెనుక ఈ యజ్ఞ ఫలముగా సిద్ధించునది శుద్ధ-కైవల్యమే. దానికై అన్నమయ్య అఱ్ఱులుసాచి సంకీర్తనాత్మకమైన-తపము చేసినాడు

ఈతడు సంసారముతో ఎంతబాధపడినాడోకాని దానిపై ఈతని కేర్పడినవిరక్తి, దానిని దూషించుటకై యితడు ప్రయోగించిన దబంధము, ఏ మాత్రము విజ్ఞానమున్నవానికైన దాని-వలన కలిగెడి సదుపదేశసిద్ధీ, ఇవన్నీ కలసి యీతనిలోకమర్మజ్ఞతను చాటుచున్నవి.సంసారనింద

భైరవి

సదిఁబెట్టెఁ గటకటా సంసారము । చూడ -
    జదధిలోపలియీఁత సంసారము ॥ పల్లవి ॥

జమునోరిలో బ్రదుకు సంసారము । చూడ
    చమురుదీసినదివ్వె సంసారము
    సమయించుఁబెనుదెవులు సంసారము చూడ
    సమరంబులో మనికి సంసారము ॥ సది ॥

సందిగట్టినతాడు సంసారము చూడ
    సందికంతలతోవ సంసారము
    చందురునిజీవనము సంసారము చూడ
    చందమేవలెనుండు సంసారము ॥ సది ॥

చలువలోపలివేఁడి సంసారము చూడ
    జలపూఁతబంగారు సంసారము
    యిలలోనఁ దిరువేంకటేశ నీదాసులకు
    చలువలకుఁ గడుఁజలువ సంసారము ॥ సది ॥

(ఈ సంపుటము - పాట 199)

శ్రీరాగం

ఇదివో సంసార మెంతసుఖమోకాని
తుదలేనిదుఃఖమనుతొడవు గడియించె ॥ పల్లవి ॥

పంచేంద్రియంబులనుపాతకులు దనుఁదెచ్చి
కొంచెపుసుఖంబునకుఁ గూర్పఁగాను
మించి కామంబనెడి మేఁటితనయుండు జని-
యించి దురితధనమెల్ల గడియించె ॥ ఇది ॥

పాయమనియెడిమహాపాతకుఁడు తనుఁ దెచ్చి
మాయంపుసుఖమునకు మరుపఁగాను
పోయగపుమోహమనుసుతుఁ దేచి గుణమెల్లఁ
బోయి యీనరకమనుపురము గడియించె ॥ ఇది ॥

అతిశయుండగువేంకటాద్రీశుఁడనుమహా-
హితుఁడు చిత్తములోన నెనయఁగాను
మతిలోపల విరక్తిమగువ జనియించి య-
ప్రతియయి మోక్షసంపదలు గడియించె ॥ ఇది ॥

(ఈ సంపుటము - పాట 308)

అన్నమయ్యకు శ్రీ వేంకటేశ్వరుఁడు ఆరాధ్యదైవమైనను అరమరలేని నెచ్చెలికాడుగాగూడ చెల్లినట్లు అతనిఅధ్యాత్మ శృంగార-సంకీర్తనలవలన తెలియుచున్నది. అందువలననే శృంగారసంకీర్తన-లందు అతనితో పచ్చిపచ్చిమాటలసంభాషణమునకుగూడ వెను-దీయడు. అట్లనే అధ్యాత్మమునందు వ్యాజనిందగనో, వ్యాజస్తుతిగనో అతనిని ఎత్తిపొడుచుటకు, తన పరోక్ష దైన్యమును చూపుటకు ఇంతవర కెవ్వరు చవిచూడనిరీతిలో తిట్లు దీవనలు సాగించుచుండును. తిట్లతో దీవనలు సాగించినది :—

ముఖారి

సేవింతురా యితవిఁ జెలఁగి పరు; లిట్లనే
కావించె మమ్ము నెక్కడిదైవ మితఁడు ॥పల్లవి॥

పాలచవి యితఁదెఱుఁగు పాలఁ బవళించ గో-
పాలుఁడని నేమితవి భజియించఁగా
పాలుపడి తల్లిచనుఁబాలుసహితంబు నే-
కాలమునుఁ బాపె నెక్కడిదైవ మితఁడు ॥సేవిం॥

పుట్టింపఁ దానె మఱి పురుషోత్తముఁడు మంచి-
పుట్టువొసగీననుచుఁ బూజించఁగా
పట్టుకొని మముఁ దెచ్చి బలిమిఁ బుట్టువులెల్లఁ
గట్టిపెట్టించె నెక్కడిదైవ మితఁడు ॥సేవిం॥

కర్మకర్తాఁడని కడలేనిపుణ్యముల-
కర్మఫలములు దనకుఁ గైకొలుపఁగా
కర్మగతిఁ దెచ్చి వేంకటవిభుఁడు మావుభయ-
కర్మములఁ జెరిచె నెక్కడిదైవ మితఁడు ॥సేవిం॥

(ఈ సంపుటము పాట - 283)

చనవుబలముకొలది స్వామిని నిలదీసి అడిగిన ఖండితవాది తత్త్వమునకు:—

ధన్నాసి

సామాన్యమా పూర్వసంగ్రహంబగుఫలము
3—1 నేమమునఁ బెనగొనియె నేఁడు నీవనక ॥పల్లవి॥

జగతిఁ బ్రాణులకెల్ల సంసారబంధంబు
తగుల బంధించుదురితంపుఁగర్మమున
మగుడ మారుకుమారు మగువ నీపురముపై
తెగికట్టి రెవ్వరో దేవుండవనక ॥ సామా ॥

పనిలేక జీవులను భవసాగరంబులో
మునఁగ లేవఁగఁజేయుమోహదోషమున
పనిపూని జలధిలోఁ బంధఁబెట్టిరి నిన్ను
వెన కెవ్వరో మొదలివేలుపనక ॥ సామా ॥

వుండనియ్యక జీవనోపాయమున మమ్ము
కొండలను గొబ్బల తతిగొని తిప్పుఫలము
కొండలను నెలకొన్నకోనేటిపతివనఁగ-
నుండవలసెను నీకు నోపలేననక ॥ సామా ॥

(ఈ సంపుటము — పాట 200)

సాళంగనాట

ఎట్టివారికినెల్ల నిట్టికర్మములు మా-
యెట్టివారికి నింక నేది తోవయ్యా ॥ పల్లవి ॥

పాముఁ జంపినయట్టిపాతకమునఁ బెద్ద-
పాముమీఁద నీకుఁ బవళించవలసె
కోమలిఁ జంపినకొఱఁతవల్ల నొక్క-
కోమలి నెదఁబెట్టుకొని యుండవలసె ॥ ఎట్టి ॥

బండి విఱిచినట్టిపాతకమునఁ బెద్ద-
బండిబోయిఁడవై పనిసేయవలసె
కొండ వెఱికినట్టిగుణమునఁ దిరుమల-
కొండమీఁద నీకుఁ గూచుండవలసె ॥ ఎట్టి ॥

(ఈ సంపుటము - పాట 277)

ఈ పాటలలోనిరుచి నేను వేరుగా పండితులకు వినతిచేయవలసిన పనిలేదు. అందులో 298 వ పాటలోని వ్యాజనింద, 200 వ పాట లోని పరోక్షదైన్యము, 277 వ పాటలోని కర్మఫలము తోయరాకుంటయు స్పష్టముగ తెలియుచున్నది. ఈ పాటలలో ఎగతాళి తొంగిచూచుచున్నను, కల్పనముమాత్రము అచుంబితముగా కనబడుచున్నది.

అన్నమయ్యాది చదివినేర్చిన వేదాంతము కాదని, భగవద్భక్తమై జన్మసిద్ధమైనదేనని, గురూపదేశము దానికి మెరుగుమాత్రమేయని తెలియుచున్నది. అధ్యాత్మ సంకీర్తనములకుగాని, శృంగారసంకీర్తన ములకుగాని ఈయనరచనలో ఉపక్రమ-క్రమవృద్ధి-ఉపసంహారములు మొదలగు ప్రతిపాదసహజలక్షణములు ఎక్కడా కానరావు. ఏ వేళకు ఏ భావము ఎట్లు తోచితే అట్లు దానిని స్వతంత్రముగ నడిపించినాడు.

కొన్నిపట్టులందు పరమతదూషణము, స్వమతభూషణము రెండును కనబడుచున్నవి. అందులోను ఇతరమతములకంటె అద్వైతమునే అక్కడక్కడ తాకి ఖండించినట్లు తోచుచున్నది.

మలహరి

సహజాచారములెల్లా సర్వేశ్వరునియాజ్ఞే
అహమించి నమ్మకుండు టదియే పాషండము ॥ పల్లవి ॥

విద్ధరించువావిచేతినిమ్మపంటివలెనే
చద్దికర్మములు తానే జారితే జారె
పొద్దువొద్దు తనలోన భోగకాంక్షలుండఁగాను
అద్దలించి కర్మమొల్లననుటే పాషండము ॥ సహ ॥

కలగన్నవాఁడు మేలుకనినటువలెనే
తలఁగి ప్రపంచ మెందో దాఁగితే దాఁగె
యిల నీదేహము మోఁచి యుంతాఁ గల్లలనుచు
పలికి తప్పనడచేకావమే పాషండము ॥ సహ ॥

ధర నద్దముచూచేటితనరూపమువలె
గరిమతోఁ దనయాత్మ కంటేఁ గనె
సరుప శ్రీవేంకటేశుసాకార మటు గవి
కరఁగి భజింపలేవికష్టమే పాషండము ॥ సహ ॥

(౪ సంపుటము - పాట 481)

ఇందు 2-వ చరణమున, ఆత్మదర్శనమైనను వేంకటేశ్వరుని సాకారదర్శనము ఒల్లననుట మహాపాతకముగ పాషండపద్ధతిగ కీర్తింపబడినట్లున్నది. పాట అంతా ఈ ధోరణిలోనే నడచినదనుట స్పష్టమే. అట్లనే వైష్ణవమును, శరణాగతిని, దాసభక్తిని పెద్దగా కొండాడినపట్టులు దండిగ గలవు. మచ్చునకు ఒకటి రెండు. మొద టిది వైష్ణవ సిద్ధాంత భక్తికి, రెండవది శరణాగతికి- దాసభక్తికి గురుతుగా ఇవ్వబడినవి.

మలహరి

వలెననువారిదె వైష్ణవము యిది
వలపుఁదేనెవో వైష్ణవము ॥ పల్లవి ॥

కోరిక లుడుగుచు గుటి నిన్నిటిపై
వైరాగ్యమెపో వైష్ణవము
సారెకుఁ గోపముఁ జలమునుఁ దనలో
వారించుటవో వైష్ణవము ॥ వలె ॥

సుడిగొను దేహపుసుఖదుఃఖములో
వడిఁ జొరనిదెపో వైష్ణవము
ముడివడి యింద్రియములకింకరుఁడై
వడఁబడనిదెపో వైష్ణవము ॥ వలె ॥

వుడుటునఁ దనసకలోపాయంబులు
వదలుటపో నిజవైష్ణవము
యెదుటను శ్రీవేంకటేశ్వరునామము
వదనము చేర్చుట వైష్ణవము ॥ వలె ॥

(ఈ సంపుటము పాట 405)

గుండక్రియ

మఱిగి వీరెపో మాదైవంబులు
కెరలినహరిసంకీర్తనపరులు ॥ పల్లవి ॥

వినియెడివీనులు విష్ణుకథలకే
పనిగొందురు మాప్రపన్నులు
కనియెడికన్నులు కమలాక్షునియం-
దనువుపరతు రటు హరిసేవకులు ॥ మఱి ॥

పలికెడిపలుకులు పరమాత్మునికై
యలవరతురు శరణాగతులు
తలఁచేటితలఁపులు ధరణీధరుపై
నిలకొలుపుదు రాజదియ్యులు ॥ మఱి ॥

కరముల శ్రీపతికైంకర్యములే
మురియుచుఁ జేతురు ముముక్షులు
యిరవుగ శ్రీవేంకటేశ్వరుమంటమే
సిరుల నమ్ముదురు శ్రీవైష్ణవులు ॥ మఱి ॥

(ఈ సంపుటము పాట 402)

ఇప్పటికి అన్నమయ్య వేదాంతస్వరూపమును సంగ్రహముగ చూపితిని. తక్కినదంతయు సహృదయులు గ్రంథముతో తెలిసికొనగలరు.

## అద్వైతవాసన

అన్నమయ్య నందవరీక వంశమునకు చెందినస్మార్త-బ్రాహ్మణుడు కావున, అతడు కులానుగతముగా అద్వైతి. అది తన-పుట్టుకతో గట్టి వైష్ణవముగా మారినది. కాని కొన్ని పట్టులందు వంశక్రమముగా వచ్చినఅద్వైతవాసనబిడ్డు ఈతనిని వదలలేదని తోచుచున్నది.

అద్వైతులు, మాయవలన కనపడే ప్రపంచమంతా అసత్యమనీ, ప్రకృతి అంతటిలో బయటికి కనబడనిపరమాత్మతత్త్వమే సత్యమనీ చెప్పుచున్నారు. అందువలననే ఇతరమతస్థులు అద్వైతులను మాయా-వాదులని నిందించుటయు గలదు.

> అజోఽపి సన్నవ్యయాత్మా భూతానా మీశ్వరోఽపి సన్।
> ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా॥
>
> (భగ - అ 4 - శ్లో 6)

> దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా।
> మామేవ యే ప్రపద్యన్తే మాయామేతాం తరన్తి తే॥
>
> (భగ - అ 7 - శ్లో 14)

ఇత్యాదిస్థలములందు మాయాశబ్దార్థవిషయమున ఆయామతము-లందు వ్యాఖ్యానములు భిన్నముగ నుండుటయు స్పష్టమే.

అన్నమయ్య అక్కడక్కడ మాయను ప్రస్తావించుటవలన, ప్రపంచమును అనిత్యముగ చెప్పుటవలన, దశావతారములందు

బుద్ధావతారమును పలుతావుల కీర్తించుటవలనను, 465వ పాటలో జీవన్ముక్తావస్థను కొండాడుటవలన ఇతనికి జన్మాంతరాద్వైతవాసన ఇంకను పూర్తిగా వదలలేదేమో అనిపించుచున్నది.

సాళంగం

పుట్టుమాలినబరుబోఁకిపి నన్నుఁ
దిట్టే వదేమోసి దిమ్మరిమాయ ॥ పల్లవి ॥

ఒరపులాడక పోవె వోసి మాయ నాతోఁ
దొరలేవు నిను ముట్ట దోసము
వెరపించే వేమోసి విష్ణుభక్తినంటా-
నెరఁగనఁటే నీయేతు లిన్నియును ॥ పుట్టు ॥

పుదుటు చెల్లదు పోపో వోసి మాయ నా-
యెదుర మాఁటలు నీకు నేఁకనేలే,
వదరేవు హరిభక్తివనిత, తెలియరు, నే-
నిదురవుచ్చినవారు నీవు నా కెదురా ॥ పుట్టు ॥

వొల్లవటే జీవ మోసిమాయ నీ-
కల్లలిన్నియును లోక మెఱుఁగును,
నల్లనివిభునిమన్ననభక్తినంటాఁ
జెల్లఁబో పాపపుచేఁదు మేయకవే ॥ పుట్టు ॥

పూరకుండవుగా వోసిమాయ నిన్నుఁ
బేరఁ బిలువము గుంపెనలాడేవు,
నారాయణభక్తినాతి, నన్నును నిన్నుఁ
గోరి యుంచదు నెఱుఁగుదు రేల పోవే ॥ పుట్టు ॥

వోపవు ననుఁజూచి వోసి మాయ నా-
తోవ వచ్చినను నొత్తువు నీవు
శ్రీ వేంకటగిరిదేవునిభక్తి నా-
హావళికే నిన్ను నలమి రిందరును ॥ పుట్టు ॥

(ఈ సంపుటము పాట – 107)

ఈకీర్తనము మాయా, విష్ణుభక్తిసంవాదముగా నడచినది. ఇది ప్రబోధచంద్రోదయ, సంకల్పసూర్యోదయనాటకములపరి-శీలనఫలితముగా తోచుచున్నది.

కేదారగౌళ

పరమాత్ముని నోరఁ బాడుచును యిరు-
వరులు గూడఁగఁ దోసి దంచీ మాయ ॥ పల్లవి ॥

కాలఁది బ్రహ్మాండపుకుందెనలోన
కలికి జీవులనుకొలుచు నించి
కలికిదుర్మోహపురోఁకలి వేసి
తలఁచి తనవులను దంచీ మాయ ॥ పర ॥

తొంగలిరెప్పలు రాత్రులుఁబగలును
సంగడికనుఁగవ సరిఁదిప్పుచు
చెంగలించి వెసఁ జేతులు విసరుచు
దంగుడుబియ్యముగా దంచీ మాయ ॥ పర ॥

అనయముఁ దిరువేంకటాధీశ్వరుని
పనుపడి తనలోఁ బాడుచును
ఘనరి విజ్ఞానజీవులనెడిబియ్యము
తనర నాతనికియ్య దంచీ మాయ ॥ పర ॥

(ఈ సంపుటము పాట 180)

ఇందు మాయాకార్యములు స్పష్టముగ వింగడింపబడినవి. తుదకు ఆ-మాయ శుద్ధవిద్యగా మారి, ప్రాణులను విజ్ఞానులుగా చేసి, స్వామికి సమర్పించుచున్నట్లు వర్ణింపబడినది.

ఇదిగాక నరసింహావతారవర్ణనముగల 259 వ పాటలో "నమకచమకహిత నారసింహా" అని వర్ణించుటచే, స్మార్త సంప్ర-దాయ మింకను ఈతనిలో మాసినట్లు గనపడదు. స్మార్తు లీనాటికీ నృసింహాపూజయందు నమకచమకములను వేదమంత్రములతో అభి-షేకించుట కలదు. మంత్రశాస్త్రమునందు, అద్వైతసంప్రదాయ-మునందును నరసింహమూర్తి హరిహరావతారము. "ఆ కంఠం విష్ణు రూపాయ అత ఊర్ధ్వం శివరూపిణే" అని కలదు. శృంగారకీర్తన-లందు పెండ్లిని వర్ణించుసందర్భములో తలంబ్రాలు, నాగవల్లి, ఐరేని-కుండలు మొదలైన సంప్రదాయములు ఈతని కీర్తనములలో కొల్లలు. అవి నేటి దాక్షిణాత్య వైష్ణవులందు కానరావు.

## నవ నారసింహులు

అన్నమయ్యకు వేంకటేశ్వరస్వామివలెనే బాగా మనసుపట్టిన-దైవము అహోబలనరసింహస్వామి. అన్నమయ్య వేదాంతవిద్యా-భ్యాసము అహోబలములోనే జరిగినట్లు చెప్పుచున్నారు. అందులో నవనారసింహులుగా ప్రసిద్ధిచెందినమూర్తులన్నింటిని ఒక్కపాటలో పేర్కొన్నాడు.

### పాట

నవనారసింహా నమో నమో
భవనాశితీర యహోబలనారసింహా ॥ పల్లవి ॥

సతతప్రతాప రౌద్రజ్వాలానారసింహా
వితతవీరసింహవిదారణా
అతిశయకరుణ యోగానంద నరసింహ
మతిశాంతపుకానుగుమావినారసింహా ॥ నవ ॥

మరలి బీభత్సపుమట్టెమళ్లనరసింహా
నరహరి భార్గోటినారసింహ
పరిపూర్ణశృంగార ప్రహ్లాదనరసింహ
సిరుల నద్భుతపులక్ష్మీనారసింహ ॥ నవ ॥

వదనభయానకపువరాహనరసింహ
చెదరనివై భవాలశ్రీనరసింహా
అదన శ్రీవేంకటేశ అందు నిందు నిరవైతి
పదివేలురూపములబహునారసింహ ॥ నవ ॥

(ఈ సంపుటము –పాట 458)

ఈ నవనారసింహులను గూర్చి

"జ్వాలా౽ హోబల మాలోల క్రోడ కారంజ భార్గవాః
యోగానంద ఛత్రవట పావనా నవమూర్తయః

అని పెద్దలు కీర్తించియున్నారు. ఈతని వాఙ్మయమునందు నరసింహ-స్వామివర్ణన పెక్కుతావుల కనపడుచుండుటయు ఈతని నృసింహ-భక్తి కొకతార్కాణము. ఏ మూర్తిని వర్ణించినా వేంకటేశ్వరునితో అభేదాధ్యవసాయము చేయుట ఈతనికి పరిపాటి.

## దశావతారములు

ఈతడు అధ్యాత్మ శృంగార సంకీర్తనలన్నింటియందును దశావతారములను చిత్ర చిత్ర పదబంధములతో, వింత వింతఅర్థసంద-

దర్పములతో, అలంకారసంపదతో వర్ణించియున్నాడు. అధ్యాత్మ-కీర్తనల మొదటివంద రేకులలోని 31 వ రేకులోమాత్రము 'అవతా-రాలు' అను శీర్షిక క్రింద దశావతారములు వర్ణింపబడినవి. తక్కిన స్థలములందంతటా శబ్దచమత్కార, అర్థచమత్కారములనుబట్టి మనమే ఊహించుకొనవలసినదే. ఆయాపట్టులందు పాదదీపిక (Foot Notes) లందు 'ఇందు దశావతార సమన్వయము కలదు' ఇత్యాదిగా సూచించియున్నాను.

తునుకతునుక తేటతెలుగుపదములతో ఈ క్రిందిపాటలో ఎంత చక్కగా దశావతారములను వర్ణించియున్నాడో చూడవచ్చు.

అవతారాలు - సామంతం

తానే కాకెవ్వరు మాకు దాతయు దైవము; తన-
లోనఁ బెట్టుకొని మాకు లోనైనవాఁడు ॥పల్లవి॥

చదివించి, కూడుపెట్టి, జారకుండ నిల్లుగట్టి,
బెదురులేనిబుద్ధి పిన్ననాఁడే చెప్పి,
యెదిరి నడిగి, ద్రవ్యమిది గొమ్మనుచు నిచ్చి,
పదిలమై తమ్ముఁ బాలించువాఁడు ॥తానే॥

మోహవియోగమ్ము, మోహానురాగమ్ము,
దేహవిభాగంబు దెలిపిన కలికి
ఐహికమున వేంకటాధీశుఁడై సర్వ-
దేహరక్షకుఁడై తిరుగుచున్నాఁడు. ॥తానే॥

(ఈ సంపుటము పాట - 192)

ఇందు

"మత్స్యః కూర్మోవరాహశ్చ నారసింహశ్చ వామనః ।
రామో రామశ్చ రామశ్చ బుద్ధః కల్కిరేవచ ॥"

అను దశావతారక్రమము పాటింపబడినవిధానము, భాషా-పాండిత్యమునకు-సంగ్రహాశక్తికి-ప్రతిభాసంపదకు- ఆలోచనాసరళికి తార్కాణము కావచ్చు.

## శబ్ద-అర్థ-వ్యాకరణ చర్చ

**1 అగ్నికరణ :** పాట - 281

ఈపదము అనన్వితముగా ఉన్నదని కాబోలు పూర్వ-ముద్రణమునందు 'అగ్నౌకరణ' గా సవరింపబడియున్నది. అన్ని హోమములను 'అగ్నౌకరణ' మనుటలేదు. శ్రాద్ధమునందు పితృ-దేవతా తృప్తికై చేయు హోమము మాత్రమే అగ్నౌకరణము. అది వైదికపరిభాష. దానిలో తప్పొప్పులచర్చ మనది గాదు. 'అగ్నికరణ' అన్న రేకుపాఠమునకు నాకు తోచిన అర్థమును ఈ పాట-పాదదీపికలో చూపియున్నాను.

**2 ఆలజాలము :** పాటలు 218, 321.

ఈపదము నిఘంటువులలో కానరాలేదు. ఆలజాలంబు= నీరు దండిగా నిండినపుడు, దానిపై మూతిదగ్గర తోకదగ్గర రెండురెండు పొడవైనవెంట్రుకలు కలిగి సన్నని శరీరముతో (సాలెపురుగువలె) ఈదులాడెడు జలచరమా? అనిపించుచున్నది. ఈఅర్థము పాటలోనిప్రకరణమునుబట్టిమాత్రమే నిర్ణయింపబడి-నది. నీటిప్రవాహమునందు కోలాహలముగ తిరుగులాడు ఈజల-జంతువులఆటయే కాబోలు నేటికిని, చాలా ఉత్సాహముతో చెల-రేగిన కార్యక్రమమును చెప్పునప్పుడు 'ఆలజాలంగా వుంది' అని వ్యవహారములో కలదు.

**3 గడిచీటి :** పాటలు 118; 280.

గడి= సీమ, పొలిమేర, సరిహద్దు ఇత్యాదిగా-సూ.ని. ఈ పదముతో కూడినసమాసమే 'గడిచీటి'. ఒకహద్దు పూర్తి అయినదని తెలిపెడి చీటి. ఇంచుమించు Retairment Notice కావచ్చు. ఈ-పాట (280) పల్లవిలో, 'పరుసము సోకినరాగి మొదలగు నాణె-ములు వెండిగనో, బంగారుగనో మారి తన పూర్వరూపమును కోల్పోవుచున్నవి. అవి మరల పూర్వరూపము నందుటలేదు. అట్లే వేంకటేశ్వరుని కొలిచినవారు మరల కర్మబంధములపాలు కావలసిన పనిలేదు.' అని తెలిపినాడు. దాని విస్తృతప్రతిపాదనమే మొదటిచరణములోనికడపటిపాదమగు " గడిచీటిచ్చియు నింకఁ గడమున్నదా' = నీవు పాటింపవలసిన హద్దు పూర్తియైనదని చీటి (certificate) పొందినతర్వాత, మిగత విషయములు (ముందు కార్యమునకు సంబంధించినవి) మరలా ఎందుకు?'' అని అర్థమగుచున్నది. ఈ పాదము పూర్వముద్రణమున ''గడియించి తెచ్చియు నింకఁ గడమున్నదా'' అని మారినది. కారణము తెలియదు.

**4 దంగుడు :** పాట 130

ఈ పదము గ్రంథములందును నిఘంటువులందునుమాత్రము కానవచ్చుచున్నది. ఈ నాటికి తెలంగాణాలో కొంతప్రాంతమున 'బియ్యము దంగినాంయ్' ఇత్యాది వ్యవహారమున్నట్లు వినికిడి. దంచు, అను ప్రేరణచువర్ణాంతమునకు ఇదియే మూలరూపముకావచ్చు. 'వంగు' 'వంచు' వలె సకర్మకచువర్ణాంతములు చాల భాగము ప్రేరణచువర్ణాంతములుగనే భావింపవచ్చు.

**5 వట్టిఁగట్లా :** పాట 280

ఇది పై తెలిపినపాటలో రెండవచరణములోనిది వట్టిఁగట్లా=బ్రహ్మచర్యమా? అనునర్థములో అశ్లీలపదము ప్రయో-

గించినట్లు కానవచ్చుచున్నది. ఈతరగతికవులకు విషయప్రతిపాదన-తీవ్రతలో శ్లీలాశ్లీలములు అంత లెక్కకు రావు. వ్యాసుడే దీనికి ప్రథమోదాహరణము.

వట్టన్ + కట్లా (కట్టులా) అని పదవిభాగమేమో? లేకున్న అరసున్న చింత్యము.

6 సంతపాకలంజ : పాట 282

సంతపాకలంజ = సంతలోనో, సంతప్రక్కనో పాకవేసుకొని వచ్చేపొయ్యేవారికి ఉపయోగపడేవ్యక్తి కావచ్చు. ఇట్టిమాటలు భాణములలో సుప్రసిద్ధములు. "అయి రతిప్రపే" అని ఒకభాణమున సంబోధన. విషయమును స్పష్టముగ చెప్పదలచినపుడు అన్నమయ్య శ్లీల, అశ్లీల మర్యాదకు తావివ్వడనుటకు ఇదియొక ఉదాహరణము.

సాగబ్రహ్మమయాఖ్యుని : పాట 141

'సాగబ్రహ్మమయాఖ్యుని' ఈ క్రీగీతగల భాగము స్పష్టముగా అర్థమగుటలేదు. యతిప్రాసల నిర్బంధముతో ఇట్లుండవచ్చునని సూచించుటకును వీలులేదు.

సొసముఖా : పాట 12

ఈ శబ్దముయొక్క అర్థము కొంత విచారింపవలసియున్నది. కొందరుపండితులు 'సహస్రముఖా' కావచ్చునని సూచించిరి. అది ప్రకరణమునకు అతుకునట్లు లేదు. ప్రకరణమునుబట్టి ఈ శబ్దము-యొక్క అర్థమును విచారింతము.

అది స్వామికి మజ్జనసమయము, అన్నిలోకములలోని వారు గుంపుగకూడి స్వామితో వినోదసంభాషణము సాగించుచున్న–

ట్లున్నది. కాలమునకు తగిన కార్యములను నెరవేర్చుటకు కొందరు నియోగింపబడియుందురు. ఆవెండిగుదెలవారు వచ్చి గుమికూడిన-గుంపును హెచ్చరింపుచు, స్వామికిది మజ్జన సమయమని తెలియ-జేయుచున్నారు. ఇప్పుడును స్వామివారి నివేదన మజ్జనసమయ-ములందు సన్నిధి! సన్నిధి! అని అరచుటకలదు. అనగా స్వామి వారివద్దకు మమ్ము పోనిండు, త్రోవవిడువుడు అనిఅర్థము. ఈ సన్నిధి పదమే అన్నమయ్యనాడు సముఖ (సముఖము) పదముగా నుండిన-దేమో? సన్నిధి! సన్నిధి! అని రెండుసార్లు ఉచ్చరించినట్లే ఆనాడు సముఖము సముఖము (సము ఖ సముఖ) అని ఉచ్చరించు చుండిరేమో? ఆ ద్విరుక్తపదమునే అన్నమయ్య 'సముఖ సముఖకు' బదులు 'సాస ముఖా' అని ఆమ్రేడిత సంధి చేసి యుండవచ్చు. ఇట్టి ప్రక్రియలలో అన్నమయ్య చాల స్వతంత్రుడు. 'వావాదము' వంటిప్రయోగములు ఈతనిలోకలవు. పై విధముగ ఊహించి నేనీపాటక్రింద శబ్దస్వరూ-పమును పాదదీపిక (Foot notes) లో చూపియున్నాను. ఈ పాటలో తరువాత అయాకార్యములందు దేవతలు, సూర్యచంద్రులు, ఆది-శేషుడు నియోగింపబడుటచే ఇది సహస్రముఖశబ్దభవము కాదేమో అనిపించుచున్నది. గుంపును తొలగించునపుడు పో! పో! పో! అని ఏకవచనముగా కాని, పోండి! పోండి! పోండి! అని బహువచనముగా కాని వాడుట సంప్రదాయము. అందువలన 'సందడి విడువుము' లోనిఏకవచనము బాధకము కాదు.

ఇదే శబ్దము అన్నమయ్య ఇట్టిసందర్భముగల మరియొక-పాటలో వాడియున్నాడు. అదికూడ నాఊహకు కారణమే.

బౌళి

సాసముఖా ఒనడె సాసముఖా

ఆసలపరివారము అవధారు దేవా ॥ పల్లవి ॥

మత్తిలి జీవుఁడనేటిమహిమగలుగురాజు
చిత్తమనియెడిపెద్దసింహాసనంబెక్కి
బత్తితోఁ బంచేంద్రియపుపరివారము గొలువ
చిత్తజుపారుపత్యము సేసీ నదివో ॥ సాస ॥

కదుమదించి నహంకారమనేయేనుగపై
యెడనెడ నెక్కి తోలీ నిదె జీవుఁడనురాజు
బడిబడిఁ గర్మముల పౌఁజులు దీర్చరో
వెడమాయపట్టణపువీధుల నేఁగీని ॥ సాస ॥

మించినసంసారమనే మేడలో నేకాంతమున
పొంచి జీవుఁడనేరాజు భోగము భోగించఁగా
అంచెల శ్రీవేంకటేశుఁడనేదేవుఁడు వచ్చి
మంచితనమునఁ దానె మన్నించె నదివో ॥ సాస ॥

(సంపు - 9 - పాట 97)

ఇక్కడగూడ స్వామిసన్నిధికి త్రోవవిడువుమని చెప్పుటయే అర్థముగా కనపడుచున్నది. ఇక్కడ 'దేవా అవధారు' అని విన్నపముకూడ తెలియుచున్నది. ఈపాటలో సంబోధ్యుడు-మన్నించుక్రియలో కర్త కూడ శ్రీవేంకటేశుడే. చాల చక్కగ సాగిన సావయవరూపకము ఈ పాట. పూర్వముద్రణమునందు 'నదె' అను పాఠము ఎట్లుపడినదో చెప్పలేము. రేకులో 'నదె' అనియే కలదు. అది సముఖము! సముఖము నడునడు అనుఅర్థముతో నాఁటిహా కింకను దగ్గరైనది.

మచ్చుకు కొన్నిమాత్రము పీఠికలో చర్చించితిని. అన్నిపాఠ-ములను పాదదీపికలో చూపియున్నాను. గమనింపగలరు.

---

౧. 'నదె' పూ.ము.పా.

ఇట్టి వాఙ్మయమున శబ్దచర్చ ఒకప్రత్యేకవ్యాసంగముగా సాగింపవలసియున్నది.

## నరసింహకవి

కవికర్ణరసాయనకర్త యగు సంకుసాల నరసింహకవి అన్నమాచార్యుల ప్రథమ భార్యాపుత్రుడు కావచ్చునని, కీ॥ శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఊహించిరి.౧ ఈ విషయమునే ఎ. వి. శ్రీనివాసాచార్యులుగారు, "అన్నమయ్యకు తిమ్మక్కవలన నరసింహకవి జన్మించెను. నరసింహకవి 'పాడను వర్ణపద్ధతి జెప్పను, నీడుజోడు లేడని సభలో వాదించి జయించినవాఁ'డని అష్టమహిషీ కల్యాణమున గలదు. ఇతడే కవికర్ణరసాయనమును రచించిన– సంకుసాల నరసింహకవి౨", అని గట్టిగ నిర్ణయించి, అపుటలోనే పై వాక్యములకు క్రింద "తిరుమలమ్మకుమారుఁడైన నరసింగన్న తన తల్లి మరణానంతరము అక్కలమ్మ తనకు సవతితల్లి యగుట, ఆమెకు నీతనికి గిట్టకపోవుట కారణములుగా తాతగారిల్లైన సుంకేసుల (కడపజిల్లా పులివెందుల తాలూకా) చేరియుండును! లేదా సాళ్వ నరసరాయలకు అన్నమయ్యకు గిట్టనిదినములలో సుంకేసుల చేరి–యుండవచ్చును. అచటనుండి యతఁడహోబలము చేరి ఆమఠ–గురువులప్రోత్సాహముతో శ్రీరంగము చేరినట్లున్నాడు! ఈ కారణములచే నతఁడు తాను రచించిన కవికర్ణరసాయనమున తన తల్లిదండ్రులను పేర్కొన లేదేమో!

సుంకేసులలోని నరసింహస్వామి కృపాకటాక్షమున కలిగిన వాఁడగుటచేతనే యతనికి అన్నమాచార్యుల తండ్రి, తాత, ముత్తాతల

౧. అన్నమాచార్య చరిత్ర పీఠిక. పుట. 76.

౨. 16 వ సంపుటము పుట 9, 'అధ్యాత్మ శృంగారసంకీర్తనలు. చి. తి. లాచార్యులవి.

పేళ్లలో ఒకదానిని పెట్టక నరసింహుఁడని యతనికి పేరుపెట్టి-నట్లున్నాఁడు.

కవికర్ణరసాయనపుతాళపత్త్రప్రతులలో దేనియందుఁగాని యవతారికలోను నాశ్వాసాంతగద్యలలోను సుంకేసుల యనికాని సంకుసాల యనికాని లేదు. అది యా తరువాత నెప్పుడు చేరినదో!'' ౧ అని వ్రాయుచు తన సందేహమును స్పష్టముగ వెలిబుచ్చిరి. ఈ క్రింది వ్రాతనుబట్టి పై నిర్ణయముగూడ సందేహాస్పదమేనేమో.

తరువాత ఈ విషయమునే శ్రీ వేటూరి ఆనందమూర్తిగారు ''తాళ్లపాకకవులకృతులు-వివిధ సాహితీప్రక్రియలు'' అను గ్రంథమున 'నరసింహకవి' అను శీర్షికక్రింద, ''పదకవితాపితామహుఁడగు అన్నమాచార్యునకును, విదుషీమణియగు తిమ్మక్కకును కల్గిన సుపుత్రుడే నరసింగన్న నిరుపమాన. సుకవితానిర్వాహకుఁడగు తెనాలి రామకృష్ణ-కవి తన-సమీపకాలమువారగు తాళ్లపాకకవుల నిట్లు-సన్నుతించెను.

కII చిన్నన్న ద్విపద కెఱఁగును
పన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెఱఁగున్
మిన్నంది మొరసె నరసిం
గన్నకవిత్వంబు పద్యగద్యశ్రేణిన్

అతఁడీ పద్యమున తనకు సమకాలికుఁడుగా వర్తిల్లిన చిన్నన్నను, అతని తండ్రియగు పెదతిరుమలాచార్యుని, అతని యన్నయగు నర-సింగన్నను మెచ్చినాఁడు. 'ద్విపదమునకు చిన్నన్న వ్రాలును. పదములకు పెదతిరుమలయ్య వ్రాలును. పద్యగద్య(ని)శ్రేణిని నరసింగన్న మిన్నంది మ్రోగును అని దీని యర్థమనుకొందును' అని శ్రీ ప్రభాకరశాస్త్రిగారు వివరించి, వృద్ధానుశ్రుతిని బట్టి కవికర్ణ-రసాయనకర్తయగునరసింగన్నయే తాళ్లపాకనరసింగన్న కాఁ

---

౧. 16 వ సంపుటము, పుట 9, అధ్యాత్మ శృంగారసంకీర్తనలు.(చి. తి. లాచార్యులవి)

గూడుననునభిప్రాయము బలపరచిరి ౧" అని నిర్ణయించి, అదే పుస్తకము 111 వ పేజీలో "కవికర్ణరసాయనకర్త యాతఁడే యగు-నేని పుత్ర వ్యామోహమున యువనాశ్వుఁడు పరితపించుచుండినట్లా-తనినోట చెప్పింపబడిన పద్యములపై దారును నరసింగన్నకు సంతానము మీఁదిమమకారమును సూచించునవే కాఁగలవు" అని సందేహ మును గూడ వెలిబుచ్చిరి. కీ॥ శే॥ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు నేను కలిసి పనిచేయునప్పుడు, ఈ విషయమై కీ॥ శే॥ నారునాగ నార్యునిద్వారా ఈ విషయము తేల్పవలెనని కొంత ప్రయత్నించి తిమి. అదిగూడా అంతంతమాత్రముననే నిలిచిపోయినది. శర్మ గారును కవికర్ణరసాయనమునందలి వైష్ణవ, శ్రద్ధను విశిష్టాద్వైత సిద్ధాంత ప్రశంసనుబట్టి, ఈతఁడు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు ఊహించినట్లు అన్నమాచార్యునిపుత్రుడే కావచ్చునేమో .యను చుండిరి. కవులచరిత్రమును వ్రాసిన వారెవ్వరు ఈవిషయ మును అంతగాప్రస్తావించలేదు. నరసింగన్న దేశకాలములనుగూర్చి మాత్రమే చర్చించి, రాయల పుత్రికయగు మోహనాంగి కథను విశ్వసింపక కొందరు, విశ్వసించి కొందరు ఖండనమండనములు సాగించినారు.

ఈ సంపుటమును పరిష్కరించునపుడు పై వారి సందేహము లన్నిటిని నిశ్చయముగా మార్చుటకు తగినట్లు ఒకపాట నామతికి తట్టినది.

శ్రీరాగం

బయలు పందిలి పెట్టి పరగఁ జిత్తము గలిగె
దయమాలి తిరుగ నాత్మజుఁ డొకఁడు గలిగె ॥ పల్లవి ॥

---

౧. మా. పుట. 110. తాళ్లపాకకవులకృతులు వివిధ సాహితీ ప్రక్రియలు.

కనుచూపువలన నుడుగనికోరికలు గలిగె
తనుకాంతివలనఁ బరితాపంబు గలిగె
అనుభవనవలన మోహాంధకారము గలిగె
తనివిదీరమివలన తలపోఁత గలిగె ॥ బయ ॥

అడియాసవలన పాయనిచలంబునుఁ గలిగె
కడుమమతవలన చీఁకటి దవ్వఁగలిగె
కడలేనితమకమునఁ గాఁతాళమునుఁ గలిగె
నడుమ నంతటికి మానని[ప్రేమ గలిగె ॥ బయ ॥

తరితీపువలన చిత్త[భ్రాంతి తగఁ గలిగె
విరహంబువలన పురవేదనలుఁ గలిగె
తిరువేంకటాచలాధిపుని కరుణామృతము
పరిపూర్ణమైనయాపద నీఁదఁ గలిగె ॥ బయ ॥

(ఈ సంపుటము-పాట 129)

ఈఅన్నమయ్య పాటలోనిదయమాలినకొడుకు నరసింగన్న యేనా? అని సందేహింపవలసివచ్చుచున్నది. తన కాలము లందలి దురాచారములను, రాజుల ఔద్ధత్యమును, సదసత్సంతానము, సత్పురుషుల బాధలు వగైరా విషయములను అన్నమయ్య సందర్భానుగుణముగ ఒక్కొక్కసారి చెప్పుట కలదు. కావున నేనిట్లు సందేహించితిని.

పై తెల్పినఅందరిసందేహములతోపాటు ఈ క్రొత్త కారణముతో నా సందేహమూ ఒక్కటి. ఈ పాట పల్లవిలోని[కీగీతలో చూపినదితప్ప, మిగిలినపాటలోని, భావమంతయు ఆవిషయమునే గూర్చి చెప్పినట్లు వ్యాఖ్యానించుటకు అంతగా తావులేదు. కాదనుటకును వీలులేదు. కాదంటే పల్లవి చరణముల అర్థములు భిన్నములు కావలసివచ్చును. ఇట్టి హేత్వాభాసములతో మన మీచిక్కుసమస్యను విడదీయలేము. కేవలజన[శుతులు గట్టిగా విశ్వసించుటకు చాలవు.

ఏ కొందరివిషయమో తప్ప కవులచరిత్రములన్నియు ఇట్లే సందేహ-సంరక్షకములు. ఈవిషయమున ఆత డన్నమాచార్యునిపుత్రుడే అనుటకు తగిన ఆధారములు ఎంతగట్టివో, కాదనుటకును అంతకంటె గట్టి కారణములు కనబడుచున్నవి.

1. అంతటిగ్రంథకర్త, అంతసంస్కారిఅయినకవికర్త రసా-యనకర్త నిజముగా అన్నమాచార్యపుత్రుడై యున్నచో, పరమ-భాగవతుడు, పదకవితాపితామహుడు, సుప్రసిద్ధమహాకవి, తనకు దేహమిచ్చినవాడుఅగుతండ్రిని, తనవంశమును పేర్కొనకుండునా?

2. "దయమాలి తిరుగ నాత్మజుఁడొకఁడు గలిగె" అని అన్నమాచార్యుడన్నట్లు వారికుటుంబకలహములేవో వున్నచో తండ్రి పేరు చెప్పుకొనకపోయినను వంశముపేరైన చెప్పుకొనియుండడా?

3 తుదకు తనగోత్రమునైన చెప్పుకొనియుండడా?

4 తాళ్లపాకయను తనఇంటిపేరు, సంకుసాలగా మారుటకు కారణమేమి. మేనమామలైన చెప్పరా? పోనీ వారిపేరైనా చెప్పడా?

5. అతడు తనఇంటిపేరు వాడుకొనకపోయినను ఎవరో పరిష్కర్తలు ఆతనిపేరుకుముందు సంకుసాల అనుపదమును తగిలించిరే యనుకొన్నచో, అది సంకుసాలయే కావలెనా?

6. తెనాలి రామకృష్ణకవిచాటువు తాళ్ల పాకకవుల—వరుసనే చెప్పినదా, లేక పరస్పర సంబంధములేక తనకాలమున ప్రసిద్ధిగన్న కవుల నెవ్వరినైన చెప్పినదా? అనియు సందేహింపవచ్చు. ఆ పద్యములోని చిన్నన్న, పెదతిరుమలయ్య లిద్దరు ఒకవంశము వారుగా నుండుటచే, ఈ నరసింగన్న కూడ ఆవంశమువాడే కావచ్చునని ఊహింపవచ్చుగాని, విధిగా కావలెననునిర్బంధము లేదు కదా.

7. సుంకేసుల సంకుసాలగా ఎట్లు మారినది? సుంకేసుల పేరుతో కడప, కర్నూలు మండలములలో నేటికిని గ్రామములు కలవు. మధ్యకాలములో మాత్రము అది సంకుసాలగా నుండినదా? కావున, కవి కర్ణరసాయనకర్త నరసింగన్న అన్నమాచార్య పుత్రుడే అనే వాదములు, గట్టివెన్నెముకలేనిఊహాలు. ఇంతకూ కవికర్ణరసాయనకర్తనుగూర్చి జలమైనవ్యాసంగము చేసి, దానిపై సారస్వత పట్టభద్రు (పి. హెచ్. డి.) లైన మిత్రులు శ్రీ చలపతిగారు ఈ క్రింది విధముగ పేర్కొనియున్నారు.

"ప్రభాకరశాస్త్రిగారు రామకృష్ణుని చాటువును, అష్టమహిషీ కల్యాణపీఠికను ఆధారము చేసికొని సంకుసాల నరసింహాకవి అన్నమయ్యపుత్రుడని అభిప్రాయపడిరి. సుంకసాల తిరుమలకవి తన'భాగవతవైభవము' అనుద్విపదగ్రంథమున తాను నరసింహాకవి మనుమడనని,

'సుంకసాలకులాబ్ధిసోమ విష్కామ
పంకజోదరపాదభక్త్యేకధామ
సమిత విద్వజ్జననరసింహపౌత్ర
రమణీయగుణగణ రఘునాథపుత్ర
తిరుమలశుభనామధేయప్రణీత —
వరకావ్యమగుభాగవతవైభవమున'

అనుద్విపదపంక్తులలో చెప్పుకొనెను. ఇందు పేర్కొనబడిన నరసింహులెవరు? 'సుంకసాల' అని తిరుమలకవి పేర్కొనియుండుటచే ఇతడే సంకుసాల నరసింహాకవియని చెప్పవచ్చును. నరసింగన్నకు నారాయణుడు, అప్పలార్యుడు, అన్నమార్యుడు అను మువ్వురు కొడుకులున్నట్లు అష్టమహిషీకల్యాణపీఠికలో కలదు. కాని 'భాగవతవైభవ' పీఠికలో రఘునాథుడొక్కడే కొడుకున్నట్లు చెప్ప-

బడినది. దీనినిబట్టి అన్నమాచార్యునికుమారుడు నరసింగన్న, సంకుసాల నరసింహకవి వేర్వేరని తేలుచున్నది ''[1]

సంకుసాలకు దగ్గరదైన 'సుంకసాల' అను ఇంటిపేరు, ఆ యింటిపేరుతో ప్రసిద్ధుడైన ఒకకవి, అతనిపుత్రపౌత్రపారంపర్యము పై ఉదాహరించిన శాగన వైభవముతో తెలియుచున్నది. ఈ చరిత్ర బయల్పడుటవలన ఈ కవివిషయము ఇంకను చిక్కులో పడినది. అందువలన కవికర్ణరసాయనకర్త అన్నమాచార్యులపుత్రుడే అని నిర్ధరించుటమాత్రము సాహసమే కాగలదు.

నరసింహకవి, నరసింగన్న, నరసింహాచార్యులు, ఇత్యాది- నామములతో అన్నమాచార్యులకు పెద్దభార్యయందు ఒక పుత్రుడు కలిగినట్లును, అతని శ్రాద్ధదినకైంకర్యమునకై చిన్నన్న ఒక దాన- శాసనమును నిర్మించినట్లును చరిత్ర చెప్పుచున్నది. ఆ నరసింగన్నయే కవికర్ణరసాయనకర్తయా? అనుటమాత్రమే సందేహింపదగిన — విషయము. అష్టమహిషీకల్యాణములో చిన్నన్న,

"తిమ్మాంబకు నాత్మసంభవుఁడు
పాడఁజెప్పఁగ వర్ణపద్ధతి నీడు—
జోడు లేఁడన సభఁజొచ్చి వాదించి
పరగినధీశాలి ప్రతివాదిదైత్య
నరసింహుండనఁ గల్గె నరసింహగురుఁడు[2]

పేర్కొన్నట్లు, అతడుద్దండపండితుడై, కవికర్ణరసాయనము కాక మరి యేవైనకృతులు రచియించినాడేమో? ఈ నాటివరకవి బయటికి రాలేదేమో? లేక కొన్ని మహాగ్రంథములవలె అవియు కాలగర్భమున కలిసిపోయినవో? లేకున్నచో చిన్నన్నయే 'కవి కర్ణరసాయనము'ను పేరుతో ఏల చెప్పలేదు. 'అష్టమహిషీ

౧. కవికర్ణరసాయనకావ్యానుశీలనము. పుట 8 శ్రీ బి. చలపతి.

౨. అష్టమహిషీకల్యాణము పీఠిక చిన్నన్న

కల్యాణమునాటికి, కవికర్ణరసాయనము పుట్టలేదనుట అసంభావ్యము. ఈ విషయ మింకను కాలము నిర్ణయింపవలసినదే.

## దేవస్థానమువారికృషి — కృతజ్ఞతలు

మా తిరుమల తిరుపతి దేవస్థానము వారు ఈ తాళ్ళపాక కవుల వాఙ్మయము వెలికి తెచ్చుటకు 1922-23 సంవత్సరములనుండి కృషి చేయుచునేయున్నారు. 'శ్రేయాంసి బహువిఘ్నాని' అన్నట్లు ఈపని తాబేటినడకగనే సాగుచున్నది. ఈనడుమ కొంతతొందరగా నడచుచున్నది. ఈ వేగముతో పని నడచినట్లయితే ఈసంకీర్తనరాశి-నంతటిని (అముద్రితమయినదానిని) రెండు లేక మూడేండ్లలో పూర్తిగా ప్రకటింపవచ్చు. అచ్చుపని త్వరత్వరగ సాగించుటకు నత్త నడకను గుఱ్ఱపుస్వారీగా మార్చి, తగిన ఏర్పాట్లుచేసి ఆయవ్యాయము-లను గణింపక పని సాగించుచున్న తి. తి దే. కమిటీ చేర్మన్ శ్రీ డా॥ ఎన్. రమేశన్, ఐ.ఏ.ఎస్., గారికి, ఎంతపనినైన సంకల్పబలముతో సులభసాధ్యముగ చేయగలనేర్పునిండిన తి. తి దే. కార్యనిర్వాహణాధి-కారులు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్, ఐ.ఏ.ఎస్., గారికిని నాకృతజ్ఞ-తాభివాదములు. ముద్రణకార్యమునందు మా చేతికి నిండుపని కల్పించుచు మాకు తోడ్పడుచున్న ప్రెస్ మేనేజరు శ్రీ ఎమ్. విజయకుమారరెడ్డిగారికి, ఈపనులలో తాము పైచూపువారైనను మెలకువవదలని తి. తి. దే. పౌరసంబంధశాఖాధికారి శ్రీ రావుల సూర్యనారాయణమూర్తి, ఎమ్.ఏ., గారికి, అనుక్షణము మాపను-లలో వలసినట్లు తోడ్పడుచున్న తి. తి. దే. 'సప్తగిరి' సంపాదకులు శ్రీ కె. సుబ్బారావు, ఎమ్.ఏ., గారికిని నా కృతజ్ఞతాంజలులు. ఈ పరిష్కరణకార్యములో నాకన్నివిధముల నిండుసహకారమిచ్చు-చున్న చి॥ జె. బాలసుబ్రహ్మణ్యమ్. ఎమ్.ఏ., కు నా మంగళాశాసన ములు. వేగముగ సాగుఅచ్చుపనిలో కూడ మెలకువపడలనిఅచ్చు-

కూర్పరులను నిండుమనసుతో దీవించుట తప్ప నేను వారికి చేయు ఉపకార మేమున్నది? సుప్రసిద్ధులపరిష్కరణములను మరల పరిష్కరించుటలో నావలన ఏర్పడిన గుణదోషములను సహృదయులు గమనించి తెలిపినచో, కృతజ్ఞతతో స్వీకరించి తప్పులను సవరించుకొనగలను.

శ్లో॥ విశిష్టాద్వైతసిద్ధాన్తవీథీసతతసంచరం।
అన్నమప్రతిరూపం తం రాళ్లపల్లిగురుం స్తువే॥

విధేయుడు,

గౌరిపెద్ది రామసుబ్బశర్మ,

స్పెషల్ ఆఫీసరు

తాళ్లపాక వాఙ్మయ పరిష్కరణ శాఖ,

అన్నమాచార్యప్రాజెక్టు.

తిరుపతి

22–11–79

*

# ఉపోద్ఘాతము

* * * *

శ్రీ తాళ్లపాక సంకీర్తనలయోగ్యతను లోకము గుర్తించునట్లు అన్నమాచార్యోత్సవమును వెలయించి ఉత్తమ సంకీర్తనములను కొన్నింటిని గ్రంథముగా నుద్ధరించి ప్రకటింపించి వానిని లోకమున విరివిగా పంచిపెట్టి, సంకీర్తనముల పోటీ పరీక్షలు పెట్టి అందు గెలుపొందినవారికి, పాడిన వారికి, బహుమానములు, సత్కారములు జరగించి గొప్ప ప్రచారము కావించుచున్న శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన ప్రధానాధికారుల భాషాభిరుచికి, భక్తి తత్పరతకు జోహారులు. పలువురు గాయకులును, ఆలిండియా రేడియో మదరాసు, విజయవాడ వారును పాడి, పాడించి అన్నమాచార్య సంకీర్తనములకు వన్నె తెచ్చుచున్నారు. పైవారందరు మాపరిశ్రమము సఫలీకరించుచున్నందుకు సంతోషించుచున్నాము. ఇంతకు పూర్వము అన్నమాచార్య శృంగార సంకీర్తనములను 565-ని. అధ్యాత్మ సంకీర్తనములను 180-ని ప్రకటించుటయినది. క్రొత్తగా ఈ సంపుటములో అధ్యాత్మసంకీర్తనములు 331 ప్రకటించుటయినది. ఇంకను అధ్యాత్మ సంకీర్తనములు 1746, శృంగార సంకీర్తనములు 11406, ప్రకటింపవలసియున్నవి. నిరంతరముగా వీనిని ప్రకటించుట సాగినను నన్నింటిని ప్రకటించుట కెంత తక్కువయినను పదియేండ్లగును. ఈశ్వరసంకల్ప మెటులున్నదో!

## 2.వ సంపుటము-అధ్యాత్మ సంకీర్తనలు

రాగిరేకులలో తాళ్లపాక అన్నమాచార్యుల సంకీర్తనల రేకులు 30, పెదతిరుమలాచార్యులవి 39 రేకులుమాత్రమే ప్రకటి

తములయినవి. ఆ ప్రకటనముకూడ కలగపులగముగా, అపక్రమముగా, నివి యన్నమాచార్యుల రచనములు, ఇవి పెద తిరుమలాచార్యుల రచనములుఅని వేర్పాటులేక యున్నది. ఉపక్రమమున మాత్ర మన్నియు నన్నమాచార్యుల రచనములే యగునట్లున్నది.

---

౧—కీ॥శే॥ వేటూరి—ప్రభాకరశాస్త్రిగారు, 5 వ సంపుటమునకు 1950 లో వ్రాసిన ఉపోద్ఘాతమిది. యథారూపముగ ప్రకటింపబడినది. పాటలకు చూపినపుటలు 2,5 సంపుటములకు చెందినవి.

# అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనల రేకులు.


| రేకు నంబరు. | రేకులలోని మొదటిపాట మొదళ్లు. | అచ్చుపుటసంఖ్య. |
|---|---|---|
| 1 | వలచి పైకొనఁగ రాదు | 1 |
| 11 | అలర చంచలమైన | 45 |
| 12 | పరదేశి పట్టణమున | 48 |
| 13 | ఏటివిజ్ఞానమేటి | 51 |
| 14 | ఎందుఁ బుట్టితిమో | 55 |
| 15 | ఊరికిఁ బోయెడి | 60 |
| 16 | ఏదిచూచినఁ దమకు | 63 |
| 17 | ఏటికిఁ దలఁచెద | 67 |
| 18 | పుట్టుమాలిన | 72 |
| 19 | ఎన్నాళ్లదాక | 76 |
| 20 | తోరణములే దోవెల్లా | 80 |
| 31 | పారకుమీ వో మనసా | 119 |
| 32 | ఏఁటికిఁ నెవ్వరిపొందు | 123 |
| 33 | వెన్నవెట్టుకనేయి | 127 |
| 34 | పోయం బోయ | 131 |
| 35 | ఎండగాని నీడగాని | 135 |
| 36 | ఏడ వలపేడ | 139 |
| 61 | తలఁప వెనకనుయ్యి | 199 |
| 62 | ఎంతగాలమో | 203 |
| 63 | వీఁడెవో వింత | 207 |

| రేకు నంబరు. | రేకులలోని మొదటిపాట మొదళ్లు | అచ్చుపుటసంఖ్య |
|---|---|---|
| 64 | ఏమి గలదిందు | 211 |
| 65 | ఇందరికి నభయంబు | 215 |
| 66 | ఎందుఁ జూచినందుకు | 219 |
| 67 | నానా దిక్కుల | 223 |
| 68 | కాయము జీవుఁడు | 227 |
| 69 | దొరకు నాయితని | 231 |
| 70 | ఏపనులు సేసినా | 235 |
| 78 | ఎట్టువేగించే | 266 |
| 79 | నీయాజ్ఞఁ దలమోచి | 270 |
| 80 | దేవ నీమాయ | 274 |


## పెదతిరుమలాచార్యుల అధ్యాత్మసంకీర్తనల రేకులు.


| రేకు నంబరు. | రేకులలోని మొదటిపాట మొదళ్లు. | అచ్చుపుటసంఖ్య |
|---|---|---|
| 1 | అందులకు గాదు | 4 |
| 2 | కర్మమంటా మాకు | 9 |
| 3 | నన్ను నింతగా | 13 |
| 4 | వెన్నలు దొంగిలి | 17 |
| 5 | రామరామ | 21 |
| 6 | ఇది నీకనుపకార | 25 |
| 7 | ఎక్కడి మానుష | 29 |

| రేకు నంబరు. | రేకులలోని మొదటిపాట మొదళ్లు. | అచ్చుపుటసంఖ్య. |
|---|---|---|
| 8 | దైవమా నన్నిందులో | 33 |
| 9 | పాపము చేయువ | 37 |
| 10 | హరిభక్తి గలిగితే | 41 |
| 22 | చూడఁగ జూడఁగ | 87 |
| 23 | పోయిన బంధములటు | 91 |
| 24 | కోరి ధర్మముచాలు | 95 |
| 25 | కానని యజ్ఞానులారా | 99 |
| 26 | అదియె పోహరి | 103 |
| 27 | ఇందునందు నెంచ | 107 |
| 28 | విదురువి విందా | 111 |
| 29 | కరుణానిధివి | 115 |
| 37 | ఇందులో నేనెవ్వఁడను | 144 |
| 38 | ఎదురా రఘుపతికి | 148 |
| 39 | శరణు శరణు | 152 |
| 40 | ఒండె లౌకికము | 156 |
| 41 | ఇది యొక్కటే | 160 |
| 42 | లేరా దేవతలు | 164 |
| 43 | కొల్ల వలపులు | 168 |
| 44 | బందుగుఁడ వన్నిటాను | 172 |
| 45 | అల్లనాఁడే కంటి | 176 |
| 46 | అటుగానా ఏమి | 180 |

| రేకు నంబరు. | రేకులలోని మొదటిపాట మొదళ్లు. | అచ్చుపుటసంఖ్య. |
|---|---|---|
| 47 | కాదు వివేకము | 184 |
| 48 | శ్రీపతి కరుణే | 187 |
| 49 | ఎంతగాలం బైన | 191 |
| 50 | తతిగొని యేమరక | 195 |
| 71 | నీవున్నచోటే | 239 |
| 72 | వెదకి వెదకి | 242 |
| 73 | పురాణపురుషా | 246 |
| 74 | నాయంతనే | 250 |
| 75 | భక్తవత్సలుఁడవుగా | 254 |
| 76 | అటు గాన శరణంటి | 258 |
| 77 | ఆమూరితియే | 262 |


## ౧ ఈ సంపుటములో ముద్రితములైన అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనల రేకులు.


| రేకుల సంఖ్య. | రేకులలోని మొదటిపాటల మొదళ్లు. | పుటసంఖ్య. |
|---|---|---|
| 1 | వలచి పైకొనఁగరాదు | 1 |
| 2 | సదా సకలము | 5 |
| 3 | గాలినే పోయెఁ | 9 |
| 4 | దురితదేహులే | 14 |


౧. పాత ఐదవ సంపుటము,

| రేకు సంఖ్య. | రేకులలోని మొదటిపాటల మొదళ్లు. | పుటసంఖ్య |
|---|---|---|
| 5 | పెంచఁ బెంచ మీఁదఁ | 19 |
| 6 | వైష్ణవులు గాని | 23 |
| 7 | పుట్టుగు లమ్మీ | 27 |
| 8 | కొనుట వెగ్గళము | 31 |
| 9 | ఏమి సేయవచ్చుఁ | 36 |
| 10 | పదిలముకోట | 40 |
| 21 | పెక్కు లంపటాల | 44 |
| 22 | పరగు బహుసజ్జన్మ | 48 |
| 23 | భావయామి గోపాలబాలం | 52 |
| 24 | ఆపదల సంపదల | 56 |
| 25 | ఒప్పులై నొప్పులై | 60 |
| 26 | ఎనుపోతుతో నెద్దు | 64 |
| 27 | ఏమీ నెఱఁగనిమమ్ము | 67 |
| 28 | తొలుఁబాపపుణ్యాలతోడ | 72 |
| 29 | కోరిక దీరుట యెన్నఁడు | 76 |
| 30 | చెల్లుఁగా కిటు నీకే | 80 |
| 37 | అదె చూడు | 84 |
| 38 | వేసరితి మెట్ల | 87 |
| 39 | కొనరో కొనరో | 92 |
| 40 | నిగమనిగమాంతవర్ణిత | 96 |
| 41 | కాక మఱి | 100 |

| ఱేకు సంఖ్య. | ఱేకులలోని మొదటిపాటల మొదళ్లు. | పుటసంఖ్య. |
|---|---|---|
| 42 | నీవేకా చెప్పఁ | 104 |
| 43 | ఆదిమునుల | 108 |
| 44 | ఈ దేహవికారము | 112 |
| 45 | ఎచ్చోట కేఁగిన | 116 |
| 46 | పరుసము సోఁకియు | 120 |
| 47 | ఏమీ నెఱఁగవినా | 124 |
| 48 | సేవింతురా | 128 |
| 49 | కాలాంతకుఁ డను | 132 |
| 50 | ఎఱుఁక గలుగునాఁ | 136 |
| 51 నుండి 60 వఱకు | ఱేకులు లేవు | |
| 71 నుండి 77 వఱకు | ఱేకులు లేవు | |
| 81 | వీనిఁ జూచియైన | 140 |
| 82 | విధినిషేధములకు | 143 |
| 83 | ఇతరధర్మము | 147 |
| 84 | వలెననువారిదె | 151 |
| 85 | మిక్కిలిపుణ్యులు | 155 |
| 86 | తహ తహ లిన్నిటికి | 159 |
| 87 | సులభమా యిందరికిఁ | 163 |
| 88 | వివేక మెఱఁగని | 167 |
| 89 | దేవ యీతగవు | 171 |

| తేకు సంఖ్య. | తేకులలోని మొదటిపాటల మొదళ్లు. | పుటసంఖ్య. |
|---|---|---|
| 90 | ఉన్న విచారము | 175 |
| 91 | తప్పఁ దోయవే | 179 |
| 92 | నవనారసింహా | 183 |
| 93 | నే నేమి సేయుదును | 187 |
| 94 | బోధకు లెవ్వరు | 191 |
| 95 | ఎక్కేఁగా రాఁగా | 195 |
| 96 | ఇందులోనే కానవద్దా | 199 |
| 97 | అమ్మె దొకటి | 203 |
| 98 | అట్టివేళఁ గలఁగనీ | 207 |
| 99 | తెలిసిన బ్రహ్మోపదేశ | 211 |
| 100 | శతాపరాధములు | 215 |


రాగితేకులను సరిగాఁజదివి అచ్చులిపిరీతితోఁ దీర్చి దిద్ది వ్రాయుచు యచ్చుచిత్తులను దిద్దుచు సందిగ్ధములగు పట్టుల మూలము తేకులను, వేసంగి నెలవులలోఁగూడఁ దెచ్చి నాతోఁగూడ సరిచూచుచు వడివడిగా అచ్చు నిర్వహించుటలో నాకుఁ గుడిభుజమై తోడ్పడిన దేవస్థానపు లైబ్రరి తెల్గుపండితుని చిరంజీవి ఉదయగిరి శ్రీనివాసాచార్యుని మదీయుని సంభావించుచున్నాను.

శ్రీవేంకటేశ్వర ప్రాచ్యవిద్యా
పరిశోధనాలయము,
తిరుపతి.
22—6—50

వే. ప్రభాకరశాస్త్రి.

శుభమస్తు

శ్రీమతే రామానుజాయ నమః

శ్రీ తాళ్లపాక

# అన్నమాచార్యుల అధ్యాత్మ సంకీర్తనలు

---

స్వస్తి శ్రీ జయాభ్యుదయ శాలివాహనశకవరుషంబులు ౧౩౪౬ అగునేఁటి-క్రోధిసంవత్సరమందు, తాళ్ళపాక అన్నమాచార్యులు అవతరించినపదారుయేండ్లకు తిరువేంగళనాథుండు ప్రత్యక్షమైతేను, అదిమొదలుగాను శాలివాహనశకవరుషంబులు ౧౪౨౪ అగు నేఁటిదుందుభిసంవత్సరఫాల్గుణ బ ౧౨ నిరుధానకు౦ (నిరోధానకు? తిరోధానానకు!) తిరువేంగళనాథునిమీఁదను అంకితముగాను తాళ్లపాక అన్నమా-చార్యులు విన్నపముచేసిన అధ్యాత్మసంకీర్తనలు.

శ్రీ వేంకటేశాయ నమః

సామంతం

వలచి పైకొనఁగరాదు వలదని తొలఁగరాదు
కలికిమరుఁడుసేసినాజ్ఞ కడవఁగరాదురా ॥ పల్లవి ॥

అంగడికెత్తినట్టిదివ్వె లంగనముఖాంబుజములు
ముంగిటిపసిఁడికుంభములును ముద్దులకుచయుగంబులు
యెంగిలిసేసినట్టితేనె లితవులైనమెఱుఁగుమోవులు
లింగములేనిదేహరములు లెక్కలేనిప్రియములు ॥ వలచి ॥

---

౦. ఈశబ్దము 'నిరోధ' 'నిరుద్ధ' శబ్దములకు వ్యావహారికరూపముగా గానవచ్చుచున్నది. అడ్డగింపు, అవధి అని యర్థము. అనాఁడు కడపటిదినమని తాత్పర్యము. శ్రీ శే. ప్రభాకర శాస్త్రిగారూహించిన "సరియగు" అనునర్థము తాత్పర్యార్థము గావచ్చును. 'అవధి' అను నర్థములో "ఈ నిరుద్ధమునకుఁ గుశలంబు మాకు" అను తరిగొండ వెంగమాంబగారిప్రయోగము దీనికి సహాయపడుచున్నది. సాహిత్య అకాడమివారి విష్ణుపారిజాతము" 55 వ పుట. వే-సీప్రయోగమివ్వగా శ్రీమాన్ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు, "నిఱుత్తం" అను అరవపదము కూడ 'నిలుపు' అనునర్థముతో దీనికి సహాయపడిరి.

కంచములోనివేఁడికూరలు గరువంబులుఁ బొలయలుకలు
యెంచఁగ నెండలోనీడలు యెడనెడకూటములు
తెంచఁగరాని౦ వలెతాళ్లు తెలివిపడనిలేఁతనవ్వులు
మంచితనములోనినొప్పులు మాటలలోనిమాటలు ॥ వలచి ॥

నిప్పులమీఁదఁజల్లినసూనెలు నిగిడి తనివిలేనియాసలు
దప్పికి నేయిదాగినట్లు తమకములోనితాలిమి
చెప్పఁగరానిమేలు గనుట శ్రీవేంకటపతిఁ గనుటలు
అప్పనికరుణగలిగి మనుట అబ్బురమైన సుఖములు ॥వలచి॥ 1

దేసాక్షి

వేదవేద్యులు వెదకేటిమందు
ఆదినంత్యములేనిఆమందు ॥ పల్లవి ॥

అడవిమందులుఁ గషాయములు నెల్లవారు
కడగానక కొనఁగాను
తొడిఁబడ నొకమందు దొరకె మాకు భువి-
నడియాలమైనట్టిఆమందు ॥ వేద ॥

లలితరసములుఁ దైలములు నెల్లవారు
కలకాలము గొనఁగాను
చెలువైన దొకమందు చేరె మాకు భువి-
నలవిమీఱినయట్టియామందు ॥ వేద ॥

కదిసినజన్మరోగముల నెల్లవారు
కదలలేక వుండఁగాను
అదన శ్రీతిరువేంకటాద్రిమీఁదిమందు
అదివో మాగురుఁ డిచ్చె నామందు ॥ వేద ॥ 2

౦. 'వల' కావచ్చు.

దేసాళి

హీనదశలఁ బొంది యిట్ల నుండుటకంటె
నానావిధులను నున్ననాఁడే మేలు ॥ పల్లవి ॥

అరుదైనక్రిమికీటకాదులందుఁ బుట్టి
పరిభవములనెల్లఁ బడితిఁగాని
యిరవైనచింత నాఁ డింతలేదు యీ-
నరజన్మముకంటె నాఁడే మేలు ॥ హీన ॥

తొలఁగక హేయజంతువులయందుఁ బుట్టి
పలువేదనలనెల్లఁ బడితిఁగాని
కలిమియు లేమియుఁ గాన నేఁ దెలిఁగి
నలఁగి తిరుగుకంటె నాఁడే మేలు ॥ హీన ॥

కూపనరకమునఁ గుంగి వెనకకు నేఁ
బాపవిధులనెల్లఁ బడితిఁగాని
యేపునఁ దిరువేంకటేశ నా కిటువలె
నాపాలఁగలిగిననాఁడే మేలు ॥ హీన ॥ 3

సామంతం

ఏవం శ్రుతిమత మిదమేవ త –
ద్భావయితు మతఃపరం నాస్తి ॥ పల్లవి ॥

అతులజన్మభోగాసక్తానాం
హితవైభవసుఖ మిదమేవ
సతతం శ్రీహరిసంకీర్తనం త –
ద్వ్యతిరిక్తసుఖం వక్తుం నాస్తి ॥ ఏవం ॥

ఐహాశమరణపరిభవచిత్తానా-
మిహపరసాధన మిదమేవ
అహిశయనమనోహరసేవా త-
ద్విహరణం వినా విధిరపి నాస్తి ॥ ఏవం ॥

సంసారదురితజాడ్యపరాణాం
హింసావిరహిత మిదమేవ
కంసాంతకవేంకటగిరిపతేః ప్ర-
శంసైవాం పశ్చా దిహ నాస్తి ॥ ఏవం ॥ 4

పాడి

వేదం బెవ్వని వెదకెడిని
ఆదేవునిఁ గొనియాడుఁడీ ॥ పల్లవి ॥

అలరిన చైతన్యాత్మకుఁ డెవ్వఁడు
కలఁ డెవ్వఁ డెచటఁ గలఁడనిన
తలఁతు రెవ్వనినిఁ దనువియోగదశ
యిల నాతని భజియించుఁడీ ॥ వేదం ॥

కడఁగి సకలరక్షకుఁ డిం దెవ్వఁడు
వడి నింతయు నెవ్వనిమయము,
పిడికిట తృప్తులు పితరు లెవ్వనిఁ
దడవిన, ఘనుఁ డాతనిఁ గనుఁడీ ॥ వేదం ॥

కదిసి సకలలోకంబులవారలు
యిదివో కొలిచెద రెవ్వనిని
త్రిదశవంద్యుఁ డగుతిరువేంకటపతి
వెదకి వెదకి సేవించుఁడీ ॥ వేదం ॥ 5

౦. "వా" దీర్ఘము సంగీతసంబంధి కావచ్చు.

గుండక్రియ

మానుషము గాదు మఱి దైవికము గాని
    రానున్నా అది రాకుమన్నఁ బోదు ॥ పల్లవి ॥

అనుభవనకుఁ బ్రాప్తమైనది
    తనకుఁదానె వచ్చి తగిలికాని పోదు ॥ మాను ॥

తిరువేంకటగిరిదేవుని -
    * కరుణచేతఁ గాని కలుష మింతయుఁబోదు ॥ మాను ॥ 6

2 రేకు శుద్ధవసంతం

సదా సకలము [౧]సంపదలే
    తుద దెలియఁగవలెఁ దొలఁగఁగవలయు ॥ పల్లవి ॥

అహర్నిశమును నాపదలే
    సహించిన నవి సౌఖ్యములే
    యిహమున నవి [౨]యిందఱికిని
    మహిమ దెలియవలె మానఁగవలెను ॥ సదా ॥

దురంతము లివి దోషములే
    పరంపర లివి బంధములు
    విరసములో నరవిభవములో-
    సిరులే మరులో చిరసుఖ మవును ॥ సదా ॥

గతి యలమేల్ మంగ [౩]నాంచారికిఁ
    బతియగువేంకటపతిఁ దలఁచి
    రతు [౪]లెఱుఁగఁగవలె రవణము వలెను
    హిత [౫]మెఱుఁగఁగవలె నిదె తనకు ॥ సదా ॥ 7

* ఈయాఱు సంకీర్తనలు II సంపుటములో మొదట ముద్రితమయినవి.

౧. సంపదలే; పూ.ము.పా. యతిభంగము ౨) యందఱికి పూ.ము.పా. యతిభంగము.

౩. నాచారికి అనిరేకు; ౪,౫. (లె)(మె)ఱుఁగఁగ అని రేకు. ఇదియె వారివహాఱుప్రయోగము.

శుద్ధవసంతం

ఇందిరానామ మిందరికి
ముందవపుముద్ద వో గోవింద ॥ పల్లవి ॥

అచ్యుతనామము అనంతనామము
ఇచ్చినసంపద లిందరికి
వచ్చినసిరులు నాలుకతుదలు
కొచ్చికొచ్చి నోగోవిందా ॥ ఇంది ॥

వైకుంఠనామము వరదనామము
ఈకడనాకడ నిందరికి
వాకుఁదెరపులు వన్నెలు లోకాలఁ
గూకులు వత్తులు నోగోవిందా ॥ ఇంది ॥

పుండరినామము పరమనామము
ఎండలువాపెడి దిందరికి
పిండునిధానమై నిలిచినపేరు
కొండలకోనేటివో గోవిందా ॥ ఇంది ॥ 8

బౌళి

ఎవ్వరిఁ గాదన్న ౧నిది నిన్నుఁ గాదంట
యెవ్వరిఁ గొలిచిన ౧నిది నీకొలువు ॥ పల్లవి ॥

అవయవములలో నదిగా దిదిగా-
దవి మే లివి మే లన నేలా
భువియుఁ బాతాళము దివియు నందలిజంతు-
వివహ మింతయునూ నీదేహమేకాన ॥ ఎవ్వ ॥

౧. అ. "వది" అని హ. ము. పా. "అది" అనిరేఫ. యతిభంగము.

నీవు లేనిచోటు నిజముగఁ దెలిసిన
అవల నది గా దనవచ్చును
శ్రీవేంకటగిరి౧ శ్రీనాథ సకలము
భావింప నీవే పరిపూర్ణుఁడవుగాన ॥ ఎవ్వ ॥ 9

## సామంతం

సహజవైష్ణవాచారవర్తనుల-
సహవాసమే మాసంధ్య ॥ పల్లవి ॥

అతిశయమగుశ్రీహరిసంకీర్తన
సతతంబును మాసంధ్య
మతి రామానుజమతమే మాకును
చతురతమెఱసినసంధ్య. ॥ సహ ॥

పరమభాగవతపదసేవనమే
సరవి నెన్న మాసంధ్య
సిరివరుమహిమలు చెలువొందఁగ వే-
సరక వినుటె మాసంధ్య. ॥ సహ ॥

మంతుకెక్క తిరుమంత్రపఠనమే
సంతతమును మాసంధ్య
కంతుగురుఁడు వేంకటగిరిరాయని-
సంతర్పణమే మాసంధ్య. ॥ సహ ॥ 10

## మాళవిశ్రీ

ఇందుకొరకె యిందరును నిట్లయిరి
కిందుపడి మఱికాని గెలుపెఱఁగరాదు. ॥ పల్లవి ॥

---

౧. 'శ్రీవార' అని రేకు.

అటమటపువేడుకల నలయించి మఱికదా
ఘటియించుఁ బరము తటుకన దైవము
ఇటు సేయ నీశ్వరున కీసు గలదా? లేదు.
కుటిలమతిఁ గని కాని గుణిఁ గానరాదు. ॥ ఇందు ॥

బెండుపడ నవగతులఁ బెనఁగించి మఱికదా
కొండనుచుఁ బర మొసంగును దైవము
బందు సేయఁగ హరికిఁ బంతమా? యటుగాదు.
యెండదాఁకక నీడహిత వెఱఁగరాదు. ॥ ఇందు ॥

మునుప వేల్పులకెల్ల మ్రొక్కించి మఱికదా
తనభక్తి యొసఁగు నంతట దైవము
ఘనవేంకటేశునకుఁ గపటమా? అటుగాదు.
తినక చేఁదునుఁ దీపు తెలియనేరాదు. ॥ ఇందు ॥ 11

ధన్నాసి

సందడి విడువుము ౧ సాసముఖా
మంధరధరునకు మజ్జనవేళా ॥ పల్లవి ॥

అమరాధిపు లిడుఁ దాలవట్టములు
కమలజ పట్టును ౨ కాళాంజి
జమలిచామరలు చంద్రుఁడ సూర్యుఁడ
అమర నిడుఁడు పరమాత్మునకు. ॥ సంద ॥

అణిమాదిసిదులనలరెడు శేషుఁడ
మణిపాదుక లిడు మతి చెలఁగా
ప్రణుతింపు కదిసి భారతీరమణ
గుణాధిపు మరుగురు బలుమరును. ॥ సంద ॥

---

౧. సముఖము + సముఖము (సముఖ + సముఖ) అను పరాకువచనమునకు అన్నమయ్య చేసిన తెలుగుఆమ్రేడితసంధిరూపముగా తోచుచున్నది.

౨. 'కాఁళాజి' అని రేకు.

వేదఘోషణము విడువక నేయుఁడు
ఆదిమునులు నిత్యాధికులు
శ్రీదేవుండగుశ్రీవేంకటపతి
ఆదరమున సిరు లందీ వాఁడె ॥ సంద ॥ 12

శంకరాభరణం

మలసీఁ జూడరో మగసింహము
అలవిమీఱినమాయలసింహము ॥ పల్లవి ॥

అదివో చూడరో ఆదిమపురుషుని
పెదయౌభళముమీఁదిపెనుసింహము
వెదకి బ్రహ్మాదులు వేదాంతతతులు
కదిసి కానఁగలేనిఘనసింహము ॥ మల ॥

మెచ్చిమెచ్చి చూడరో మితిమీఱినయట్టి
చిచ్చఱకంటితోడిజిగిసింహము
తచ్చినవారిధిలోనతరుణిఁ గౌఁగిటఁ జేర్చి
వచ్చినగోళ్ల శ్రీనరసింహము ॥ మల ॥

బింకమునఁ జూడరో పిరితియ్యక నేఁడు
అంకపుదనుజసంహారసింహము
వేంకటనగముపై వేదాచలముపై
కింక లేక వడిఁ బెరిగినసింహము ॥ మల ॥ 13

3 రేకు కన్నడగౌళ

గాలినే పోయఁ గలకాలము
తాలిమికిఁ గొంతయుఁ బొద్దు లేదు. ॥ పల్లవి ॥

అడుసు చొరనే పట్టె నటునిటుఁ గాళ్ల
గడుగుకొననే పట్టెఁ గలకాలము
ఒడలికి జీవుని కొడయఁడైనహరిఁ
దడవఁగాఁ గొంతయుఁ బొద్దు లేదు. ॥ గాలి ॥

కలఁచి చిందనే పట్టెఁ గడవ నించగఁ బట్టె
కలుషదేహపుబాధఁ గలకాలము
తలపోసి తనపాలిదైవమైనహరి
దలఁచఁగాఁ గొంతయుఁ బొద్దు లేదు. ॥ గాలి ॥

శిరసు ముడువఁబట్టె చిక్కుదియ్యఁగఁ బట్టె
గరిమలఁ గపటాలఁ గలకాలము
తిరువేంకటగిరిదేవుఁడైనహరి
దరిచేరాఁ గొంతయుఁ బొద్దు లేదు. ॥ గాలి ॥ 14

వరాళి

ఎవ్వరు లేరూ హితవుచెప్పఁగ వట్టి-
నొవ్వులఁ బడి నేము నొగిలేమయ్యా. ॥ పల్లవి ॥

అడవిఁ బడినవాఁడు వెడలఁ జోటులేక
తొడరి కంపలకిందు దూరినట్లు
నడుమ దురితకాననములతరిఁ బడి
వెడలలేక నేము విసిగేమయ్యా ॥ ఎవ్వ ॥

తెవులువడినవాఁడు తినఁబోయి మధురమే
చవిగాక పులుసులు చవిగోరినట్లు
భవరోగములఁ బడి పరమామృతము నోరఁ
జవిగాక భవములు చవులాయనయ్యా ॥ ఎవ్వ ॥

తనవారి విడిచి యితరమైనవారి -
వెనకఁ దిరిగి తా వెట్టైనట్లు
అనయము తిరువేంకటాధీశుఁ గొలువక
మనసులోనివాని మఱచేమయ్యా ॥ ఎవ్వా ॥ 15

౦కాంబోధి

దిబ్బలువెట్టుచుఁ దేలిన దిదివో
ఉబ్బునీటిపై నొకహంసా ॥ పల్లవి ॥

అనువునఁ గమలవిహారమె నెలవై
వొనరివున్న దిదె వొకహంసా
మనియెడిజీవులమానససరసుల -
వునికి నున్న దిదె వొకహంసా ॥ దిబ్బ ॥

పాలునీరు నేర్పరచి పాలలో -
నోలలాడె నిదె వొకహంసా
పాలుపడినయీపరమహంసముల -
వోలి నున్న దిదె వొకహంసా ॥ దిబ్బ ॥

తడవి రోమరంధ్రంబుల గుడ్ల -
నుడుగక పొదిగీ నొకహంసా
కడువేడుక వేంకటగిరిమీఁదట -
నొడలు వెంచె నిదె యొకహంసా ॥ దిబ్బ ॥ 16

శ్రీరాగం

నీవే కా నింక నే నన్య మెఱఁగ యే -
త్రోవ చూపి నాకుఁ దోడయ్యేదవయ్యా ॥ పల్లవి ॥

౦. 'కాంబోది' కావచ్చు.

అపరాధఃతకోట్లయినవి నావక్క-
నెపమున ననుఁ గావనేరవా
అపరిమితదురితాలైనవి యే-
ఉపమచేత నన్నునుద్ధరించెదవయ్య ॥ నీవే ॥

అతిశయముగఁ గర్మినైతిని నీ-
మతము నాకొకయింత మరపవా
ఇతరకర్మారంభహితుఁడను
గతి మోక్ష మెటువలెఁ గల్పించెదవయ్య ॥ నీవే ॥

తిరువేంకటాచలాధీశ్వరా నీ-
శరణాగతులఁ బ్రోవఁజాలవా
పరమదయానందపరుఁడవు యే-
వెరవున భవములు వెడలఁద్రోచెదవయ్య ॥ నీవే ॥ 17

గుండక్రియ

తెలియఁ జీఁకటికి దీపమెత్తక పెద్ద-
వెలుఁగులోపలికి వెలుఁగేలా ॥ పల్లవి ॥

అరయ నాపన్నుని కథయ మీవలెఁగాక
ఇరవైనసుఖిఁ గావనేలా
వఱతఁబోయెడివాని వడిఁ దీయవలెఁగాక
దరివానిఁ దివియంగఁ దానేలా ॥ తెలి ॥

ఘనకర్మారంభునికట్లు విడవలెఁగాక
[illegible]నసి మునక్తునిఁ గావనేలా
అనయము దుర్బలుని కన్నమిడవలెఁగాక
తనిపినవానికిఁ దానేలా ॥ తెలి ॥

మితిలేనిపాపకర్మికిఁ దా వలెఁగాక
  హితవెఱుఁగుపుణ్యుని కేలా
ధృతిహీనుఁ గృపఁజూచి తిరువేంకటేశ్వరుఁడు
  తతిఁ గావకుండినఁ దానేలా ॥ తెలి ॥ 18

ముఖారి

చిత్తములో నిన్నుఁ జింతించనేరక
  మత్తుఁడనై పులుమానిసినైతి ॥ పల్లవి ॥

అరుత లింగము గట్టి యది నమ్మఁజాలక
  పరువత మేఁగినబత్తుఁడ నైతి
సరుస మేఁకపిల్లఁ జంకఁబెట్టుకొనూఁత-
  నరయుగొల్లనిరీతి నజ్ఞాని నైతి ॥ చిత్త ॥

ముడుపు కొంగునఁగట్టి మూలమూలలవెదకే-
  వెడమతినై నే[2]వెర్తుడ నైతి
విడువ కిక్కడ శ్రీవేంకటేశ్వరుఁ డుండ
  పొడగానక మందబుద్ధి నే నైతి ॥ చిత్త ॥ 19

శ్రీరాగం

అన్నియును నతనికృత్యములే
  ఎన్నియైనా నవు నతఁ డేమిసేసినను ॥ పల్లవి ॥

అణురేణుపరిపూర్ణుఁ డవలిమోమైతేను
  అణువౌను కమలభవాండమైన
ఫణిశయనునికృపాపరిపూర్ణ మైతే
  తృణమైన మేరువౌ స్థిరముగా నపుడే ॥ అన్ని ॥

---

౧. ౘందరమన్న చింత్యము. ౨. 'వ్యర్థ' శబ్దభవము కావచ్చు.

పురుషోత్తమునిభక్తి పొరపొచ్చమైతే
ఎరవులౌ నిజసిరులు ఎన్నైనను
హరిమీఁదిచింత పాయక నిజంబైతే
నిరతిఁ బట్టినవెల్లా నిధానములే ॥ అన్ని ॥

మదనగురునిసేవ మదికి వెగ్గళైతేను
పదివేలుపుణ్యములు పాపంబులే
పదిలమై వేంకటపతిభక్తి గలితేను
తుదిపదంబునకెల్లఁ దొడవవు నపుడే ॥ అన్ని ॥ 20

రేకు 4 శుద్ధవసంతం

౧దురితదేహులే తొల్లియును శ్రీ-
హరి భజించి నిత్యాధికులైరి ॥ పల్లవి ॥

అనంతకోటి౨ మహామునులు ఈ-
సనకాదులు నిశ్చలయతులు
ఇనశశినయనుని నితనిని మును
గని భజించి గతకల్మషులైరి ॥ దురి ॥

అతిశయమతులు మహామహులు సుఖ-
రతివిముఖులును చిరంతనులు
హితవిచారమతి నితనిని సం-
తతమును భజించి ధన్యులైరి ॥ దురి ॥

దేవతాధిపులు దివ్యులును కడుఁ-
౩బావనులును తగఁ బరహితులు
యీవేంకటపతి నితనిని
సేవించి సుఖాంచితమతులైరి ॥ దురి ॥ 21

౧. 'దురితా' అని రేకు. ౨) 'మహమునులు' అని రేకు.
౩. 'బావనలు' అని రేకు.

## శ్రీరాగం

ఇందిర వడ్డించ నింపుగను
చిందక యిప్లే భుజించవో స్వామి– ॥పల్లవి॥

అక్కాళపాశాలు నప్పాలు వడలు
పెక్కైనసయిఁదంపుపేణులును
సక్కెరరాసులు సద్యోఘృతములు
కిక్కిరియ నారగించవో స్వామీ ॥ ఇంది ॥

మీరినకెళంగు మిరియపుఁదాళింపుఁ–
గూరలు కమ్మనికూరలును
సారంపుఁబచ్చళ్ళు చవులుగ నిట్టే
కూరిమితోఁ జేకొనవో స్వామీ ॥ ఇంది ॥

పిండివంటలునుఁ బెరుగులుఁ బాలు
మెండైనం పాశాలు మెచ్చి మెచ్చి,
కొండలవొడవు కోరి దివ్యాన్నాలు
వెండియు మెచ్చవే వేంకటస్వామీ ॥ ఇంది ॥ 22

## శ్రీరాగం

అదివో ౨ అల్లదివో హరివాసము
౩ పదివేలుశేషులపడగలమయము ॥ పల్లవి ॥

అదె వేంకటాచల ౪ మఖిలవున్నతము
అదివో బ్రహ్మాదుల కపురూపము
అదివో నిత్యనివాస మఖిలమునులకు–
నదె చూడుఁ డదె మొక్కుఁ డానందమయము ॥ అది ॥

---

౧. ఇది 'పాయస' శబ్దమునకు వ్యావహారికరూపము కావచ్చు.
౨. 'అల్లదిహొ' వూ ము. పా.
౩. 'పదివేల' కావచ్చు. ౪) 'అఖిలోన్నతము' వూ. ము. పా.

చెంగట నల్లదివో శేషాచలము
నింగినున్న దేవతలనిజవాసము
ముంగిట నల్లదివో మూలనున్నధనము
బంగారుశిఖరాల బహుబ్రహ్మమయము ॥ అది ॥

కైవల్యపదము వేంకటనగ మదివో
శ్రీవేంకటపతికి సిరులైనది
భావింప సకలసంపదరూప మదివో
పావనములకెల్లఁ బావనమయము ॥ అది ॥ 23

ఆహిరి

వననిధిఁ గురిసినవాన లివి మతి-
పనిలేనిపనులభారములు ॥ పల్లవి ॥

అడవులవెన్నెల లారిడిబదుకులు
తడతాఁకులపరితాపములు
వొడలొసఁగినహరి నొల్లక యితరుల
బడిబడిఁ దిరిగినబంధములు ॥ వన ॥

కొండలనునుపులు కొనకొనమమతలు
అండలకేఁగిన నదవదలు
పండినపంటలు పరమాత్ము విడి-
బండయితిరిగినబడలికలు ॥ వన ॥

బచ్చనరూపులు పచ్చలకొలపులు
నిచ్చలనిచ్చల నెయ్యములు
రచ్చలవేంకటరమణుని గొలువక
చచ్చియుఁ జావనిజన్మములు ॥ వన ॥ 24

## శ్రీరాగం

నిత్యానంద ౧ధరణీధర ధరారమణ
కాత్యాయనీస్తోత్రకామ కమలాక్ష ॥ పల్లవి ॥

అరవిందనాభ జగదాధార భవదూర
పురుషోత్తమ నమో భువనేశ
కరుణాసమగ్ర రాక్షసలోకసంహార-
కరణ కమలాధీశ కరిరాజవరద ॥ నిత్యా ॥

భోగీంద్రశయన పరిపూర్ణ పూర్ణానంద
సాగరనిజావాస సకలాధిప
నాగారిగమన నానావర్ణనిజదేహ
భాగీరథీజనక పరమ పరమాత్మ ॥ నిత్యా ॥

పావన పరాత్పర శుభప్రద పరాతీత
కైవల్యకాంత శృంగారరమణ
శ్రీవేంకటేశ దాక్షిణ్యగుణనిధి నమో
దేవతారాధ్య సుస్థిరకృపాభరణ! ॥ నిత్యా ॥ 25

## ముఖారి

అనుమానపుఁబ్రదుకది రోఁతా తన-
మనసెనయనికూటమి మరి రోఁతా ॥ పల్లవి ॥

అపకీర్తులఁబడి ఆడికెలోనై
అపవాదియాట అది రోఁత
వుపమ ౨గెలిచేనని వారుఁ జెరుచుటలు
విపరీతపుగుణవిధ మొకరోఁతా ॥ అను ॥

---

౧. 'ధరణి' అని పూ. ము. పా. ౨. 'గెలిచె' అని పూ. ము. పా.

తనగుట్టెల్లా నెరిఁగినవారలముందట
తనయెమ్మెలు చెప్పుకొనుట రోఁత
వనితలముందట వదరుచు వదరుచు
కనుఁగవఁ గానని గర్వము రోఁత ॥ అను ॥

భువి హరి గతియని బుద్ధిఁదలంచని-
యవమానపుమన సది రోఁత
భవసంహరుఁడై పరగు వేంకటపతి-
నవిరళముగఁ గొలువని దది రోఁత ॥ అను ॥ 26

దేసాళి

నిన్నుఁ ౧దలఁచి నీపేరు ౨దలఁచి
నన్నుఁ గరుణించితే నెన్నికగాక ॥ పల్లవి ॥

అధికునిఁ గాచు టేమరుదు నన్ను-
నధమునిఁ గాచుట యరుదుగాక నీకు
మధురమౌ టేమరుదు మధురము, చేఁదు
మధురమౌటే మహిలో నరుదుగాక ॥ నిన్నుఁ ॥

అనఘునిఁ గరుణింప నరుదుగాదు నీకు
ఘనపాపుని నన్నుఁ గాచు టరుదుగాక
కనకము గనకము గానేల, యినుము
కనకమవుటే కడు నరుదుగాక ॥ నిన్నుఁ ॥

నెలకొన్న ఖ్యాతితో నిన్నుఁ జెనకితిఁగాక
తలకొన్నసుఖినైనఁ దలఁచనేల నిన్ను
యెలమితోఁ దిరువేంగళేశుఁడ నాపాలఁ
గలిగి నీకృప గలుగఁజేతువుగాక ॥ నిన్నుఁ ॥ 27

౧, ౨. 'దలంచి' అని పూ.ము.పా

పాడి

పాపపుణ్యములరూపము దేహ మిది దీని-
దీపనం బణఁగింపఁ దెరు వెందు లేదు ॥పల్లవి॥

అతిశయంబైనదేహాభిమానము దీర
౧గతిఁగాని పుణ్యసంగతిఁ బొందరాదు
మతిలోనిదేహాభిమానంబు విడుచుటకు
రతి ౨పరాఙ్ముఖుఁడు గాక రపణంబు లేదు ॥పాప॥

సరిలేనిమమకారజలధి దాఁటినఁగాని
అరుదైననిజసౌఖ్య మది వొందరాదు
తిరువేంకటాచలాధిపునిఁ గొలిచినఁగాని
పరగుబ్రహ్మానందపరుఁడుఁ దాఁ గాఁడు ॥పాప॥ 28

5 రేకు ఆహిరి

పెంచఁబెంచ మీఁదఁ బెరిగేటిచెలిమి
ఇంచుకంత తాలిముల కెడలేనిచెలిమి ॥పల్లవి॥

అంటుముట్టులేక మనసులంటుకొన్నచెలిమి
కంటఁగంట నవ్వించేఘనమైనచెలిమి
వెంటవెంటఁ దిరిగాడువెట్టిగొన్నచెలిమి
యింటివారిచిత్తములకు నెడరైనచెలిమి ॥పెంచ॥

చెక్కుచెమటపెక్కు౩ వలనే చిక్కనైనచెలిమి
యెక్కడౌటా తమ్ముఁదమ్మ ౪నెఱఁగనీనిచెలిమి
చక్కఁదనమే చిక్క మేనుచిక్కనట్టిచెలిమి
లెక్కలేనియాసలెల్లా లేఁతలయినచెలిమి ॥పెంచ॥

---

౧. 'గతిగాని' అని వ్రాఁతప్రతి. ౨. 'పరాఙ్ముఖుఁడు' అని రేకు.
౩. 'వలెనే' పూ-ము-పా. వెఁ ౪. 'వెఱఁగని నీచెలిమి' పూ-ము-పా.

అంకురించినట్టితలఁపు ఽధికమయినచెలిమి
లంకెలయినయాసలెల్లా లావుకొన్నచెలిమి
వేంకటాద్రివిభునిఁ గూడి వేడుకయినచెలిమి
పంకజాననలకెల్లఁ బాయరానిచెలిమి ॥ వెంచ ॥ 29

ఆహిరి

ఆలాగుపొందులును నటువంటికూటములు
యీలాగులౌట నేఁ డిదె చూడనయితి ॥ పల్లవి ॥

అడియాసచూపులకు నాసగించితిఁగాని
ంవెడమాయలని లోను వెదకలేనైతి
కడువేడుకలఁ దగిలి గాసిఁబొందితిఁగాని
యెడలేనిపరితాప మెఱఁగలేనైతి ॥ ఆలా ॥

చిరునగవుమాటలకుఁ జిత్తగించితిఁగాని
తరితీపులని లోనుఁ దలఁపలేనైతి
వరుస మోహపుఁబసలవలఁ జిక్కితిఁగాని
గరువంపుఁబొలయలుక గానలేనైతి ॥ ఆలా ॥

శ్రీవేంకటేశ్వరునిఁ జింతసేసితిఁగాని
దేవోత్తమునిలాగుఁ దెలియలేనైతి
యీవైభవముపై విచ్చగించితిఁగాని
యీవైభవానంద మిది పొందనైతి ॥ ఆలా ॥ 30

గౌళ

ఎవ్వి లేవు నా కిటువంటివి
కన్నులెదుట విన్నుఁ గనుగొనలేనైతి ॥ పల్లవి ॥

ం. 'వెడమాయ లనిలోను' అని వ్ర. ము. పాఠవదవిభాగము.

అరయ నేఁజేసినయపరాధములు చూచి
కరుణించి వొకడై నాఁ గాచునా
కరచరణాదులు కలిగించిననిన్నుఁ
బరికించి నీసేవాపరుఁడఁ గాలేనైతి ॥ ఎన్ని ॥

యేతరినైనే నెఱిఁగి సేసినయట్టి-
పాతక మొకఁడైనాఁ బాపునా
ఆతుమలోనుండి యలరి నీవొసఁగిన-
చేతనమున నిన్నుఁ జెలఁగి చేరనైతి ॥ ఎన్ని ॥

శ్రీవేంకటేశ నేఁ జేసినయితరుల-
సేవ కొకఁడు దయ సేయునా
౦నీవే యిచ్చినయట్టి నే నీశరీరముతోఁడ
నీవాఁడ ననుబుద్ధి నిలుపనేరనైతి ॥ ఎన్ని ॥ 31

## గుండక్రియ

ఎంతటివారలు నెవ్వరును హరిఁ
జింతించక నిశ్చింతులు గారు ॥ పల్లవి ॥

అతిజితేంద్రియులు ననశనవ్రతులు-
నతులతపోధనులగువారు
చతురాననగురుస్మరణము దొరకక
తతి నూరక పుణ్యతములు గారు ॥ ఎంత ॥

---

౦. 'నీవేయిచ్చినయట్టియాశరీరముతోఁడ' అను వచనమధ్యమున 'నే' శబ్దఘటనము వింత. లేక 'అట్టి'కి 'నే' లో అన్వయమా? యతినిర్బంధము కాఁబోలు.

అనఘులు శాంతులు నధ్యాత్మరతులు-
ననుపమపుణ్యులు యాజకులు
వనజోదరు ననవరతముఁ దలఁచక
వినుతిస్మృతికివి విబుధులు గారు ॥ ఎంత ॥

దురితవిదూరులు దుర్మతిహీనులు
విరతానందులు నిత్యులును
తిరువేంకటగిరిదేవుని గొలువక
పరమార్గమునకు బ్రహ్మలు గారు ॥ ఎంత ॥ 32

సామంతం

పరమపాతకుఁడ భవబంధుఁడ శ్రీ-
హరి నినుఁ దలఁచ నే నరుహుఁడనా ॥ పల్లవి ॥

అపవిత్రుఁడ నే నమంగళుఁడఁ గడు-
నపగతపుణ్యుఁడ ౧నలసుఁడను
కపటకలుషపరికరహృదయుఁడ నే-
నపవర్గమునకు నరుహుఁడనా ॥ పర ॥

అతిదుష్టుఁడ నే నధికదూషితుఁడ
హతవివేకమతి ౨వదయుఁడను
౩పతిలేనిరమాపతి మిముఁ దలఁచలే-
నతులగతికి నే నరుహుఁడనా ॥ పర ॥

అనుపమవిషయపరాధీనుఁడ నే-
ననంతమోహభయాతురుఁడ
వినుతింపఁగఁ దిరువేంకటేశ ఘను-
లనఘులుగాక నే నరుహుఁడనా ॥ పర ॥ 33

---

౧. 'నలసుఁడను'
౨. వదయుఁడను } అని వ్రా. ము. పా.

౩. "పతి" ప్రతిశబ్దభవము కావచ్చు.

### నాదరామక్రియ

ఇన్నియుఁ గలుగు నీజన్మమునకైనఁ
జెన్నలర హరిసేవ సిద్ధించుకొరకు ॥ పల్లవి ॥

అరయ వేదాధ్యయన మది బ్రహ్మశుద్ధికొర-
కిరవైనశాస్త్రంబు లెరుకకొరకు
తరి యజ్ఞములు రుణోత్తారమయ్యెడికొరకు
సరిలేనిదానములు జన్మములకొరకు ॥ ఇన్ని ॥

మమకారదూరంబు మనసు గెలుచుటకొరకు
సమవివేకంబు శాంతములకొరకు
అమర శ్రీతిరువేంకటాద్రీశుమనసుం[౧]నీ-
జము గెలుచుబ్రహ్మవిజ్ఞానంబుకొరకు ॥ ఇన్ని ॥ 34

### సామంతం

ఏ నిన్ను దూరక నెవ్వరి దూరుదు నీ-
వాని[౨]వన్నొకయింత వదలక[౩]నను నేలవలదా ॥ పల్లవి ॥

అపరాధిఁగనక నన్నరసి కావుమని
అపరిమితపుభయ మంది నీకు శరణంటిఁగాక
నెపములేక నన్ను నీకుఁ గావఁగనేల
అపవర్గరూప దయాంబుధి తిరువేంకటాధిపా ॥ ఏని ॥

ఘనపాపిఁగనక నీకరుణఁ గోరి నీ-
వనవరతము నాయాతుమ విహరించుమంటిఁగాక
యెనసి నన్నుఁ గాచు టేమి యరుదు నీకు-
ననఘుఁడ పరమతత్త్వానంద తిరువేంకటాధిప ॥ ఏని ॥ 35

---

౧. 'నీ-జము గెలుచు బ్రహ్మవిజ్ఞానంబు కొఱకు' అ. పూ. ము. పా.

౨, ౩ పునరుక్తి. ఇట్టి వక్కడక్కడ గలవు.

6 రేకు ధన్నాసి

వైష్ణవులుగానివార లెవ్వరు లేరు
విష్ణుప్రభావ మీవిశ్వమంతయుఁ గాన ॥ పల్లవి ॥

అంతయు విష్ణు౦మయం బట మరి దేవ-
తాంతరములు గలవననేలా
భ్రాంతిఁ బొంది౨ యీ భావము భావించి-
నంతనే పుణ్యులవుట దప్పదుగాన ॥ వైష్ణ ॥

యెవ్వరిఁ గొలిచిన నేమిగొరఁత మరి
యెవ్వరిఁ దలఁచిన నేమి
అవ్వలివ్వల శ్రీహరిరూపుగానివా-
రెవ్వరు లే రని యెరుకదోచినఁ జాలు ॥ వైష్ణ ॥

అతిచంచలంబై నయాతుమ గలిగించు-
కతమున బహుచిత్తగతులై
యితరులఁ గొలిచిన యెడయక యనాథ-
పతితిరువేంకటపతి చేకొనుఁగాక ॥ వైష్ణ ॥ 36

శ్రీరాగం

మనసిజగురుఁ డితఁడో మఱియుఁ గలఁడో వేద-
వినుతుఁ డీతఁడుగాక వేరొకఁడు గలఁడో ॥ పల్లవి ॥

అందరికి నితఁడెపో అంతరాత్ముఁ డనుచు-
నందు రితఁడో మఱియు నవల నొకఁడో
నందకధరుఁడు జగన్నాథుఁ డచ్యుతుఁడు గో-
విందుఁ డీతఁడుగాక వేరొకఁడు గలఁడో ॥ మన ॥

౦. 'మయఁబట' అని రేకు ౨. 'యేభావ' పూ. ము. పా. రేకు.

తనర నిందరికిఁ౧ జైతన్యమొసఁగినయాతఁ-
డొనర నితఁడో మఱియు నొకఁడు గలఁడో
దినకరశతతేజుఁడగుదేవదేవుఁడు, త-
ద్వినుతుఁ డితఁడుగాక వేఱొకఁడు గలఁడో ॥ మన ॥

పంకజభవాదులకుఁ బరదైవ మీతఁడని
అంకింతు రితఁడో అధికుఁడొకఁడో
శాంకరీస్తోత్రములు సతతముఁ గైకొనెడి-
వేంకటవిభుఁడో కాక వేరొకఁడు గలఁడో ॥ మన ॥ 37

భూపాళం

ఇప్పు డిటు కలగంటి నెల్లలోకములకు -
నప్పఁడగుతిరువేంకటాద్రీశుఁ గంటి ॥ పల్లవి ॥

౨ అతిశయంబైనశేషాద్రిశిఖరము గంటి
ప్రతిలేనిగోపురప్రభలు గంటి
శతకోటిసూర్యతేజములు వెలుఁగఁగఁ గంటి
చతురాస్యుఁ బొడగంటి చయ్యన మేలుకంటి ॥ ఇప్పు ॥

కనకరత్నకవాటకాంతు లిరుగడఁ గంటి
ఘనమైనదీపసంఘములు గంటి
అనుపమమణిమయమగుకిరీటము గంటి
కనకాంబరము గంటి గక్కన మేలుకంటి ॥ ఇప్పు ॥

అరుదైనశంఖచక్రాదు లిరుగడఁ గంటి
సరిలేనిఅభయహస్త౩ము గంటిని
తిరువేంకటాచలాధిపునిఁ జూడఁగఁ గంటి
హరిఁ గంటి గురుఁ గంటి నంతట మేలుకంటి ॥ ఇప్పు ॥ 38

---

౧. 'జైతన్య' అని రేకు. ౨. 'అతిశయఁబైన' అనిరేకు.
౩. 'స్తమును గంటి' అని యుండవచ్చు. మొదటినుండి అనుక్రమ మట్లే యున్నది.

### బౌళి

తీపనుచు చేఁదు తెగఁదిని వెనకఁ బడరాని –
ఆపదలచేతఁ బొరలాడేముంగాన ॥ పల్లవి ॥

అప్పుదీరినదాఁకా నలవోకకైనవా –
రెప్పుడునుఁ దమవార లేలౌదురు
అప్పటప్పటికిఁ బ్రియ మనుభవింపుచు మమత
చెప్పినటువలెఁ దాము సేయవలెఁగాక ॥ తీప ॥

పొందైనవారమని పొద్దు ²వోకకుఁ దిరుగు –
యిందరునుఁ దమవార లేలౌదురు
కందువగుతమకార్యగతులు దీరినదాఁక
సందడింపుచుఁ బ్రియము జరపవలెఁగాక ॥ తీప ॥

తెగనికర్మము దమ్ముఁ దిప్పుకొని తిరిగాడ
అగడుకోరిచి పెక్కులాడ నేమిటికి
తగువేంకటేశ్వరునిఁ దలఁచి యిన్నిటాఁ దాము
విగతభయులయి భ్రాంతి విడువవలెఁగాక. ॥ తీప ॥ 39

### శ్రీరాగం

అదిగాక నిజమతం బదిగాక యాజకం –
బదిగాక హృదయసుఖ మదిగాక పరము ॥ పల్లవి ॥

అమలమగువిజ్ఞానమనుమహాధ్వరమునకు –
నమరినది సంకల్పమనుమహాపశువు
ప్రమదమనుయూపగంబమున వికసింపించి
³విమలేందు(ద్రి?)యాహుతులు వేల్పంగవలదా ॥ అది ॥

౧. 'గాక' కావచ్చు. ౨. 'పోఁదైవ' అనిరేశు — ౩. హూము. పరిష్కర్తలు వివరణములందంతట ఇట్లు చూపియుండిన చాలబాగుండెడిది.

అరయ నిర్మమకార మాచార్యుఁడై చెలఁగ
వరుసతో ధర్మదేవత బ్రహ్మ గాఁగ
దొరకొన్న శమదమాదులు దానధైర్యభా –
స్వరగుణాదులు విప్రసమితి గావలదా ॥ అది ॥

తిరువేంకటాచలాధిపునిజధ్యానంబు
నరులకును సోమపానంబు గావలదా
పరగ నాతనికృపాపరిపూర్ణజలధిలో
నరుహులై యవభృథం[1] బాడంగవలదా ॥ అది ॥ 40

శంకరాభరణం

తలపోఁత [2]బాఁతె తలఁపులకుఁ దమ –
కొలఁది తెలియంగనిమతి గోడాడఁగా ॥ పల్లవి ॥

ఆపదలు బాఁతె అందరికినిఁ దమ –
చాపలపుసంపదలు సడిఁబెట్టఁగా
పాపములు బాఁతె ప్రాణులకును మతిఁ
బాపరానియాస దమ్ముఁ బాధించఁగా ॥ తల ॥

జగడాలు బాఁతె జనులకునుఁ దమ –
పగలైనకోపాలు పై కొనఁగా
వగలు బాఁతె వలఁబెట్టెడి తమ్ముఁ ॥ తల ॥
దగిలించు మమత వేదనము సేయఁగా

భయములు బాఁతె పరులకును తమ–
దయలేక అలయించుధనముండఁగా
జయములు బాఁతె సతతమును యింత –
నయగారివేంకటనాథుఁ డుండఁగాను ॥ తల ॥ 41

---

౧. 'బాడఁగ' అనిరేకు. ౨. 'బ్రాఁతె' అని మూ. ము. పా. రేకునందంతటా 'బాఁతే' గలదు. ఈ వాఙ్మయమునందంతటను ఈపద మిటే రేకులలో నున్నది.

7 రేకు

ధన్నాసి

పుట్టుగు లమ్మీ భువిఁ గొనరో
జట్టికిని హింసలే మీధనము ॥ పల్లవి ॥

ఆపద లంగడి నమ్మీఁ గొనరో
పాపాత్ములు పై పయిఁ బడకా
కైపులఁ బుణ్యులఁగని కోపించే –
చూపులు మీ కివి సులభపుధనము ॥ పుట్టు ॥

కడుఁగుంభీపాతకంబులు గొనరో
బడిబడి నమ్మీఁ బాలిండ్ల
తొడరుఁబరస్త్రీద్రోహపుధనములె
తడవు బె మీ కివి దాఁచినధనము ॥ పుట్టు ॥

లంపుల చండాలత్వము గొనరో
గంపలనమ్మీఁ గలియుగము
రంపపువేంకటరమణునికథ విన –
నింపగు వారికి ౦ని దేధనము ॥ పుట్టు ॥ 42

లలిత

అప్పుడువో నినుఁ గొలువఁగ నరుహము గలుగుట ప్రాణికి
కప్పినదియుఁ గప్పనిదియుఁ గనుఁగొనఁగలనాఁడు ॥పల్లవి॥

ఆపదలకు సంపదలకు నడ్డముచెప్పనినాఁడు
పాపములకు పుణ్యములకుఁ బనిదొలఁగిననాఁడు
కోపములకు శాంతములకుఁ గూటమి మానిననాఁడు
లోపల వెలుపల తనమతిలోఁ దెలిసిననాఁడు ॥ అప్ప ॥

౦. ఇది + వీధనము.

తనవారలఁ బెరవారలఁ దాఁ దెలిసిననాఁడు
మనసునఁ జైతన్యంబును మఱపందిననాఁడు
పనివడి తిరువేంకటగిరిపతి నీదాసులదాసులఁ
గనుఁగొని నీభావముగాఁ గనువిచ్చిననాఁడు ॥ అప్పు ॥ 43

సామంతం

కొలువుఁడీ భక్తిఁ గొండలకోనేటి-
నిలయుని శ్రీనిధి యైనవాని ॥ పల్లవి ॥

ఆదిదేవుని నభవుని సామ-
వేదనాదవినోదుని నెర-
వాది జితప్రియు నిర్మలతత్త్వ-
వాదులజీవనమైనవాని ॥ కొలు ॥

దేవదేవుఁడైనదివ్యుని సర్వ-
భావాతీతస్వభావుని
శ్రీవేంకటగిరిదేవుఁడైనపర-
దేవుని భూదేవతత్పరుని ॥ కొలు ॥ 44

లలిత

మంచిదివో సంసారము మదమత్సరములు మానిన
కంచునఁ బెంచును నొకసరిం౧గాఁ దా చూచినను ॥ పల్లవి ॥

ఆపదలకు సంపదలకు నలిమానింపకయుండిన
పాపముఁ బుణ్యము సంకల్పములని తెలిసినను
కోపము శాంతము తమతమగుణములుగా భావించిన
తాపము శైత్యమునకుఁ దాఁ దడఁబడకుండినను ॥ మంచి ॥

౧. "గాదా చూచినను" అని రేకు.

వెలియును లోపలయును నొకవిధమై హృదయం బుండిన
పలుకునుఁబంతము దా నొక భావన దోఁచినను
తలఁపునఁ దిరువేంకటగిరిదైవము నెలకొనియుండిన
సొలపక యిన్నిటికినిఁ దా ౧సోఁకోరుచెనైనా ॥ మంచి ॥ 45

లలిత

మంగళము గోవిందునకు జయమంగళము గరుడధ్వజునకును
మంగళము సర్వాత్మునకు ధర్మస్వరూపునకూ, జయజయ ॥పల్లవి॥

ఆదికినినాదైనదేవున కచ్యుతున కంభోజనాభున-
కాదికూర్మంబైనజగదాధారమూర్తికిని
వేదరక్షకునకును సంతతవేదమార్గవిహారునకు బలి-
భేదికిని సామాదిగానప్రియవిహారునకు ॥ మంగ ॥

హరికిఁ బరమేశ్వరునకును శ్రీధరునకును గాలాంతకునకును
పరమపురుషోత్తమునకును బహుబంధదూరునకు
సురమునిస్తోత్రునకు దేవాసురగణశ్రేష్ఠునకు కరుణా-
కరునకునుఁ గాత్యాయనీనుతకలితనామునకు ॥ మంగ ॥

పంకజాసనవరదునకు భవపంకవిచ్ఛేదునకు భవునకు
శంకరున కవ్యక్తునకు నాశ్చర్యరూపునకు
వేంకటాచలవల్లభునకును విశ్వమూర్తికి నీశ్వరునకును
పంకజాకుచకుంభకుంకుమపంకలోలునకు ॥ మంగ ॥ 46

సామంతం

పాయని ౨కర్మంబులె కడుబలవంతము లనినప్పుడె
కాయమునకు జీవునకునుఁ ౩గర్తృత్వము లేదు ॥ పల్లవి ॥

౧. సోఁకు ఓరుచుటచేతనైనా అని అర్థము కాబోలు. ౨. 'కర్మఁబులె' అని రేకు, 'కర్మములే' అని పూ. ము. పా. ౩. 'గర్తత్వము' అని రేకు.

ఆతుమ సకలవ్యాపకమని తలపోసినపిమ్మట
జాతియుఁ గులాభిమానముఁ జర్చింపనెరాదు
భూతవికారములన్నియుఁ బురుషోత్తముఁ డనినప్పుడు
పాతకములపుణ్యంబులపని తనకే లేదు ॥ పాయ ॥

పదిలంబుగ సర్వాత్మకభావము దలఁచినపిమ్మట
మదమున నెవ్వరిఁ జూచినఁ మొక్కకపోరాదు
కదిసినయిప్పటిసుఖములె కడుదుఃఖములని తెలిసిన
చెదరక సంసారమునకుఁ జేసాఁపనెరాదు ॥ పాయ ॥

పరిపూర్ణుఁడు తిరువేంకటపతియనఁగా వినినప్పుడు
యెరవులహీనాధికములు యెగ్గులు మరి లేవు
పరమాత్ముండగునీతనిభక్తులం దలఁచినయప్పుడు
తిరముగ నీతనికంటెను దేవుఁడు మరి లేఁడు ॥ పాయ ॥ 47

బౌళి

ఏడఁసుజ్ఞాన మేద తెలివి నాకు
బూడిదిలో హోమమై పోయఁ గాలము. ॥ పల్లవి ॥

ఇదె మేలయ్యీడి నా కదె మేలయ్యీడి నని
కదిసినయాసచేఁ గడవలేక
యెదురుచూచి చూచి ౨యెలయించి యెలయించి
పొదచాటుమృగమై పోయఁ గాలము. ॥ ఏడ ॥

ఇంతటఁ దీరెడి దుఃఖ మంతటఁ దీరెడినని
వింతవింతవగలచే వేఁగివేఁగి
చింతయు వేదనలఁ జిక్కువడుచు నగ్ని —
పొంతనున్నవెన్నయై పోయఁ గాలము ॥ ఏడ ॥

---

౧. 'మగ్నాన' అనిరేకు. ౨. 'యెలఇంచి యెలఇంచి' అనిరేకు.

యిక్కడ సుఖము నా కక్కడ సుఖంబని
యెక్కడికైనా నూర కేఁగియేఁగి
గక్కన శ్రీతిరువేంకటపతిఁ గానక
పుక్కిటిపురాణమయి పోయఁ గాలము ॥ ఏద ॥ 48

8 రేకు

## గుండక్రియ

కొనుట వెగ్గళము దాఁ దినుట యల్పము, మీఁదు-
[౧]గనుట వినుట లేక దా కడచన్నభవము ॥ పల్లవి ॥

అపద వడ్డికినిచ్చి అనుభవింపఁబోయిన
యేపున నెవ్వరికి నిం దేమిగలదు
పాపపుపైరువిత్తినపండినపంటలలోన
రూపింపఁగ నిందు రుచి యేమిగలదూ ॥ కొను ॥

ఘనుఁడైనతిరువేంకటనాథుఁ డిన్నిటికి-
యును భోక్తయుఁ గర్మియును నైనవాఁడు
పనిలేదు నిష్ఠూరపరుఁడు దానై వుండు
తనకుఁదానె కర్తతనమౌటఁ గాన ॥ కొను ॥ 49

## ఆహిరి

జీవాతుమై యుండుచిలుకా నీ-
వావలికి [౨]పరమాత్ముఁడై యుండుచిలుకా ॥ పల్లవి ॥

ఆతుమపంజరములోన నయమున నుండి నా-
చేతనే పెరిగినచిలుకా
జాతిగాఁ గర్మపుసంకెళ్లఁబడి కాలఁ
జేతఁ బేదైతివే చిలుకా ॥ జీవా ॥

---

౧. 'గమట విమటలే కదా' అని పూ.ము.పా. ౨. 'వావలికిఁ బర' అని పూ.ము.పా.

ఖాతిగాఁ జదువులు పగలురేలును నా -
చేత నేరిచినట్టిచిలుకా
రీతిగా దేహంపురెక్కలచాటున నుండి
సీతుకోరువలేనిచిలుకా ॥ జీవా ॥

బెదరి ౧అయిదుగురికిని భీతిఁబొందుచుఁ గడుఁ-
౨జెదరఁగఁ జూతువే చిలుకా
అదయు౩లయ్యనశత్రులారుగురికిఁగాక
అడిచిపడుదువే నీవు చిలుకా

వదల కిటు ౪యాహారవాంఛ నటు పదివేల-
వదరులు వదరేటిచిలుకా
తుదలేనిమమతలు తోరమ్ము సేసి నా-
తోఁగూడి మెలఁగినచిలుకా ॥ జీవా ॥

నీవన నెవ్వరు నేనన నెవ్వరు
నీవే నేనై యుందుఁ జిలుకా
శ్రీవేంకటాద్రిపై చిత్తములో నుండి
సేవించు౫కొని గట్టిచిలుకా

దైవమానుషములు తలఁపించి యెపుడు నా -
తలఁపునఁబాయనిచిలుకా
యేవియును నిజముగా నివి యేఁటికవి నాకు
నెఱిఁగించి నటువంటి చిలుకా౬ ॥ జీవా ॥ 60

---

౧. యైదుగురికిని' అని పూ.ము.పా
౨. 'జెదరంగ' అని పూ.ముపా.
౩. 'శైవ' పూ.ము.పా.
౪. 'లాహార' అని పూ. ము. పా. ౫. 'కొమ' లేక 'కొనువట్టి' కావచ్చు.
౬. ఇది పెద్దపాట. దీనిలో ప్రతిచరణము రెండుపంక్తులకొకపాదముగ గుర్తింపవలెను. తొలిచరణము నాలుగుపంక్తులకే 'జీవా' అను పల్లవి గ్రహణము పొరపాటుగ పడినది.

ముఖారి

నదులొల్లవు నాస్నానము కడు-
సదరము నా కీస్నానము ॥ పల్లవి ॥

ఇరువంకల ౦నీయేచినముద్రలు
ధరియించుటె నాస్నానము
ధరపై నీనిజదాసులదాసుల-
చరణధూళి నాస్నానము ॥ నదు ॥

తలఁపులోన నినుఁదలఁచినవారలఁ
దలఁచుటే నాస్నానము
వలనుగ నినుఁగనువారలశ్రీపాద-
జలములే నాస్నానము ॥ నదు ॥

పరమభాగవతపాదాంబుజముల-
దరుశనమే నాస్నానము
తిరువేంకటగిరిదేవ నీకథా -
స్మరణమే నాస్నానము ॥ నదు ॥ 51

శ్రీరాగం

చాలదా హరినామసౌఖ్యామృతము దమకు
చాలదా హితవైనచవులెల్ల నొసఁగ ॥ పల్లవి ॥

ఇది యొకటి హరినామ మింతైనఁ జాలదా
చెదర కీజన్మములచెఱలువిడిపించ
మదినొకటె హరినామమంత్ర మది చాలఁదా
పదివేలునరకకూపముల వెడలించ ॥ చాల ॥

౦. 'నీవేచిన' అని పూ. ము. పా.

కలదొకటి హరినామకనకాద్రి చాలదా
తొలఁగుమని దారిద్ర్యదోషంబు చెఱుచ
తెలివొకటి హరినామదీప మది చాలదా
౧కలుషంపుకఠినచీఁకటి పారఁద్రోల ॥ చాల ॥

తగువేంకటేశుకీర్తన మొకటి చాలదా
జగములో కల్పభూజంబువలెనుండ
సొగిసి యీవిభునిదాసులకరుణ చాలదా
నగవుఁజూపులను నున్నత మెపుడుఁ జూప। ॥ చాల ॥ 52

శ్రీరాగం

వందే వాసుదేవం
బృందారకాధీశవందితపదాబ్జం ॥ పల్లవి ॥

ఇందీవరశ్యామ మిందిరాకుచతటీ-
చందనాంకితలసచ్చారుదేహం
మందారమాలికామకుటసంశోభితం
కందర్పజనక మరవిందనాభం ॥ వందే ॥

ధగధగితకౌస్తుభా౨ధరణ౩వక్షస్థలం
ఖగరాజవాహనం కమలనయనం
౪నిగమాదిసేవితం నిజరూపశేషప-
న్నగరాజశాయినం ౫ఘననివాసం ॥ వందే ॥

---

౧. కలుషంపుఁ గరిన, చిప్పగురులో గరిక? అని హ.ము.పా. 'కఠినచీఁకటి'కి, 'కటికచీఁకటి' అను సవరింపు మంచిదే. కఠినచీఁకటివంటి విరుద్ధసమాసములు వింతపదప్రయోగములు, ఈ వాఙ్మయమునకు క్రొత్తలుకావు. ౨. 'దరణి' కావచ్చు. ౩. వక్షస్స్థలం అని హ.ము.పా. ౪. 'నిగమాదిసేవితం' కావచ్చు. అధికర్థముచేత ఉపనిషద్వ్యాప్తపురాణములు సేవించినట్లు. ౫. 'ఘన' కావచ్చు. కానిచో యతిభంగమగునేమో.?

[౧] కరిపురనాథసంరక్షణే తత్పరం
కరిరాజవరదసంగతకరాబ్జం
సరసీరుహాననం చక్రవిభ్రాజితం
తిరువేంకటాచలా[౨]దేవం భజే ॥ వందే ॥ 53

భూపాళం

నీకథామృతము నిరతసేవన నాకు
చేకొనుట సకలసంసేవనం బటుగాన ॥ పల్లవి ॥

ఇదియె మంత్రరాజము నాకు నేప్రొద్దు-
నిదియె వేదసంహితపాఠము
యిదియెబహుశాస్త్రమెల్లఁ జదువుట నాకు-
నిదియె సంధ్య నా కిదియ జప మటుగాన ॥ నీక ॥

యిదియె బ్రహ్మవిద్యోపదేశము నాకు-
నిదియె దుఃఖవిరహితమార్గము
యిదియె భవరోగహితభేషజము నాకు-
నిదియె వుపనిషద్వాక్యపద్ధతిగాన ॥ నీక ॥

యిదియె దానఫల మీఁజాలినది నాకు
యిదియె తలఁపఁ బరహితకర్మము
యిదియె తిరువేంకటేశ నీసంస్మరణ-
మిదియె యిదియె ఇన్నియును నటుగాన ॥ నీక ॥ 54

9 రేకు సామంతం

[౩] ఏమి సేయవచ్చుఁ గర్మమిచ్చినంతేకాని లేదు
తాము సేసినంత [౪]వట్టు తమకుఁ బోరాదు ॥ పల్లవి ॥

---

౧. కృష్ణరాయబారము ఉద్దేశింపబడినదా? లేక 'కరిపురనాథ' శబ్దముతో అర్థమగు పాండవులో ఉద్దేశింపబడిరా? ౨. 'దీశం' కావచ్చు. ౩. ఇందు దశావతార వర్ణనయము కలదు. ౪. వట్టుఁ దమకు అని వ్రా.ము.పా.

ఇట్టునట్టు మిట్టిపడ్డ యించుకంతా లేదు, వీఁపు
బట్టగట్ట మోపు మోఁచి పాటువడ్డా లేదు
తట్టువడ లోకమెల్లఁ ^౧^దవ్వుకొనినా లేదు
తెట్టఁదెరువున నోరుదెరచినా లేదు ॥ ఏమి ॥

అడిగి పరులబడు కాసపడ్డా లేదు, భీతి
విడిచి నెత్తుటఁదోఁగి పీరుఁడైనా లేదు
అడవులెల్లాఁ దిరిగి అలమటించిన లేదు
యిడుమపాటుకుఁ జొచ్చి యియ్యకొన్నా లేదు

వచ్చివచ్చి వనితల వలపించుకొన్నా లేదు
మెచ్చులగుఱ్ఱము నెక్కి మెరసినా లేదు
యెచ్చరికఁ దిరువేంకటేశుఁ గొలువక వుంటే
యిచ్చటనచ్చట సుఖ మించుకంతా లేదు ॥ ఏమి ॥ 55

ముఖారి

^౨^నగుఁబాట్లఁబడేనాజిహ్వ
పగటున నిదివో పావనమాయ ॥ పల్లవి ॥

ఇల నిందరి నుతియించి పెంచువలె
నలినలియైవది నాజిహ్వ
నలినోదరుశ్రీనామము దలఁచిన-
ఫలమున కిదివో పావనమాయ ॥ నగు ॥

భ్రమఁబడి మాయపుపడఁతులతమ్మలు
నమలి చవులుగొనె నాజిహ్వ
అమరవంద్యుఁడగుహరి నుతియించఁగ
ప్రమదము చవిగొని పావనమాయ ॥ నగు ॥

౧. 'దవ్వ' అని వ్రా.ము.పా. ౨. 'నగుఁబాట్లఁ బడెనా జిహ్వ' అని వ్రా.ము.పా.

నెలఁతలపలుయోనిద్రవనదులను
నలుగడఁ౧ నీఁదెను నాజిహ్వ
అలసి వేంకటనగాధిపయనుచును
పలికినయంతనె పావనమాయ ॥నగ॥ 56

శ్రీరాగం, యేకతాళి

విడుమనవో రోలు విడుమనవో వేగ
విడుమనవో తల్లి వెఱచీ౨ నీబాలుడు ॥పల్లవి॥

యెన్నఁడు గొల్లెతలయిండ్లు వేమాఁరు జొచ్చి
వెన్నలుఁ బాలును ౩వెఱఁజెఁడు
వన్నెలనీకోప మింత వద్దు నీకు ౪నీయాన
కన్నులనవ్వుల ముద్దుగారీ నీబాలుడు ॥విడు॥

సారెకు పెరుగులచాడెలూ నేఁడుమొదలూ
గోరయై కోలలఁ బగులమొత్తఁడు
కూరిమిలేక నీవు కోపగించఁగాఁ గన్నీరు
[illegible]ధా రాలఁగా నిన్నే చూచీ నీబాలుఁడు ॥విడు॥

చాలు నీకోప మిది సరిలేనిమద్దులివి
రోలనే౫యిట్లను విరుగఁద్రోయఁడు
మేలిమివేంకటపతి మేఁటినీకొమారుఁ డిదె
కేలెత్తి నీకు మ్రొక్కీడి నిదె బాలుఁడు ॥విడు॥ 57

---

౧. 'వింటెను' అని వ్రా. ము. ప్రా. ౨. 'వెఱచీని+ఈబాలుఁ(డు)' అంతటా ఇంతే.
౩. 'వెఱఁజెందు' అని వ్రా. ము. ప్రా.
౪. 'వియ్యాన'రేకు. 'నీ+ఆన' ఇదియొక వింతత్రిక సంధి. ఈ వాఙ్మయమున అక్కడక్కడ గలదు. ౫. 'పిట్టను' కావచ్చు.

### భైరవి-రచ్చెతాళం

పట్టవసముగానిబాలుఁడా పెనుఁ-
బట్టపుబలువుఁడ బాలుఁడా ॥ పల్లవి ॥

ఇరుగడ బ్రహ్మయు నీశ్వరుఁడును నిన్ను
సరుస నుతింప జఠరమున
అరుదుగ నుండి ప్రియంబున వెడలిన-
పరమమూర్తివా బాలుఁడా ॥ పట్ట ॥

తల్లియుఁ దండ్రియుఁ దనియనిముదమున
వెల్లిగ లోలో వెఱవఁగను
కల్లనిదురతోఁ గనుమూసుక రే-
పల్లెలోఁబెరిగినబాలుఁడా ॥ పట్ట ॥

యేదెసఁ జూచిన నిందరిభయముల-
నేదలు దేఱఁగఁ జెలఁగుచును
వేదపల్లవపువేంకటగిరిపై
పాదముమోపినబాలుఁడా ॥ పట్ట ॥ 58

### ఆహిరి

మదమత్సరము లేక మనసుపేదై పో
ం పదరినయాసలవాఁడువో వైష్ణవుఁడు ॥ పల్లవి ॥

ఇట్టునట్టుఁ దిరిగాడి యేమైనాఁ జెదనాడి
పెట్టరంటాఁ బోయరంటాఁ బెక్కులాడి
యెట్టివారినైనా దూరి యెవ్వరినైనఁ జేరి
వట్టియాసలఁబడనివాఁడువో వైష్ణవుఁడు ॥ మద ॥

---

ం. 'వదలిన' కావచ్చు. అక్షరములు సందిగ్ధముగనున్నవి.

గడనకొరకుఁ జిక్కి కాముకవిద్యలఁ జొక్కి
నిడివి నేమైనాఁ గని నిక్కినిక్కి
వొదలిగుణముతోడ వుదుటువిద్యలఁ జాల
వడదాఁకి బడలనివాఁడువో వైష్ణవుఁడు ॥ మద ॥

ఆవల వారలఁ జెడనాడఁగ విని విని
౧చేవమీరి యెవ్వరినిఁ జెడనాడక
కోవిదు శ్రీవేంకటేశుఁ గొలిచి పెద్దలకృప
వావివర్తనగలవాఁడువో వైష్ణవుఁడు ॥ మద ॥ 59

సామంతం

ఏది చూచినా నీవే యిన్నియును మఱి నీవే
వేదవిరహితులకు వెఱతు మటుగాన ॥ పల్లవి ॥

ఇరవుకొని రూపంబులిన్నిటానుఁ గలనిన్నుఁ
బరికించవలెఁగాని భజియించరాదు
గరిమచెడి ౨సత్సమాగంబు విడిచిన నీ-
స్మరణవిజ్ఞానవాసన గాదుగాన ॥ ఏది ॥

యిహదేవతాప్రభలనెల్ల వెలుఁగుట నీకు
సహజమనవలెఁగాని సరిఁ గొలువరాదు
అహిమాంశుకిరణంబు లన్నిచోట్లఁ బరగు
గ్రహియించరా దవగ్రాహములుగాన ॥ ఏది ॥

యింతయునుఁ దిరువేంకటేశ నీవునికిఁ దగఁ
జింతింపవలెఁగాని సేవించరాదు
అంతయు ౩నవరుహమును నరుహంబనఁగరాదు
అంతవానికిఁ బరుల కలవడదుగాన ॥ ఏది ॥ 60

౧. 'చావ' అనిరేకు యతిభంగము ౨. 'సత్సమాగమము' అని పూ. ము. పా.
౩. 'అవర్ష', 'అర్హ' అని. పూ. ము. పా.

10 రేకు శంకరాభరణం

పదిలము కోట పగవారు
అదనఁ గాచుకొందు రాఱుగురు ॥ పల్లవి ॥

ఇమ్మైఁ జెప్ప యిందరిచేత
తొమ్మిదినెల్లఁ దోఁగినది
కొమ్మతీరునఁ గుదురైనకోట
దొమ్మికాండ్లైదుగు రుందురు ॥ పది ॥

వొంటికాఁడు రాజు వుడుగక తమలోన
౧పొంటనీనిమంత్రు లొకయిద్దరు
దంటతనంబునఁ దమయిచ్చఁ దిరిగాడు-
బంటు లేడుగురు బలవంతులు ॥ పది ॥

కలవు తొమ్మిది ౨కనుమల తంత్రము
నిలుపఁగలిగినట్టినెరవాదులు
తెలిసి కొనేటితిమ్మనాయఁడు చొచ్చె
బలిసె యీకోట భయమేల ॥ పది ॥ 61

సామంతం

ఎంతచదివిన నేమివినిన తన-
చింత యేల మాను సిరులేల కలుగు ॥ పల్లవి ॥

ఇతరదూషణములు యెడసినఁగాక
అతికాముకుఁడుగానియప్పుడు గాక
మతిచంచలము గొంత మానినఁగాక
గతి యేల కలుగు దుర్గతులేల మాను ॥ ఎంత ॥

౧. 'ఒంటని నీమంత్రు' అని పూ. ము. పా. ౨. 'కనుమలు' తంత్రము — కావచ్చునేమో? నెరవాదులు కనుమలకు విశేషణము?

పరధనములయాస పాసినఁగాక
అరిదివిందలులేనియప్పుడు గాక
విరసవర్తనము విడిచినఁగాక
పరమేల కలుగు నాపదలేల మాను ॥ ఎంత ॥

వేంకటపతి నాత్మ వెదకినఁగాక
కింక మనసునఁ దొలఁగినఁగాక
బొంకుమాట లెడసిపోయినఁగాక
శంక [౧]యాల మాను జయమేల కలుగు ॥ ఎంత ॥ 62

సామంతం

కాలవిశేషమో లోకముగతియో సన్మార్గంబుల -
కీలు వదలె సౌజన్యము కిందయిపోయినది ॥ పల్లవి ॥

ఇందెక్కడిసంసారం, బేదెసఁ జూచిన ధర్మము
కందయినది, విజ్ఞానము కడకుఁ దొలంగినది,
గొందులు [౨]దరిఁబడె, శాంతము కొంచెంబాయ, వివేకము
మందుకు వెదకినఁ గానము మంచితనంపుఁబనులు ॥ కాల ॥

మఱి యిఁక నేఁటివిచారము, మాలిన్యంబై పోయిన-
[౩]వెఱుకలు, సంతోషమునకు నెడమే లేదాయ,
కొఱమాలెను నిజమంతయు, కొండలకేఁగెను సత్యము,
మఱఁగై పోయను వినుకులు, మతిమాలెను తెలివి ॥ కాల ॥

తమకిఁక నెక్కడిబ్రదుకులు, తడఁబడె నాచారంబులు,
సమమైపోయిన వప్పుడె జాతివిడంబములు,
తిమిరంబింతయుఁ బాపఁగఁ దిరువేంకటగిరిలక్ష్మీ -
రమణుఁడు గతిదప్పను కలరచనేమియు లేదు ॥ కాల ॥ 63

౧. 'యేల' అని పూ. ము. పా. ౨. 'దరెఁబడె' అనిరేకు. ౩. 'వెఱుకలు' అని పూ. ము. పా. యతిభంగము

శ్రీరాగం

ఈ విశ్వాసంబు యెవ్వరికిఁ దోఁప దిది
పావనులహృదయమునఁ బ్రభవించుఁగాని ॥ పల్లవి ॥

ఇమ్మయినపాపంబు లెన్నివలసినఁ బ్రాణి
సమ్మతంబునఁ జేయఁజాలుఁగాకేమి
కుమ్మరికి నొకయేఁడు గుదియ కొకనాఁడవును
నమ్మితలఁచినవిష్ణునామంబుచేత ॥ ఈవి ॥

కొదలేనిదురితములు ౧కొండలునుఁ గోట్లును
చెదర కెప్పుడుఁ బ్రాణి చేయుఁగాకేమి
పొదరి గొరియలలోన పులిచొచ్చినట్లౌను
హృదయంబు హరిమీఁద నుండినంతటను ॥ ఈవి ॥

సరిలేనిదుష్కర్మసంఘములు రాసులై
పెరుగఁజేయుచు ప్రాణి పెంచుఁగాకేమి ?
బెరసి కొండలమీఁదఁ బిడుగువడ్డట్లౌను
తిరువేంకటాచలాధిపునిఁ దలఁచినను ॥ ఈవి ॥ 64

కన్నడ గౌళ

తనకర్మవశం బించుక, దైవకృతం బొకయించుక,
మనసువికారం బించుక, మానదు ప్రాణులకు ॥ పల్లవి ॥

ఈదైన్యము లీహైన్యము లీచిత్తవికారంబులు
యీదురవస్థలు గతులును యీలంపటములును
యీదాహము లీదేహము లీయనుబంధంబులు మరి
యీదేహముగలకాలము యెడయవు ప్రాణులకు ॥ తన ॥

---

౧. 'కొండలుఁగోట్లును' అని పూ. ము. పా.

యీచూపులు యీతీపులు నీనగవులు నీతగవులు-
నీచొక్కులు నీపొక్కులు నీవెడయలుకలును
యీచెలువులు నీబలువులు నీచనవులు నీఘనతలు-
నీచిత్తముగలకాలము యెడయవు ప్రాణులకు ॥తన॥

యీవెరవులు నీయెరుకలు యీతలఁపులు నీతెలువులు॥
దైవశిఖామణితిరుమలదేవువిమన్ననలు
దైవికమున కిటువగవక తనతలఁ పగ్గలమైనను
దైవము తానౌ తానే దైవంబవుఁగాన ॥తన॥ 65

## శ్రీరాగం

ఈపాదమేకదా యిలయెల్లఁ గొలచినది
యీపాదమేకదా ఇందిరాహస్తముల కితవైనది ॥పల్లవి॥

ఈపాదమేకదా ఇందరును మ్రొక్కెడిది
యీపాదమేకదా యీగగనగంగ పుట్టినది
యీపాదమేకదా యెలమిఁ బెంపొందినది
యీపాదమేకదా యిన్నిటికి నెక్కుడైనది ॥ఈపా॥

యీపాదమేకదా యిభరాజు దలఁచినది
యీపాదమేకదా యింద్రాదులెల్ల వెదకినది
యీపాదమేకదా యీబ్రహ్మ గడిగినది
యీపాదమేగదా యెగసి బ్రహ్మాండమంటినది ॥ఈపా॥

యీపాదమేకదా యిహపరము లొసగెడిది
యీపాదమేకదా ఇల నహల్యకుఁ గోరికైనది
యీపాదమేకదా యీక్షింప దుర్లభము
యీపాదమేకదా యీవేంకటాద్రిపై నిరవైనది ॥ఈపా॥ 66

11 రేకు ఆహిరి

అలరఁ జంచలమైనఆత్మలందుండ నీ-
యలవాటు సేసె నీవుయ్యాల
పలుమారు ౧నుచ్ఛ్వాసపవనమందుండ నీ-
భావంబు దెలిపె నీవుయ్యాల ॥ పల్లవి ॥

ఉదయాస్త శైలంబు లొనరఁ గంభములైన-
వుడుమండలము మోఁచె నుయ్యాల
అదన నాకాశపద మడ్డదూలంబైన
అఖిలంబు నిండె నీవుయ్యాల
పదిలముగ వేదములు బంగారుచేరులై
పట్టె వెరపై తోఁచె నుయ్యాల
వదలకిటు ధర్మదేవతపీఠమై మిగుల
వర్ణింప నరుదాయ నుయ్యాల ॥ అల ॥

మేలుకట్లయి మీకు మేఘమండలమెల్ల
మెఱుఁగునకు మెఱుఁగాయ నుయ్యాల
నీలశైలమువంటినీమేనికాంతికిని
నిజమైనతొడవాయ నుయ్యాల
పాలిండ్లు గదలఁగాఁ బయ్యెదలు రాఁపాడ
భామినులు వడినూఁచునుయ్యాల •
వోలి బ్రహ్మాండములు వొరగునోయని భీతి-
నొయ్యనొయ్యన వూఁచి రుయ్యాల ॥ అల ॥

కమలకును భూసతికి కదలుకదలుకు మిమ్ముఁ
గౌఁగిలింపఁగఁజేసె నుయ్యాల

౧ 'నుశ్వాస' అని రేకు. 'ఉయ్యాల' పదము రేకు నందంతటా 'ఉయ్యాలా' అనియే వున్నది.

అమరాంగనలకు నీహావభావవిలాస
మందంద చూపె నీవుయ్యాల
కమలాసనాదులకుఁ గన్నులకు పండుగై
గణుతింప నరుదాయ నుయ్యాల
ంకమనీయమూర్తి వేంకటశైలపతి నీకు
కడువేడుకై వుండె నుయ్యాల ॥ అల ॥ 67

నాఁట

ఘోరవిదారణ నారసింహా నీ-
వీరూపముతో నెట్లుండితివో ॥ పల్లవి ॥

ఉడికెడికోపపుటూర్పులఁ గొండలు
పొడివొడియై నభమునకెగయ
బెడిదపురవమున పిడుగులు దొరుగఁగ
యెడనెడ నీ వపు డెట్లుండితివో. ॥ ఘోర ॥

కాలానలములు గక్కుచు నయన-
జ్వాలల నిప్పులు చల్లుచును
ఖాలాతమతో బ్రహ్మాండకోట్ల-
కేలికవై నీ వెట్లుం[1]డితివో. ॥ ఘోర ॥

గుటగుటరవములు కుత్తికఁ గులుకుచు
గిటగిటఁ బండ్లు గీఁటుచును
తటతటఁ బెదవులు దవడలు వణఁకఁగ
ఇటువలె నీ వపుడెట్లుండితివో ॥ ఘోర ॥

ం. 'కమనియ్య' అనిరేకు. నిడురేకు 11 లోని పాఠము. 1, నాఁడెట్లుండి.

గోళ్ళమెఱుఁగుల కొంకులపెదపెద-
వేళ్ళ దిక్కులు వెదకుచును
నీళ్ళతీగెలు [2]నిగుడఁగ [౧]నోర ను-
చ్చిళ్ళ గమ్మఁగ [3]నెట్లుండితివో. ॥ ఘోర ॥

హిరణ్యకశిపుని నేపడఁచి భయం-
కరరూపముతోఁ గడుమెరసి
తిరువేంకటగిరిదేవుఁడ [4]నీవిఁక
యిరవుకొన్ననాఁ డెట్లుండితివో. ॥ ఘోర ॥ 68

గౌళ

నేల మిన్ను నొక్కటైననీబంటు వొక్క-
వేలనే యక్షునిఁ దెగవేసెఁగా నీ బంటు. ॥ పల్లవి ॥

ఉంగరమెగరవేసి యుదధిలోఁ బడకుండ
నింగికిఁ జెయిచాఁచె నీబంటు
[౨]చంగున జలధిదాఁటి జంబుమాలి నిలమీఁద
కుంగఁదొక్కి పదములఁ గుమ్మెఁగా నీబంటు ॥ నేల ॥

వెటగా రావణు రొమ్ము విరుగఁ జేతనే గుద్దె
నిట్టతాడువంటివాఁడు నీబంటు
దిట్టయై మందులకొండ తేజమున నడురేయి
పట్టపగలుగఁ దెచ్చె బాపురే నీబంటు ॥ నేల ॥

---

నిడురేకు 11 లోనిపాఠములు 2 నిగిడి నోర. 3. గారఁగ. 4. దవ్వై యిందిరవుకొంటి. ఇందు 2-3 చరణములు వ్యత్యస్తముగాఁ గలవు. దీనిరాగము 'ఆహిరి' గా ఇందువ్నది.

౧. 'నోరనుచ్చిళ్ళ' అని పూ.ము.పా. ౨. 'చంగవ' అని రేకు

అలర నన్నియుఁ జేసి అజునిపట్టానకు
విలుచున్నాఁ డదివో నీబంటు
బలువేంకటేశ ఈ [1]పవననందనుఁడు
కలిగి లోకములెల్లఁ గాచెఁగా నీబంటు ॥ నేల ॥ 69

దేవగాంధారి

తలఁచినవిన్నియుఁ దనకొరకేఁ వెలిఁ
దెలియుట దనలోఁ దెలియుటకొరకే ॥ పల్లవి ॥

ఉదయమందుట భవముడుగుటకొరకే
చదువుట మేలువిచారించుకొరకే
బ్రదుకుట పురుషార్థపరుఁడౌటకొరకే
యెదిరిఁ గనుట తన్నెఱుఁగుటకొరకే ॥ తలఁ ॥

తగులుట విడివడఁదలఁచుటకొరకే
నొగులుట కర్మమనుభవించుకొరకే
చిగురౌట కొమ్మయి చెలఁగుటకొరకే
బెగడుట దురితము పెడఁబాయుకొరకే ॥ తలఁ ॥

యీవలఁ జేయుట ఆవలికొరకే
ఆవలనుండుట యీవలికొరకే
యీవలనావల నెనయఁ దిరుగుటెల్ల
శ్రీవేంకటేశ్వరుఁ జేరుటకొరకే ॥ తలఁ ॥ 70

కన్నడగౌళ

ఎంతసేసినా నెడయకే పోయ
ముంతలోనినీట మునిఁగిలేచుట ॥ పల్లవి ॥

పెదరేకు 2. 1. నీసుతుం.

ఉట్టిపై చెరలాట మూరఁబొత్తులకూడు
పట్టుచాలనికొమ్ము(మ్మ?) బహునాయకము
వెట్టిమోపరిలాగు వెఱ్ఱివోయినపోక
నట్టింటివైరంబు నగుఁబాటుఁబ్రదుకు ॥ ఎంత ॥

రాకపోకలచేఁత రాఁగినపెనుఁబుండు
వాకులేనివరము వలవనివలపు
యేకాలము వేంకటేశునికృపలేక
ఆకడీకడ నడయాడెడినడపు ॥ ఎంత ॥ 71

12 రేకు బౌళి

పరదేశిపట్టణమున పదుగురునేగురుఁ గూడుక
పరగఁగ వరి చెడ నూదర బలిసినయట్లాయ. ॥ పల్లవి ॥

ఊరేలెడియతఁ డలసత నూరకయుండఁగ నడుముల-
వారలు నిక్కుఁగ ర్తలవలె నుండినగతిని
ధీరత చెడి తను జీవుఁడు దెలియఁగనేరక[1]యుండిన
ధారుణిలోపల దొంగలధర్మాసనమాయ ॥ పర ॥

వొడలంతంతకుఁ జిక్కఁగ నుబ్బినరోగము సుఖమున-
కెడమియ్యక నానాఁటికి నేఁచినచందమున
తడఁబడువిజ్ఞానము గతిదప్పఁగ బలుపగుపట్నము
కడుఁజెడఁగా, మాలవాడ ఘనమైనట్లాయ ॥ పర ॥

పొసఁగఁగ నిది గని యధికుఁడు పుక్కటి[2]కాండ్ల నందరిఁ
బసమారిచి[3] మొదలికర్తఁ బాలించినగతిని
పసగలతిరువేంకటగిరిపతి నాదేహపుఁబురి నీ-
వసమై వెన్న(న్ను?)కుఁ బండ్లు వచ్చినయట్లాయ ॥ పర ॥ 72

విడురేకు 88 1. యుండఁగ 2. పుక్కటి. 3. మారిచి.
౧. 'విజ్ఞానము' అని రేకు.

వరాళి

పోరా పోరా యమ్మలాల బొమ్మలాటవారము
యీరసాన మమ్ము నిట్టే యేమి సేసేరు ॥ పల్లవి ॥

ఊరులేనిపొలమేర వాదలుమోచుకొని నేము
తేరదేహ మెక్కుకొని తిరిగేము
వారువీరనుచు వట్టివావులు సేసుక లేని-
పేరుపెట్టుకొని లోలోఁ బిరువీకులయ్యేము ॥ పోరా ॥

బుద్ధిలేనిబుద్ధితోడ పొందుసేసుకొని వట్టి-
యెద్దుబండికంటి[౧]సంది నీఁగేము
నిద్దురలో తెలివంటా నీడలోని [౨]యెండంటా
వుద్దువుద్దులై లేనివొద్దిక నున్నారము ॥ పోరా ॥

మాటులేనిమాటు దెచ్చి మరఁగువెట్టుక వట్టి-
మేటానమేట్లవలె మెరసేము
గాటమైనతిరువేంకటగిరినిలయుని-
నాటకమే నిజమని నమ్మిక నున్నారము ॥ పోరా ॥ 73

రామక్రియ

ఎవ్వఁడో కాని యెరఁగరాదు కడు-[1]
దవ్వులనే వుండు తలఁపులోనుండు ॥ పల్లవి ॥

ఎడయువు తనరెక్క లెగసిపోలేఁడు
కడు దాఁగుఁగాని దొంగయుఁ గాఁడు
వడిఁ గిందుపడును సేవకుఁడునుఁ గాఁడు
వెడఁగుగోళ్ళు వెంచు విటుఁడునుఁ గాఁడు ॥ ఎవ్వఁ ॥

ఎదురేకు 43. 1. కదుఁగడు. ౧. 'సంది' ఇది పూ. ము. న తప్పినది. రేకులో నున్నది.
౨. 'యండ' అని రేకు. ౩. ఇందు దశావతారసమన్వయము కలదు.

మిగులాఁ బొట్టివాఁడు మింటికినిఁ బొడవు
జగడాలు తపసివేషములును
మగువకై పోరాడు మరి విరక్తుఁడును
తగుఁగాఁపుఁబనులు నెంతయుఁ దెల్లఁదనము. ॥ ఎవ్వఁ ॥

తరుణుల వలపించు తగిలి పైకొనఁడు
తురగముఁ దోలు రౌతునుఁ గాఁడు
తిరువేంకటాద్రిపైఁ దిరుగు నెప్పుడును
పరమమూర్తియై పరగు నీఘనుఁడు. ॥ ఎవ్వఁ ॥ 74

శ్రీరాగం

నిత్యాత్ముఁడై యుండి నిత్యుఁడై వెలుఁగొందు
సత్యాత్ముఁడై యుండి సత్యమై తానుండు
ప్రత్యక్షమై యుండి బ్రహ్మమై యుండు సం-
స్తుత్యుఁ డీతిరువేంకటాద్రివిభుఁడు ॥ పల్లవి ॥

ఏమూర్తి లోకంబులెల్ల నేలెడునాతఁ-
డేమూర్తి బ్రహ్మాదులెల్ల వెదకెడునాతఁ-
డేమూర్తి నిజమోక్షమియ్యఁజాలెడునాతఁ-
డేమూర్తి లోకైకహితుఁడు
యేమూర్తి నిజమూర్తి యేమూర్తియునుఁ గాఁడు
యేమూర్తి త్రిమూర్తు లేకమైనయాతఁ-
డేమూర్తి సర్వాత్ముఁ డేమూర్తి పరమాత్ముఁ-
డామూర్తి తిరువేంకటాద్రివిభుఁడు ॥ నిత్యా ॥

యేదేవుదేహమున నిన్నియును జన్మించె
నేదేవుదేహమున [1]నిన్నియును నణఁగె మరి
యేదేవువిగ్రహం బీసకల మింతయును
యేదేవునేత్రంబు లినచంద్రులు

పెద్దరేకు 2. 1. మేనిలో;

యేదేవుఁ డీజీవులిన్నింటిలో నుండు
నేదేవుచైతన్య మిన్నిటికి నాధార-
మేదేవుఁ డవ్యక్తుఁ డేదేవుఁ డద్వంద్వుఁ-
డా దేవుఁ డీవేంకటాద్రివిభుఁడు ॥ నిత్యా ॥

యేవేల్పుపాదయుగ మిలయునాకాశంబు
యేవేల్పుపాదకేశాంతం బనంతంబు
యేవేల్పునిశ్వాస మీమహామారుతము
యేవేల్పునిజధాను లీపుణ్యులు
యేవేల్పు సర్వేశుఁ డేవేల్పు పరమేశుఁ-
డేవేల్పు భువనైకహితమనోభావకుఁడు
యేవేల్పు కడుసూక్ష్మ మేవేల్పు కడుఘనము
ఆవేల్పు తిరువేంకటాద్రివిభుఁడు ॥ నిత్యా ॥ 75

దేసాళి (1)

ఎంతైన దొలఁగవై తేదైన నామతికి
వింతచవి సేతుగా విషయబుద్ధి ॥ పల్లవి ॥

ఎనసి జన్మముల నే నెట్లనుండినఁ దోక
వెనకఁ దిరుగుదువు[2] గా విషయబుద్ధి
అనువైనయనుభవన లనుభవించఁగఁజేసి[3]
వెనక మఱపింతుగా విషయబుద్ధి ॥ ఎంతై ॥

---

౧. అద్వంద్వు అనిరేకు. ౨. [illegible] ఒకటి మూడు పాదముల మధ్యమున విలువగీత యున్నది. [illegible] వ. ను. న పరిష్కరింపబడినది. [illegible]రేకు 34. 1. ధన్నాసి. 2. దిరిగితి 3. [illegible]

కెఱలి కాంతలు [1]నేసుఁ గినిసినను దొలయయలుక
విఱిచి కలపుదువుగా విషయబుద్ధి
తఱితోడ వావివర్తనదలంచిననన్ను
వెఱపు దెలుపుదువుగా విషయబుద్ధి ॥ఎంతై॥

యెడలేనియాపదల నెట్లుపొరలిన నన్ను
విడిచిపోవైతిగా విషయబుద్ధి
సడిఁబెట్టి వేంకటస్వామికృపచే నిన్ను
విడిపించవలసెఁగా విషయబుద్ధి ॥ఎంతై॥ 76

13 రేకు గుండక్రియ

ఏఁటివిజ్ఞాన[2] మేఁటిచదువు
గూఁటఁబడి వెడలుగతిగురుతు గనలేఁడు ॥పల్లవి॥

ఏడుమడుకలచర్మ మింతయునుఁ దూంట్లై[3]
గాడఁబెట్టుచుఁ జీము గారఁగాను
పాడైనయిందులో బ్రదుకుగోరీఁ బ్రాణి[4]
వీడఁదన్నుకచనెడివెరవు గనలేఁడు ॥ఏఁటి॥

కడుపునిండిన మహాకష్టంబు నలుగడల
వెడలుచును బెనుమురికి వేయఁగాను
యిడుమఁ బొందుచు [౧]సుఖం బిందుకే వెదకీని
వొడలు మోవఁగ జీవుఁ డోపననలేఁడు ॥ఏఁటి॥

వుదకమయమగుకన్ను లురికి యేమైనఁ గని
మదవికారము మతికి మరుపఁగాను
యిది యెఱిఁగి తిరువేంకటేశుఁ గని జీవుఁ డా-
సదమలానందంబు చవిగానలేఁడు ॥ఏఁటి॥ 77

విడురేకు 4. 1. కాంతల; 2. సుజ్ఞాన; 3. దూంట్లను; 4. దేహంబు బ్రదుకఁగోరీఁ గాని. ౧. 'సుఖము యిందు' అని రేకు.

ఆహిరి

అతిదుష్టుఁడ నే నలసుఁడను
యితరవివేకం బిఁకనేది ॥ పల్లవి ॥

ఎక్కడ౦ నెన్నిట యేమి సేసితినొ
నిక్కపుఁదప్పులు నేరములు
గక్కన నిన్నిట కలిగిననీవే
దిక్కుగాక మరి దిక్కేది ॥ అతి ॥

ఘోరపుఁబాపము కోట్లసంఖ్యలు
చేరువ నివె నాచేసినవి
సీరసునకు నిటు నీకృప నాకిఁక
కూరిమి నా౨ యెడ గుణమేది ॥ అతి ॥

యెఱిఁగి చేసినది యెఱఁగక చేసిన-
కొఱతలు నా౩ యెడఁ గోటు లివే
వెఱపు దీర్చి శ్రీవేంకటేశ[1] కావు
మఱవక నాగతి మరి యేది ॥ అతి ॥ 78

కన్నడగౌళ

దైవకృతంబట చేఁతట తనకర్మాధీనంబట
కావలసినసౌఖ్యంబులు గలుగ కమానీనా ॥పల్లవి॥

ఎక్కడిదుఃఖపరంపర లెక్కడిసంసారంబులు
యెక్కడిజన్మము ప్రాణులకేలా కలిగినది
యెక్కడిమోహవిడంబన యెక్కడియాశాబద్ధ(ంధ?)ము
యెక్కడికెక్కడ నిజమై యివి దానుండీనా ॥.దైవ ॥

---

నిడు రేకు. 20. 1. వేంకటు కావుము.

౧. 'విన్నిట' అని రేకు. ౨, ౩. 'యిడ' అని రేకు

యీకాంతలు నీద్రవ్యము లీకన్నులవెడయాసలు
యీకోరికె లీతలఁపులు యిట్టే వుండీనా
యీకాయం బస్థిరమన కీదుర్దశలకు లోనై
యీకల్మషములఁ బొరలఁగ నివి గడతేరీనా ॥దైవ॥

దేవశిఖామణితిరుమలదేవునికృపగలచిత్తము
పావనమై దురితంబులఁ బాయక మానీనా
ఆవిభుకరుణారసమున నతఁడే తను మన్నించిన
ఆవేడుక లీవేడుక లాసలు నేసీనా ॥దైవ॥ 79

శంకరాభరణం[1]

ఆదిమపూరుషుఁ డచ్యుతుఁ డచలుఁ డనంతుం[౧] డమలుఁడు
ఆదేవుఁ డీతఁడేపో హరి వేంకటవిభుఁడు ॥పల్లవి॥

ఏకార్ణవమై ఉదకములేచినబ్రహ్మాండములోఁ
బైకొనియుండఁగ నొకవటపత్రములోపలను
చేకొని పవళింపుచు నొకశిశువై వడిఁ దేలాడిన-
శ్రీకాంతుఁ డీతఁడేపో శ్రీవేంకటవిభుఁడు ॥ఆది॥

అరుదుగ బలిమద మడఁపఁగ నాకసమంటినరూపము
సరుగన భూమింతయు నొకచరణంబున గొలచి
పరగినపాదాంగుటమున బ్రహ్మాండము నగిలించిన
పరమాత్ముఁ డీతఁడేపో పతివేంకటవిభుఁడు ॥ఆది॥

క్షీరపయోనిధిలోపల శేషుఁడు పర్యంకముగా
ధారుణియును సిరియునుఁ బాదము లొత్తఁగను[2]
చేరువఁ దను బ్రహ్మాదులు సేవింపఁగఁ జెలుఁవొందెడి[3]
నారాయణుఁ డితఁడే వున్నతవేంకటవిభుఁడు ॥ఆది॥ 80

1. పెద్దరేకులో దీనిరాగము సామంతము. ౧. 'అనంతుఁడమలుఁడు' అని రేకు. నిడురేకు 11. 2. పాదంబులు గుద్దగను 3. వెలుఁగొందెడి

దేసాళం

అప్పులవారే అందరును
కప్పఁగఁ దిప్పఁగఁ గర్తలు వేరీ ॥ పల్లవి ॥

ఎక్కడ చూచిన నీప్రపంచమునఁ
జిక్కులు సిలుగులుఁ జింతలునే
దిక్కెవ్వరు యీతీదీపులలోఁ
దిక్కుముక్కులకు దేవుఁడెకాక ॥ అప్పు ॥

యేదిం దలంచిన నేకాలంబును[1]
సూదులమూఁటలసుఖము లివి
కాదన నౌననఁ గడ గనిపించఁగ[2]
పోదికాఁడు తలఁపునఁ గలఁ డొకఁడే ॥ అప్పు ॥

యెన్నఁడు వీడీ [3]నెప్పుడు వాసీఁ
బన్నినతమతమబంధములు
వున్నతి నేయఁగ చొప్పులు నెరపఁగ
వెన్నుఁడు వేంకటవిభుఁడే కలఁడు[4] ॥ అప్పు ॥ 81

శంకరాభరణం

పాపములే సంబళమెపుడూ యీ-
యాపదఁబడి నే నలసేనా ॥ పల్లవి ॥

ఎన్నిపురాణము లెటువలె విన్నా
మన్నమనువు దిమ్మరితనమే
నమ్మి నేనే కానఁగలేనట నా-
విన్నవినుకులకు వెఱచేనా ॥ పాప ॥

ముదురేకు 11లో 1. ఏదిచూచినను ఇటువలెనేపో 2. నావనఁ గర్తలు వేరీ 3. ఎన్నడు దీరి 4. దేశాక. ౧. 'దలఁచిన' అని రేకు.

యెందరుపెద్దల నెట్లఁ గొలిచినా
నిందల నామతి నిలిచీనా
కందువెఱఁగి చీఁకటికిఁ దొలఁగనట
అందపుఁబరమిఁక నందేనా ॥పాప॥

తిరువేంకటగిరిదేవుఁడే పరమని
దరి గని తెలి విఁక దాఁగీనా
తిరముగ నిముఁ జింతించినచింతే
నిరతము ముక్తికి నిధిగాదా ॥పాప॥ 82

14 రేకు ముఖారి

ఎందుఁ బొడమితిమో యెఱఁగము మా-
కందువ శ్రీహరికరుణేకాక ॥పల్లవి॥

ఏఁటిజన్మమో యెఱఁగము పర-
మేఁటిదో నే మెఱఁగము
గాఁటపుకమలజుఁ గాఁచినయా-
నాఁటకుఁడే మానమ్మినవిభుఁడు ॥ఎందుఁ॥

యెవ్వారు వేల్పులో యెఱఁగము సుర-
లెవ్వరో నే మెఱఁగము
రవ్వగుశ్రీసతిరమణుఁడు మా-
కవ్వనజోదరుఁ డంతరియామి ॥ఎందుఁ॥

యింకానేఁటిదో యెఱఁగము యీ-
యంకెలబాముల నలయము
జంకెల దనుజులఁ జదిపినతిరు-
వేంకటేశుఁడు మావిడువనివిభుఁడు ॥ఎందుఁ॥ 83

రామక్రియ

వెలయునిన్నియును వృథా వృథా
తలఁపున శ్రీహరిఁ దడసినను ॥ పల్లవి ॥

ఎడయనిపుణ్యము లెన్నియైనా
విడువక సేయుట వృథా వృథా
బడిబడి నే శ్రీపతి నాత్మలోఁ
దడవక యితరము దడవినను ॥ వెల ॥

యెరవులతపముల నెంతైనా
విరవిరవీఁగుట వృథా వృథా
హరినచ్యుతుఁ బరమాత్మునిని
మరిగి తలఁచక మఱచినను ॥ వెల ॥

దైవము నెఱఁగక తమకమున
వేవేలైన వృథావృథా
శ్రీవేంకటగిరిచెలువునిని
సేవించక మతిఁ జెదరినను ॥ వెల ॥ 84

నాఁట

ఇలయును నభమును నేకరూపమై
జలజల గోళ్ళు జళిపించితివి ॥ పల్లవి ॥

ఎడసిన నలముక హిరణ్యకశిపునిఁ
దొడికిపట్టి చేతుల బిగిసి
కెడపి తొడలపై గిరిగొన నదుముక
కడుపు చించి కహకహ నవ్వితివి ॥ ఇల ॥

---

౧. 'వ్రిథావ్రిథా' అని అంతటా రేకు.

రొప్పుల నూర్పుల రొచ్చుల కసరులు
గుప్పుచు లాలలు గురియుచును
కప్పినబెబ్బులికసరుహుంకృతుల
దెప్పరపసురలం ధృతి[1] యణఁచితివి ॥ ఇల ॥

పెళపెళనార్చుచుఁ బెడబొబ్బలిడుచు
థళథళ మెఱువఁగ దంతములు
ఫళఫళ వీరవిభవరసరుధిరము
గుళగుళ దిక్కుల గురియించితివి ॥ ఇల ॥

చాతినప్రేవులజన్నిదములతో
వాతెరసింహపువదనముతో
చేతులువేయిటఁ జెలఁగి దితిసుతుని
పోతర మణఁపుచు భువి మెరసితివి ॥ ఇల ॥

అహోబలమున నతిరౌద్రముతో
మహామహిమల మలయుచును
తహతహ మెదుపు[2]చుఁ దగువేంకటపతి
యిహముఁ బరము మా కిపు దొసఁగితివి ॥ ఇల ॥ 85

సామంతం

ఇతరము లిన్నియు నేమిటికి
మతిచంచలమే మానుట పరము ॥ పల్లవి ॥

ఎక్కడిసురపుర మెక్కడివైభవ-
మెక్కడి విన్నియు నేమిటికి
యిక్కడనే పరహితమునుఁ బుణ్యము
గక్కునఁ జేయఁగఁ గల దిహ పరము. ॥ ఇత ॥

---

విడురేకు. 10. 1. దిటము. 2. రెడపుచు.
౧. 'ధ్రితి' అని రేకు.

యెవ్వరు చుట్టము లెవ్వరు బంధువు-
లెవ్వ రిందరును నేమిటికి
రవ్వగులక్ష్మీరమణునిఁ దలఁపుచు
యివ్వలఁ దాఁ సుఖియించుట పరము. ॥ ఇత ॥

యెందరు దైవము లెందరు వేల్పులు
యెంద రిందరును నేమిటికి
కందు వెఱఁగి వేంకటగిరిరమణుని
చిందులేక కొలిచిన దిహపరము ॥ ఇత ॥ 86

భూపాళం

పొరితెంచి యెత్తివేసి పారవెళ్ళితివి(వి?)
నీరసపుటెద్దవైననీకు నే ముద్దా ॥ పల్లవి ॥

ఎద్దవై నన్నేల తొక్కి- యేమిగట్టుకొంటివి
వొద్దనైన వచ్చి వూరకుండవైతివి
వొద్దిక భూమెత్తినయాయెద్దుకు నే ముద్దుగాక
నిద్దురచిత్తముతోడినీకు నే ముద్దా ॥ పొరి ॥

కాఁపురపుఁబాపపునాకర్మమును ౧ ధరించి
వీఁపువగులఁగ౨దాఁకి విఱ్ఱవీఁగితి
అఁపఁగ నెద్దేమెఱుఁగు నడుకులచవి మూట-
మోపరివి నీకు నాముదము ముద్దా ॥ పొరి ॥

మచ్చరించి అల్లనాఁడు మాలవాఁడు కాలఁదన్ని
తెచ్చినయప్పటిధర్మదేవతవు
యెచ్చరించి తిరువేంకటేశుదాసుఁడని నన్ను
మెచ్చి తాఁకితివి నా మేను నీకు ముద్దా ॥ పొరి ॥ 87

౧. 'సుద్దరించి' అని పూ. ము. పా. ౨. 'వగుల దాఁకి' అని పూ. ము. పా.

శ్రీరాగం

ఎందాఁక నేచిత్త మేతలఁపో
ముందుముందు వేసారితి మఱలిగి వేసరితి ॥ పల్లవి ॥

ఏమిసేతు నేడచొత్తు నేమని బోధింతును
నామాఁట వినదిదే నావిహారము
[1] యేమరినాఁ దలఁపించీ నేమైనా గడించీ
సాముసేసి వేసారితి జడిసి వేసారితి ॥ ఎందాఁ ॥

యేడ చుట్టా లేడ బంధు లేడ పొందు లెవ్వరూ
తోడైనవారుఁ గారు దొంగలుఁ గారు
కూడుచీరగానిచోటై కొరగానిపాటై
వాడివాడి వేసారితి వడిలి వేసారతి ॥ ఎందాఁ ॥

యెందునున్నాఁ డేమిసేసీ నెక్కడ భోగించీని
విందులకువిందయినవేంకటేశుఁడు
యిందరిహృదయములో నిరవై యున్నాఁ డతఁడు
చెంది నన్నుఁ గాచుఁగాక చెనకి వేసారితి ॥ ఎందాఁ ॥ 88

15 రేకు ఆహిరి

ఊరికిఁ బోయెడి [2] వోతఁడ కడు-
చేరువతెరు వేఁగి చెలఁగుమీ ॥ పల్లవి ॥

ఎడమతెరువువంక కేఁగిన దొంగలు
తొడిఁబడఁ గోకలు దోఁచేరు
కుడితెరువున కేఁగి కొట్టువడక మంచి-
నడిమితెరువుననే నడవుమీ ॥ ఊరి ॥

---

౧. 'ఏమరిన' అని రేకు. ౨. 'ఓ + అతఁడ' = ఓమవిషీ.

అడ్డపుఁదెరువుల నటునిటుఁ జుట్టాలు
వెడ్డువెట్టుచు నిన్ను వేఁచేరు
గొడ్డేరేచిన్నదిడ్డితెరువు పోక
దొడ్డతెరువువంక తొలఁగుమీ ॥ ఊరి ॥

కొండతెరువు కేఁగి కొంచపుసుఖముల
బండై తిరుగుచు బడలేవు
అండనుండెడిపరమాత్మని తిరుమల-
కొండతెరువు తేఁకువ నేఁగుమీ ॥ ఊరి ॥ 89

ఆహిరి

అక్కడ నాపాట్లువడి యిక్కడ నీపాటు పడి
కుక్కనోరికళాసమై కొల్లఁబోయ బతుకు ॥ పల్లవి ॥

ఎండచేత నీడచేత నెల్లవాఁడు నిట్లానే
బండుబండై యెందుఁ గడపల గానక
వుండగిలి నరకాల నుడుకబోయెద మింక
వండఁదరిగినకూరవలెనాయ బతుకు ॥ అక్క ॥

పంచమహాపాతకాలబారిఁ బడి భవములఁ
దెంచి తెంచి ముడివేయఁ దీదీపులై
పొంచినయాసలవెంటఁ బొరలఁబోయెద మింక
దంచనున్నరోలిపిండితలఁపాయ బతుకు ॥ అక్క ॥

యీదచేత వానచేత నెల్లనాఁడుఁ బాయవి-
బాదచేత మేలెల్ల బట్టబయలై
గాదిలివేంకటపతిఁ గానఁగఁబోయెద మింక
బీదగరచినబూరెప్రియమాయ బ్రదుకు ॥ అక్క ॥ 90

సామంతం

నాఁటికి నాఁడే నాచదువు
మాటలాడుచును మఱచేటిచదువు ॥ పల్లవి ॥

ఎనయ నీతని నెఱుఁగుటకే పో
వెనకవారు చదివినచదువు
మనసున నీతని మఱచుటకే పో
పనిపడి యిప్పటిప్రౌఢలచదువు ॥ నాఁటి ॥

తెలిసి యితనినే తెలియుటకే పో
తొలుతఁ గృతయుగాదులచదువు
కలిగినయీతనిఁ గాదననే పో
కలియుగంబులోఁ గలిగినచదువు ॥ నాఁటి ॥

పరమని వేంకటపతిఁ గనుటకే పో
దొరలగుబ్రహ్మాదులచదువు
సిరుల నితని మఱచెడికొరకే పో
విరసపుజీవులవిద్యలచదువు ॥ నాఁటి ॥ 91

నాట

ఇటు గరుడని నీ వెక్కినను
పటపట దిక్కులు బగ్గనఁ బగిలె ॥ పల్లవి ॥

ఎగసినగరుడని యేపున 'ధా'యని
జిగిదొలఁక చబుకుచేసినను
నిగమాంతంబులు నిగమసంఘములు
గగనము జగములు గడగడ వడఁకె ॥ ఇటు ॥

బిరుసుగ గరుడని పేరెము దోలుచు
బెరసి నీవు గోపించినను
సరుస నఖిలములు జర్జరితములై
తిరుపున నలుగడ దిరదిరఁ దిరిగె ॥ ఇటు ॥

పల్లించిననీపసిఁడిగరుడనిని
కెల్లున నీ వెక్కినయపుడు
ఝల్లనె రాక్షససమితి నీమహిమ-
వెల్లి మునుఁగుదురు వేంకటరమణా ॥ ఇటు ॥ 92

నాదరామక్రియ

ఈసుర లీమును లీచరాచరములు
౧యీసకలమంతయు నిది యెవ్వరు ॥ పల్లవి ॥

ఎన్నిక నామము లిటు నీవై యుండఁగ
యిన్నినామములవా రిది యెవ్వరు
వున్నచోటనే నీవు వుండుచుండఁగ మరి
యిన్నిటాఁ దిరుగువా రిది యెవ్వరు ॥ ఈసు ॥

వొక్కరూపై నీవు వుండుచుండఁగ మరి యి
తక్కిన యీరూపములు తా మెవ్వరు
యిక్కడనక్కడ నీవు యిటు ఆత్మలలోనుండ
మక్కువ నుండువారు మరి యెవ్వరు ॥ ఈసు ॥

శ్రీవేంకటాద్రిపై చెలఁగి నీ వుండఁగా
దైవంబులనువారు తా మెవ్వరు
కావలసినచోట కలిగి నీ వుండఁగ
యీవిశ్వపరిపూర్ణు లిది యెవ్వరు ॥ ఈసు ॥ 93

౧. 'యీసకల' అని రేకు.

లలిత

తాప లేక మీద లెక్కఁదలఁచేము
యేపులేనిచిత్తముతో యాహీహీ నేము ॥ పల్లవి ॥

ఎఱుకమాలినబుద్ధి యె(నె?)వ్వరైనాఁ బతులంటా
తెఱఁగెఱఁగక వీధిఁ దిరిగేము
పఱచైనజవరాలు పరులెల్లా మగలంటా
వొఱపునిలిపిన ట్లోహోహో నేము ॥ తాప ॥

యిందరును హితులంటా యెందైనా సుఖమంటా
పొందలేనిబాధఁ బొరలేము
మందమతివాఁడు యెండమావులు చెరువులంటా
అందునిందుఁ దిరిగిన ట్లాహాహా నేము ॥ తాప ॥

మేటివేంకటేశుఁ బాసి మీఁదమీఁదఁ జవులంటా
నాటకపుతెరువుల నడిచేము
గూటిలో దవ్వులవాఁడు కొండలెల్ల మనుపంటా
యేటవెట్టి యేఁగిన ట్లీహీహీ నేము ॥ తాప ॥ 94

16 రేకు శ్రీరాగం

ఏది చూచినఁ దమకు యిన్నియును నిటువలెనె
వేదువిడిచినకూడు వెదకినను లేదు ॥ పల్లవి ॥

ఏకాంతసౌఖ్యంబు లెక్కడివి ప్రాణులకు
పైకొన్నదుఃఖముల పాలుపడే(డి?)గాక
యేకమగుపుణ్యంబు లేదఁగల వెందరికి
కైకొన్నదురితములు కలపాటిగాక ॥ ఏది ॥

హితవైనమమకార మెందుఁగల దిందరికి
ప్రతిలేనివిరహతాపముకొలఁదిగాక
మతిలోనివేడుకలు మరియేవి మనుజులకు
జితమైనదైవమిచ్చినపాటిగాక ॥ ఏది ॥

యిరవైనదైవకృప యేల దొరకునుఁ దమకు
పరమైనకర్మంబు పరిపాటిగాక
యెరవైనపెనుబంధ మేల వీడెడు నాత్మఁ
దిరువేంకటేశుకృప తిరమైనఁగాక ॥ ఏది ॥ 95

బౌళి

చూడరెవ్వరు దీనిసోద్యంబు పరికించి
చూడఁజూడఁగఁ గాని సుఖ మెఱఁగరాదు ॥ పల్లవి ॥

౧ ఎడతెగనిమమత వేయఁగరానిపెనుమోపు
కడలేనియాస చీఁకటిదవ్వుకొనుట
నిడివైనకనుచూపు నీడనుండిన ౨యెండ
వడిచెడనితమకంబు వట్టితాపంబు ॥ చూడ ॥

బుద్ధిమానినచింత పోనియూరికిఁ దెరువు
పొద్దువోవనివలపు పొట్టపొంకంబు
యెద్దుఁబట్టినసివం బెఱుకమాలినప్రియము-
౩లొద్దికవిహారంబు లుబ్బుఁగవణంబు ॥ చూడ ॥

తీపులోపలితీపు తిరువేంకటేశ్వరుని-
చూపు, దనుఁబొడగననిచూపు లోచూపు,
ఆపదలువాయునెయ్యపుఁదలఁపు లీ(లో?)తలఁపు
రూపైనరుచిలోనిరుచి వివేకంబు ॥ చూడ ॥ 96

౧. 'ఎడ' ను, 'యడ' గ భావించిరేమో? కాకున్న యతిభంగము.
౨. 'యండ' అవిరేకు. ౩. 'ఒద్దిక', పూ. ము. పా.

నాట

ఎవ్వరెవ్వరివాడో యీ జీవుఁడు చూడ-
నెవ్వరికి నేమౌనో యీజీవుఁడు ॥ పల్లవి ॥

ఎందరికిఁ గొడుకుగాఁ డీజీవుఁడు వెనక-
కెందరికిఁ దోఁబుట్టఁ డీజీవుఁడు
యెందరిని భ్రమయించఁ డీజీవుఁడు దుఃఖ-
మెందరికిఁ గావింపఁ డీజీవుఁడు ॥ ఎవ్వ ॥

యెక్కడె౦క్కడఁ దిరుగఁ డీజీవుఁడు వెనక-
కెక్కడో తనజన్మ మీజీవుఁడు
యెక్కడిచుట్టము దనకు నీజీవుఁడు యెప్పు-
డెక్కడికి నేఁగునో యీజీవుఁడు ॥ ఎవ్వ ॥

ఎన్నఁడును జేటులేనీజీవుఁడు వెనక-
కెన్నిదనువులు మోవఁ డీజీవుఁడు
యెన్నఁగలతిరువేంకటేశుమాయలఁ దగిలి
యెన్నిపదవులఁ బొందఁ డీజీవుఁడు ॥ ఎవ్వ ॥ 97

సామంతం

ఎంతచేసిన తనకేది తుద
చింత శ్రీహరిపైఁ జిక్కుటే చాలు ॥ పల్లవి ॥

ఎడపక పుణ్యా లెన్నిచేసినాఁ
గడమే కాకిఁకఁ గడ యేది
తడఁబడ హరియే దైవమనుచు మది
విడువకవుండినవెరవే చాలు ॥ ఎంత ॥

౦. 'క్కడదిరు' రేకు.

యెన్నితపము లివి యెట్లఁ జేసినా
అన్నువ కధికము కలవేదిం
వన్నెలఁ గలఁగక వనజాక్షునిపై
నివున్నచిత్తమది వొక్కటే చాలు ॥ ఎంత ॥

యిందరివాదము లెట్ల గెలిచినా
కందే గాకిఁక గరిమేది
ఇందరినేలినయీవేంకటపతి
పొందగుమహిమలపొడవే చాలు ॥ ఎంత ॥ 98

సారణి

ఏణనయనలచూపు లెంత సొబగై యుండు
ప్రాణసంకటములగుపనులు నట్లుండు ॥ పల్లవి ॥

ఎడలేనిపరితాప మేరీతిఁ దా నుండు
అడియాసకోరికెలు నటువలెనె యుండు
కడలేనిదుఃఖసంగతి యెట్లఁ దా నుండు
అదరుసంసారంబు నట్లనే వుండు ॥ ఏణ ॥

చింతాపరంపరలఁ జిత్తమది యెట్లుండు
వంతఁదొలఁగనిమోహవశము నట్లుండు
మంతనపుఁబనులపయి మనసు మరి యెట్లుండు
కంతుశరమార్గములగతి యట్ల నుండు ॥ ఏణ ॥

దేవుఁడొక్కఁడెయనెడితెలివి దన కెట్లుండు
శ్రీవేంకటేశుకృపచేఁత లట్లుండు
భావగోచరమైనపరిణతది యెట్లుండు
కైవల్యసౌఖ్యసంగతులు నట్లుండు ॥ ఏణ ॥ 99

౧. 'అలవి+ఏది' ౨. 'మున్న' అని పూ. ము. పా.

గీతం - నాట

౧ఏదైవము(శ్రీ)పాదన్న(న?)ఖమునఁ బుట్టినగంగ
త్రిలోకపావనము చేయను త్రిపథగామిని ఆయను
యేదైవమునాభినలినంబున జనియించినఅజుండు
అఖిలాండంబులు సృజియింప నధిపతి ఆయను
యేదైవమువురస్థలంబు దనకును మందిరమైనయిందిర
మాతయయ్యె నీజగంబులకెల్లను
యేదైవముఅవలోకన మింద్రాదిదివిజగణంబుల-
కెల్లప్పుడును సుఖంబు లాపాదించును
యేదైవము దేహవస్తు ౨(వస్తు)వని అనిమిషులందరుఁ గూడి
శ్రీనారాయణదేవుండని నమ్మియుందురు
ఆదేవుఁడే సిరుల కనఁతవరదుఁడు తిరువేంకట-
గిరినాథుఁ డుభయవిభూతినాథుఁడే నానాథుఁడు ॥ ఏదై ॥ 100

17 రేకు ఆహిరి

ఏఁటికిఁ దలఁకెద రిందరును
గాఁటపుసిరు లివి కానరొ ప్రజలు ॥ పల్లవి ॥

ఎండలఁ బొంలక యేచినచలిలో-
నుండక చరిలో నుడుకక
అండనున్నహరి నాత్మఁదలఁచిన
పండినపసిఁడే బ్రతుకరొ ప్రజలు ॥ ఏఁటి ॥

౧. ఈపాటకు పల్లవి చరణ విభాగములు రేకులో చూపలేదు. 'గంగ'తరువాతి-నిలువుగీత ప్రామాదికమా ? ప్రాసపద్ధతితో రెండేసిపంక్తు లొకపాదముగ స్వీకరిస్తే, మొదటినాలుగుపంక్తులు పల్లవిగ, తరువాతియెనిమిదిపంక్తులు ఒకచరణముగ కాగా, ఒంటి చరణముతో ముగిసినది కావచ్చు. ఈ వాఙ్మయమున ఈ పద్ధతి అపురూపమే.

౨. ఈ చివ్వగుర్తులోని 'వస్తు' కూడా రేకులో నున్నది.

అడవుల వలయక ఆకునలముఁ దిని
కడుపులు గాలఁగఁ గరఁగక
బడిబడి లక్ష్మీపతికి దాసులై
పొడవగుపదవులఁ బొందరొ ప్రజలు ॥ ఏఁటి ॥

పొక్కేటికాళ్ళ పుండ్లు రేఁగఁగ
దిక్కులనంతటఁ దిరుగక
గక్కన తిరు¹వేంకటగిరిపతిఁ గని
వొక్కమనసుతో నుండరొ ప్రజలు ॥ ఏఁటి ॥ 101

బౌళి

ఏదితుద దీని కేది మొదలు
పాదుకొనుహరిమాయఁ బరగు జీవునికి ॥ పల్లవి ॥

ఎన్ని బాధలు దనకు నెన్ని లంపటములు
యెన్ని వేదనలు మరి యెన్ని దుఃఖములు
యెన్ని పరితాపంబు లెన్ని దలపోఁతలు
యెన్ని చూచిన మరియు నెన్నైనఁ గలవు ॥ ఏది ॥

యెన్ని కొలువులు దనకు నెన్ని యనుచరణలు
యెన్ని యాసలు మరియు నెన్ని మోహములు
యెన్ని గర్వములు దనకెన్ని దైన్యంబు లివి యివి
ఇన్నియునుఁ దలఁప మరి యెన్నైనఁ గలవు ॥ ఏది ॥

యెన్నిటికిఁ జింతించు నెన్నిటికి²హర్షించు
నెన్నిటికి నాసించు నెన్నిటికిఁ దిరుగు
యిన్నియును దిరువేంకటేశులీలలు గాఁగ-
నెన్ని చూచినను దా నెవ్వఁడును గాఁడు ॥ ఏది ॥ 102

౧. 'వేంకటపతి' అని పూ. ము. పా. ౨. 'హరుషించు' రేకు.

సామంతం

చక్కఁదనములవాఁసతులాల
యిక్కువతెక్కువల మీ రేమిసేసే రిఁకను[1] ॥పల్లవి॥

ఒప్పుగా నరకము మాకు [౧]బళిచ్చి మనమెల్ల
కప్పముగొంటిరిగా యంగనలార
అప్పుడే గోవిందునికి అహిపెట్టితిఁ జిత్తము
యిప్పుడు యెమ్మెల మీ రేమిసేసే(?)రిఁకను[2] ॥చక్క॥

పంచమహాపాతకాలబారిఁ దోసి మాసిగ్గులు
లంచముగొంటిరిగా నెలఁతలార
వంచనతోఁగుత హరివారమైతి మిఁక మీ-
యించుకగుట్టుల(లు?) మీరెందు చొచ్చే [3]రిఁకను ॥చక్క॥

దొంగిలి మాగుట్టులెల్లా దోవ వేసి మరుబారి
భంగపెట్టితిరిగా వోభామలార
చెంగలించి వేంకటేశుసేవకుఁ జొచ్చితిమి
యెంగిలిమోవులను మీ రేదఁబడే రిఁకను ॥చక్క॥ 103

బౌళి

ఎట్టుచేసినఁ జేసె నేమిసేయఁగవచ్చు
చుట్టపువిరోధంబు సూనాస్త్రుచెలిమి ॥పల్లవి॥

ఒదలిలోపలిరోగ మొనరఁ బరితాపంబు
కడుపులోపలిపుండు కదలేనియాస
తడిపాఁత మెడగోఁత తలఁపువిషయాసక్తి
గుడిమీఁదితరువు కులకులము(కులుగులము?)ప్రాణలకు ॥ఎట్టు॥

---

విడురేకు 26. 1. యెక్కువతక్కువలు మీరు యెందుఁబోయేరిఁకను.
2. యెమ్మెలు మీరు నేడఁ జొచ్చేరిఁకను; 3. గుట్టును మీరు యెందు.

౧. బలి+ఇచ్చి. బలి=చర్మకోశము. 'బలీ' చామరదండే స్త్రీకట్యాం గృహదారుణి, ఇత్యాదిగా ప్రతాపవిషంటు.

నీడలోపలం^౧^యెండ నెలకొన్న బంధంబు
గోడపైనున్నంబు కొదలేనియెఱుక
పాడూరిలో బ్రదుకు పాపకర్మపుబుద్ధి
తాడుపైతపసు తమధనము ప్రాణులకు ॥ ఎట్టు ॥

మంటఁజేసినబొమ్మమనికి సంసారంబు
రేఁటికినిగానివీరిడికొలువు బ్రదుకు
యింటివేలుపువేంకటేశుఁ గొలువక పరుల-
వెంటఁ దిరుగుట వోడ^౨^విడిచి^౩^వదరిదుట ॥ ఎట్టు ॥ 104

పరాళి

తలఁపు కామాతురత్వమునీఁదనలవడిన-
విల నెట్టివారైన నేలాగు గారు ॥ పల్లవి ॥

ఓలి నిరుపురుసతుల నాలింగనముసేయ
లోలుఁ డటుగాన నాలుగుచేతులాయ
వేలసంఖ్యలసతుల వేడుకల రమియింపఁ
బాలుపడెఁగాన రూపములు పెక్కాయ ॥ తలఁ ॥

పొలయలుకకూటములభోగి దా నటుగాన
మలసి యొక్కొకవేళ మారుమొగమాయ
లలితలావణ్యలీలావిగ్రహముగాన
కొలఁదిపెట్టఁగరానిగోళ్ళ నిడుపాయ ॥ తలఁ ॥

చిరభోగసౌఖ్యములఁ జెంద ననుభవిగాన
తిరువేంకటాచలాధీశ్వరుండాయ
పరగ సంసారసంపదకు బద్ధుఁడుగాన
అరుదుగా సకలాంతరాత్మకుఁడాయ ॥ తలఁ ॥ 105

---

౧. 'యండ' రేకు. ౨. 'నిడిచి' రేకు. ౩. వదరు=సొరకాయ.

### లలిత

ఎక్కడిదురవస్థ లేఁటిదేహము లోనఁ
జిక్కి జీవుఁడు[౧] మోక్షసిరిఁ జెందలేఁడు ॥ పల్లవి ॥

ఒడలు మాంసపూర మొక పూఁటయిన మీఁదు
గడుగకున్నఁ గొరగాదు
కడలేనిమలమూత్రగర్హిత[౨] మిది, లోను
గడుగరాదు యెంతగడిగినఁ బోదు ॥ ఎక్క ॥

అలర చిత్తము చూడ నతిచంచలము దీనఁ
గలసిర పెనుగాలి గనము
మెలుపులేనిచిచ్చు మీఁద[౩] మిక్కిలిఁ గొంత
నిలుపు లేదు పట్టి నిలుపఁగరాదు ॥ ఎక్క ॥

తిరువేంకటాచలాధిపుఁడు నిత్యానంద-
కరుఁడు జీవునకు రక్షకుఁడు
కరుణించి యొకవేళఁ గాచినఁగాని మేను-
చొరకమానెదుబుద్ధి చోఁక దెవ్వరికి ॥ ఎక్క ॥ 106

18 రేకు

### సాళంగం

[౪]పుట్టుమాలినబరుబోఁకివి నన్నుఁ
దిట్టేవదేమోసి దిమ్మరిమాయ ॥ పల్లవి ॥

ఒరపులాడక పోవె వోసి మాయ నాతోఁ
దొరలేవు నిను ముట్ట దోసము
వెరపించే వేమోసి విష్ణుభక్తినంటా-
నెరఁగనటే నీయేతు లిన్నియును ॥ పుట్టు ॥

౧. ఇది విరుద్ధసమాసము. ఇట్టిచిల్లరదోషముల కీవాఙ్మయమున పట్టింపు లేదు. ౨. 'గరిహిత' రేకు. ౩. 'మీఁదు' కావచ్చు ౪. మాయకూ-హరిభక్తికీ సంవాద మీపాట. విదురేకు 82. 1. సాళంగనాట.

పుడుటు చెల్లదు పోపో వోసి మాయ నా-
 యెదుర మాటలు నీకు నిఁకనేలే,
 వదరేవు హరిభక్తివనిత, తెలియదు నే-
 నిదురవుచ్చినవారు నీవు నా కెదురా ॥ పుట్టు ॥

వొల్లవచే జీవ మోసిమాయ నీ-
 కల్లలిన్నియును లోక మెఱుఁగును,
 నల్లనివిభునిమన్ననభక్తినంటాఁ
 జెల్లఁటో పాపపుచేఁదు మేయకువే ॥ పుట్టు ॥

వూరకుండవుగా వోసిమాయ నిన్నుఁ
 బేరఁ బిలువము గుంపెనలాడేవు,
 నారాయణభక్తినాతి నన్నును నిన్నుఁ
 గోరి యిందరు నెఱుఁగుదు రేల పోవె ॥ పుట్టు ॥

వోవవు ననుఁజూచి వోసిమాయ నా-
 తోవ వచ్చినను నొత్తువు నీవు,
 శ్రీవేంకటగిరిదేవునిభక్తి నా-
 హోవళికే నిన్ను నలమి రిందరును ॥ పుట్టు ॥ 107

గుజ్జరి

నాపాలిఘననిధానమవు నీవే నన్ను
 నీపాల నిడుకొంటి నీవే నీవే ॥ పల్లవి ॥

ఒలిసి నన్నేలేదేవుఁడవు నీవే, యెందుఁ
 దొలఁగనినిజబంధుఁడవు నీవే
 పలుసుఖమిచ్చేసంపదవు నీవే, యిట్టే
 వెలయ విన్నియును నీవే నీవే ॥ నాపా ॥

పొదిగి పాయని యాప్తుఁడవు నీవే, నాకు -
నదనఁ దోడగుదేహమవు నీవే
మదమువాపెడినామతియు నీవే, నాకు
వెదక నన్నియును నీవే నీవే ॥ నాపా ॥

యింకా లోకములకు నెప్పుడు [1]నీవే, యీ-
పంకజభవాదిదేవపతివి నీవే
అంకిలి వాపఁగ నంతకు నీవే, తిరు -
వేంకటేశ్వరుఁడవు నీవే నీవే ॥ నాపా ॥ 108

వరాళి

౧ పుడమి నిందరిఁ బట్టె భూతము కడుఁ -[2]
బొడవైన నల్లనిభూతము ॥ పల్లవి ॥

కినిసి వోడమింగెడిభూతము
పునుకవీఁపుపెద్దభూతము
కనలి కవియుచీఁకటిభూతము
పొనఁగుసోమపుమోముభూతము ॥ పుడ ॥

చేటకాళ్ళ మించినభూతము
పోటుదారలపెద్దభూతము
గాఁటపుజడలబింకపుభూతము
జూటరినల్లముసుఁగుభూతము ॥ పుడ ॥

కెలసి బిత్తలేతిరిగేటిభూతము
పొలుపుదాంట్లపెద్దభూతము
బలుపువేంకటగిరిపయిభూతము
పులుగుమీఁదిమహాభూతము ॥ పుడ ॥ 109

విడురేకు 50. 1 నెక్కుడు; 2. వాఁడె, ౧. ఇందు దశావతారవర్ణనము కలదు.

సామంతం

చాలదా మా జన్మము నీ-
పాలింటివారమై బ్రదుకఁగఁగలిగె ॥పల్లవి॥

కమలాసనాదులుగాననినీపై
మమకారముసేయ మార్గము గలిగె
అమరేంద్రాదులకందరానినీ-
కొమరైననామము కొనియాడఁగలిగె ॥చాల॥

సనకాదులును గానఁజాలనినిన్నుఁ
తనివోవ మతిలోనఁ దలపోయఁగలిగె
ఘనమునీంద్రులకు నగమ్యమైవున్న-
నిను సంతతమును వర్ణింపఁగలిగె ॥చాల॥

పరమమై ౧భవ్యమై పరగిననీ-
యిర విట్టిదని మాకు నెఱుఁగంగఁగలిగె
తిరువేంకటాచలాధిప నిన్ను యీ-
ధరమీఁదఁ బలుమారు దరిసింపఁగలిగె ॥చాల॥ 110

ఆహిరి

దిక్కెందరికినైనదేవుఁడు కడుఁ
దెక్కలికాఁడైనదేవుఁడు ॥పల్లవి॥

కొత్తపెండ్లికూఁతుఁ గోరి చూడఁబోయి
యెత్తి తేరిమీఁద నిడుకొని
నెత్తికన్ను మానినవాని పెండ్లికి
దెత్తిగొన్నయట్టి దేవుఁడు ॥దిక్కె॥

౧. 'దివ్యమై' అని పూ. ము. పా. ౨. 'కూఁతు కోరి' అని రేకు.

గొప్పయినపెద్దకొండమీఁద నుండి
దెప్పరమ్ముగా దిగఁబడి
కప్పి రెండుదునుకలు గూడినవాని
తిప్పఁదీరులాదేదేవుఁడు ॥ దిక్కు ॥

బెరసి మేనమామబిడ్డకునై పోయి
సిరతఁపుబీరాలు నెరపుచు
యిరవైనమాయపుబెద్దలఁ బొరిగొన్న-
తిరువేంకటగిరిదేవుఁడు ॥ దిక్కు ॥ 111

శ్రీరాగం

ఏమి గల దిందు నెంతగాలంబైన[1]
పామరపుభోగ మాపదవంటి దరయ. ॥ పల్లవి ॥

కొండవంటిది యాస, గోద[2]వంటిది తగులు
బెండువంటిది లోనిపెద్దతనము
పుండువంటిది మేను, పోలించినను మేడి-
పండువంటిది సరసభావమింతయును ॥ ఏమి ॥

కంచువంటిది మనసు, కలిమిగల దింతయును
మంచువంటిది, రతి భ్రమతవంటిది
మించువంటిది రూపు, మేలింతయును ముట్టు-
పెంచువంటిది, దీనిప్రియ మేమిభ్రాంతి ॥ ఏమి ॥

ఆఁకవంటిది జన్మ, మడవివంటిది చింత
పాఁకువంటిది కర్మబంధమెల్ల
యేఁకటను దిరువేంక టేశుఁ దలఁచినంకొర్కి-
కాఁక (?) సౌఖ్యములున్న గవివంటి దరయ ॥ ఏమి ॥ 112

విడురేకు 48. 1. లముఁవడిన. 2. గొడవ. ౧. కొర్కి-కాఁక=కోరికవలన గలిగిన తాపము అని అర్థము కావచ్చు. 'కాఁగు', ధాతువునకు కృదంతరూపము కావచ్చు.

19 రేకు ఆహిరి

ఎన్నాళ్ళదాఁకఁ దా నిట్టె వుండుట బుద్ధి
కన్నపోవుట పూర్వకర్మ శేషం[1] ॥ పల్లవి ॥

కలకాలమెల్ల దుఃఖమెకాఁగఁ బ్రాణికిని
వలదా సుఖము గొంతవడియైనను
కలుషబుద్ధులఁ [2]బ్రజ్ఞగల దింతయును మంటఁ
గలసిపోవుటే పూర్వకర్మ శేషం ॥ ఎన్నా ॥

జాలి తొల్లియుఁబడ్డజాలె నేఁడునుఁగాక
మేలు వొద్దా యేమిటనైనాను
తాలిమి లో హరిఁ దలఁచక యెఱుకెల్ల
గాలిఁబోవుట పూర్వకర్మ శేషం ॥ ఎన్నా ॥

తరగనినరకబాధయు నేఁడునుగాక
దరి చేరవలదా యింతటనైనను
తిరువేంకటాద్రిపై దేవునిఁ గొలువక
[3]గరివడే (?) భవమెల్ల కర్మ శేషం ॥ ఎన్నా ॥ 113

గుజ్జరి[2]

అప్పులేనిసంసారమైనపాటే చాలు
తప్పులేనిజీత మొక్కటారమైనఁ జాలు ॥ పల్లవి ॥

కంతలేనిగుడి శొక్కగంపంతయినఁ జాలు
చింతలేనియంబలొక్కచేరెఁడే చాలు
జంతగానితరుణి యేజాతైన నదె చాలు
వింతలేనిసంపదొక్కవీసమే చాలు ॥ అప్పు

ఇదురేకు 38. 1. అంతటను 'కర్మశేషము' అనియే. కాని యిది లయవిరు ... ద్రోచెదివి. 2. దేసాళం ౧. 'బ్రజ్ఞ' రేకు. ౨. 'నైనను' పూ. ము. పా.
3. గరివడు = మోటువారట కావచ్చు.

తిట్టులేనిబ్రదు కొక్కదినమైన నదె చాలు
ముట్టులేనికూ డొక్కముద్దెఁడే చాలు
గుట్టుచెడి మనుకంటే కొంచెపుమేలైనఁ జాలు
వట్టిజాలిఁ బదుకంటే వచ్చినంతే చాలు ॥ అప్పు ॥

లంపటపడనిమేలు లవలేశమే చాలు
రొంపికంబమౌకంటె రోయుటే చాలు
రంపపుఁగోరికకంటె రతి వేంకటపతి-
పంపున నాతనిఁజేరేభవమే చాలు ॥ అప్పు ॥ 114

శ్రీరాగం[1]

కూడువండుట గంజికొరకా తనకు
వేడుకలుగలసుఖము వెదకుటకుఁగాక ॥ పల్లవి ॥

కుప్ప నురుచుట[2] కసవుకొరకా తనవు
గొప్పయవు టిది మదముకొరకా
వొప్పయినవేడుకల నొరసి మనసు
నెప్పునకురాఁ దివియనేరవలెఁగాక ॥ కూడు ॥

కొలుచు దంచుట పొట్టుకొరకా తాఁ-
గులజుఁడై మూఢుఁడౌ[3] కొరకా
తలపోసి యిన్నింటఁ దగిలి మీఁదు-
తెలిసి సుఖదుఃములఁ దెలియవలెఁ[4] గాక ॥ కూడు ॥

కొండ దవ్వుట యెలుకకొరకా తాఁ
గొండ యెక్కుట దిగుటకొరకా
కొండలకోనేటిపతిఁ [5]గొలిచి ०తనదు-
నిండినాపదలెల్ల నీఁగవలెఁ గాక ॥ కూడు ॥ 115

---

విడురేకు 18, 1. దేసాళం 2. వేయుట 3 కులజుఁడౌటిది చలముకొరకా.
4. సులభంబైన తెరువుగనవలె. 5. కొండకోనేటి. ०. 'తనకు' అని. పూ.ము.పా.

శుద్ధవసంతం

ఘనుఁ డీఁతఁడొకఁడు గలుగఁగఁగదా వేదములు
జననములుఁ గులము లాచారములుఁ గలిగె ॥ పల్లవి ॥

కలుషభంజనుఁ డితఁడు గలుగఁగఁగదా జగతిఁ
గలిగె నిందరిజన్మగతులనెలవు
మలసి యితఁడొకఁడు వొడమఁగఁగదా యిందరికి
నిలువ నీడలు గలిగె నిధినిధానములై ॥ ఘను ॥

కమలాక్షుఁ డితఁడు గలుగఁగఁగదా దేవతలు
గమిగూడి రిందరును గండిగడచి
ప్రమదమున నితఁడు నిలుపఁగఁగదా సస్యములు
అమర ౧ ఫలియించె లోకానందమగుచు ॥ ఘను ॥

గరిమె వేంకటవిభుఁడొకఁడు గలుగఁగఁగదా
ధరయు నభమును రసాతలము గలిగె
పరమాత్ముఁడితఁడు లోపల గలుగఁగాఁగదా
అరిది చవులును హితవు లన్నియునుఁ గలిగె ॥ ఘను ॥ 116

భైరవి

చూడుఁ డిందరికి సులభుఁడు హరి-
తోడునీడయసుదొరముని యితఁడు ॥ పల్లవి ॥

కైవల్యమునకుఁ గనకపుతాపల-
త్రోవై శ్రుతులకుఁ దుదిపదమై
పావన మొకరూపమై విరజకు
నావై [1]యున్నాఁ డిదె యితఁడు ॥ చూడు ॥

౧. 'అమరఁఫలియించె' రేకు. నిడురేకు 88 1. భువినున్నాఁడిదె.

కాపాడఁగ లోకములకు సుజ్ఞాన-
దీపమై[1] జగతికిఁ దేజమై
పాపా లడఁపఁగ భవపయోధులకు
తేపై[2]యున్నాఁ డిదే యితఁడు ॥చూడు॥

కరుణానిధిరంగపతికిఁ గాంచీ-
వరునకు వేంకటగిరిపతికి
నిరతి సహోబలనృకేసరికిఁ ద-
త్పరుఁడగు శఠగోప(ం) ముని యితఁడు ॥చూడు॥ 117

సామంతం

కలిలోనిసుఖమే[3] కలియుగమా, వెన్న
కలిలో నెక్కడిదె కలియుగమా ॥పల్లవి॥

కడిగడి గండమై కాలము గడపేవు
కడుగఁగడుగ రొంపి కలియుగమా
బడలికె వాపవు సరిమేడో చూపవు
గడిచీటియును నీవు కలియుగమా ॥కల॥

కరపేవు కలతలే మఱపేవు మమతలే
కరకలు విడువవు కలియుగమా
తెరచీర మఱఁగింతే తెరువేల మూసేవు
గరువేల దాఁచేవో కలియుగమా ॥కల॥

కానిదె మెచ్చేవు కపటాలే యిచ్చేవు
కానీలే కానీలే కలియుగమా
పై నిదే వేంకటపతిదాసులుండఁగ
కానవా నీ విదేమి కలియుగమా ॥కల॥ 118

'విరుకేశు 86' 1. ంబై జగతికిఁ దొరవై. 2. జగములఁ దిరిగీ వితఁడు (లయచ్ఛాయకీపాఠములే యుక్తములు) 3. సుఖమైన.

20 రేకు ఆహిరి

తోరణములే దోవెల్లా
మూరట బారట ముంచినలతల ॥పల్లవి॥

కూరిమిమటములు గోపురంబులును
తేరుపడగెలే తెరువెల్లా
కోరినపండ్లుగురిసేటితరువులు
తోరములైనవెదురుజొంపములు ॥తోర॥

ఆటలఁ దిరుపులు నందపుటురుపులు
పాటలు వనవైభవమెల్లా
కూటువ౧నెమళ్ళ కోవిల౨గుంపుల
పేటలఁ దేటలపెనుఁగూటములు ॥తోర॥

వింజామరలును విసనకఱ్ఱలును
గొంజెగొడుగులే కొండెల్లా
అంజనగిరిరాయఁడు వేంకటపతి
సంజీవని పరుషల కాదవఁగను ॥తోర॥ 119

మాళవి

౩బాపు దైవమా మా పాలిభవమా
తీపు రాకాసినెత్తురు దీం దోందోం దోందోం దోందోం ॥పల్లవి॥

కాలనేమిపునుకిది కంచువలె లెస్స వాఁగి
తాళమొత్తరే తత్త తత తత్తత[1]
కాలమెల్ల మాభూతగణమెల్ల వీఁడె కాచె
నేలఁబడి నేఁడును ధీం ధీం ధీం ధీం ధీం ధీం ధీం[2] ॥బాపు॥

నిడురేకు 120. 1. తత్తత తత్తరా. 2. ధిం. ౧. 'నెమళ్ళు' ౨. 'గుంపులు' కావచ్చు. ౩. ఈపాట అన్నమయ్య, భక్త్యావేశమెత్తి వ్రాసినట్లున్నది.

పగగొని మానక[1] పచ్చినెత్తు రెప్పుడును
తెగి కొనుఁ దానె తిత్తి తిత్తి[2] తిత్తితి
తగుమహోదరుపీఁపు ధణధణమని వాఁగీ
బిగియించరే తోలు బింభిం బింభిం బింభింభిం ॥ బాపు ॥

మురదనుజునిపెద్దమొదలియెముకఁ దీసి
తురులూదరే తుత్తు తుత్తు తుత్తుత్తు[3]
తిరువేంకటగిరిదేవుఁడు గెలిచిన స-
మరమునను మమ్మ మమ్మ మమ్మ మమ్మమ ॥ బాపు ॥ 120

భూపాళం

వాఁడె వేంకటేశుఁడనేవాఁడె వీఁడు
వాఁడిచుట్టుఁగైదువవలచేతివాఁడు ॥ పల్లవి ॥

కారిమారసుతునిచక్కనిమాటలకుఁ జొక్కి-
చూరగా వేదాలగుట్టు చూపినవాఁడు
తీరని వేడుకతో తిరుమంగయాళువారి-
ఆరడిముచ్చిమికూటి కాసపడ్డవాఁడు ॥ వాఁడె ॥

పెరియాళువారిబిడ్డ పిసికి పైవేసిన-
విరులదండల మెడవేసినవాఁడు
తరుణి చేయివేసిన దగ్గరి బుజముచాఁచి
పరవశమై చొక్కి పాయలేనివాఁడు ॥ వాఁడె ॥

పామరులఁ దనమీఁదిపాటలెల్లాఁ బాడుమంటా
భూమికెల్లా నోర నూరిపోసినవాఁడు
మామకూఁతురలమేలుమంగనాచారియుఁ దాను
గీముగానే వేంకటగిరి నుండేవాఁడు ॥ వాఁడె ॥ 121

---

విడురేకు 120. 1. మాకిందు. 2. తిత్తి. (ఇందు రెండవ చరణమున పూర్వోత్తరార్ధములు వ్యత్యస్తములు) 3. తుత్తుతూ.

### ఆహిరి

అంటఁబారి పట్టుకోరె అమ్మలాల యిదె
వెంటఁబారనీదు నన్ను వెడమాయతురుము ॥ పల్లవి ॥

కాఁగెడుపెరుగుచాడె కవ్వముతోఁ బొడిచి
లేఁగలఁ దోలుకొని అలిగిపోయీని
రాఁగతనమున వాఁడె రాతిరి నారగించఁడు
ఆఁగి నన్నుఁ గూడడిగె నయ్యో ఇందాఁకను ॥ అంటఁ ॥

కొలఁదిగానిపెరుగు కొసరికొసరి పోరి
కలవూరుఁగాయలెల్లఁ గలఁచిపెట్టె
పలుకఁడు చేతించట్టి[1] పారవేసి పోయీనదె
చెలఁగుచు మూఁటగట్టెఁ జెల్లఁబో యిందాఁకను ॥ అంటఁ ॥

మట్టుపడ కిటు నూరుమారులైనా నారగించు
ఇట్టె యిందరిలోన నిన్నాళ్ళును
వెట్టికి నాకొరకుఁగా వేంకటేశుఁ డారగించె[2]
యెట్టు నేఁ డాఁకట ధరియించెనో యిందాఁకను ॥ అంటఁ ॥ 122

### భూపాళం

ఏమో తెలిసెఁగాని యీజీవుఁడు
నేమంపునెరవిద్య నేరఁడాయ ॥ పల్లవి ॥

కపటాలె నేరిచెఁగానీ జీవుఁడు
యెపుడైనా నిజసుఖ మెఱఁగఁడాయ
కపురులే చవిగొనెఁగానీ జీవుఁడు
అపరిమితామృత మానఁడాయ ॥ ఏమో ॥

---

పెదరేకు 8, 1. చద్ది. 2. గించు.
౧. 'చద్ది' పాఠము సా.రే.లోనే కలదు. 'చట్టి' పాఠము దేనిలోనిదో?

కడలనే తిరిగీఁగానీ జీవుఁడు
నడుమ మొదలుఁ జూచి నడవఁడాయ
కడుపుకూటికే పోయీఁగానీ జీవుఁడు
చెడనిజీతముపొంతఁ జేరఁడాయ ॥ఏమో॥

కనియుఁ గానకపోయఁగానీ జీవుఁడు
దినము వేంకటపతిఁ దెలియఁడాయ
కనుమాయలనె చొక్కీఁగానీ జీవుఁడు
తనియ నిట్టే మంచిదరిఁ జేరఁడాయ ॥ఏమో॥ 123

సామంతం—అటతాళం

తనదీఁగాక ^౧^యిందరిదీఁగాక
తనువెల్ల బయలై దరిచేరదు ॥పల్లవి॥

కడుపూ నిండదు కన్నూఁ దనియదు
కడఁగి లోనియాఁకలియుఁ బోదు
నడిఁబడి కుడిచినకుడువెల్ల నినుము-
గుడిచిననీరై కొల్లఁబోయె ॥తన॥

చవియూఁ దీరదు చలమూఁ బాయదు
లవలేశమైన నొల్లకపోదు
చివచివ నోటికడవలోనినీరై
కవకవ నవియుచుఁ గారీని ॥తన॥

అలపూఁ దోఁపదు అడవీ నెండదు
యెలయించుభంగమయినఁ బోదు
తెలిసి వేంకటగిరిదేవునిఁ దలఁపించు-
తలఁపైనఁ దనకు ముందర నబ్బదు ॥తన॥ 124

---

౧. 'యొందరి' అని రేకు.

21 రేకు ఆహిరి

౧పెక్కులంపటాల మనసుపేదవై తివి నీకు
నెక్కడా నెవ్వరు లేరు యేమిసేతువయ్యా ॥ పల్లవి ॥

కన్ను మూయఁ బొద్దులేదు, కాలు చాఁచ నిమ్మలేదు,
మన్నుదవ్వి కిందనైన మనికి లేదు,
మున్నిటివలెనే గోరుమోపనైనఁ జోటు లేదు,
యిన్నిటా నిట్లానైతి వేమిసేతువయ్యా ॥ పెక్కు ॥

అడుగిడఁగ నవ్వల లేదు, అండనైన నుండ లేదు,
పుడమిఁ గూడు గుడువనైనఁ బొద్దులేదు,
వెడఁగుఁదనము విడువలేదు, వేదమైనఁ జదువలేదు,
యెడపఁదడప నిట్ల నీకు నేమిసేతువయ్యా ॥ పెక్కు ॥

వుప్పరములు మానియైన నుండలేదు లోకమందు,
నిప్పుడైన నీవిహార మిట్ల నాయను
చెప్పనరుదు నీగుణాలు శ్రీవేంకటేశ యిట్ల-
నెప్పుడును ఘనుఁడ వరయ నేమిసేతువయ్యా ॥ పెక్కు ॥125

శ్రీరాగం

ఇతఁడుచేసినచేఁత లెన్నిలేవిలమీఁద
యితఁడు జగదేకగర్వితుఁడౌనో కాఁడో ॥ పల్లవి ॥

కుడువఁడా ప్రాణములుగొనుచుఁ బూతకిచన్ను
తుడువఁడా కపటదైత్యులనొసలివ్రాలు
అడువఁడా నేలతో నలమి శకటాసురుని
వడువఁడా నెత్తురులు వసుధ కంసునిని ॥ ఇతఁ ॥

---

౧. ఇందు నదశావతార మన్వయము కలదు.

పెట్టఁడా దనుజారిబిరుదు లోకమునందు
కట్టఁడా బలిదైత్యు కర్మబంధముల
మెట్టఁడా కాళింగుమేటిశిరములు, వలియఁ -
గొట్టఁడా దానవులఁ గోటానఁగోట్ల ॥ ఇతఁ ॥

౧మరపఁడా పుట్టువులు మరణములుఁ బ్రాణులకు
పరపఁడా గంగఁ దనపాదకమలమున
చెరపఁడా దురితములు శ్రీవెంకటేశుఁ డిదె
నెరపఁడా లోకములనిండఁ దనకీర్తి ॥ ఇతఁ ॥ 126

సామంతం

ఆదిదైవుఁడై అందరిపాలిటి -
కీ దేవుఁడై వచ్చె నితఁడు ॥ పల్లవి ॥

కోరినపరమయోగులచిత్తములలోన
యేరీతినుండెనో యీతఁడు
చేరవచ్చినయాశ్రితులనెల్లఁ బ్రోవ
యీరీతి నున్నవాఁ డీతఁడు ॥ ఆది ॥

కుటిలదానవుల౨ కోటానఁగోట్ల
యెటువలెఁ ౩ద్రుంచెనో యీతఁడు
ఘటియించి యిటువంటికారుణ్యరూపుఁడై
యిటువలె నున్నవాఁ డీతఁడు

తక్కక బ్రహ్మాండతతులెల్ల మోచి తా-
నెక్కడ నుండెనో యీతఁడు
దిక్కుల వెలసినతిరువేంకటేశుఁడై
యిక్కడ నున్నవాఁ డీతఁడు ॥ ఆది ॥ 127

౧. ఈ చరణము 2,3,4, పాదములందు ప్రాపస్థానమున శకటరేఫము పూ. ము. పా. రేకులో సాదురేఫమే. ౨. 'లఁగోటానఁ' పూ. ము: పా. ౩. 'దృంచె' రేకు.

గుండక్రియ

తానే తెలియవలె తలఁచి దేహి తన్ను
మానుపువారలు మరి వేరీ ॥ పల్లవి ॥

కడలేనిభవసాగరము చొచ్చినతన్ను
వెడలించువారలు వేరీ
కడుబంధములచేతఁ గట్టుపడినతన్ను
విడిపించువారలు వేరీ ॥ తానే ॥

కాఁగినినుమువంటికర్మపుతలమోపు-
వేఁగు దించేటివారు వేరీ
మూఁగినమోహపుమూఁకలు తొడిఁబడ
వీఁగఁ దోలేటివారలు వేరీ ॥ తానే ॥

తిరువేంకటాచలాధిపునిఁ గొలువుమని
వెరవుచెప్పెడువారు వేరీ
పరివోనిదురితకూపములఁ బడకుమని
వెరవుచెప్పెడివారు వేరీ ॥ తానే ॥ 128

శ్రీరాగం

బయలు పందిలి వెట్టి పరగఁ జిత్తముగలిగె
దయమాలి తిరుగ నాత్మజుఁ డొకఁడు గలిగె ॥ పల్లవి ॥

కనుచూపువలన నుడుగనికోరికలు గలిగె
తనుకాంక్షవలనఁ బరితాపంబు గలిగె
అనుభవనవలన మోహాంధకారము గలిగె
తనివి ౧ దీరమివలన తలపోఁత గలిగె ॥ బయ ॥

---

౧. 'దీరవి' రేకు.

అడియాసవలన పాయనిచలంబును గలిగె
కడుమమతవలన చీకటి దవ్వగలిగె
కడలేనితమకమున ౧గాతాళమును గలిగె
నడుమ నంతటికి మానని ప్రేమ గలిగె ॥ బయ ॥

తరితీపువలన చిత్తభ్రాంతి తగ గలిగె
విరహంబువలన పురవేదనలు గలిగె
తిరువేంకటాచలాధిపునికరుణామృతము
పరిపూర్ణమైన యాపద నీదగలిగె ॥ బయ ॥ 129

కేదారగౌళ

పరమాత్మని నోర బాడుచును యిరు-
దరులు గూడగదోసి దంచీ మాయ ॥ పల్లవి ॥

కొలదిబ్రహ్మాండపుకుందెనలోన
కులికి జీవులనుకొలుచు నించి
కలికిదుర్మోహపురోకలి వేసి
తలచి తనువులను దంచీ మాయ ॥ పర ॥

తొంగలిరెప్పలు రాత్రులుబగలును
సంగడికనుగవ సరిదిప్పుచు
చెంగలించి వెస జేతులు విసరుచు
దంగుడుబియ్యముగా దంచీ మాయ ॥ పర ॥

అనయము దిరువేంకటాధీశ్వరుని
పనుపడి తనలో బాడుచును
వొనరి ౨విన్నాణిజీవులనెడిబియ్యము
తనర నాతనికియ్య దంచీ మాయ ॥ పర ॥ 130

---

౧. 'గాంతాళము' పూ.ము.పా. రేకులలో అంతటా 'గాతాళ' మనియే. ౨. 'విన్నాణి'రేకు.

22 రేకు నారణి

పరగుబహుసజ్జన్మపరిపక్వహృదయుఁడై-౨
మరికదా వేదాంతమార్గంబు గనుట ॥ పల్లవి ॥

కలుషహరమగువివేకమ్ము గలిగినయట్టి-
ఫలముగాదా కృపాపారీణుఁడౌట
తలపోసి సకలభూతదయావిశేషంబు
కలిగికాదా గుణవికారంబు గనుట ॥ పర ॥

యెదిరిఁ దనవలెనె తా నెఱఁగనేర్చినఫలము
అదిగదా ద్రవ్యమోహంబు గడచనుట
పదిలమగునాశానుభవము పాపినయట్టి-
తుదగదా తాను సంతోషంబు గనుట ॥ పర ॥

రతి౨పరాఙ్ముఖమహారాజ్యమబ్బినఫలము-
మతిగదా తాను కర్మత్యాగియౌట
తతితోడ ఫలపరిత్యాగిచి త్తవ్యాపి-
ధృతిగదా వేంకటాధిపుదాసుఁడౌట ॥ పర ॥ 131

ముఖారి

చలపాదిరోగ మీసంసారము నేఁడు
బలువైనమందు విష్ణుభక్తి జీవులకు ॥ పల్లవి ॥

కీడౌట మది నెఱింగియు మోహ మెడల దిది
పాడైనవిధికృతము బలవంతము
౩యీడనే ఇది మాన్ప హితవైనవజ్రాంగి
జోడువో హరిఁ దలంచుట జీవులకును ॥ చల ॥

---

౧. 'యుఁడై' రేకు. ౨. 'పరాన్ముఖ' రేకు. ౩. 'ఈడనే యిది' వ్రా. ము. పా.

హేయమని తెలిసి తా నిచ్చగించీ యాత్మ
పాయ దీరతిసుఖము బలవంతము
మాయ నుగ్గులుసేయ మాధవునిదంచనపు-
రాయివో వైరాగ్యరచన జీవులకు ||చల||

పొలయుదురితంపురొంపులు దన్ను వడి ముంచ
పలుమారుజన్మ మీబలవంతము
నెలవుకొని సకలంబు నిర్మలముగాఁ గడుగు-
జలధివో వేంకటేశ్వరుఁడు జీవులకు ||చల|| 132

వరాళి

చూడఁ జూడ మాణిక్యాలు చుక్కలువలె నున్నవి
యీడులేనికన్ను లవె యినచంద్రులు ||పల్లవి||

కంటిఁ గంటి వాఁడె వాఁడె ఘనమైనముత్యాల-
కంటమాల లవే పదకములు నవె
మింటిపొడవై నట్టిమించుఁగిరీటం బదె
జంటల వెలుఁగుశంఖచక్రా లవె ||చూడ||

మొక్కు మొక్కు వాఁడె వాఁడె ముందరనే వున్నాఁడు
౧చెక్కు లవే నగవుతో జిగిమో మదె
పుక్కిట లోకము లవె భుజకీర్తులును నవె
చక్కనమ్మ అలమేలుజవరా లదె ||చూడ||

ముంగై మురాలును నవె మొల కఠారును నదె
బంగారునిగ్గులపన్నె ౨పచ్చబట్టదె
యింగిత మెరిఁగి వేంకటేశుఁ డిదె కన్నులకు
ముంగిటినిధానమైనమూలభూత మదే ||చూడ|| 133

౧. 'చెక్కుల లేనగవుతో జిగి మోము' కావచ్చు.
౨. 'పచ్చఁబట్ట' లేకు, పచ్చనిబట్టలో 'ని' స్థానమున వచ్చినసామాసికఖండబిందువేమో?

### ముఖారి

ఎంతసేయఁగలేదు యిటువంటివిధి యభవు-
నంతవానిని భిక్షమడుగుకొనఁజేసె ॥ పల్లవి ॥

కోరి చంద్రునిఁ బట్టి గురుతల్ప[౧]గునిఁ జేసె
తూరిమలరఁగ నింద్రుఁ గోడిఁ జేసె
ఘోరకుడువఁగఁ ద్రిశంకుని నంత్యజునిఁ జేసె
వీరుఁడగునలుఁ బట్టి [౨]విద్రూపుఁ జేసె ॥ఎంత॥

అతివ [౪]నొద్దుగఁ జూదమాడ ధర్మజుఁ జేసె
సతి నమ్ముకొన హరిశ్చంద్రుఁ జేసె
కుతిలపడ శూద్రకుని గొత్తెముచ్చుగఁ జేసె
మతిమాలి కురురాజు మడుఁగుచొరఁజేసె ॥ఎంత॥

పడనిపాట్లఁ బరచి బ్రహ్మతల వోఁజేసె
తొడరి కాలునికాలు దునియఁ జేసె
[౫]ఆదర నీవిధికి విధియగు వేంకటేశుకృప
పడయకుండఁగ భంగపడకపోరాదు ॥ ఎంత ॥ 134

### కాంబోది

ఏఁటిసుఖము మరి యేఁటిసుఖము నొక-
మాటమాత్రమున నటమటమైనసుఖము ॥ పల్లవి ॥

కొనసాగుదురితములె కూడైనసుఖము
తనువిచారములలో దాకొన్నసుఖము
పనిలేనియాసలకుఁ బట్టయినసుఖము
వెనకముందరఁ జూడ వెరగైనసుఖము ॥ఏఁటి॥

---

౧. 'తల్పకు' రేకు; పూ.ము.పా. ౨. 'విద్రూపు' చింత్యము. 'విరూపు'కావచ్చు. సంగీతమునకై 'వీరూపు' అని పాడుకొన్నా ఫరవాలేదు.
౪. 'నొద్దుక' కావచ్చు. ౫. 'ఆదరని విధికి' పూ.ము.పా.

నిందలేకులోనైనసిరిగనపుసుఖము
పొందికిని లంచంబుపుణికేటిసుఖము
కిందుపడి పరులముంగిలిగాచుసుఖము
పందివలె తనుఁదానె బ్రదికేటిసుఖము ॥ఏఁటి॥

ధృతిమాలి యిందరికి దీనుఁడగుసుఖము
మతిమాలి భంగములు మఱపించుసుఖము
పతివేంకటేశుకృప పడసినది సుఖము
యితరంబులన్నియును నీపాటిసుఖము ॥ఏఁటి॥ 135

## శ్రీరాగం

దేహము దా నస్థిరమట దేహి చిరంతనుఁడౌనట
దేహపుమోహపునేఁతలు తీరుట లెన్నఁడొకో ॥పల్లవి॥

కన్నులఁబుట్టినకాంక్షలు కప్పికదా దుర్బోధల
కన్నులు మనసునుఁ దనియక గాసిఁబడిరి జనులు
త న్నిఁక నెరుఁగుట లెన్నఁడు తలఁపులు దొలఁగుట లెన్నఁడు
తిన్ననిపరవశములచేఁ దిరుగుట లెన్నఁడొకో ॥దేహ॥

సిగ్గులుదొలఁగనియాశలఁ జిక్కకదా దుర్మానపు-
సిగ్గులయెగ్గులచేతను చిక్కువడిరి జనులు
సిగ్గులు దొలఁగుట యెన్నఁడు చిత్తము లోనౌ టెన్నఁడు
తగ్గులమొగ్గులనేఁతలు తలఁగుట లెన్నఁడొకో ॥దేహ॥

మనసునబుట్టినయాతఁడు మనసునఁ బెనగొని తిరుగఁగ
మనసే తానగుదైవము మరచిరి యందరును
అనయము తిరువేంకటపతి యాత్మఁ దలఁచిసుఖింపుచు
ఘనమగుపరమానందము కలుగుట లెన్నఁడొకో ॥ దేహ ॥136

23 రేకు ధన్నాసి

భావయామి గోపాలబాలం మన-
స్సేవితం తత్పదం [1]చింతయేయం సదా ॥ పల్లవి ॥

కటిఘటితమేఖలాఖచితమణిఘంటికా-
పటలనినదేన విభ్రాజమానం
కుటిలపదఘటితసంకుల [2]శింజితే నతం
చటులనటనాసముజ్జ్వలవిలాసం ॥ భావ ॥

నిరతకర [3]కలితనవనీతం బ్రహ్మాది-
సురనికరభావనాశోభితపదం
తిరువేంకటాచలస్థిత మనుపమం హరిం
పరమపురుషం గోపాలబాలం ॥ భావ ॥ 137

ధన్నాసి

పంకజాక్షులు సొలసిపలికి నగఁగా-
నింకా నారగించు మిట్లనే అయ్యా ॥పల్లవి ॥

కలవంటకములు పులఁగములు దుగ్ధాన్నములు
పలుదెరఁగులైనఅప్పములగములు
నెలకొన్ననేతులును నిరతంపుచక్కెరలు
గిలుకొట్టుచును నారగించవయ్యా ॥ పంక ॥

పెక్కువగునైఁదంపుపిండివంటలమీఁద
పిక్కటిలుమెఱుఁగుఁబోడిబెల్లములును
వొక్కటిగఁ గలపుకొని వొలుపుఁబప్పులతోడ
కిక్కిరియ నిటు లారగించవయ్యా ॥ పంక ॥

౧. 'చింతయేఽహమ్' కావచ్చు. ౨. 'శింజితానతం' కావచ్చునేమో. ఏమైనా అర్థ మంతసరిగా దోపదు. ౩. 'కీలిత' రేకు.

కడుమధురమైనమీఁగడపెరుగులను మంచి-
అడియాలపూరుఁగాయలరుచులతో
బడిబడిగ నవకంపుఁబళ్లెరంబులతోడ
కడునారగించు వేంకటగిరీంద్రా ॥పంక॥ 138

భూపాళం

భోగిశయనమును బుసకొట్టెడిని
యోగనిద్ర పాయును మేల్కొనవే ॥పల్లవి॥

కన్నులు దెరవక కమలబాంధవుఁడు
వెన్నెలరేణువు వెలయ దిదే
అన్నువ మలసీ నరుణోదయ మిదే
మిన్నక నీ విటు మేలుకొనవే ॥భోగి॥

తెల్లనికన్నులు దెరవక విరియఁగ
నొల్లక జలజము లున్న వివే
కల్లనిదుర నినుఁ గవియఁగనియ్యక
మెల్లనాయ నిటు మేలుకొనవే ॥భోగి॥

౧తెరవగురెప్పలఁ దెల్లవారవలె
తెరవక చీఁకటి దీర దిదే
తెరఁగువేంకటాధిప నీ వెఱుఁగుదు
మెఱుఁగులు చల్లుచు మేలుకొనవే ॥భోగి॥ 139

---

౧. ఈ చరణములో రేఫలో, ఈ చరణము మొదటినుండి మూడుపాదముల-వరకు ప్రాసస్థానమున సాధురేఫమే. కడపటిపాదమున శకటరేఫ. యతిప్రాసస్థలములో ఈ వాఙ్మయమున సాధుశకటరేఫలసాంకర్య మరుదు. వ్రాయసకానిలోపము కావచ్చు. 'మెరుఁగు'ను 'మెఱుఁగు' గాచెక్కినాడేమో?

### శ్రీరాగం

ఏది చూచిననుఁ గడు నిటువంటినోద్యములే
మేదినికిఁ గిందుపడి మిన్నందనేలా ॥ పల్లవి ॥

కరిరాజుగాంచినకరుణానిధివి నీవు
అరిది నరసింహరూపైతివేలా
పురగేంద్రశయనమున నుండి నీవును సదా
గరుడవాహనుఁడవై గమనించనేలా ॥ ఏది ॥

పురుషోత్తమఖ్యాతిఁ బొదలి యమృతము వంప
తరుణివై వుండ నిటు దైన్యమేలా
శరణాగతులకు రక్షకుఁడవై పాము నీ-
చరణములకిందైన చలముకొననేలా ॥ ఏది ॥

దేవతాధిపుఁడవై దీపించి యింద్రునకు
భావింప తమ్ముఁడనఁ బరగితేలా
శ్రీవేంకటాచలస్థిరుఁడవై లోకముల-
జీవకోట్లలోనఁ జిక్కువడనేలా ॥ ఏది ॥ 140

### మలహరి

కోరుదు నామది ననిశము [౨]గుణాధరు నిర్గుణుఁ గృష్ణుని
నారాయణు విశ్వంభరు నవనీతాహారు ॥ పల్లవి ॥

కుండలిమణిమయభూషణు కువలయదళవర్ణాంగుని-
నండజపతివాహనుని నగణితభవహరుని
మండనచోరకదమనుని మాలాలంకృతవక్షుని
నిండుకృపాంబుధిచంద్రుని నిత్యానందునిని ॥ కోరు ॥

---

౧. 'గాచినా' రేకు. ప్రా.ము.పా.

౨. 'గుణ(ణా?) ప్రా.ము.పా. 'గుణాధారు' వుండవచ్చునేమో.

అగమపుంజపదార్థుని అపత్సఖసంభూతుని
నాగేంద్రాయతతల్పుని నానాకల్పునిని
సాగబ్రహ్మమయాఖ్యుని సంతతగానవిలోలుని
వాగీశ్వరసంస్తోత్రుని వైకుంఠోత్తముని ॥ కోరు ॥

౧కుంకుమవసంతకాముని గోపాంగనకుచలిప్తుని౩
శంకరసతిమణినుతుని సర్వాత్ముని సముని
౨శంకవినాదమృదంగుని చక్రాయుధు౪వేదీప్తుని
వేంకటగిరినిజవాసుని విభవస౫దాయినిని * ॥ కోరు ॥ 141

## సామంతం

అటు గుదువు మనస నీ వన్నిలాగులఁ బొరలి
ఇటు గలిగె నీకు నై౫ హితవిచారములు ॥ పల్లవి ॥

కోరికలకునుఁ గలిగె ఘోరపరితాపంబు
కూరిమికిఁ గలిగె ననుకూలదుఃఖములు
తారతమ్యములేనితలపోఁతలకుఁ గలిగె
భారమైనట్టిలంపటమనెడిమోపు ॥ అటు ॥

తనువునకుఁ గలిగె సంతతమైనతిమ్మటలు
మనువునకుఁ గలిగె నామనివికారములు
పనిలేనిసంసారబంధంబునకుఁ గలిగె
ఘనమైనదురితసంగతితోడిచెలిమి ॥ అటు ॥

దేహికినిఁ గలిగె నింద్రియములను బోధింప
దేహంబునకుఁ గలిగె తెగనిసంశయము
దేహాత్మకుండయినతిరువేంకటేశునకు
దేహిదేహాంతరస్థితిఁ జూడఁగలిగె ॥ అటు ॥ 142

* దీనిరచన యప్రశస్తముగా నున్నది.

౧. 'గోపాంగనాకుచలిప్తకుంకుమవసంతకాముని' అను క్రమముతో ఈపాదము ఇట్లు చెడినదేమో? కొన్నితావుల యతిప్రాసలనిర్బంధము సడలించుటయున్నది. ౨. ప్రాసనిర్బంధముతో 'శంఖ' 'శంక' అయినదేమో. ౩. 'విదీప్తుని' కావచ్చు. ౪. 'విధాయకుని' కావచ్చునేమో. ౫ 'వైహిక' కావచ్చు.

24 రేకు వరాళి

ఆపదల సంపదల నలయు టేమిట మాను
రూపింప నిన్నిటను రోసినను గాక ॥ పల్లవి ॥

కడలేనిదేహరోగంబు లేమిట మాను
జడనువిడిపించునౌషధసేవఁగాక
విడవ కడియాస తను వేఁచు టేమిట మాను
వొడలికలగుణమెల్ల నుడిగినను గాక ॥ ఆప ॥

దురితసంగ్రహమైనదుఃఖ మేమిట మాను
సరిలేనిసౌఖ్యంబు చవిగొన్నఁగాక
కరుకైనమోహాంధకార మేమిట మాను
అరిదితేజోమార్గ మలవడినఁగాక ॥ ఆప ॥

1చావులోఁ బెనగొన్నజన్మ మేమిట మాను
2యీవలావలి కర్మ మెడసినఁ గాక
భావింప నరుదైనబంధ మేమిట మాను
శ్రీవేంకటేశ్వరుని సేవచేఁగాక ॥ ఆప ॥ 143

సామంతం

సులభమా మనుజులకు హరిభక్తి
వలనొంది మరికదా వైష్ణవుఁడౌట ॥ పల్లవి ॥

కొదలేనితపములు కోటానఁగోటులు
వదన నాచరించి యటమీఁద
పదిలమైనకర్మబంధము లన్నియు
వదలించుకొనికదా వైష్ణవుఁడౌట ॥ సుల ॥

1. 'చావుతో' కావచ్చు. 2. 'యీవలావలి' పూ. ము. పా. ప్రామాణికంగము.

తనివోనియాగతంత్రములు లక్షలసంఖ్య
అనఘుఁడై చేసినయటమీఁద
జననములన్నిట జనియించి పరమపా -
వనుఁడై మరికదా వైష్ణవుఁడౌట ॥సుల॥

తిరిగితిరిగి పెక్కుతీర్థములన్నియు -
సరలేక సేవించినటమీఁద
తిరువేంకటాచలాధిపుఁడై నకరిరాజ -
వరదునికృపఁగదా వైష్ణవుఁడౌట ॥సుల॥ 144

ఆహిరి

ఏల నమకొను సుకృత మెల్లవారికి మహా-
మాలిన్యమున నాత్మ మాసినదిగాన ॥పల్లవి॥

కలికాలదోషంబు కడవరానిదిగాన
తలఁపుదురితముల కాధారంబుగాన
బలుపూర్వకర్మములు పట్టరానివిగాన
మలమూత్రజన్మంబు మదకరముగాన ॥ఏల॥

రాఁపైనగుణవికారములు బహళముగాన
ఆఁపరానివి యింద్రియంబు లటుగాన
దాఁపరంబగుమమత దయదలంపదుగాన
కాఁపురముచే నాస కప్పుకొనుఁగాన ॥ఏల॥

హృదయంబు చంచలం బిరవుగానదుగాన
చదువు బహుమార్గములఁ జాటు నటుగాన
యెదురనుండెడు వేంకటేశ్వరునినిజమైన -
పదముపై కోరికలు పైకొనవుగాన ॥ఏల॥ 145

శ్రీరాగం

౧ వలపు లధికము సేయు వైభవములు
తలఁపు లధికము సేయుఁ దలపోఁతలు ॥ పల్లవి ॥

కోప మధికముసేయుఁ గోరికలు
తాప మధికముసేయుఁ దమకంబులు
కోపంబుఁ దాపంబుఁ గూడ నధికముసేయు
యేపయినమోహముల నేమందమే ॥ వల ॥

మచ్చి కధికముసేయు మన్ననలు
యిచ్చ లధికముసేయు నీరసములు
మచ్చికలు నిచ్చలును మగుడ నధికముసేయు-
నెచ్చరికకూటముల నేమందమే ॥ వల ॥

అందమధికముసేయుఁ నైక్యములు
పొందు లధికముసేయుఁ బొలయలుకలు
అందములుఁ బొందులును నలర నధికముసేయు-
నెందు నరుఁదగువేంకటేశుకృపలు ॥ వల ॥ 146

వరాళి

చిత్త మతిచంచలము చేఁత బలవంతంబు
తిత్తిలో జీవుఁ డిటు దిరిగాడుఁగాక ॥ పల్లవి ॥

కదిసి జీవుఁడు పుట్టఁగాఁ బుట్టినటువంటి-
మొదలఁదుదయునులేనిమోహపాశములు
వదలు పెటువలెఁ దాను వదలించు పెటువలెను
పదిలముగ వీనిచేఁ బడి పొరలుఁగాక ॥ చిత్త ॥

౧. ఇది ఒకపాటి శృంగారకీర్తనలలోనిది.

కడలేనిజన్మసంగ్రహములై యెన్నఁడును
గడుగవసములుగానికర్మపంకములు
విడుచు టెటువలెఁ దారు విడిపించు టెటువలెను
విడువనివిలాపమున వేఁగుటలుగాక ॥ చిత్త ॥

యిందులోపల జీవుఁ డెన్నఁడే నొకమాటు
కందు వెళిఁగి వివేకగతులభాగ్యమున
అందముగఁ దిరువేంకటాద్రీశు సేవించి
అందరానిసుఖంబు లందుఁగాక ॥ చిత్త ॥ 147

## ధన్నాసి

౧ ఉప్పవడము గాకున్నా రిందరు
యెప్పుడు రేయి నీకెప్పుడు పగలు ॥ పల్లవి ॥

కన్నుల చంద్రుఁడును కమలమిత్రుఁడును
వున్నతి నివి నీకుండఁగను
వెన్నెలయెండలు వెలయఁగ మేల్కొను-
టెన్నఁడు నిద్దుర యెన్నఁడు నీకు ॥ ఉప్ప ॥

కందువ సతికనుఁగలువలు ముఖార-
విందము నిదివో వికసించె
ముందర నిద్దుర మొలవదు చూచిన
విందగునీతెలివికిఁ దుద యేది ॥ ఉప్ప ॥

తమము రాజసము తగుసాత్వికమును-
నమరిననీమాయారతులు
కమలాధిప వేంకటగిరీశ నిన్ను
ప్రమదము మఱపునుఁ బైకొను టెట్లా ॥ ఉప్ప ॥ 148

౧. ఇది ఒకపాటశృంగారకీర్తనం ఛాయలోనిది.

దేశాక్షి

ఒప్పులై నొప్పులై వుండఁగాన
అప్పటప్పటికిఁ జూడ నదియేకా నిజము ॥ పల్లవి ॥

కన్నుల కిన్నియుఁ జూడ కలలై వలలై
వున్నతాలు నద్దాలై వుండఁగాన
చిన్నంచిన్న చిటిపొటి చిమ్ముదొమ్ముదిమ్ము లవి
వున్నవన్నియుఁ జూడ నొకటేకా నిజము ॥ ఒప్పు ॥

సారెకు నోరికిఁ జూడ చవులై నవ్వులై
వూరబమాటలై వుండఁగాన
తారుమారు తాఁకుసోఁకు తప్పదోఁపు లిన్నియు
వోరపారులేనివెల్ల నొక్కటేకా నిజము ॥ ఒప్పు ॥

మేనికి నిన్నియుఁ జూడ మృదువై పొదువై
వూని సంపదలై వుండఁగాన
తేనై తీపై తిరువేంకటేశ నిన్ను
కానవచ్చినదే ³వొక్కటేకా నిజము ॥ ఒప్పు ॥ 149

శంకరాభరణం

పనిలేనిధనవాంఛఁ బడిపొరలిన నిట్టి-
కనుమూయలేకాక కడ నేమిగలదు ॥ పల్లవి ॥

కనుచూపుకాఁకలఁ గలయుట వెడయాస-
లనుభవింపుటగాక యందేమిగలదు
తనుపల్లిసోఁకులఁ దగులుట మమతల-
నెనయఁగోరుటగాక యిందేమిగలదు ॥ పవి ॥

౧. 'చన్ను' రేకు. ౨. 'పాటి' రేకు. ౩. 'వొక్కటే నిజము' రేకు.

యెలమి నధర మాను చెఱఁగి యెంగిలి నోర-
నలముకొనుట గాక యందేమిగలదు
పలులంపటములచేఁ బడుట దుఃఖంబులు
తలఁజుట్టుటేకాక తన కేమికలదు ॥ పని ॥

శ్రీవేంకటాద్రీశుఁ జేరవిపనులెల్ల -
నేవగింతలేకాక యిం దేమిగలదు
అవల సురతభోగ మనుభవింపఁబోయి
రావలయుటగాక రచనేమిగలదు ॥ పని ॥ 150

సామంతం

కొండలలో నెలకొన్న కోనేటిరాయఁడు వాఁడు
కొండలంతవరములు గుప్పెడువాఁడు ॥ పల్లవి ॥

కుమ్మరదాసుఁడైన కురువరతినంబి
ఇమ్మన్నవరములెల్ల నిచ్చినవాఁడు
దొమ్ములు సేసినయట్టితొండమాంజక్రవర్తి
రమ్మన్నచోటికి వచ్చి నమ్మినవాఁడు ॥ కొండ ॥

అచ్చపువేడుకతోడ ననంతాళువారికి
ముచ్చిలి వెట్టికి మన్ను మోఁచినవాఁడు
మచ్చికదొలఁకఁ దిరుమలనంబితోడుత
నిచ్చనిచ్చ మాటలాడి నొచ్చినవాఁడు ॥ కొండ ॥

కంచిలోన నుండఁ దిరుకచ్చినంబిమీఁదఁ గరు-
ణించి తనయెడకు రప్పించినవాఁడు
యెంచ నెక్కుడైనవేంకటేశుఁడు మనలకు
మంచివాఁడై కరుణఁ బాలించినవాఁడు ॥ కొండ ॥ 151

గుండక్రియ

కడుఁ జంచలములు కడు [1]వద్రువములు
కడువల్పములవి కాదందురు ॥ పల్లవి ॥

కర్మబోధవికారంబులు
ధర్మతంత్రసంధానములు
దుర్మదైకసందోహములు
కర్మదూరు లివి గాదందురు ॥ కడు ॥

పరమభాగవతభవ్య[2]మతులు
పరమబోధసంభావకులు
తిరువేంకటగిరిదేవు సేవకులు
కరుణాధికు లివి గాదందురు ॥ కడు ॥ 152

గుండక్రియ

పోయం గాలము [3]వృథయై పుట్టినమొదలుం గటకట
[4]నీయెడ నామది నిజమై నిలుచుట యెన్నఁడొకో ॥ పల్లవి ॥

కుడిచిన నాఁకలి దీరదు కుడువఁగఁగుడువఁగఁ బైపై
కడుఁబొదలెడుదీపన మిది గడచుట యిఁక నెట్లు
కుడువక మానుట యెన్నఁడు కోరికదీరుట యెన్నఁడు
తడయక నీరూపము నేఁ దలఁచుట లెన్నఁడొకో ॥ పోయ ॥

జీవుఁడుపుట్టినమొదలునఁ జేతికి నూఱట చాలక
యేవిధమున భుజియించిన నెరయదు దీపనము
శ్రీవేంకటపతి నా కిఁక శ్రీకరుణామృత మియ్యక
పావనమందదు నామది పాలించందగదా ॥ పోయ ॥ 153

---

౧. 'వద్రువ' రేకు. ౨. 'మమతలు' పూ.ము.పా.
౩. 'వ్రితమై' రేకు. ౪. 'యద' రేకు.

లలిత

అతిశయమగుసౌఖ్య మనుభవింపుమన్న
హితవు చేకొననొల్ల రిందరు ॥ పల్లవి ॥

కడలేనివిజ్ఞానగతికిఁ దోడుగారు
యెడపులవారలె యిందరు
అడరినమోక్షసహాయు లెవ్వరు లేరు
యిడుమపాట్లవారె యిందరు ॥ అతి ॥

తిరమైనపుణ్యము బోధించేవారు లేరు
యెరవులవారే యిందరు
తిరువేంకటాచలాధిపునిమీఁదిచిత్త-
మిరవుసేయకపోయి రిందరు ॥ అతి ॥ 154

మాళవి

శ్రీమన్నారాయణ శ్రీమన్నారాయణ
శ్రీమన్నారాయణ నీశ్రీపాదమే శరణు ॥ పల్లవి ॥

కమలాసతీముఖకమలకమలహిత
కమలప్రియ కమలేక్షణా
కమలాసనహిత గరుడగమన శ్రీ-
కమలనాభ నీపదకమలమే శరణు ॥ శ్రీమ ॥

పరమయోగిజనభాగధేయ శ్రీ-
పరమపూరుషా పరాత్పరా
పరమాతుమ పరమాణురూప శ్రీ-
తిరువేంకటగిరిదేవ శరణు ॥ శ్రీమ ॥ 155

26. రేకు లలిత

ఎనుపోతుతో నెద్దు నేరుగట్టినయట్లు
యెనసి ముందర సాగ దేఁటిబ్రదుకు ॥ పల్లవి ॥

కడలేనియాసచే కరఁగికరఁగి చిత్త-
మెడమవంకకు వచ్చె నేఁటిబ్రదుకు
పొడవైనమమతతోఁ బొదలఁ బొదల మాన-
మిడుమపాట్లఁ బడె నేఁటిబ్రదుకు ॥ ఎను ॥

తెగుదెంపులేనిభ్రాంతికిఁ జిక్కి యాచార-
మెగసి గొందులు దూరె నేఁటిబ్రదుకు
పగగొన్న మోహతాపము వేరుగ విజ్ఞాన-
మిగురువెట్టక మానె నేఁటిబ్రదుకు ॥ ఎను ॥

భావింప రోఁతలోఁబడి పొరలెడిసౌఖ్య-
మేపగింపఁడు జీవుఁ డేఁటిబ్రదుకు
శ్రీవేంకటేశుపై చిత్త మొక్కటె కాని
యేవంక సుఖము లే దేఁటిబ్రదుకు ॥ ఎను ॥ 156

శ్రీరాగం

చావుతోసరియైనసౌఖ్యంబులోఁ దగిలి
వేవేలుదురితముల వేగించు టొండె ॥ పల్లవి ॥

కనుఁగొనల నిరుమేను గాఁడిపాతుట లొండె
చనుఁగొండలను [1]మహాచరులఁ బడు టొండె
తనివోనిసురతములఁ దగిలి మునుఁగుట యొండె
ఘనమోహబంధములఁ గట్టువడు టొండె ॥ చావు ॥

1. 'మహాచరులఁ' విరుద్ధసమాసము. ఈచిల్లరదోషముల కీవాఙ్మయమున పట్టింపులేదు.

మొనసి యాశాపాశములయురులఁ బడి టొందె
కనలి పొలయలుకచేఁ గాఁగు బడి యొందె
మనసు ౧కాఁతాళమున మల్లువెనఁగుట లొందె
పనిలేనిమదనాగ్నిఁ బడి పొరలు టొందె ॥ చావు ॥

తడసి మమతల నిరంతర౨దైన్య మది యొందె
నడుమనే కన్నుగానక తిరుగు టొందె
యెడప కీతిరువేంకటేశుఁ దలఁపఁగలేక
పడనిపాట్లనెల్లఁ బడి వేఁగు టొందె ॥ చావు ॥ 157

ముఖారి

అఁకటివేళల నలపైనవేళలను
తేఁకువ హరినామమే దిక్కు మఱి లేదు ॥ పల్లవి ॥

కొఱమాలివున్నవేళ కులముచెడినవేళ
చెఱవడి వొరులచేఁ జిక్కినవేళ
వొఱపైనహరినామ మొక్కటే గతిగాక
మఱచి తప్పిననైన మఱి లేదు తెరఁగు ॥ అఁక ॥

ఆపదవచ్చినవేళ యారడిఁబడినవేళ
పాపపువేళల భయపడినవేళ
వోపినంత హరినామ మొక్కటే గతిగాక
మాపుదాఁకాఁ బొరలిన మరి లేదు తెఱఁగు ॥ అఁక ॥

సంకెళఁబెట్టినవేళ చంపఁబిలిచినవేళ
అంకిలిగా నప్పులవా రాఁగినవేళ
వెంకటేశునామమే విడిపించ గతిగాక
మంకుబుద్ధిఁ బొరలిన మరి లేదు తెఱఁగు ॥ అఁక ॥ 158

౧. 'కాంతాళమున' పూ.ముపా. రేకులందంతటా 'కాఁతాళ'మనియే వున్నది.
౨. 'ధైర్య' పూ.ము.పా.

ముఖారి

మోసమున మాయావిమోహితుఁడై పోయి
కాసు సేయనిపవికి గాసిఁబడెఁ బ్రాణి ॥ పల్లవి ॥

కన్నులనియెడిమహాకల్పభూజము లివి
తన్నుఁ బుణ్యునిఁజేయఁ దగిలి వచ్చినవి
వున్నతోన్నతబుద్ధి నొనగూర్ప కది దేహి
కన్న చోటికిఁ బఱపి గాసిఁబడెఁ బ్రాణి ॥ మోస ॥

చిత్తమనియెడిమహాచింతామణి దనకు
తొత్తువలె వలసి తనుఁ దోడుతేఁగలది
హత్తించి హరిమీఁద నలరింప కది వృథా
తిత్తిలో సుఖమునకు తిరిగె నీప్రాణి ॥ మోస ॥

కామతత్వంబనెడికామధేనువు దనకు
వేమారుఁ గోరికల వెల్లిగొలిపెడిది
యీమేను తిరువేంకటేశుఁ జేరకపోయి
కామాంధుఁడై మిగుల గతిమాలెఁ బ్రాణి ॥ మోస ॥ 159

దేసాక్షి

కొండో నుయ్యో కుమతులాల
తందుముందు తట్టుముట్టు తాఁకైనఁ గనుఁడీ ॥ పల్లవి ॥

కాకిపోటు జముచేత కందుకుందు మరుచేత
మా కాపని గాదు మనుజులాల
పోకుమని యాఁపరాదు పొమ్మని చెప్పఁగరాదు
మీకుమీకే చూచుకొండు మీరే కనుఁడు ॥ కొండో ॥

గాములిల్లు పుట్టమీఁదికప్పు తోలు పైకప్పు
నేమా యెఱఁగము నిపుణులాల
పాముసోరికడి మీప్రాణపుటూరుపుగాలి
జాము జాము మేలుఁగీడు చక్కఁజేయఁ గనుఁడు ॥ కొండో ॥

రచ్చమానిచింతకిందు రాఁపులకూటమిపొందు
ముచ్చో చిచ్చో మూఢులాల
యెచ్చరికతోడ వేంకటేశుదాసులఁ గూడి
పచ్చిగచ్చుమేనితోడ భయమెల్లఁ బాయుఁడు ॥ కొండో ॥ 160

నాట

మందు లేదు దీనికి మంత్ర మేమియు లేదు
మందుమంత్రము దనమతిలోనే కలదు ॥ పల్లవి ॥

కదలకుండఁగఁ దన్నుఁ గట్టివేసినఁ, గట్టు
వదలించకొనఁ గొంత వలదా
వదలించఁబోయిన వడిగొని పైపైనే
కదియుఁగాని తన్ను వదల దేమియును ॥ మందు ॥

మనసులోపలనుండి మరి మీఁదఁ దా నుండి
యెనసినతిరువేంకటేశుని
తనరినతలఁపునఁ దలఁప దుష్కృతములు
తనకుఁదానే పీడుఁ దలఁకవలదుగాన ॥ మందు ॥ 161

27 రేకు ఆహిరి

ఏమీనెఱఁగవిమమ్ము నెక్కువపేసి
పామరుల దొడ్డఁజేసె భాష్యకారులు ॥ పల్లవి ॥

గతచన్న వేదాలు కమలజునకు నిచ్చి
అతనికరుణచేత నన్నియుఁ గవి
గతిలేకపోయినకలియుగమున వచ్చి
ప్రతిపాలించఁగలిగె భాష్యకారులు ॥ ఏమీ ॥

లోకమెల్ల వెల్లిఁబోఁగా లోననే సురలఁ గాచి
ఆకుమీఁదఁదేలినయతనికృప
కాకరిమతములెల్ల గాలిఁబుచ్చి పర మిచ్చే
పైకొనఁగఁ గరుణించె భాష్యకారులు ॥ ఏమీ ॥

పంకజపుఁజేయి చాఁచి పాదపుఁబరమిచ్చిన-
వేంకటేశుకృపతోడ వెలయఁ దానే
తెంకినే వాదయవరై తిరుమంత్రద్వయాన
పంకమెల్లఁ బోఁగడిగె భాష్యకారులు ॥ ఏమీ ॥ 162

కన్నడగౌళ

౧ఆటవారిఁ గూడితౌరా
ఆటవారిఁగూడి అన్నిచోట్ల బొమ్మ-
లాట లాడించ నధికుండవైతివి ॥ పల్లవి ॥

గురుతరమగుపెద్దకొట్టాములోపల
తిరుమైన పెనుమాయఁ దెరగట్టి
అరయ నజ్ఞానము లవి యద్దముగఁజేసి
పరగ సుజ్ఞానదీపములు ముట్టించి ॥ ఆట ॥

---

౧. ఈపల్లవి మూడుపాదములుగా నున్నది.

తోలుబొమ్మల దొరకొని గడియించి
గాలిచేత వానిఁ గదలించి
తూలేటిరసములు తొమ్మిది గడియించి
నాలుగుముఖముల నలువున నాడించ ॥ ఆట ॥

నిన్నే మెత్తురుగాని నీకేమి నీలేరు
మన్నించుదాతలు మరి లేరు
యెన్నఁగఁ దిరువేంకటేశ్వర నీదాసు-
లున్నతులై నిన్ను నుబ్బించి పొగడఁగ ॥ ఆట ॥ 163

సామంతం

[౧]బ్రువంతి బౌద్ధా బుద్ధఇతి
స్తువంతి భక్తా సులభ ఇ[౨]తి ॥ పల్లవి ॥

గదంతికిల [౩]సాంఖ్యాస్త్వాం పురుషం
పదవాక్య[౪]జ్ఞాః పదమితిచ
విదంతి త్వా వేదాంతిన-
స్సదా బ్రహ్మ లసత్పదమితిచ ॥ బ్రువం ॥

జపంతి మీమాంసకా స్త్వాం చ
విపులకర్మణో విభవ ఇతి
లపంతి [౫]నయసకలా స్సతతం
కృపాళుకర్తా కేవలమితిచ ॥ బ్రువం ॥

భణంతి వేంకటపతే మునయో-
హ్యణిమాదిప్రద మతులమితి
గుణవంతం నిర్గుణం పునరితి
గృణంతి సర్వే కేవలమితిచ ॥ బ్రువం ॥ 164

౧. 'బృవంతి' రేకు. ౨. 'సులభమితి' రేకు. పూ. ము. పా. ౩ ఖిల,. రేకు.
౪. 'గ్ష్వా' రేకు. ౫ 'నయ(న్యాయ) వాదినః సకలాః' అని విగ్రహవాక్యము కావచ్చు.

సామంతం

సతతం శ్రీశం
హితం పరాత్పర మీడే ॥ పల్లవి ॥

గదాధరం మేఘగంభీరవి-
నదం పరమోన్నతశుభదం
మృదుతరగమనం మేదినీధరం
హృదయవిలయ మహ మీడే ॥ సత ॥

నందకధరం జనార్దనం గో-
విందం చారుముకుందం
నందగోపవరనందనకందం
యిందురవినయన మీడే

గరుడగమన మురగశయన మధికం
పరమపదేశం పావనం
తిరువేంకటగిరిదేవ మతులం మ-
హిరమణం స్థిర మీడే ॥ సత 165 ॥

ఆహిరి

ఇన్నిలాగులచేతు లివియపో కడు-
నెన్నికకెక్కినచేతు లివియపో ॥ పల్లవి ॥

గునియుచుఁ దనునెత్తుకొమ్మని తల్లిపై-
నెనయఁజాఁచినచేతు లివియపో
కినిసి గోవర్ధనగిరి వెల్లగించిన-
యినుమువంటిచేతు లివియపో ॥ ఇన్ని ॥

పిసికి పూతకిచన్ను బిగియించిపట్టిన-
యినుమంతలు చేతు లివియపో
పసులఁ గాచుచు గొల్లపడుచుల యమునలో
యిసుకచల్లినచేతు లివియపో ॥ ఇన్ని ॥

పరమచైతన్యమై ప్రాణులకెల్లను
ఇరవులిచ్చినచేతు లివియపో
తిరువేంకటగిరిదేవుఁడై ముక్తికి-
నిరవుచూపెడుచేతు లివియపో ॥ ఇన్ని ॥ 166

సాళంగనాట

వాసివంతు విడిచినవాఁడే యోగి; యీ-
ఆసలెల్లా విడిచినఅతఁడే యోగి ॥ పల్లవి ॥

గద్దించి పారెడుతురగమువంటిమనసు
వద్దని మరలించినవాఁడే యోగి
వొద్దనే కొండలవంటివున్నతదేహగుణాలు
దిద్ది మట్టుపెట్టువాఁడే ధీరుఁడైనయోగి ॥ వాసి ॥

ముంచుకొన్న యింద్రియపుమోహజలధిలోన
వంచన మునుఁగనట్టివాఁడే యోగి
పొంచి పుణ్యపాపములు పొట్టువంటికర్మములు
దంచి పారఁజల్లువాఁడే తత్త్వమైనయోగి ॥ వాసి ॥

వెగటుకామాదుల వెళ్లఁగొట్టి శాంతుఁడై
వగలుడిగినయట్టివాఁడే యోగి
నిగిడి శ్రీవేంకటపతినిజదాసుఁడై భక్తిఁ
దగిలి నిలుపువాఁడే ధన్యుఁడైనయోగి ॥ వాసి ॥ 167

గుండక్రియ

తుదిలేనిబంధము తోడునీడై నేను
ఎదిరినా నన్ను వదల దేమిసేతు ॥ పల్లవి ॥

గులిమికొలుచు దీరఁగుడువనియ్యక కొత్త-
కొలుచు మీఁదమీఁదఁ గొలవఁగా
కలసినకర్మపుఁగలిమిచేతఁ ౧దృష్ణ
వెలితిగాక యిల్లువెడల దేమిసేతు ॥ తుద ॥

అన్నియు నొకమాటే యనుభవింపఁగఁజేసి
కొన్ని వెచ్చము ౨లొనఁగూడించి
యిన్నిటాఁ దిరువేంకటేశ నిర్మలునిఁగా
నన్నుఁజేసి నీవు నాకుఁ గలుగవయ్య ॥ తుద ॥ 168

28 రేకు సాళంగం

తొలుఁబాపపుణ్యాలతోడఁ బుట్టితినట
బలువై నభవములఁ బడలేనా ॥ పల్లవి ॥

గాములయింటనే కాఁపనయితినట
పాముపుట్టనుండియైన బతుకలేనా
గోమున హేయపుఁగుండకూడు నించితినట
గామిడి౩నేగారేతిత్తిఁ గానోపనా ॥ తొలుఁ ॥

కష్టైనగుణములచే కట్టువడితినట
చుట్టపుబంధాలరొచ్చుకు నోపనా
దట్టపుటాసల నేఁ దాల్చితినట నా-
వెట్టకాయము మోవవెఱచేనా ॥ తొలుఁ ॥

౪నిగిడినలోపల నీ వుండుదువట
పగవారికి నేఁ బగిలేనా
తగువేంకటేశ నీదయవాఁడనట యీ-
వగల విన్నిఁట గెలువఁగలేనా ॥ తొలుఁ ॥ 169

---

౧. 'దృష్ట' పూ. ము. పా. ౨. 'లొనఁగూడించి' లో అరసున్న చింత్యము
౩. 'నేగారేతిత్తిఁ'=(నేయిగారుతిత్తివి)'కావచ్చు. ౪.'నిగిడి నాలోపల'కావచ్చు

### శ్రీరాగం

౧ఈతఁ డఖిలంబునకు నీశ్వరుఁడై సకల-
భూతములలోనఁ దాఁ బొదలువాఁ డితఁడు ॥ పల్లవి ॥

గోపాంగనల మెఱుఁగుగుబ్బచన్నులమీఁద
చూపట్టుకమ్మఁగస్తురిపూఁత యితఁడు
తాపసోత్తములచింతాసౌధములలోన
దీపించుసుజ్ఞానదీప మితఁడు ॥ ఏత ॥

జలధికన్యాపాంగలలితేక్షణములలో
కలసి వెలుఁగుచునున్నకజ్జలం బితఁడు
జలజాసనునివదనజలధిమధ్యమునందు
అలర వెలువడినపరమామృతం బితఁడు ॥ ఏత ॥

పరివోనిసురతసంపదలనింపులచేత
వరవధూతతికి పరవశ౨మైనయితఁడు
తిరువేంకటాచలాధిపుఁడు దానె యుండి
పరిపాలనముసేయ భారకుం డితఁడు ॥ ఏత ॥ 170

### సామంతం

ఎన్నఁగలుగుభూతకోటినెల్లఁ జేసినట్టిచేఁత
నిన్నుఁ జేసుకొనుటగాక నీకుఁ దొలఁగవచ్చునా ॥ పల్లవి ॥

గుట్టుచెరిచి లోకమెల్ల ఘోరసంసారమందు
కట్టివేసినట్టిపాపకర్మ మేల తీరును
పట్టితెచ్చి నిన్ను రోలఁగట్టివేసి లోకమెఱఁగ
రట్టుసేసుఁగాక నిన్ను ౩రాజసన్న విడుచునా ॥ ఎన్న ॥

౧ 'ఏతదఖిలంబు' పూ.ము.పా. ౨. 'మైనదిత' పూ ము పా. ౩. 'రాజవన్న' రేకు.
౧, ౨. లలో పూ. ము. పాఠము మంచిది కావచ్చు. రేకుపాఠము చూపి మనపాఠము లిచ్చుట మంచిదిగదా ?

మిట్టుపల్లములకుఁ దెచ్చి మెరసి భూతజాలములకుఁ
దొట్టిపెసలు గొలచినట్టి దోసమేల పాయును
అట్టుసాఁచి గోపసతుల నలమి వెంటవెంటఁ దిరుగ
వెట్టిఁ జేయుఁగాక నీవు విభుఁడనన్న విడుచునా ॥ఎన్న॥

పరులఇంటి కేఁగి పరులపరుల వేఁడఁజేసినట్టి-
౧యెరుకమాలినట్టిచేఁత లేల నిన్ను విడుచును
వెరవుమిగిలి వేంకటాద్రివిభుఁడననుచు జనులచేత-
నరులుగొనఁగఁ జేయుఁగాక అస నిన్ను విడుచునా ॥ఎన్న॥ 171

బౌళి

ఏమివలసిన నిచ్చు నెప్పుడైనను
యేమరక కొలిచిన నీతఁడే దైవము ॥పల్లవి॥

ఘనముగా నిందరికిఁ గన్నులిచ్చుఁ గాళ్లిచ్చు
పనిసేయఁ జేతులిచ్చు బలియుఁడై
తనుఁగొలువుమని చిత్తములిచ్చుఁ గరుణించి
వొనర లోకానకెల్ల నొక్కఁడే దైవము ॥ఏమి॥

మచ్చిక తనుఁగొలువ మనసిచ్చు మాటలిచ్చు
కుచ్చితములేనికొడుకుల నిచ్చును
చొచ్చినచోఁటే చొచ్చి శుభమిచ్చు సుఖమిచ్చు
నిచ్చలు లోకానకెల్ల నిజమైనదైవము ॥ఏమి॥

పంతమాడి కొలిచినఁ బ్రాణమిచ్చు బ్రాయమిచ్చు
యెంతటిపదవులైన నిట్టె యిచ్చు
వింతవింతవిభవాలవేంకటేశుఁ డిదె మా-
యంతరంగముననుండేఅరచేతిదైవము ॥ఏమి॥ 172

---

౧. 'యెఱుక' పూ. ము. పా.

పాడి

వెట్టిమోపువంటిమేను విడనాడి వీఁ
డిట్టె దాఁటిపోయె నెటువంటిజాణే ॥ పల్లవి ॥

ఘోరమైనఆసలనెడికూఁకటవేరు దవ్వి -
పారవేసి యిడుమలఁ బడనొల్లక
యీరసపుసంసార మింగలము దగిలించి
యేరు దాఁటిపోయె నెటువంటిజాణే ॥ వెట్టి ॥

కన్నవారిఁ దన్నుఁ బ్రేమ నన్నవారి దిగనాడి
వున్నతమైనచోట నుండఁబోయి
తన్నుఁదా వేంకటపతిదాసులఁజేరి వాఁడు
యెన్నఁడుఁ దిరిగిరాఁడే యెటువంటిజాణే ॥ వెట్టి ॥ 173

లలిత

వలపనిమోహావస్థలఁ బొరలెడి-
మలినం బెన్నఁడు మానును ॥ పల్లవి ॥

ఘోరదురితవికారంబుల-
కారణ మెన్నఁడు దీరును
వైరముగొని తనువదలనిబంధపు-
భారం బెన్నఁడు వాయును ॥ వల ॥

జడమగుజిహ్వాచాపల్యముగల-
వెడమతి యెన్నఁడు వీడును
చెడనిజీవునకు శ్రీవేంకటపతి-
కడచూ పెన్నఁడు గలుగును ॥ వల ॥ 174

లలిత

ఆశాబద్ధుఁడనై యలసి నిన్నుఁ గడు-
గాసిఁబెట్టినవాఁడఁ గాను ॥ పల్లవి ॥

ఘనకర్మపరుఁడనై కర్మరూపునిఁ జేయ
నిను దూరి భారము నీకుఁ గట్టినవాఁడఁ గాను
పనిలేనిదుఃఖలంపటుఁడనై దుఃఖము
గనుపించకుమని కడువేఁడినవాఁడఁ గాను ॥ ఆశా ॥

శ్రీవేంకటగిరిదేవేశ నా కిది
గావలెననువాఁడఁ గాను
కావలసినయవి గదిసిన నవి నాకుఁ
గావుమనువాఁడఁ గాను ॥ ఆశా ॥ 175

29 రేకు శ్రీరాగం

కోరికె దీరుట యెన్నఁడు గుణమును నవగుణమునుఁ జెడి
పూరక యీమది నీపైనుండుట యెన్నఁడొకో ॥ పల్లవి ॥

చిత్తం బాఁకలి దీరదు, చింత దలంపునఁ బాయదు
యెత్తినపరితాపమునకు నేదీ మితిమేర
హత్తినపుణ్యము బాపము నప్పటిసుఖములకొరకే
వత్తికి నూనెకుఁ గొలఁదై వదిఁ జనె దివసములు ॥ కోరి ॥

జీవుఁడె పరతంత్రుఁడుగన చింతింపఁడు నిన్నే
చావునుఁ బుట్టుగు సహజము శరీరధారులకు
శ్రీవనితాహృదయేశ్వర శ్రీవేంకటగిరివల్లభ
పావనమతియై ప్రాణులు బ్రదుకుట యెన్నఁడొకో ॥ కోరి ॥ 176

కాంబోది

గడ్డపార మింగితే నాఁకలి దీరీనా యీ-
వొడ్డినభవము దమ్ము ంవొద కమ్ముఁగాక ॥ పల్లవి ॥

చించుక మిన్నులఁబారేచింకలను బందిఁగట్టి
వంచుకొనేమన్న నవి వసమయ్యీనా
యెంచరానియింద్రియము లెవ్వరికి నేల చిక్కు-
కొంచి కొంచి వలపుల బొందఁబెట్టుఁగాక ॥ గడ్డ ॥

మంటమండేయగ్గి దెచ్చి మసిపాఁత మూఁటగట్టి
యింటిలోన దాఁచుకొన్న నితవయ్యీనా
దంటమమకార మిట్టే తన్ను నేల సాగనిచ్చు
బంటుఁజేసి ఆసలనే పారఁదోసుఁగాక ॥ గడ్డ ॥

పట్టరానివిషములపాముఁ దెచ్చి తలకిందఁ
బెట్టుకొన్నా నది మందపిలి వుండీనా
వెట్టసంసార మిది వేంకటేశుఁ గొలువని-
వట్టిమనుజుల పెడవాడఁబెట్టుఁగాక ॥ గడ్డ ॥ 177

కన్నడగౌళ

కటకటా దేహంబు గాసిఁబెట్టఁగవలెనె
విటువంటిదెసలచే విట్లుండవలెనె ॥ పల్లవి ॥

చంపనొల్లకకదా సంసారమనియెడి-
గంపమోఁపు గడించె కర్మసంగ్రహము
లంపటము విరియించ లావుచాలక తుదిని
దింప నొకకొంతైన తెగుదెంపులేదు ॥ కట ॥

---

౧. 'ఒల్ల' కావచ్చు.

మనుపనోపకకదా మాయావిలంబమున
కనుమూసి కాంక్ష మఱి కట్టె దైవంబు
దినభోగములు విడువఁ దెలఁ గేమిటను లేక
తనివిఁబొందించ నెంతయు వసముగాదు ॥ కట ॥

తెలుపనోపకకదా తిరువేంకటేశ్వరుఁడు
వెలలేనివేదనల వేఁచెఁ బ్రాణులను
బలిమి నజ్ఞానంబుఁ బాయలే కితవినే
౧తలఁచి భవబంధముల దాఁటంగరాదు ॥ కట ॥ 178

సామంతం

అయ్యో పోయఁ బ్రాయముఁ గాలము
మియ్యంచుమనసున నే మోహమతి నైతి ॥ పల్లవి ॥

చుట్టంబులా తనకు సుతులుఁగాంతలుఁ జెలులు
వట్టియాసలఁ బెట్టువారేకాక
నెట్టుకొని వీరు గడునిజమనుచు హరి నాత్మఁ
బెట్టనేరక ౨వృథా పిరివీకులైతి ॥ అయ్యో ॥

తగుబంధులా తనకుఁ దల్లులునుఁ దండ్రులును
వగలఁ బెట్టుచుఁ దిరుగువారేకాక
మిగుల వీరలపొందు మేలనుచు హరి నాత్మఁ
దగిలించలేక చింతాపరుఁడనైతి ॥ అయ్యో ॥

అంతహితులా తనకు నన్నలునుఁ దమ్ములును
వంతువాసికిఁ బెనఁగువారేకాక
అంతరాత్ముఁడు శ్రీవేంకటాద్రీశుఁ గొలువ కిటు
సంతకూటములయలజడికి లోనైతి ॥ అయ్యో ॥ 179

---

౧. 'తలఁచికావి' అని అర్థము కావచ్చు. ౨. 'వ్రిథా' రేకు.

లలిత

మనసున నెప్పుడు మాన దిది
దినబాధెటువలెఁ దీఱీనో ॥పల్లవి॥

చిత్తవికారము జీవులపాపము
తత్త్వరపరచక తడయ దిది
కత్తులటో నీకాయపువయసున-
నెత్తినమదమున కేదిగతో ॥మన॥

అసలుఁగంబ మీయాశాదోషము
విసిగిన నూరక విడువ దిది ౧
వసులమూఁట మోవఁగఁ బడవేయఁగ
వసము గాని దెటువలెనౌనో ॥మన॥

పాముచెలిమి రంపపుసంసారము
గాములమోఁచినగంప యిది
కామించుచు వేంకటపతిఁ దలఁపక
యేమరివుండిన నేమౌనో ॥మన॥ 180

ధన్నాసి

ఎంతవిభవము గలిగె నంతయును నాపదని
చింతించినదిగదా చెడనిజీవనము ॥పల్లవి॥

చలముఁ గోపంబుఁ దనుఁ జంపేటిపగతులని
తెలిసినది యదిగదా తెలివి
తలకొన్నపరనింద తనపాలిమృత్యువని
తొలఁగినది యదిగదా తుదగన్నఫలము ॥ఎంత॥

౧. 'ఇది + వసుల'

మెఱయువిషయములే తనమెడనున్నవురులుగా
యెఱఁగినది యదిగదా యెరుక
పఱివోనియాస దమఁ బట్టుకొనుభూతమని
వెఱచినది యదిగదా విజ్ఞానమహిమ ॥ ఎంత ॥

యెనలేనితిరువేంకటేశుఁడే దైవమని
వినఁగలిగినదిగదా వినికి
అనయంబు నతనిసేవానందపరులయి
మనఁగలిగినదిగదా మనుజులకు మనికి ॥ ఎంత ॥ 181

30 రేకు ఆహిరి

చెల్లఁగా కిటు నీకే చింతింపఁగా పూరి-
పుల్ల మేరువునేయ భూమిలో నిపుడు ॥పల్లవి॥

చెలఁగి నే మునుసేసినచేఁత లుండఁగా
మలసి నేఁ దిరుగుతిమ్మట లుండఁగా
తొలఁగఁదోసి తుప్పుడుతోడనే లోహంబు
వెలయ బంగారుగావించినగతిని ॥ చెల్లు ॥

బిగిసి నామైనున్న పెనుకట్లుండఁగా
జగడగాండ్లు పగచాటఁగను
జిగిగలచేఁతిముసిఁడికాయయగునన్ను
మొగిఁ గల్పకముఫలముగఁ జేయవసమా ॥ చెల్లు ॥

పొదలిన యింద్రియంబులు వెంట రాఁగా
మదవికారము నే మరుగఁగానే
వదలక వేంకటేశ్వర నన్ను నిదే నీ-
పదపంకజములు చేర్పఁగ నిది వసమా ॥చెల్లు॥ 182

పాడి

చక్రమా హరిచక్రమా
వక్రమైనదనుజుల వక్కలించవో ॥ పల్లవి ॥

చుట్టిచుట్టి పాతాళముచొచ్చి హిరణ్యాక్షుని -
చట్టలు చీరిన వోచక్రమా
పట్టినశ్రీహరిచేతఁ బాయక యీజగములు
వొట్టుకొని కావగదవో వోచక్రమా ॥ చక్ర ॥

పానుకొని దనుజులబలుకిరీటమణుల -
సానలఁదీరినవోచక్రమా
నానాజీవముల ప్రాణములుగాచి ధర్మ-
మూని నిలుపఁగదవో వోచక్రమా ॥ చక్ర ॥

వెలచి బ్రహ్మాదులు వేదమంత్రములు[౧] నీ-
వుఱుట్లు గొనియాడే రోచక్రమా
అలిమిఁతో దిరువేంకటాద్రీశుపీథుల
వొలవుల మెఱయుదువో వోచక్రమా ॥ చక్ర ॥ 183

వరాళి

వట్టియాసలకు లోనై వదలక తిరిగాడేవు
బట్టబయలు యీసంసారంబని గుట్టుదెలియలేవుప్రాణీ ॥ పల్లవి ॥

చాల నమ్మి యీసంసారమునకు పోలిపోలి తిరిగేవు
బాలయవ్వనప్రౌఢలభ్రమఁ బడి లోలుఁడవై తిరిగేవు
మేలుదెలియ కతికాముకుండవై మీఁదెఱఁగక తిరిగేవు
[౨]మాలెమీఁద పరు వెందాఁకా నీమచ్చిక విడువఁగ లేవు ॥ వట్టి ॥

౧. 'లని వుఱట్లు' పూ.ము.పా. ౨. 'మాళిగ'కు వ్యావహారికరూపమా? తేనెదీయునప్పుడు కొండచరులవరుమ గట్టెడిచిన్నమంచెవంటిదియా?

మానితముగ దురన్నపానముల మత్తుఁడవై వుండేవు
నానావిధముల[1]దుష్కర్మంబులు నానాటికి నాటించేవు
మేనిలోని యేగురు నార్గురును మిత్రులనుచు నమ్మేవు
ఆనందంబున నాకర్మమునకు అధిపతులని తెలియఁగలేవు ॥వట్టి॥

[2]పామరివై దుర్వ్యాపారమునకు పలుమారునుఁ బొయ్యేవు
వేమరు దుర్జనసంగాతంబులు విశ్రామమనుచు నుండేవు
ప్రేమముతో హరిదాసులపై సంప్రీతి నిలుపఁగాలేవు
తామసమతివయి వేంకటనాథునితత్వ మెఱుఁగఁగాలేవు ॥వట్టి॥ 184

శ్రీరాగం

ఈభవమునకుఁ జూడ నేది గడపల తనదు-
ప్రాభవం బెదలించి బాధఁ బెట్టించె ॥ పల్లవి ॥

చెప్పించెఁ బ్రియము వలసినవారలకునెల్ల
రప్పించె నెన్నఁడును రానిచోట్లకును
వొప్పించె నాసలకు వోరంత[3]ప్రొద్దునను
తిప్పించె కోరికల తిరిగి నలుగడల ॥ ఈభ ॥

పుట్టించె హేయంపుభోగయోనులనెల్ల
కట్టించె సంసారకలితబంధముల
పెట్టించె ఆసలను పెడ[4]కొదములఁ దన్ను
తిట్టించె నిజద్రవ్యదీనకులచేత ॥ ఈభ ॥

బెదరించె దేహంబు పెనువేదనలచేత
చెదరించె శాంతంబు చెలఁగి చలమునను
విదళించె భవములను వేంకటేశ్వరుఁ గొలిచి
పదిలించె సతనికృప పరమసౌఖ్యములు ॥ ఈభ ॥ 185

---

౧. 'దుః కర్మ' రేకు. ౨. 'పామర' శబ్దమునకు వ్యావహారికశబ్దము కావచ్చు.
౩. 'రొద్దు'రేకు. ౪. 'కొదము' ప్రవాహమున చేపలనుపట్టుటకు ఒడ్డెడిసాధనము కావచ్చు.

భైరవి

ఎంతపాపకర్మమాయ ౧యెంతవింతచింతలాయ
వింతవారితోడిపొందు వేసటాయ దైవమా ॥పల్లవి॥

చూడఁజూడఁ గొత్తలాయ చుట్టమొకఁడు లేఁడాయ
పీడుఁబట్టు అలుచాయ వేడుక లుడివోయను
జోడుజోడు గూడదాయ చొక్కుఁదనము మానదాయ
యేదకేడ తలపోఁత యెంతసేసె దైవమా ॥ఎంత॥

నీరులేనియేఱు దాఁటనేర దెంతేలోఁతాయ
మేరవె౨ళ్ల నీఁదఁడాయ మేఁటిఁ జేరఁడాయను
తోరమైన ఆస లుబ్బి తోవ గానిపించదాయ
కోరి రాకపోకచేత కొల్లఁబోయఁ గాలము ॥ఎంత॥

తల్లి దండ్రి దాత గురువు తానెయైన౩నాచారి
వల్లభుండు నాకు మేలువంటిదాయ జన్మము
కల్లగాదు వేంకటేశుఘనునిపాదసేవ నాకు
మొల్లమాయ నామనసు మోదమాయ దైవమా ॥ఎంత॥ 186

రామక్రియ

కుడుచుఁగాక తనకొలఁదిగాని మేలు
౪దండపీనా నోరు తగిన౫యెంతయును ॥పల్లవి॥

చంపవచ్చినకర్మసంగ్రహంబగుబుద్ధి
గంప ౬గమ్మక తన్ను గాచీనా
పంపుదుదయ్యమై బాధఁ ౭బెట్టైడియాస
కొంపలోన నుండ౮నీఁగోరీనా ॥కుడు॥

౧. 'యంత' రేకు. ప్రాసయతి కూర్చిరేమో. ౨. 'వేళ్ల' పూ.ము.పా. ౩. 'నాంచారి' ఏమో? 'నాచ్చియార్' తమిళము. ౪. 'దడవి నావోరు' పూ.ము.పా. ౫. 'యంత' కావచ్చు. ౬. 'నమ్మక' కావచ్చు. ౭. బెట్టైడు + అస = బెట్టైడుయాస. ఈవింతసంధుల కీవాఙ్మయమున పట్టింపు లేదు. ౮. ఇవ్వన్ + కోరీనా = ఈఁగోరీనా కావచ్చు.

శ్రీవేంకటగిరి శ్రీనాథుఁ డిందరిఁ
గావఁ బ్రోవఁగ నున్నఘనుఁడు
దేవోత్తముని నాత్మఁ దెలియ కితరములయిన-
త్రోవ లెన్నిన మేలు దొరకీనా ॥కుడు॥ 187

31 రేకు ఆహిరి

పారకుమీ వోమనసా పంతము విడువకుమీ మనసా
పారిన నీవే బడగయ్యేదవు చేరువ నాఁడే చెప్పనె మనసా ॥పల్లవి॥

చింతించకుమీ శివునివైఁచే చిక్కువడకుమీ వోమనసా
కంతువారకము వయసుఁ బ్రాయములు కావటికుండలు వోమనసా
¹యెంతే మేలుఁగీ దేకాఁము ఎప్పుడు నుండదు వోమనసా
సంతరించుకో వానిని మనసున సంతోషముగా వో మనసా ॥పార॥

యెన్నికలే తలపోయకుమీ యేమరకుండుమి వోమనసా
కన్నవిన్నవారిలో నెప్పుడు కాకుపడకుమీ వోమనసా
పున్నమమాసలు పుడమిలో బదుకులు వోయివచ్చేవి వోమనసా
మిన్నోనేలనిమన్నదినములో మీఁదుచూడకుమి వోమనసా॥పార॥

కన్నులసంగాతము సేయకుమీ కళవళించకుమి వోమనసా
వన్నెలమాటలు చెవులఁబెట్టక వాసివిడువకుమి వోమనసా
మున్నిఁటిసురలు బ్రహ్మాదులకైనను ముక్తిసాధనము వోమనసా
వెన్నుని వేంకటగిరిపతిఁ దలఁచుము వేసారకుమీ వోమనసా॥పార॥188

---

౧. 'యెంతో మేలుఁ గీ' అని పూ.ము.పా.

ముఖారి

ఏల పొరలేవులేవే యింతలోవిపనికి
మాలయింటితోలుకప్పుమాయ లిటువంటివి ॥పల్లవి॥

చిక్కులతిమకముల చీఁకటిగప్పిననాఁడు
ఘెక్కువ వాసనలొ[1] హేయపుమేను
వెక్కసపు ప్రియ[2]మది విరిగితే రోఁతలొ
లక్కపూఁతకపురు లీలాగు లిటువంటివి ॥ఏల॥

మించినచిత్తములో మేలుగలిగిననాఁడు
యెంచరానిచవులొ నెంగిలిమోవి
పెంచుకంటే కష్టమొ ప్రియముదీరిననాఁడు
చంచలపుచిత్తములచంద మిటువంటిది ॥ఏల॥

వెల్లిగొనుసురతపువేళ[3] మరపులయింపు
కొల్లలాడుటొ కొనగోరితాఁకులు
నల్లితిండొ[4] మరి మీఁద మరగితే రోఁతలొ (?)
వుల్లమిచ్చేవేంకటేశు హొద్దికిటువంటిది ॥ఏల॥ 189

ముఖారి

ఎట్టు దరించీ నిదె యీజీవుఁడు
బట్టబయలుగాఁ బరచీ నొకటి ॥పల్లవి॥

చెడనిమట్టిలోఁ జేసినముద్దే
నడుమ ముంచుకొన్నది వొకటి
తడియనినీరై తదివొదమింపుచు
వడిసీని వేవుర వడితో నొకటి ॥ఎట్టు॥

విడురేకు 83. 1. వనదొమ. 2. ప్రేమమది. (1-2 చరణములు వెనుకముందై కలవు) 3. వెరమర. 4. దొఁగాక నలగిన వింతలోనే.

పాయనితనుదీపనములుగా నటు
చేయుచు మది వేఁచీ నొకటి
కాయపుచుట్టరికమ్ములు చేయుచు
రేయుఁబగలు విహరించీ నొకటి ॥ఎట్టు॥

యిన్నియుఁ దానే యేచి కపటములు
పన్ని నిదె లోపల నొకటి
వెన్నెలచూపుల వేంకటేశ విను
యెన్నికతోఁ గడు నెదిరీ నొకటి ॥ ఎట్టు ॥ 190

## ముఖారి

౧ బ్రహ్మగడిగినపాదము
బ్రహ్మము దానె నీపాదము ॥పల్లవి॥

చెలఁగి వసుధ ౨ గొలిచిననీపాదము
బలితలమోపినపాదము
తలఁకక గగనము దన్నినపాదము
బలరిపుఁ గాచినపాదము ॥ బ్రహ్మ ॥

కామినిపాపము గడిగినపాదము
పాముతలనిడినపాదము
ప్రేమపుశ్రీసతి ౩ పిసికెడిపాదము
పామిడితురగపుఁబాదము ॥బ్రహ్మ॥

పరమయోగులకుఁ బరిపరివిధముల
పరమొసఁగెడి నీపాదము
తిరువేంకటగిరి తిరమనిచూపిన
పరమపదము నీపాదము ॥ బ్రహ్మ ॥ 191

విపులేఖ 88. 1. పామెడి, ౧: ఈపాటలో 'నీపాదము' అనుట కలితమే కాని 'ఈపాదము' అని గాయకులు పాడుట గలదు. ౨. 'గొలచి'లేఖ. ౩'పిసికేటి'లేఖ.

౧అవతారాలు - సామంతం

తానేకాకెవ్వరు మాకు దాతయు దైవము తన-
లోనఁ బెట్టుకొని మాకు లోనైనవాఁడు ॥ పల్లవి ॥

చదివించి, కూడువెట్టి, జారకుండ విల్లుగట్టి,
బెదరులేని బుద్ధి పిన్ననాఁడే చెప్పి,
యెదిరి నడిగి, ద్రవ్య మిదిగొమ్మనుచు నిచ్చి,
వదిలమై తమ్ముఁ బాలించువాఁడు, ॥ తానే ॥

మోహవియోగమ్ము, మోహానురాగమ్ము,
దేహవిభాగంబు దెలిపిన కలికి
యిహికమున వేంకటాధీశుఁడై సర్వ-
దేహరక్షకుఁడై తిరుగుచున్నాఁడు ॥ తానే ॥ 192

బౌళి

చెదఱక వెలుఁగే చేనుమేయఁగఁబొచ్చె
అదలించి తగదు నీ కనువారు వేరీ ॥ పల్లవి ॥

చిత్తమింద్రియములచేఁ జిక్కి, కడు। మద-
మెత్తిన వద్దన నిఁక వేరీ
హత్తినమనసు మోహాదులతోఁ గూడి
తత్తరించిన మాన్పఁదగువారు వేరీ ॥ చెద ॥

జీవుఁ డిన్నిటికిఁ దాఁ జిక్కి పోయినత్రోవఁ
బోవఁబొచ్చిన బుద్ధిహీల మేది
శ్రీవేంకటేశువిచింతాపరతఁ గాని
కావఁగ నాత్మకు గతి దానేది ॥ చెద ॥ 193

౧. ఈ పాటలో మాత్రము దశావతార సమన్వయమున్నట్లు లేకు చెప్పినది.

కన్నడగౌళ

పోయఁ గాలం బడవికిఁ గాయుం౧వెన్నెలకరణిని
శ్రీయుతుఁ దలఁచుఁడీ నరులు మాయఁబడి చెడక ॥పల్లవి॥

చిత్తము చేకూరుచుకొని చిత్తైకాగ్రతను
చిత్తజగురునిఁ దలఁచుఁడీ చిత్తజుఁ జొరనీక ॥పోయఁ॥

బూరుగుమాఁకునఁ జెందినకీరముచందమున
ఆరయ నిష్ఫలమగు మరి యన్యులఁ జేరినను ॥పోయఁ॥

కూరిమి మాతిరువేంకటగిరిగురుశ్రీపాదములు
చేరినవారికి భవములు చెంద వెపుడు నటుగాన ॥పోయఁ॥ 194

32 రేకు పాడి

ఏఁటికి నెవ్వరిపొందు యిస్సిరో చీచీ
నాటకములాల చీచీ నమ్మితిఁగా మిమ్ము॥ను ॥పల్లవి॥

జవ్వనమదమ చీచీ చక్కఁదనమరో చీచీ
రవ్వైనరాజసగర్వమరో చీచీ
కొవ్వినమదమ చీచీ కూరిమియాసరో చీచీ
నవ్వులదేహమ చీచీ నమ్మితిఁగా మిమ్ము॥ను ॥ఏఁటి॥

ముచ్చటమమత చీచీ ముచ్చుమురిపెమ చీచీ
బచ్చురపణములోనిబచ్చన చీచీ
తెచ్చుకోలుతాలిములదిట్టతనమరో చీచీ
పుచ్చినపోఁకరో చీచీ పోయఁగా మీకాలము ॥ఏఁటి॥

సిరులచీఁకటి చీచీ సిలుగుసంపద చీచీ
వరవిభవమ చీచీ వాసిరో చీచీ
కరుణించెఁ దిరువేంకటగిరిపతి నన్ను
విరసవర్తన చీచీ వీడెఁగా మీభారము ॥ఏఁటి॥ 195

౧. 'వెన్నెలల' రేకు.

సామంతం[1]

మనుజుఁడై పుట్టి మనుజుని సేవించి
అనుదినమును దుఃఖమందనేలా ॥ పల్లవి ॥

జుట్టెఁడుగడుపుకై చొరనిచోట్లు చొచ్చి
పట్టెఁడుగూటికై బతిమాలి
పుట్టినచోటికే పొరలి మనసుపెట్టి
వట్టిలంపటము వదలనేరఁడుగాన ॥మను॥

అందరిలోఁ బుట్టి అందరిలోఁ ౧బెరి-
గందరిరూపము లటు దానై
అందమైనశ్రీవేంకటాద్రీశు సేవించి
అందరానిపదమందె నటుగాన[2] ॥ మను ॥ 196

నాట[3]

లంకెలూడుచే లాభము యీ-
కింకరులను నలఁగెడికంటెను ॥ పల్లవి ॥

జంపులఁ జంపక [4]సరుగనఁబానేటి-
లంపటమేపో లాభము
[5]కంపమోపుతోఁ గనలి శరీరపు-
కొంపలోపవేఁగుటకంటెను ॥ లంకె ॥

యీవలనావల నేచేటియాసల-[6]
లావు దిగుటెపో లాభము
యేవగింతలకు నిరవగు నరకపు-
కోవులఁబడి మునుఁగుటకంటెను ॥ లంకె ॥

---

నిడురేకు 34. 1. గుండక్రియ 2. పదమందరాదా. నిడురేకు 29. 3. సామంతం. 4. నొంపక 5. గంపమోపు, నిడురేకు 29. 6. ఆవల యీవల నానలుపేపెడి.

౧. 'బెరి। అంద' వ్రా. ము. పా.

తివిరి వేంకటాధిపుదాసులకృప-
　లవలేశమెపో లాభము
చవులని [1] నోరికి సకలము దివి తివి
　భవకూపంబులఁ బడుకంటెను ॥ లం కె ॥ 197

నాట

తనకేడ చదువులు తనకేడ శాస్త్రాలు
　మనసు [1]చంచలబుద్ధి మానీనా ॥ పల్లవి ॥

జడ్డుమానవుఁడు చదువఁజదువ నాస
　వడ్డివారుఁగాక వదలీనా
గుడ్డికుక్క సంతకుఁబోయి తిరిగిన
　దుడ్డుపెట్టేకాక దొరకీనా ॥ తన ॥

దేవదూషకుఁడై తిరిగేటివానికి
　దేవతాంతరము తెలిసీనా
శ్రీవేంకటేశ్వరుసేవాపరుఁడుగాక
　పావనమతియై పరగీనా ॥ తన ॥ 198

భైరవి

[2]నదిఁబెట్టెఁ గటకటా సంసారము।చూడ-
　జదధిలోపలియీఁత సంసారము ॥ పల్లవి ॥

జమునోరిలో బ్రదుకు సంసారము। చూడ
　చమురుదీసినదివ్వె సంసారము
సమయించఁబెను దెవులు సంసారము చూడ
　సమరంబులో నునికి సంసారము ॥ నది ॥

1. చవిగొని. ౧. 'వెంచెల' రేకు. ౨. ఈపాటకు రేకులో ప్రారంభమును గుర్తు సరిగా చూపలేదు.

సందిగట్టినతాడు సంసారము చూడ
సందికంతలతోవ సంసారము
చందురునిజీవనము సంసారము చూడ[1]
చంద మేవలెనుండు సంసారము. ॥ సది ॥

చలువలోపలివేఁడి సంసారము చూడ
జలపూఁతబంగారు సంసారము
యిలలోనఁ దిరువేంకటేశ నీదాసులకు
చలువలకుఁ గడుఁజలువ సంసారము ॥ సది ॥ 199

ధన్నాసి

సామాన్యమా పూర్వసంగ్రహంబగుఫలము
నేమమునఁ బెనగొనియె నేఁడు నీవనక ॥ పల్లవి ॥

జగతిఁ బ్రాణులకెల్ల సంసారబంధంబు
తగుల బంధించుదురితంపుఁగర్మమున
మగుడ మారుకుమారు మగువ నీవురముపై
తెగికట్టి రెవ్వరో దేవుండవనక ॥ సామా ॥

పనిలేక జీవులను భవసాగరంబులో
మునుఁగ లేవఁగఁజేయుమోహదోషమున
పనిపూని జలధిలోఁ బండఁబెట్టిరి నిన్ను
వెన కెవ్వరో మొదలివేలుపనక ॥ సామా ॥

వుండనియ్యక జీవనోపాయమున మమ్ము
కొండలను గొబల తతిగొని తిప్పఫలము
కొండలను నెలకొన్న కోనేటిపతివనఁగ
నుండవలెను నీకు నోపలేననక ॥ సామా ॥ 200

విడురేకు 80. 1. గాక.

దేవగాంధారి

ఎందరివెంట నెట్లఁ దిరుగవచ్చు
కందువెఱఁగి చీఁకటిదవ్వుకొనుఁగాక[1] ॥ పల్లవి ॥

తల రాయిగాఁగ నెందరికి మొక్కెడిని
తెలివిమాలినయట్టిదేహి
కొలఁదిమీరినదేవకోట్లు దనలోన
కలవాని నొక్కనినే కొలుచుఁగాక ॥ ఎంద ॥

కాలీచపడఁగ నెక్కడికి నేఁగెడిని
పాలుమాలినయట్టిప్రాణి
మేలిమిజగములు మేనిలోఁ గలవాఁడు
పాలిటివాఁడై ప్రణుతికెక్కుఁగాక ॥ ఎంద ॥

నూరేండ్ల[2] నెందరి నుతియింపఁగలవాఁడు
చేరఁదావులేనిజీవి
శ్రీరమణీశుఁడు శ్రీవేంకటేశుని
కోరికెఁ దలఁచి నుతి[3] కొల్లగొనుటగాక ॥ ఎంద ॥ 201

33 రేకు శ్రీరాగం

వెన్నవట్టుక నేయి వెదకనేలా మరియు-
నెన్నివలసినను దమయేలెటివే[4] కావా ॥ పల్లవి ॥

తలఁపునకు విష్ణుచింతన నిమిషమాత్రంబు
కలుగుటే కలుగవలెఁగాక
వలనైనభోగములు వైభవంబులు మరియు
కలవెల్ల తమయెదుటఁ గలిగినవె కావా ॥ వెన్న ॥

విడురేకు 47. 1. చీఁకటికి, దొలఁగుఁ. 2. నోరెండ 3. ముక్తి, విడురేకు 34
4. మొదిటివే.

పదిలముగ హరినామపఠన[1]మంత్రము నోరు
కదియుచే కలుగవలెఁగాక
తుదలేనిసంపదలు తొలగనిముదంబులును
కదల కెప్పుడుఁ దమకుఁ గలిగినవె [౧]కావా ॥ వెన్న ॥

యించుకైనను వేంకటేశుగిరిశిఖరంబు
కాంచుచే కలుగవలెఁగాక
అంచితంబైననిత్యానందపదవులును
మించి తమయెదుటఁ బ్రభవించినవె కావా ॥ వెన్న ॥ 202

ముఖారి

పసలేని యీబ్రదుకు
అసలు చొచ్చిచొచ్చి అలసినట్టాయె ॥ పల్లవి ॥

తొల్లిటిజన్మాదులఁ గానినరరూపు
పల్లించుకొన్న యీబ్రదుకు
కల్లసుఖములచే కనలి కమ్మర
ముల్లుదీసి కొఱ్ఱు మొత్తినట్టాయ ॥ పస ॥

బూటకములనెల్లఁ బొరలి సంసారంపు-
పాటుదెచ్చినయీబ్రదుకు
నీటుగ నెద్దు దన్నీనని గుఱ్ఱము-
చాటు కేఁగినయట్టిచందమాయె ॥ పస ॥

పగగొన్నపొగ కోపక మంటఁ బడిపడి
పగలు రేలైనయీబ్రదుకు
తగువేంకటేశ్వరుఁ దలఁచి నేలనుండి
యెగసి మేడమీఁది కేఁగినట్లాయె ॥ పస ॥ 203

1. పరమ మంత్ర. ౧. 'కాక' రేకు.

ముఖారి

ఎంత మానుమన్నఁ జింతలేల మానునే[1]
పంతపుమనసు హరిపై నుంటేఁగాక ॥ పల్లవి ॥

తీరనిబంధాలు నేఁడే తెగుమంటే నేల తెగు[2]
భారపుమమతఁ బెడఁబాసినఁగాక
వూరటగా మమత నేనొల్లనంటే నేల మాను
వోరుపుతో లంపటము లొల్లకుంటేఁగాక ॥ ఎంత ॥

వేఁకపుఁగోపము నేఁడే విడుమంటే నేల విడు
తోఁకచిచ్చయినయాసఁ దుంచినఁగాక
ఆఁకట నానేల మాను అన్నిటాను యిందరికి
మాఁకుపడి తత్తరము మఱచుంటేఁగాక ॥ ఎంత ॥

పెట్టనిది దైవ మిట్టే పెట్టుమంటే నేల పెట్టు
యిట్టే వేంకటపతి యిచ్చినఁగాక
యిట్టునట్టు నీతఁడు దా నిందరికి నేల యిచ్చు
వొట్టినవిరక్తి నేమీ నొల్లకుంటేఁగాక ॥ ఎంత ॥ 204

సామంతం

చాలదా హరిసంకీర్తనంగల-
మే లిది దీననే మెరసిరి ఘనులు ॥ పల్లవి ॥

తలఁప వేదశాస్త్రములు గానక
అలరుచు ౧వాల్మీకాదులు
తలకొని హరిమంత్రమే దగఁ బేర్కొని
అలవిమీరఁ గడు౨నధికములైరి ॥ చాల ॥

ఏడురేకు. 42, 83. 1. మానము. 83. 2. దీరుమంటే నేలతీరు.
౧. 'వాల్మీక్యాదులు' కావచ్చునేమో. ౨. 'నధికులునైరి' కావచ్చునేమో.

యితరదైవముల నెఱఁగనేరక
ప్రతిలేవిమహిమఁ బార్వతి
మతిఁ దలఁచు హరిమంత్రమె పేర్కొని
సతతముఁ హరులో సగమై నిలిచె ॥చాల॥

చదువులఁ బలుమరుఁ జదువనోపక
అదివో నారదాదులు
పదిలపువేంకటపతిహరినామమే
వదల కిదియ జీవనమై మనిరి ॥చాల॥ 205

సామంతం

పోయఁబోయఁ గాలమెల్ల ౧పూఁటపూఁటకు
చేయి నోరు నోడాయ చెల్లఁబో యీరోఁతలు ॥పల్లవి॥

తిప్పన తొప్పన కేతు[1]దేవన బావన గన్ను[2]
పప్పన బొప్పనగారిఁ బాడిపాడి
కుప్పలుఁదెప్పలు[3]నైనకోరికెలు మతిలోన
యెప్పుడుఁ బాయకపోయ నెన్ని లేవు రోఁతలు ॥పోయఁ॥

కాచన పోచన మాచు[4]కల్లప బొల్లప మల్లు
బాచన దేచనగారిఁ బాడిపాడి
యేచినపరసుఖము నిహమును లేకపోయ
చీచీ విరిగితిమి చెప్పనేల రోఁతలు ॥పోయఁ॥

విడురేకు. 61. 1. మాచు. 2. గంగు. 3. దివ్వలు. 4. తేకు.
౧. పూఁట+పూఁట='పూఁటపూఁట'

బుక్కాన తిక్కాన చెల్లి బూమన కామన పేరి-
బక్కాల నిందరి నోరం బాడిపాడి
యెక్కువైన తిరువేంకటేశుని దలంచలేక
తుక్కకాటుం జెప్పటా(టే?)పై కూడె విన్నిరోతలు
॥పోయం॥ 206

సాళంగనాట

పటుశిష్టప్రతిపాలకుండ వనంగ
ఘటన నఖిలమును గాతువుగా ॥ పల్లవి ॥

తుత్తమురుగ దైత్యుల దనుజుల నవి
మొత్తి మోంది చలమునం జెలంగి
జొత్తుపావలుగ సొరిది విరోధుల-
నెత్తురు వడుతువు నీవేకా ॥ పటు ॥

తళతళమెఱుచుసుదర్శనాయుధం-
బలరుచు నొకచే నమరంగను
బలుదైత్యులధొబ్బలుం బేగులు నవి
నిలువునం జెందుదు నీవేకా ॥ పటు ॥

దిట్టవు సూత్రవతీపతి వసురలం
జట్టలు చీరంగం జతురుండవు
రట్టడి వేంకటరమణుని వాకిటి-
పట్టపు సేనాపతివటకా ॥ పటు ॥ 207

34 రేకు దేసాక్షి

పోయం బోయం గాలమెల్ల పూంట పూంటకు[1]
రోయనిరోంతలు చూచి రుచి చూరంబోయ ॥ పల్లవి ॥

---

విడురేకు 88. 1. పోయెం దా యీ కాలమెల పొద్దు పొద్దుకు.

తాడిమానెక్కెటివాని తడయక పట్టిపట్టి
తోడఁదోడ నెందాఁకాఁ దోయవచ్చును
కాడువడ్డచిత్త మిది కలకాలము నిట్టే
ఆడికెలకులోనై * తనియక [1]పోయ ॥ పోయఁ ॥

మన్నుదినియేటిదూడ మానుమంటా మొత్తిమొత్తి
కన్నిగట్టి యెందాఁకఁ గాయవచ్చును
సన్నపుటాసలమీఁదిచరిఁబడ్డదేహమిది
కన్నపుఁగత్తులచూపు కట్టరాకపోయ ॥ పోయఁ ॥

హేయము దొక్కకుమన్న యేచి తినేననేవాఁడు
చాయకు రాకున్న నేమిసేయవచ్చును
మాయలవేంకటపతి మచ్చుచల్ల నాయాత్మ
పాయక యాతనిఁ జేరి భయమెల్లఁ బోయ ॥ పోయఁ ॥ 208

మాళవిగౌళ

పాపమెరంగనిబ్రాహ్మఁడు । యెందుఁ
జూపరానిచోటు చూపీనయ్యా ॥ పల్లవి ॥

తనివోక [౧]జీవముతలకాయ నంజుడు
పనివడి తిని తిన్నబ్రాహ్మఁడు,
యెనసి యెదిరిఁ దన్నునెఱఁగక విభుఁడై
ఘనవంశము మంటఁ గలపీనయ్యా ॥ పాప ॥

* ఇందు 'నైత' అనునక్షరములనడుమ మరి రెండక్షరములు చెక్కి తరువాత రాచి చెఱిచినట్లున్నది. ఛందోరీతి నూహించిచూడఁగా, నై-య అను రెంటిలో ఏది యతిస్థానముగాఁ గొన్నను, రెండక్షరములు కావలయునేమో అనిపించుచున్నది. 1. తనియకే

౧. జీవము = మేక మొదలగు జంతువు అని మాండలికము. 'నావినాలుగుజీవాలు తప్పిపోయినవి' ఇత్యాది వ్యవహారముకూడ కలదు.

యెవ్వారు నెఱఁగనియెముకలయింటిలో
  పవ్వళింపుచున్నబ్రాహ్మఁడు.
జవ్వనమదమున జడిసేటికోమలిఁ
  బువ్వులతోఁటలోఁ బొదిగినయ్యా ॥ పావ ॥

చెలఁగి కన్నెరికముచెడవిపడుచుఁ దెచ్చి
  పలువేదనలఁబెట్టేబ్రాహ్మఁడు.
తెలిసి వేంకటాధిపునిదాసుఁడై
  పులుగు పంజరానఁ[1] బొదిగినయ్యా ॥ పావ ॥ 209

శంకరాభరణం

ఇన్నిచేఁతలును దేవుఁడిచ్చినవే
  వున్నవారియీవులెల్ల నొద్దికయ్యీనా ॥ పల్లవి ॥

తెగనియాపదలకు దేవుఁడే కలఁడుగాక
  వగలుడుపఁ బరులవస మయ్యీనా
నొగిలి యితరులకు నోళ్ళుదెరచిన
  నగుఁబాటుకాక మానఁగఁబొయ్యీనా ॥ ఇన్ని ॥

అగ్గలపుదురితాలు హరియే మానుపుఁగాక
  బగ్గన నొక్కరు వచ్చి పాపఁబొయ్యేరా
తగ్గుముగ్గులైనవేళ తలఁచినవారెల్ల
  సిగ్గుఁబాటుకాక తమ్ముఁ జేరవచ్చేరా ॥ ఇన్ని ॥

యెట్టు సేసినను వేంకటేశుఁడే నేరుచుఁగాక
  ౧కట్టఁగడవా రెల్లఁ గరుణించేరా[2]
యిట్టే యేమడిగిన నీతఁడే యొసఁగుఁగాక
  వుట్టిపడి యెవ్వరైనా నూరడించేరా ॥ ఇన్ని ॥ 210

---

విఘరేకు 66. 1. పంజరము పుదికినయ్యా. 2. గావఁజోతురా.

౧. కర+కర = 'కట్టకడ', ఇక్కడ అరమున్నవిచార్యము.

ఆహిరి

ఎటువంటిరౌద్రమో యెటువంటికోపమో
తటతట విరువంక దాఁటీ వీఁడే[1] ॥ పల్లవి ॥

తోరంపుఁబెనుచేతుల మల్లచఱచి
దారుణలీలఁ బెదవు లవుడుకఱచి
కారించి చాణూరుఁ గడుభంగపఱచి
వీరుఁడై యెముకలు విఱచీ వీఁడే ॥ ఎటు ॥

పిడుగడచినయట్టు పెదచేత నడిచిం-
పడసీక పురములోపలఁ జొరఁబొడిచి
తొడికి చాణూరు నెత్తుక దయవిడిచి
వడివెట్టి నెత్తురు వడిచీ వీఁడే ॥ ఎటు ॥

బుసకొట్టుచును వూరుపులఁ జెమరించి
మసిగాఁగ బెదపెదమల్లుల దంచీ-
నెసఁగి శ్రీతిరువేంకటేశుఁడై మించి
ముసిముసినవ్వుల ముంచీ వీఁడే ॥ ఎటు ॥ 211

ఆహిరి

ఆసమీఁద విసుపౌ (వౌ?)[2] దాఁక, యీ-
గాసిఁబఱచుతనకపటమే సుఖము ॥ పల్లవి ॥

తిరమగుఁగర్మము దెగుదాఁక, । తన-
గరిమసుఖము పొగడునందాఁక[3]
పరమార్గం బగపడుదాఁక, తన-
పరితాపపులంపటమే సుఖము ॥ఆస॥

విడురేకు. 48. 1. కడపటి చరణములోమాత్రము 'వీఁడే' తక్కినచోట్ల నెల్ల 'వాఁడే'. విడురేకు 58. 2. విడుపౌదాఁక 3. పొడగనుదాఁక. ౧. 'చీఁ।ఱచ' రేకు.

కాయము గడపల గనుదాఁక । యీ-
మాయ ధన్ను వెడమరుదాఁక
రాయడిమదము గరఁగుదాఁక । యీ-
రోయఁదగినతనరూపమే సుఖము ॥ ఆస ॥

అంకెలఁబొరలి నలఁగుదాఁక । యీ-
యంకెలభవము లెరవౌదాఁక
వేంకటపతిఁ దడవినదాఁక యీ-
కింకురువా[1]ణపుగెలుపే సుఖము ॥ ఆస ॥ 212

సాళంగం

తనకర్మమెంత చేఁతయు నంతే
గొనకొన్న పని యంత కూలీ నంతే ॥ పల్లవి ॥

తలఁపులో హరి నెంత దలఁచె నేఁడే వాని-
కలిమియు సుఖమును గల దంతే
తులఁదూఁచఁ బైఁడెంత తూఁకము నంతే
నెలకొన్నపిండెంత నిప్పటీ నంతే ॥ తన ॥

సిరివరుపూజెంత సేసె నేఁడే వాని-
దరియును దాపు నెంతయు నంతే
పురిగొన్నయీవెంత పొగడూ నంతే
నరపతిచనవెంత నగవూ నంతే ॥ తన ॥

శ్రీ వేంకటపతి చింత యంతఁ నేఁడే
భావపరవశము పలుకూ నంతే
దైవము కృప యంత తానూ నంతే
యేవంక జయమెంత యిరవూ నంతే ॥ తన ॥ 213

1. కువ్వాణ. ౧. 'యంతే'. రేకు.

35 రేకు, భౌళి

ఎండగాని నీడగాని యేమైనఁగాని
కొండలరాయఁడే మాకులదైవము[1] ॥ పల్లవి ॥

తేలుగాని పాముగాని ౧ దేవపట్టయినఁగాని
గాలిగాని ధూళిగాని కాని యేమైనా
కాలకూటవిషమైన గక్కునమింగిననాటి-
నీలవర్ణుఁడే మానిజదైవము ॥ ఎండ ॥

చీమగాని దోమగాని చెలఁది యేమైనఁగాని
గాముగాని నాముగాని కాని యేమైనా
పాములనిన్నిటిమింగేబలుతేజిపైనున్న-
ధూమకేతువే మాకు దొరదైవము ॥ ఎండ ॥

పిల్లిగాని నల్లిగాని పిన్నయెలుకైనఁగాని
కల్లగాని పొల్లగాని కాని యేమైనా
బల్లిదుఁడై వేంకటాద్రిపైనున్నయాతఁడే మ-
మ్మెల్లకాలమును నేలేయింటిదైవము ॥ ఎండ ॥ 214

ఆహిరి

ఇందునందుఁ దిరుగుచు నెవ్వరివాఁడవుగాక
బందెపసురమవైతి బాపు జీవుఁడా ॥ పల్లవి ॥

తోలుబొక్కలోనఁ జొచ్చి తూలేటియాఁకలిచేత
పాలుమాలి యిందరికి బంటుబంటవై
యేలినవానిఁ గానక యేచినయాసలవెంట
కూలికిఁబో దొరకొంటి కూళజీవుఁడా ॥ ఇందు ॥

---

విఱురేకు 115. 1. గురుదైవము. ౧. దేవపట్టు=యక్షరాక్షసాదు లుండేటి-స్థలము కావచ్చు. "విద్యాధరోఽప్సరో యక్ష రక్షో గంధర్వ కింనరాః। పిశాచో గుహ్యక స్సిద్ధోభూతో ఽమీ దేవయోనయః॥" అమరము. 'దేవపట్టు'వంటి సమాసములు కవివాఙ్మయమున కలంకారములు.

తీఁటమేనిలోనఁ జొచ్చి దిమ్మరిదొంగలచేత
మూఁటగట్టించుక [1] నీవు మూలదొరవై
గాఁటపువిభునిచేతిమనిక కోరికలకు
వేఁటకుక్కవై తిని వెఱ్ఱిజీవుఁడా ॥ఇందు॥

చిమలింటిలోనఁ జొచ్చి చిక్కువడి అందరిలో
దోమకరకుట్లకు తోడిదొంగవై
యేమరి వేంకటవిభు నెఱఁగక జాడుఁజొప్ప
నాము మేయ దొరకొంటి నాలిజీవుఁడా ॥ఇందు॥ 215

శ్రీరాగం

వేదనఁ బొరలే వెరవేలా
యీదయ విధి దన కీయదా ॥పల్లవి॥

తత్తఱపాట్ల తనువికారములఁ
చిత్తము దెంచేచెఱువేలా
బత్తితో దాఁచిన పరధనంబుంగొని
సత్తయి వుండుట చాలదా ॥వేద॥

యెక్కువతమకపుటింతులఁ బొందక
వక్కుచువాదేవయనేలా
మొక్కుచు దాఁచిన మూలధనము గన-
నెక్కువ దైవం బియ్యదా ॥వేద॥

నేఁతలఁ బొరలెడి చిక్కులఁ గెరలెడి-
రోఁతల యీనేరుపులేలా
దాఁతిగ వేంకటపతిరతిఁ జిత్తపు-
టూఁతలఁ గోరిక లీనవా ॥వేద॥ 216

---

విఱురేకు. 99. 1. గడించుక ం. 'గవి' రేకు.

ముఖారి

వెరపులు నొరపులు[1] ౧వృథా వృథా
ధరపై మరి యంతయును వృథా ॥ పల్లవి ॥

తడయక చేసినదానంబులు వృథ
యెడనెడ నెఱిఁగినయెఱుక వృథా
వొడలిలోవిహరి నొనరఁగ మతిలోఁ
దడవనిజీవమె తనకు వృథా ॥ వెర ॥

జగమునఁ బడసినసంతానము వృథ
తగిలి గడించినధనము వృథా
జగదేకవిభుని సకలాత్ముని హరిఁ
దెగి కొలువనిబుద్ధియును వృథా ॥ వెర ॥

పనివడికూడినపరిణామము వృథ
వొనరఁగనుండినవునికి వృథా
ఘనుఁడగుతిరువేంకటగిరిహరిఁ గని
మననేరనిజన్మములు వృథా ॥ వెర ॥ 217

అహిరి

ఏమి గలిగెను మా కింటువలన
వేమారుఁ బొరలితిమి వెఱ్ఱిగొన్నట్లు ॥ పల్లవి ॥

తటతటన నీటిమీఁదట నాలజాలంబు-
లిటునటుఁ జరించవా యీఁది యీఁది
అటువలెనెపో తమకిమంది సంసారంపు-
ఘటనకై తిరిగితిమి కడ గానలేక ॥ ఏమి ॥

రేకు 16. 1. మరపులు ౧. '(వృథా (వృథా' అంటూ రేకు.

దట్టముగఁ బారావతములు మిన్నుల మోవ
కొట్టఁగొన కెక్కవా కూచికూడి
వట్టియాసలనే యిటువలెనేపో యిన్నాళ్ళు
బట్టబయ లీఁదితిమి పనిలేనిపాట ॥ఏమి॥

బెరపి కుమ్మరపురువు పేఁడలోపలనెల్ల
పొరలదా పలుమారుఁ బోయిపోయి
వరుస జన్మముల నటువలెనె(పో?) పొరలితిమి
తిరువేంకటాచలాధిపుఁ దలఁచలేక ॥ఏమి॥ 218

ఆహిరి

హరినెఱఁగనిపుణ్య మంటేరుగాన
దురితాలే దురితాలే దురితాలే సుండీ ॥పల్లవి॥

దొడ్డపుణ్యములు సేసి తుదలేనిసంపదలు
అడ్డగించుకొని రాసులగుగురుతు
జడ్డులేనిహరికథ చవిలేకుండిన నిట్టే
గొడ్డేరే గొడ్డేరే గొడ్డేరే సుండీ ॥హరి॥

వలెనని మేలెల్ల వడిఁజేసి కైవల్య-
మలమి చేతికిలోననగు గురుతు
తలఁపు వైష్ణవభక్తిఁ దగులకుండిన నంతా
అలయికే అలయికే అలయికే సుండీ ॥హరి॥

తిరమైనతీర్థాలు దిరిగి యందరిలోన
ధరఁ బుణ్యుఁడవుట యంతకు గురుతు
తిరువేంకటపతిఁ దెలియకుండిన నంతా
విరసాలే విరసాలే విరసాలే సుండీ ॥హరి॥ 219

విడురేకు 34. 1. చేకొవిలోనగు.

36 రేకు నాట

ఏడ వల పేడ మచ్చి కేడ నుద్దులు
ఆడుకొన్నమాటలెల్ల నవి నిజాలా ॥పల్లవి॥

తొలుకారుమెఱుపులు తోఁచి పోవుఁగాక
నెలకొని మింట నవి నిలిచీనా
పొలఁతులవలపులు పొలసిపోవుఁగాక
కలకాలం బవి కడతేరీనా ॥ఏడ॥

యెండమావులు చూడ నేరులై పారుఁగాక
అండకుఁబోవ దాహ మణఁగీనా
నిండినట్టిమోహము నెలఁతలమదిఁ జూడ
వుండినట్టేవుండుఁగాక వూఁతయ్యీనా ॥ఏడ॥

కలలోనిపిరులెల్ల కనుకూర్కులేకాక
మేలుకవఁ జూడ నవి మెరసీనా
అలివేణులమేలు ఆసపాటేకాక
తలఁపు వేంకటపతిఁ దగిలీనా ॥ఏడ॥ 220

ఆహిరి

ఏమి సేయఁగవచ్చు నీశ్వరాధీనంబు
తామసపుబుద్ధి కంతలు దూరవలసె ॥పల్లవి॥

తెగి దురాపేక్షఁబడ తివియ గతిలేదుగన
పగగొన్నవగలకూపములఁ బడవలసె
తగుమోహసలిలంబు దాఁట మతి లేదుగన
మగుడఁబడి భవముతో మల్లాడవలసె ॥ఏమి॥

పాపకర్మములఁ జంపఁగ శక్తిలేదుగన
కోపబుద్ధులచేత కొరమాలవలనె
రూపములఁ బొదగాంచి రోయఁ దరిలేదుగన
తాపములచేఁ [1]బొరలి తగులఁగావలనె ॥ ఏమి ॥

తిరువేంకటాచలాధిపుఁ గొలువలేదుగన
గరిమెచెడి విషయకింకరుఁడు గావలనె
పరతత్వమూర్తిఁ దలఁపఁగఁ బ్రొద్దులేదుగన
దొరతనం బుడిగి యాతురుఁడు గావలనె ॥ ఏమి ॥ 221

### వరాళి

తనవారని యాసఁ దగిలి భ్రమయనేల
[2]తనువుఁ బ్రాణునికంటె తగులేది ॥ పల్లవి ॥

తనువుఁ బ్రాణుఁడు రెండు తగిలి గర్భమునందు
వొనర నేకమై యుదయించి
దినములు చెల్లిన తివిరి యాప్రాణుఁడు
తనువువిడిచిపోయె దయలేక ॥ తన ॥

ప్రాణికై దేహము పాపపుణ్యము సేయు
ప్రాణి వెంటనె బొందిపోకుండదు
ప్రాణి యచ్చటనైన బాధలఁ బడకుండ
ప్రాణి రక్షించు బొందిబడి దాఁ బోయనా ॥ తన ॥

యెరవుల దేహాలివి నిజమని నమ్మి
యెరిఁగినెఱుఁగలే రిది యాలా
అరయఁ బరమునకు నాది[3]పురుషుఁడై
పరగుశ్రీ వేంకటపతి గలిగుండఁగా ॥ తన ॥ 222

౧. 'బొరల' రేకు ౨. 'తనువుఁబ్రాణు' ఇందలి అరసున్న చింత్యము. వసుచ్ఛయమేమో? 'ప్రాణుఁడు' కూడ విచిత్రమే. 'జీవుడు' కావచ్చు. ౩. 'పురుషుఁడే' రేకు.

సామంతం

సకలభూతదయ చాలఁగఁ గలుగుట
ప్రకటించి దేహసంభవమైనఫలము ॥ పల్లవి ॥

తలకొన్నఫలవాంఛఁ దగులకుండఁగఁ జిత్త-
మలవరించుట కర్మమైనఫలము
పలుకర్మములలోన బ్రహ్మార్పణపుబుద్ధి
గలుగుట హరికృపగలిగినఫలము ॥ సక ॥

యెప్పుడుఁ దిరువేంకటేశుసేవకుఁడౌట
తప్పక జీవుఁడు దానైనఫలము
కప్పినసౌఖ్యదుఃకర్మము (ఖమ్మ?)లు సమముగా
నొప్పుట విజ్ఞానమొదవినఫలము ॥ సక ॥ 223

వరాళి

అన్నలంటాఁ దమ్ములంటా ఆండ్లంటా బిడ్డలంటా
వన్నెల నప్పులుగొన్నవారువో వీరు ॥ పల్లవి ॥

తెగనీక అప్పులెల్లాఁ దీసితీసి । వారు
తగిలినఁ బెట్టలేక దాఁగిదాఁగి
వెగటునఁ బారిపోఁగా వెంట వెంట । పెక్కు-
వగల నప్పులుగొన్నవారువో వీరు ॥ అన్న ॥

సేయరానిపనులెల్లఁ జేసిచేసి । తప-
రాయడికి లోలోనే రాసిరాసి
కాయములో చొచ్చిచొచ్చి కాఁచికాఁచి । మున్ను
వ్రాయనిపత్రాల కాఁగేవారువో వీరు ॥ అన్న ॥

దొరయై యుప్పలవారిఁ దోసితోసి । యీ-
పరిభవములనెల్లఁ బాసిపాసి
సిరులవేంకటపతిఁ జేరిచేరి । యిట్టి-
వరుసనే గెలిచినవారువో వీరు ॥ అన్న ॥ 224

కన్నడగౌళ

ఏది కడ దీని కేది మొదలు । వట్టి-
వేదవలు తన్ను విడుచు టెన్నఁడు ॥ పల్లవి ॥

తొడరినహృదయమే తోడిదొంగయై
వడిగొని తన్ను వలఁబెట్టఁగాను
కడఁగి కర్మములఁ గడచు టెన్నడు
నిడివిబంధముల నీఁగు టెన్నఁడు ॥ ఏది ॥

తతిగొన్న తలఁపులే దైవయోగమై
మతినుండి తన్ను మఱగించఁగాను
ప్రతిలేనియాపదఁ బాయు టెన్నఁడు
ధృతిమాలినయాస దీరు టెన్నఁడు ॥ ఏది ॥

పొదలినమమతయే భూతమై తన్నుఁ
బొదిగొని బుద్ధి బోధించఁగాను
కదిసి వేంకటపతిఁ గనుట యెన్నఁడు
తుదలేనిభవములఁ దొలఁగు టెన్నఁడు ॥ ఏది ॥ 225

శుద్ధవసంతం

కడలుడిపి నీరాడఁగాఁ దలఁచువారలకు
కడలేనిమనసునకుఁ గడమ యెక్కడిది ॥ పల్లవి ॥

దాహమణఁగినవెనక తత్వమెఱిఁగెదనన్న
దాహమేలణఁగు తా తత్వమేమెఱుఁగు
దేహంబుగలయన్నిదినములకుఁ బదార్థ-
మోహమేలుడుగు దా ముదమేల కలుగు ॥కద॥

ముందరెఱిఁగినవెనక మొదలు మఱచెదనన్న
ముందరేమెఱుఁగుఁ దా మొదలేల మఱచు
అందముగఁ దిరువేంకటాద్రీశుమన్ననల
కందువెఱిఁగినమేలు కలనైన లేదు ॥కద॥ 226

37 రేకు మలహరి

౧అదె చూడు తిరువేంకటాద్రి నాలుగుయుగము-
లందు ౨వెలుగొందీ ప్రభ మీరఁగాను ॥పల్లవి॥

తగ నూటయిరువైయెనిమిదితిరుపతులఁ గల-
స్థానికులును చక్రవర్తిపీఠకములును
అగణితంబైన ౩దేశాంత్రులమఠంబులును
నధికమై చెలువొందఁగాను

మిగులనున్నతములగు మేడలును మాడుగులు
మితిలేనిదివ్యతపసులున్న గృహములును
వొగి ౪నొరగుఁబెరుమాళ్ళవునికిపట్టయి వెలయు-
దిగువతిరుపతి గడవఁగాను ॥అదె॥

పొదలి యరయోజనముపొడవుననుఁ బొలుపొంది
పదినాలుగుయోజనంబులపరపునను బరగి
చెదర కేవంకచూచిన మహాభూజములు
సింహశార్దూలములును

---

౧. ఇది పెద్దపాట. రెండేసిపంక్తు లొకపాదముగ, చరణమున కెనిమిదిపంక్తులుగ గుర్తించుకొనవలెను. ౨. 'వెలుగొందె' పూ. ము. పా. ౩. 'దేశాంత్రులు' వ్యావహారిక ప్రతికిది తార్కాణ. ౪. ఒరగుఁబెరుమాళ్ళు=పండుకొన్నగోవిందరాజస్వామి కావచ్చు.

కదిసి సురవరులు కిన్నరులు కింపురుషులును
గరుడగంధర్వయక్షులును విద్యాధరులు
విదితమై విహరించువిశ్రాంతదేశముల
వేడుకలు దైవారఁగాను ॥ అదె ॥

యెక్కువలకెక్కువై యెసఁగి వెలసినపెద్ద-
యెక్కు డతిశయముగా నెక్కినంతటిమీఁద
అక్కజంబైనపల్లవరాయనిమటము
అలయేట్లపేడ గడవఁగా
చక్కనేఁగుచు నవ్వచరిఁ గడచి హరిఁ దలఁచి
మ్రొక్కుచును మోకాళ్లముడుగు గడచినమీఁద-
నక్కడక్కడ వేంకటాద్రీశుసంపదలు
అంతంతఁ గానరాఁగాను ॥ అదె ॥

బుగులుకొనుపరిమళంబులపూవుఁదోఁటలును
పొందైననానావిధంబులవనంబులును
విగిడి కిక్కిరిసి పండినమహావృక్షముల-
నీడలను నిలిచి నిలిచి
గగనంబు దాఁకి శృంగారరసభరితమై
కనకమయమైనగోపురములనుఁ జెలువొంది
జగతీధరునిదివ్యసంపదలుగలనగరు
సరుగననుఁ గానరాఁగాను ॥ అదె ॥

ప్రాకటంబైనపాపవినాశనము౧లోని
భరితమగుదురితములు పగిలి పారుచునుండ
ఆకాశగంగతోయములు సోఁకిన భవము-
లంతంత వీఁడి పారఁగను

౧. 'లోన' కావచ్చు.

యీకడనుఁ గోనేట యతులుఁ బాశుపతుల్ మును-
లెన్న నగ్గలమైవున్న వైష్ణవులలో
యేకమై తిరువేంకటాద్రీశుఁ డా దరిని
యేప్రొద్దు విహరించఁగాను ॥ అదె ॥ 227

ముఖారి

సిరిదొలంకెడిపగలుచీఁకటా యితఁ డేమి
యిరవుదెలిపియుఁ దెలియనియ్యఁ డటుగాన ॥ పల్లవి ॥

తలపోయ హరినీలదర్పణంబో ఇతఁడు
వెలుఁగుచున్నాడు బహువిభవములతోడ
కలగుణం బటువలెనెకాఁబోలు లోకంబు
గలదెల్ల వెలిలోనఁ గవిపించుఁగాన ॥ సిరి ॥

మేరమీరిననీలమేఘమో యితఁ డేమి
భూరిసంపదలతోఁ బొలయుచున్నాఁడు
కారుణ్యనిధియట్లకాఁబోలు ప్రాణులకు
కోరికలు దలఁపులోఁ గురియు నటుగాన ॥ సిరి ॥

తనివోవిఆకాశతత్వమో యితఁ డేమి
అనఘుఁ డీతిరువేంకటాద్రివల్లభుఁడు
ఘనమూర్తి అటువలెనెకాఁబోలు సకలంబు
తనయందె యణఁగి యుద్భవమందుఁగాన ॥ సిరి ॥ 228

ఆహిరి

తనవారలు పెరవారలుఁ దాననియెడివాఁ డెవ్వఁడు
తనుగుణముల దిగవిడిచినధన్యుం డాతఁడెపో ॥ పల్లవి ॥

తెగఁబడి మదనసముద్రము దేహముతోడనె దాఁటిన-
విగత[1]భయుం డతఁ డెవ్వఁడు [2]వీరుం డెవ్వఁడొకో
పగగొని పంచేంద్రియములప్రాణముతోడనె బతికి
జగదేకప్రీతుండగుచతురుం డాతఁడెపో ॥ తన ॥

యేచినపరితాపాగ్నుల నేమియు నొవ్వక వెడలిన
[3]ధీచతురుం డతఁ డెవ్వఁడు ధీరుం డెవ్వఁడొకో
చూచినమోహపుఁజూపులఁ జూరుచూండ్ల కెడమియ్యని
[4]రాచటీకపునెరజాణఁడు రసికుం డాతఁడెపో ॥ తన ॥

చావుకుసరియగుద్రవ్యవిచారపుతగులుఁ బాసిన-
పావనుఁ డెవ్వఁడు బహుజనబాంధవుఁ డెవ్వఁడొకో
శ్రీవేంకటగిరినాథుని చిత్తములోపల నిలిపిన-
దేవసమానుఁడు నాతఁడె ధీరుఁడు నాతఁడెపో ॥ తన ॥ 229

దేవగాంధారి

చెప్పుడుమాటలే చెప్పుకొనుటగాక
చెప్పినట్లఁ దాము సేయ రెవ్వరును ॥ పల్లవి ॥

దొడ్డయినశరీరదోషమైనయట్టి-
జడ్డు దొలఁగవేయఁజాల రెవ్వరును
గడ్డబడి యీఁతకాండ్లౌటగాని
వొడ్డునడుమ నీఁద నోప రెవ్వరును ॥ చెప్పి ॥

శ్రీవేంకటేశుపైఁ జిత్త మర్పణసేసి
యీవిధు లన్నియు నెడయ రెవ్వరును
చావుఁబుట్టుగులేనిజన్మముగలసర్వ-
దేవతామూర్తులై తిరుగ రెవ్వరును ॥ చెప్పి ॥ 230

౧. "భయుఁడ ౨. "వీరుఁడె" రేకు. ౩. ఈపాదమంతటా రేకులో దుఙ్‌స్థానికమైనసున్నలస్థానములో అరసున్నలే. అరసున్నలు అంతటా ఒక్కటే. ౪. 'రాచదిక' రేకు.

38 రేకు దేసాళి

వేసరితి¹ మెట్ల నీవెంటఁ దిరిగి
గాసిఁబెట్టక మమ్ముఁ గావరాదా ॥ పల్లవి ॥

తీసితివి కోరికల తెగనీక పంచలకు
తోసితివి యింటింటఁ దోయఁదోయ
చేసితివి నీచేఁత చెల్లె నీఁకనైనను
ఆస నీపొందొల్ల మంపరాదా ॥ వేస ॥

కట్టితివి కర్మముల కడదాఁక నాపదలఁ
బెట్టితివి దుఃఖములఁ బెనచిపెనచి
పట్టితివి చలము మము పాయనని యాస నీ-
విట్టైన గొంతసుఖ మియ్యరాదా ॥ వేస ॥

కఱపితివి పాపములే కడఁగి నానావిధుల
నెఱపితివి దుర్దశలే నేర్పుమెరసి
తెఱఁ గొసంగియును శ్రీతిరువేంకటేశ్వరుని-
నెఱిఁగియును నెఱఁగలే మింక నేతెరువో ॥ వేస ॥ 231

సామంతం

నీవనఁగ నొకచోట నిలిచివుండుటలేదు
నీవనుచుఁ గనుఁగొన్న నిజమెల్ల నీవే ॥ పల్లవి ॥

తనయాత్మవలెనె భూతములయాతుమలెల్ల -
ననయంబుఁ గనుఁగొన్నయతఁడే నీవు
తనుఁగన్నతల్లిఁగా తగనితరకాంతలను
అనఘుఁడై మదిఁజూచునతఁడే నీవు ॥ నీవ ॥

---

1 మెట్లు=కొండలు కావచ్చు.

సతతసత్యవ్రతాచారసంపన్నుఁడై
అతిశయంబుగ మెలఁగునతఁడే నీవు
[1]ధృతిదూలి ద్రవ్యంబు తృణముగా భావించు-
హతకాముకుఁడై నయతఁడే నీవు ॥ నీవ ॥

మోదమున సుఖదుఃఖములు నొక్కరీతిగా
నాదరింపుచున్నయతఁడే నీవు
వేదోక్తమతియైనవేంకటాచలనాథ
ఆదియును నంత్యంబు నంతయును నీవే ॥ నీవ ॥ 232

ముఖారి

ఎవ్వరికైనను యీవ్రాఁత । నను
నవ్వులు సేసెఁబో నావ్రాఁత ॥ పల్లవి ॥

తొలిజన్మంబున దోషకారియై
నలుగడఁ దిప్పెను నావ్రాఁత
యిల దుర్గుణముల కీజన్మంబున-
నలఁకువ సేసెఁబో నావ్రాఁత ॥ ఎవ్వ ॥

పురుషునిఁ జేకల్పుని నవిపించుట
నరజన్మమునకు నావ్రాఁత
తరుచయ్యినపాతక మరుపెట్టుక
నరకము చూపెఁబో నావ్రాఁత ॥ ఎవ్వ ॥

[2]పామఱితనమున బహువేదనలను
నామవ సెనసెఁబో నావ్రాఁత
కామితఫలు వేంకటపతినిఁ గొలిచి
నామతి దెలిపెఁబో నావ్రాఁత ॥ ఎవ్వ ॥ 233

---

౧. 'ధృతి' రేకు. ౨. 'పామరుతనము' కావచ్చు.

## ఆహిరి - అటతాళం

కూడులేక యాఁకటికిఁ గూరఁ దిన్నట్లు
ఆడనీడ మోవిచిగురాకు దినేరయ్యా ॥ పల్లవి ॥

దుండగపుఁబగవారు దోఁచఁగానే తమకాన
కొండలెక్కినట్లు సిగ్గు గొల్లఁబోఁగాను
దండువెళ్లేమదనునిదాడికి సతులచన్ను-
గొండలెక్కి సారెసారె ¹గోడనేరయ్యా ॥ కూడు ॥

పొదిగొన్నయలపుతోఁ ²బొదలుతీగెలక్రింద
తుదలేనిభయముతోఁ దూరినట్లు
మృదువైనతరుణులమెఱఁగుబాహులతల-
పొదలెల్లఁ దూరితూరి పుంగుడయ్యేరయ్యా ॥ కూడు ॥

వలసగంపలమోపువలె లంపటము మోఁచి
తలఁకుచుఁ బారలేక దాఁగినయట్లు
యిల వేంకటేశ నిన్నెఱఁగ కింద్రియముల
తలవరులిండ్లనే దాఁగేరయ్యా ॥ కూడు ॥ 234

## శ్రీరాగం

వెఱతు వెఱతు నిందువేడుకపడ నిట్టి-
కుఱుచబుద్ధుల నెట్టు గూడుదునయ్యా ॥ పల్లవి ॥

దేహమిచ్చినవానిఁ దివిరి చంపెడువాఁడు
ద్రోహిగాక నేఁడు దొరయట
ఆహికముగ నిట్టి అధమవృత్తికి నే
సాహసమున నెట్టు చాలుదునయ్యా ॥ వెఱ ॥

---

౧. గోడు+అనేరు. ౨. 'బొదల' కావచ్చు.

తోడఁబుట్టినవాని తొడరి చంపెడువాఁడు
 చూడ దుష్టుఁడుగాక సుకృతియట
పాడైనయిటువంటిపాపబుద్ధులు నేసి
 నీడ నిలువ నెట్టు నేరుతునయ్య ॥ వెఱ ॥

కొడుకు నున్నతమతిఁ గోరి చంపెడువాఁడు
 కడుఁబాతకుఁడుగాక ఘనుఁడట
కడలేనియిటువంటికలుషప్రవృత్తికి నాత్మ
 వొడఁబరపఁగ నెట్లోపుదునయ్య ॥ వెఱ ॥

తల్లిఁ జంపెడువాఁడు తలఁప దుష్టుఁడుగాక
 యెల్లవారలకెల్ల నెక్కుడట
కల్లరియనుచు లోకము రోయుపని యిది
 చెల్లఁబో నే నేమిసేయుదునయ్య ॥ వెఱ ॥

యింటివేలుపు వేంకటేశ్వరుఁ దనవెంట-
 వెంటఁ దిప్పెడువాఁడు విభుఁడట
దంటనై యాతనిదాసానుదాసినై ౧
 వొంటినుండెద నేమి నొల్లనోయయ్య ॥ వెఱ ॥ 235

దేవగాంధారి

ఏమిఫలము దా నిన్నియునుఁ దెలిసినను
 సాము సేసినఫలము జయశీలుఁ డౌటగాక ॥ పల్లవి ॥

తానుగలిగినఫలము దయ సేయఁగలుగుట
 మేనుగలిగినఫలము మేలెల్ల గనుట
మానుషముగలఫలము మంచివాఁడౌట తనుఁ-
 దానె తెలిసినఫలము తత్వపరుఁడౌటగాక ॥ ఏమి ॥

౧. 'దాసుడై' కావచ్చు.

పదిలమగుకులముగలఫలము తాఁ జదువుట
చదివినఫలం బర్థసారంబు గనుట
పొదలి శాస్త్రార్థంబు పొడగన్నఫలము మఱి ౧
దలఁకకిటు వేంకటేశుదాసుఁడౌటగాక ॥ ఏమి ॥ 236

39 రేకు శంకరాభరణం

కొనరో కొనరో మీరు కూరిమిమందు
వునికిమనికికెల్ల నొక్కటే మందు ॥ పల్లవి ॥

ధ్రువుఁడుగొనినమందు తొల్లియుఁ బ్రహ్లాదుఁడు
చవిగాఁ గొనినమందు చల్లనిమందు
భవరోగములు వీడిపారఁగఁ బెద్దలు మున్ను
జవకట్టికొనిన నిచ్చలమైనమందు ॥ కొన ॥

నిలిచి నారదుఁడు గొనినమందు జనకుఁడు
గెలుపుతోఁ గొని బ్రదికినయామందు
మొలచి నాలుగుయుగములరాజులు ఘనులు
కలకాలముగొని కడగన్నమందు ॥ కొన ॥

అజునకుఁ బరమాయువై ౨యొసగినమందు
నిజమై లోకములెల్ల నిండినమందు
త్రిజగములు నెఱఁగ తిరువేంకటాద్రిపై
ధ్వజమెత్తెఁ గోనేటిదరినున్నమందు ॥ కొన ॥ 237

సామంతం

పాయపుమదములబంధమా మము
జీయని యిఁకఁ గృపసేయఁగదో ॥ పల్లవి ॥

---

౧. 'మ। తిదలఁకకిటు' పూ. ము. పా. ప్రాసకుదిరినది. యతిభంగము. ఇపుడు అచ్చుఅయినది రేకుపాఠము. ప్రాసభంగము. ౨. 'యొసగిన' కావచ్చు. ౩. 'జేయని' పూ. ము. పా.

ధనధాన్యములై తనులంపటమై
పనిగొంటివి నను బంధమా
౧దినదినంబు నుమతీదీపులఁ బెను-
గనివైతివి యిఁకఁ గావఁగదో ॥ పాయ ॥

సతులై సుతులై చలమై కులమై
పతివైతివి వో బంధమా
రతిఁ బెరరేఁపుల రంతులయేఁపుల
గతిమాలితి విఁకఁ గావఁగదో ॥ పాయ ॥

పంతై పొందై బలుసంపదలై
ఉంటుగ నేలితి బంధమా
కంటి మిదివో వేంకటగిరిపై మా-
వెంబరాక తెగి విడువఁగదో ॥ పాయ ॥ 238

## సామంతం

కటకటా యిటుచేసెఁ గర్మబాధ
యెటువంటివారికిని నెడయ దీబాధ ॥ పల్లవి ॥

దినదినముఁ బ్రాణులకు దీపనముచే బాధ
తనుపోషణములు కందర్పబాధ
మనసుశాంతికి సదా మమకారములబాధ
తనివోనికోర్కులకు దైవగతిబాధ ॥ కట ॥

వెడయాసచూపులకు వేడుకలచే బాధ
కడువేడ్కలకు వియోగములబాధ
తొడవైనయెఱుకలకు దురితబుద్ధులబాధ
జడియుఁబరచింతలకు సంసారబాధ ॥ కట ॥

అరిది నిశ్చయమతికి ననుమానములబాధ
సరిలేనిజీవులకు జన్మబాధ
తిరువేంకటాచలాధిపునిఁ గని మని కొలుచు-
వెరవుచేతనె కాని వీడ దీబాధ ॥ కట ॥ 239

౧. 'దినదినంబును మతి దీపులఁ' పూ.ము.పా.

శ్రీరాగం

ముచ్చుఁగన్నతల్లి చేరి మూఁకు నొదిగినట్టు
తెచ్చినసంబళమెల్లఁ దీరుఁబో లోలోనె ॥ పల్లవి ॥

దప్పముచెడినవానితరుణి కాఁగిటఁ జేరి
అప్పటప్పటికి నుస్సు రనినయట్టు
వొప్పయినహరిభక్తివొల్లనివానియింటి -
కుప్పలైనసంపదలు కుళ్లఁబో లోలోనె ॥ ముచ్చు ॥

ఆఁకలిచెడినవానిఅన్నము కంచములోన
వోఁకిలింపుచు నేల నొలికినట్టు
తేఁకువైనహరిభక్తితెరువుగాననివాని -
వేఁకపుసిరులు కొంపవెళ్లఁబో లోలోనె ॥ ముచ్చు ॥

వొదలుమాసినవాని వొనరుఁజుట్టములెల్ల
బడిబడినే వుండి పాసినయట్టు
యెదయక తిరువేంకటేశుఁ దలఁచనివాని -
అదరుబుద్ధులు పగలౌఁబో లోలోననె ॥ ముచ్చు ॥ 240

శ్రీరాగం

అంగడి నెవ్వరు నంటకురో యీ -
దొంగలఁగూడినద్రోహాలను ॥ పల్లవి ॥

దోసము దోసము తొలరో శ్రీహరి -
దాసానదాసుల దగ్గరక
ఆసలనాసల హరినెఱఁగక చెడి
వీసరవోయినవెఱ్ఱులను ౧ ॥ అంగ ॥

౧. 'వెఱ్ఱులము' కావచ్చు.

పాపము పాపము పాయరో కర్మపు-
దాపపువారము దగ్గరక
చేపట్టి వేదపుశ్రీహరికథలు
యేపొద్దు విననిహీనులము ॥ అంగ ॥

పంకము పంకము పైకొనిరాకురో
కొంకుఁగొసరులకూళలము
వేంకటగిరిపై విభునిపుణ్యకథ
లంకెల విననియన్యులము ॥ అంగ ॥ 241

బౌళి - జంపెతాళం

నొగియునా మఱియు ముచ్చుకుఁ బండువెన్నెలలు
పగవానివలెనె లోపల దాఁగుఁగాక ॥పల్లవి॥

దక్కునా పేదకును తరముగానిధనంబు
చిక్కి యెవ్వరికైనఁ జేరుఁగాక
వెక్కసంబైనగోవిందునిఁదలఁపుబుద్ధి
తక్కనపరులకెల్లఁ దలఁపేల కలుగు ॥ నొగి ॥

అరగునా దుర్బలున కరుదైనయన్నంబు
౧ కురుచబుద్ధులను నరమిగొనుఁగాక
తొరలునా హరివినుతి దుష్టునకు నది నోరఁ
దొరలెనా యతనినే దూషించుఁగాక ॥ నొగి ॥

చెల్లునా యమృతంబు సేవించ నధమునకు
వొల్లనని నేలపై నొలుకుఁగాక
వెల్లిగొనుమందునకు వేంకటేశుస్మరణ
చల్లనౌనా మనసు శతియించుఁగాక ॥ నొగి ॥ 242

---

౧. 'కరుచ బుద్ధులను' పూ.ము.పా. యతిభంగముకాదోలు.

40 రేకు సామంతం

నిగమనిగమాంతవర్ణితమనోహరరూప
నగరాజధరుఁడ శ్రీనారాయణా ॥ పల్లవి ॥

దీపించువైరాగ్యదివ్యసౌఖ్యం బియ్య-
నోపకకదా నన్ను నొడఁబరపుచు
పైపైనె సంసారబంధములఁ గట్టేవు
నాపలుకు చెల్లునా నారాయణా ॥ నిగ ॥

చీకాకుపడిననాచిత్తశాంతము సేయ-
లేకకా నీవు బహులీల నన్ను
కాకు సేసెదవు బహుకర్మములఁ బడువారు
నాకొలఁదివారలా నారాయణా ॥ నిగ ॥

వివిధనిర్బంధముల వెడలఁద్రోయక నన్ను
భవసాగరములఁ దడఁబడఁ జేతురా
దివిజేంద్రవంద్య శ్రీతిరువేంకటాద్రీశ
నవనీతచోర శ్రీనారాయణా ॥ నిగ ॥ 243

కాంబోది

తెల్లవారనియ్యరో తెరువు యీ-
పల్లదపుదొంగలెల్లఁ బారాడుతెరువు ॥ పల్లవి ॥

దొంతరపూవులతోఁట తూరుపుఁదెరువు
చింతపూవుఁదేనెలచెమ్మతెరువు
సంతులేనిసతియింటిచాయతెరువు
యింతలోనె చలిఁబడి యెండగాఁకేతెరువు ॥ తెల్ల ॥

పాముపుట్టగొంటిమీఁదిపడుమటితెరువు
చీమకదొంతరలోనిచిన్నతెరువు
గాములుగాచుకయుండేగాలితెరువు
యేమిటా నెక్కఁడవుత నెరఁగనితెరువు ॥ తెల్ల ॥

అన్నిదిక్కులునుఁ దానేయైవున్నతెరువు
పన్నిటికాలువలబాటతెరువు
కన్నుల వేంకటపతిఁ గన్నతెరువు
మిన్నునేలఁగూడినమీఁదితెరువు ॥ తెల్ల ॥ 244

శ్రీరాగం

౧ నమో నారాయణాయ నమః
సమధికానందాయ సర్వేశ్వరాయ ॥ పల్లవి ॥

ధరణీసతీఘనస్తనశైలపరిరంభ -
పరిమళశ్రమజలప్రమదాయ
సరసిజనివాసినీసరసప్రణామ -౨ యుత-
చరణాయ తే నమో సకలాత్మకాయ ॥ నమో ॥

సత్యభామాముఖాంచనపత్రవల్లికా -
నిత్యరచనక్రియానిపుణాయ
కాత్యాయనీస్తోత్రకామాయ తే నమో
ప్రత్యక్షనిజపరబ్రహ్మరూపాయ ॥ నమో ॥

దేవతాధిపమకుటదివ్యరత్నాంశుసం-
భావితామలపాదపంకజాయ
కైవల్యకామినీకాంతాయ తే నమో
శ్రీవేంకటాచలశ్రీనివాసాయ ॥ నమో ॥ 245

---

౧. ఈపాటలో నమశ్శబ్దముపై కొన్నిసంధులు విం తైనవి.
౨. 'ధరణీసతి' పూ. ము. పా.
౩. 'యుత' రేకు. ౪. 'సకలా' రేకు. పూ. ము. పా.

సామంతం

పాపినై ననాపాలఁ గలిగి తోవ
చూపుమన్న నెందుఁ జూపరు ॥ పల్లవి ॥

ధృతిదూలి జగమెల్లఁ దిరిగి వేసరితి
యితరాలయముల కేఁగియేఁగి వేసరితి
గతిమాలి పరులపైఁ గనలి వేసరితి
మతిమాలి కులవిద్య మాని వేసరితి ॥ పాపి ॥

విసిగి యాచారంబు విడిచి వేసరితి
పసచెడి ప్రియములు పలికి వేసరితి
కొసరి ద్రవ్యముపైఁ గోరి వేసరితి
కసుగంది లోలోనె కాఁగి వేసరితి ॥ పాపి ॥

కోవిదులగువారిఁ గొలిచి వేసరితి
దైవములందరిఁ దడవి వేసరితి
శ్రీవేంకటేశుని సేవ మాని వట్టి-
సేవలన్నియు నేఁ జేసి వేసరితి ॥ పాపి ॥ 246

శ్రీరాగం

సకలశాస్త్రజ్ఞానసంపన్నుఁడట చిత్త-
మొకటికినిఁ జొరదు విధియోగమౌఁగాదో ॥ పల్లవి ॥

౧ధొరతనంబట కలిమి దోడుగాదట మంచి-
తరుణులట మోహమట ౨దైన్యంబట
విరహమట దారిద్ర్యపీడఁదౌనట చూడ-
నరయ నిది కర్మఫలమౌనో కాదో ॥ సక ॥

౧. 'దొరతనంబట' రేకు. ౨. 'దైన్యంబట' రేకు.

రాజసన్మానమట రవణహీనత్వమట
తేజమట నలువంకఁ [౧]దిరిపెంబట
వాజివాహనములట వాఁడి లేదట తొంటి-
పూజఫలమిది వెలితిభోగమౌఁగాదో ॥సక॥

యిలయెల్ల నేలునట ఇంత లేదట మిగుల
బలిమిగలదట సదా పరిభవమట
చెలువలర వేడుకల శ్రీవేంకటేశ్వరుని
గొలువనేరనివెనకఁ గొరఁతలౌఁగాదో ॥సక॥ 247

ముఖారి

సొరిది సంసారంబు సుఖమా యిందరికి
వెరవెఱంగక వగల వేఁగేరుగాక ॥పల్లవి॥

దేహములు దలఁప సుస్థిరములా ప్రాణులకు-
నూహింప లోభ మట్లుండుఁగాక
మోహంబుచే వెనకముందెఱుఁగలేక తమ-
దేహసుఖములు మరిగి తిరిగేరుగాక ॥సొరి॥

నెలకొన్న ద్రవ్యములు నిలుచునా యెవ్వరిక
అలవి నిలుపఁగరానియాసగాక
బలువైనవట్టివిభ్రాంతిచేఁ దగులువడి
తెలిసియునుఁ దెలియ కిటు తిరిగేరుగాక ॥సొరి॥

నెఱయువిభవములెల్ల నిజములా యిందరికి
కొఱమాలినట్టితమగుణముగాక
యెఱుకతోఁ దిరువేంకటేశుఁ గొలువఁగలేక
తెఱఁగుమాలినబుద్ధిఁ దిరిగేరుగాక ॥సొరి॥ 248

౧. 'తిరిపెఁబట' రేకు.

41 రేకు ఆహిరి

కాక మరి యింతేల కలుగుఁ దమకేతమకు
చేకొన్న కోరికలు చేరునందాఁకా ॥ పల్లవి ॥

దొరతనములన్నియును దొరసినందాఁకా
నెరతనములన్నియును నెరపినందాఁకా
గరగరికలన్నియును కలసినందాఁకా
విరసంబులన్నియును విసుగునందాఁకా ॥ కాక ॥

యెడమాటలన్నియును యెనసినందాఁకా
అడియాసకోరికలు అడుకునందాఁకా
జడిగొన్నగుక్కిళ్ల చవిగొన్నయందాఁక
వొడలోముటలు మోహ ముడుగునందాఁకా ॥ కాక ॥

యీవెల్లఁ దమయాత్మ యిచ్చగించినదాఁక
శ్రీవేంకటేశుకృప చేరునందాఁక
లోవెలుతులన్నియును లోఁగొన్నయందాఁక
వేవేగ బంధములు వీడునందాఁకా ॥ కాక ॥ 249

వరాళి

ఏమిసేయువార మిఁకను
ఆమనిచేలపచ్చలాయ బ్రదుకు ॥ పల్లవి ॥

దీపనమనియెడితీరనియాస
రేపుమాపుఁ బెడరేఁచఁగా
తోపుసేయఁగరాక దురితపుతరపుల-
కాపదలకు లోనాయ బ్రదుకు ॥ ఏమి ॥

వేడుకనెడిపెద్దవిడువవితరవు
వోద కెపుడు వొద్దనుండఁగా
జోడు విడువరాక చులుకఁదనంబున-
కాడికెలకు లోనాయ బ్రదుకు ॥ ఏమి ॥

మమకారమనియెడిమాయతరవు
తిమిర మెక్కించక తియ్యఁగా
విమలమూరితియైనవేంకటగిరిపతి
అమరఁ జేరక [1]యరవాయ బ్రదుకు ॥ ఏమి ॥ 250

ముఖారి

కడునడుసు చొరనేల కాళ్లు గడుగఁగనేల
కడలేనిజన్మసాగర మీఁదనేల ॥ పల్లవి ॥

దురితంబునకునెల్లదొడవు మమకారంబు-
లరిదిమమతలకుఁ దొడ వడియాసలు
గురుతయినయాసలకుఁ గోరికలు జీవనము
పరగ నిన్నిటికి లంపటమె కారణము ॥ కడు ॥

తుదలేనిలంపటము దుఃఖహేతువు దుఃఖ-
ముదుటయినతాపమున కుండఁగఁ జోటు
పదిలమగుతాపంబు ప్రాణసంకటము లీ-
మదము పెంపునకుఁ దనమనసు కారణము ॥ కడు ॥

వెలయఁ దనమనసునకు వేంకటేశుఁడు గర్త
బలిసి యాతనిఁదలఁచుపనికిఁ దాఁ గర్త
తలకొన్నతలఁపు లివి దైవమానుషముగాఁ
దలఁచి యాత్మేశ్వరునిఁ దలఁపంగ వలదా ॥ కడు ॥ 251

౧. 'యెరవు' వను వ్యావహారికరూపము కావచ్చు.

శ్రీరాగం

ఇతరులకు నిను నెఱఁగఁదరమా
సతతసత్యవ్రతులు సంపూర్ణమోహవిర-
హితు లెఱుఁగుదురు నిను నిందిరారమణా ॥ పల్లవి ॥

నారీకటాక్షపటునారాచభయరహిత-
శూరు లెఱుఁగుదురు నినుఁ జూచేటిచూపు
ఘోరసంసారసంకులపరిచ్ఛేదులగు-
ధీరు లెఱుఁగుదురు నీదివ్యవిగ్రహము ॥ ఇత ॥

రాగభోగవిదూరరంజితాత్ములు మహా-
భాగు లెరుఁగుదురు నినుఁ బ్రణుతించువిధము
ఆగమోక్తప్రకారాభిగమ్యులు మహా-
యోగు లెఱుఁగుదురు నీవుండేటివునికి ॥ ఇత ॥

పరమభాగవతపదపద్మసేవానిజా-
భరణు లెఱుఁగుదురు నీపలికేటిపలుకు
పరగునిత్యానందపరిపూర్ణమానస-
స్థిరు లెఱుఁగుదురు నినుఁ దిరువేంకటేశ ॥ ఇత ॥ 252

శంకరాభరణం

ఎరుఁగుదు రిందరు నెఱిఁగీనెఱుఁగరు
హరి దానే నిజపరమాతుమని ॥ పల్లవి ॥

నలినాసనుఁ డెఱుఁగు నారదుఁ డెఱుఁగు
కొలఁది శివుఁ డెఱుఁగు గుహుఁ డెఱుఁగు
యిలఁ గపిలుఁ డెఱుఁగు నింతా మను వెఱుఁగు
తలఁప విష్ణుఁడే పరతత్వమని ॥ ఎరు ॥

బెరసి ౧ప్రహ్లాదుఁడు భీష్ముఁడు జనకుఁడు
గురుతుగ బలియు శుకుఁడుఁ గాఋఁడు
వరుస నెఱుఁగుదురు వడి రహస్యముగ
హరి యితఁడే పరమాత్ముఁడని ॥ ఎరు ॥

తెలియఁదగిన దిది తెలియరాని దిది
తెలిసినాను మదిఁ దెలియ దిది
యిల నిందరుఁ దెలిసి రిదే పరమమని
కలవెల్లఁ దెలిపె వేంకటరాయఁడు ॥ ఎరు ॥ 253

దేవగాంధారి

లేదు బ్రహ్మవిద్యామహాసుఖము తమ-
కీదు తమకర్మ మేమిసేయఁగవచ్చు ॥ పల్లవి ॥

నానావిధులఁ బొరలి నరుఁడు దానై వివిధ-
మైనకర్మములే అనుభవించి
లేనిలంపటములకు లోనై దురితా-
ధీనులై భ్రమ్మరఁ దిరిగిపోవుటేకాని ॥ లేదు ॥

పరగ విన్నిటఁ బొడమి బ్రాహ్మణుఁడై
సరిలేనివేదశాస్త్రములు చదివి
అరుదయినకాంక్షచే నతిపాపపరులై
వెరవునఁ బొడవెక్కి విరుగఁబడుటేకాని ॥ లేదు ॥

చేరవిపదార్థములే చేరఁగోరుటగాని
చేరువనే యామేలు సిద్ధింపదు
ధీరులై తమలోనఁ దిరువేంకటేశ్వరుఁ
గోరి యిటు భజియింపఁగూడు పెన్నుఁడుగాన ॥ లేదు ॥ 254

౧. 'ప్రంహ్లాదుఁడు' రేకు.

42 రేకు లలిత

నీవేకా చెప్పఁజూప నీవె నీవెకా
శ్రీవిభుప్రతినిధివి నేనమొదలారి ॥ పల్లవి ॥

నీవేకా కట్టెదుర నిలుచుండి హరివద్ద
దేవతలఁ గనిపించే దేవుఁడవు
యేవంక విచ్చేసినాను యిందిరాంపతికి నిజ-
సేవకుఁడవు నీవెకా నేనమొదలారి ॥ నీవే ॥

పసిఁడిబద్దలవారు పదిగోట్లు గొలువ
దెసలఁ బంపులువంపేధీరుఁడవు
వసముగా ముజ్జగాలవారి ౨ నిందరిని నీ-
సినువులఁగా నేలిననేనమొదలారి ॥ నీవే ॥

దొరలై నయసురుల తుత్తుమురుసేసి జగ-
మిరవుగా నేలితి వేకరాజ్యమై
పరగుసూత్రవతీపతివై వేంకటవిభు-
సిరులపెన్నిధి నీవే నేనమొదలారి ॥ నీవే ॥ 255

పాడి

బాలులతో వీథులలోఁ బారాడువాఁడు
కోలలెత్తుక వుట్లు గొట్టీఁజుండీ ॥ పల్లవి ॥

నారికడపువక్కలు నానినసనగలు
చారపప్పఁ దేనెలు చక్కెరలును
పేరినేతులు నానబియ్యాలు నుట్ల నవే
చేరి యశోదబిడ్డకుఁ జెప్పేరుసుండీ ॥ బాలు ॥

౧. 'పతికి' రేకు. ౨ 'నిందటినినీ' పూ.ము.పా.

చక్కిలాలు నడుకులు ౧ సనిగెపప్పలును
చెక్కనమెత్తనితూఁటచెఱకులును
పెక్కువగా నుట్లలో బిందెల నించిన వవే
చక్కనెశోదబిడ్డకుఁ జాచేరునుండీ ॥ బాలు ॥

నువ్వులఁ జిటిబెల్లాలు నున్ననిచిమ్మిలులు
నువ్వుటిడియునుఁ జిన్నిమురుగులును
౨ యెవ్వారు వేంకటపతి కెఱగించ నారగించి
కివ్వకివ్వ నవ్వ నణఁకించీజుండీ ॥ బాలు ॥ 256

కన్నడగౌళ

౩ పుండు జీవుల కెల్లఁ బుట్టక మానదు
పుండు మాన మందువోయఁగదయ్య ॥ పల్లవి ॥

నెత్తురు నెమ్ములు నిండినపుంటికి
తిత్తిలో సోదించనేరా
నిత్తెమూ వేనీళ్లఁ గడిగినాను
ముత్తిలి పుబ్బు మానదేలయ్యా ॥ పుండు ॥

చల్లఁగూడు వెట్టి చల్లఁగా। పొత్తు-
లెల్లఁ బెట్టి బిగియించఁగాను
కల్లగాదు చీము గారు తొమ్మిదిగండ్ల
పిల్లలాఁ జాలఁ బెట్టెఁగదయ్యా ॥ పుండు ॥

ఆదినుండి పాకమైనది। యెవ్వ-
రేదిరో మొక మేరుపడదు
ఆదరించి వేంకటాధిప నీ వింక
సోదించి మానఁజూడఁగదయ్యా ॥ పుండు ॥ 257

---

౧. 'సనిగలు' యతిస్థానములోనుండుట గమనింపవలెను.
౨. 'యెవ్వరు' పూ.ము.పా. ౩. ఈపాటలో పూ.ము.పా. న "ప్రగ్రహ"చిహ్నాలు లేవు.

## సామంతం

భావమునఁ బరబ్రహ్మ మిదె
కైవసమై మాకడ చూడరో ॥పల్లవి॥

నీలమేఘ ముపనిషదర్థం బిదె
పాలుదొంగిలెడిబాలులలో
చాలు నదియ మాజన్మరోగముల-
చీల దివియ మముఁ జెలఁగించరో ॥భావ॥

తనియనివేదాంతరహస్యం బిదె
వానర గోపికలవుల్లపై
పనుపడి సకలాపజ్జాలంబుల-
పనులు దీర్చ మముఁ బాలించరో ॥భావ॥

భయములేనిపెనుఁబరమపదం బిదె
జయమగువేంకటశైలముపై
పయిపడుదురితపుఁబోఁజుల నుక్కున
లయముసేయ మము లాలించరో ॥భావ॥ 258

## సామంతం

నగధర నందగోప నరసింహా వో-
[౧]నగజవరద శ్రీ[౨]నారసింహ ॥పల్లవి॥

నరసింహా పరంజోతి నరసింహా వీర-
నరసింహా లక్ష్మీనారసింహా
నరసఖ బహుముఖ నారసింహా వో-
నరకాంతక జేజే నారసింహా ॥నగ॥

౧. నగజవరద = గజవరద. "మతంగజో గజో నాగః" అను నిఘంటువులోని- 'నాగ' శబ్దవ్యుత్పత్త్యర్థముగా 'నగజ' శబ్దప్రయోగము. ౨. 'నరసింహ' : 'నారసింహ' ఇత్యాదిగా రేకులలో.

నమో ౧నమో పుండరీకనారసింహ వో-
నమితసురాసురనారసింహా
నమకచమకహిత నారసింహా వో-
నముచిసూదనవంద్య నారసింహా ॥ నగ ॥

నవరసాలంకార నారసింహా వో-
నవనీతచోర శ్రీనారసింహ
నవగుణివేంకటనారసింహా వో-
నవమూర్తి మందెమునారసింహా ॥ నగ ॥ 259

పాడి

కదగనుటే సౌఖ్యముగాక యీ-
తదతాఁకుల నెందరు చనరిట్లా ॥ పల్లవి ॥

నిలిచినదొకటే నిజమని తెలిసిన-
తెలివే ఘన మింతియకాకా
కలకాలము చీఁకటి దవ్వుకొనెడి-
వలలభ్రమల నెవ్వరు వద రిట్లా ॥ కద ॥

పరహిత మిదియే పరమని తెలిసిన-
పరిపక్వమె సంపదగాకా
దురితవిధుల గొందుల సందులఁ బడి
ధరలోపల నెందరు చనరిట్లా ॥ కద ॥

ఘనుఁ డీతిరువేంకటపతియని కవి
కొనకెక్కుట తేఁకువగాకా
పనిమాలినయీపలులంపటముల
తనువు వేఁచు టెంతటిపని యిట్లా ॥ కద ॥ 260

౧. 'నమో పుండరీక' ఇది వ్యావహారిక సంధి.

43 రేకు ధన్నాసి

ఆదిమునులసిద్ధాంజనము
యేదెసఁ జూచిన నిదివో వీఁడే ॥ పల్లవి ॥

నగినవెలవిఁ బదు నాలుగుజగములు
మొగమునఁ జూపే మోహనము
నిగిడి యశోదకు నిధానంబై
పొగడొందీ గృహమున నిదె వీఁడే ॥ ఆది ॥

కనుదెరచిన నలుగడ నమృతము లటు
అనువునఁ గురిసీ నపారము
వనితలు నందవ్రజమునఁ జెలఁగఁగ
మనికికి నిరవై మలసీ వీఁడే ॥ ఆది ॥

పరమునకునుఁ దాఁ బరమై వెలసిన-
పరిపూర్ణ పరాత్పరుఁడు
సరుస రుక్మిణికి సత్యభామకును
వరుఁడగు వేంకటవరదుఁడు వీఁడే ॥ ఆది ॥ 261

సామంతం

నారాయణ నీనామము బుద్ధిఁ
జేరినాఁ జాలు సిరు లేమిటాఁతి ॥ పల్లవి ॥

ననుపైన(శ్రీ)విష్ణునామము। పేరు-
కొనఁగానే తేఁకువమీరఁగా
ఘనమైనపుణ్యాలు గలుగఁగా। తమ-
కనయముఁ బర మది యేమిటాఁతి ॥ నారా ॥

నలువైన శ్రీహరినామము మఱి(గ
దలఁచిననాబంధము లూడఁగా
యెలమి దీనిఁ జతియించినా। యీ-
కలుషములేల కలుగు నెవ్వరికి ॥ నారా ॥

వేంకటపతినామవిభవము। కర్మ-
పంకములెల్లఁ బరిమార్పఁగా
బింకమై తలఁపెడిప్రియులకు। యెందు-
నింక నీసుఖ మిది యేమిబ్రాఁతి ॥ నారా ॥ 262

ఆహిరి

మోహము విడుచుటే మోక్ష మది
దేహ మెఱుఁగుటే తెలివి నదే ॥ పల్లవి ॥

నవిచినతనజన్మముఁ గర్మముఁ దన-
పవియ నెఱుఁగుటే పరమ మది
తనకు విధినిషేధములుఁ బుణ్యముల-
ఘనత యెఱుఁగుటే కలిమి యది ॥ మోహ ॥

తలిఁదలిఁ బ్రేమపుతల్లిదండ్రులను
యెఱఁగవిదే కులహీన తది
చలులఁ బొరలి యాచారధర్మములు
మఱచివదే తనమలిన మది ॥ మోహ ॥

కమ్మరఁగమ్మరఁ గామభోగములు
నమ్మి తిరుగుటే నరక మది
నెమ్మది వేంకటనిలయునిదాసుల-
సొమ్మయి నిలుచుట సుకృత మది ॥ మోహ ॥ 263

## ముఖారి

శ్రీశో౽యం సుస్థిరో౽యం
కౌశికమఖరక్షకో౽యం ॥ పల్లవి ॥

నిగమవిదినిర్మలో౽యం
జగన్మోహనసతీపతి౧-
విగతభయో౽యం విజయసఖో౽యం
భృగుమునినా సంప్రీతో౽యం ॥ శ్రీశో ॥

సకలపతి శ్శాశ్వతో౽యం
శుకముఖమునిజనసులభో౽యం
ప్రకటబహుళశోభనాదికో౽యం
౨వికచరుక్మిణీవీక్షణో౽యం ॥ శ్రీశో ॥

సరసో౽యం పరిసరప్రియో౽యం
తిరువేంకటాధిపో౽యం
చిరంతనో౽యం చిదాత్మకో౽యం
శరణాగతవత్సలో౽యం ॥ శ్రీశో ॥ 264

## శుద్ధవసంతం

కిం ౩కరిష్యామి కిం కరోమి బహళ-
శంకాసమాధానజాడ్యం వహామి ॥ పల్లవి ॥

నారాయణం జగన్నాథం త్రిలోకైక-
పారాయణం భక్తపావనం
దూరీకరోమ్యహం ౪దురితదూరేణ సం-
సారసాగరమగ్నచంచలత్వేన ॥ కింక ॥

---

౧. 'పతిః' కావచ్చు. ౨. అర్థసమాసములు విచార్యములు ౩. 'కరుష్యామి' రేఫ. ౪. 'దురిత......లత్వేన' ఈభాగమున కర్తము విచార్యము.

తిరువేంకటాచలాధీశ్వరం కరిరాజ-
వరదం శరణాగతవత్సలం
పరమపురుషం కృపాభరణం న భజామి
మరణభవదేహాభిమానం వహామి ॥ కింక ॥ 265

శ్రీరాగం

ఆపన్నులపాలిదైవ మాతఁడే [౧]గతిఁ దక్క-
యేప్రొద్దును భజియించఁగ నితరుఁడు మరి [౨]కలఁడా ॥పల్లవి॥

నిరుపాధికనిజబంధుఁడు నిరతిశయానందుఁడు
కరివరదుఁ డితఁడేకాక ఘనుఁ డధికుఁడు గలఁడా ॥ఆప॥

సంతతగుణసంపన్నుఁడు సాధులకుఁ బ్రసన్నుఁడు
అంతర్యా మితఁడేకాక అధికుఁడు మరి కలఁడా ॥ఆప॥

పరమాత్ముఁడు పరమపురుషుఁడు పరికింపఁగఁ గృపాలుఁడు
తిరువేంకటవిభుఁడేకాక దేవుఁడు మరి కలఁడా ॥ఆప॥ 266

కురంజి-అటతాళం

[౩]మందరధర మధుసూదన
నందగోపనందనా ॥ పల్లవి ॥

నరసింహ గోవింద నవనీతానంద
హరిముకుంద నయనారవింద
కరివరద గరుడగమనరూప
గురుచాపా యదుకులదీపా ॥ మంద ॥

౧. 'మతిఁదక్క' లేక, 'గతిదక్క' ఉండవచ్చు.
౨. 'కలఁడ' అనియే అంతటా వ్రా.ము.పా.
౩. ఇది హ్రస్వదీర్ఘాంతమైనతెలుగుసంబోధనములతో కూడినది.

భవదూర భయహర పరిపూర్ణామృత
భవనపాలన సురపాలని
భువనభూషణ పరపురుష పురాతన
నవభోగా కరుణాయోగా ॥ మంద ॥

పంకజాసననుత భవ్యనిర్మలపాద-
పంకజ పరమ పరాత్పర
వేంకటశైలనివేశ శు-
భంకరా క్షేమంకరా ॥ మంద ॥ 267

44 రేకు లలిత

ఈ దేహవికారమునకు నేదియుఁ గడపల గానము
మోదమెరంగనిమోహము ముందర గననీదు ॥ పల్లవి ॥

నిత్యానిత్యవివేకము నీరసునకు నొనగూడదు
సత్యాలాపవిచారము ఁరగదు లోభికిని
హత్యావిరహితకర్మము అంటదు క్రూరాత్మునకును
ప్రత్యక్షంబగుపాపము పాయదు కష్టునకు ॥ ఈదే ॥

సతతానందవికాసము సంధించదు తామసునకు
గతకల్మషభావము దొరకదు వ్యసనికిని
జితకాముఁడు డా నవుటకు సిద్ధింపదు దుష్కర్మికి
అతులితగంభీరగుణం బలవడ దధమునకు ॥ ఈదే ॥

శ్రీవేంకటగిరివల్లభుసేవాతత్పరభావము-
౧ద్రోవ మహాలంపటులకు తోఁపదు తలఁపునకు
దేవోత్తముఁడగునీతనిదివ్యామృతమగునామము
సేవింపఁగ నితరులకును చిత్తం బొడఁబడదు ॥ ఈదే ॥ 268

౧. ద్రోవ=తత్పరమార్గము అని అర్థము కావచ్చు.

### శ్రీరాగం

౧నమో నారాయణాయ
నారాయణాయ నగుణబ్రహ్మణే సర్వ-
పారాయణాయ శోభనమూర్తయే నమో ॥పల్లవి॥

నిత్యాయ విబుధసంస్తుత్యాయ నిత్యాధి-
పత్యాయ మునిగణ౨ప్రత్యయాయ
సత్యాయ ప్రత్యక్షాయ ౩సన్మానసాం-
గత్యాయ జగదవనకృత్యాయ తే నమో ॥నమో॥

అక్రమోద్ధతబాహావిక్రమాతిక్రాంత-
శుక్రశిష్యోన్మూలనక్రమాయ
శక్రాదిగీర్వాణవక్రభయభంగని-
ర్వక్రాయ నిహతారిచక్రాయ తే నమో ॥నమో॥

అక్షరాయాతినిరపేక్షాయ పుండరీ-
కాక్షాయ శ్రీవత్సలక్షణాయ
అక్షీణవిజ్ఞానదక్షయోగీంద్రసం-
రక్షానుకంపాకటాక్షాయ తే నమో ॥నమో॥

కరిరాజవరదాయ కౌస్తుభాభరణాయ
మురవైరిణే జగన్మోహనాయ
తరుణేందుకోటీరతరుణీ౪మనస్తోత్ర-
పరితోషచిత్తాయ పరమాయ తే నమో ॥నమో॥

---

౧. చరణాంతములందు అంతటా ॥నారా॥ అనియే పూ.ము.పా. పల్లవిప్రారంభము 'నమో'. పాటకదవట "నారాయణాయ" పదము పూ.ము.పా.లో లేదు. పల్లవిలో 'మ' ప్రాస లేదు. 'నారాయణాయ నమో' కు బదులు,'నమో నారాయణాయ' పఠించదేమో? లేక ననుసరించి చరణాంతములందు 'నమో' గుర్తించితిని. పల్లవిమొదటితునుక పాటకదవట అనూచ్చారితమైనట్లు ఉన్నది. ౨. 'ప్రత్యాయా' లేక. ౩. 'సన్మానసం। గత్యాయ' లేక. ౪. 'మనస్తోత్ర' లేక.

పాత్రదానోత్సవప్రథిత వేంకటరాయ౧
ధాత్రీశకామితార్థప్రదాయ
గోత్రభిన్మణిరుచిరగాత్రాయ రవిచంద్ర-
నేత్రాయ శేషాద్రినిలయాయ తే నమో నారాయణాయ॥నమో॥269

## కన్నడ గౌళ

నీమహత్త్వంబు లోనికిఁ వెలుపలికిఁ గప్పి
కామింప నిట్టిదని కానరా దటుగాన ॥ పల్లవి ॥

నిండి యిన్నిటిలోన నీవు గలవని భ్రాంతి-
నుండుదువుగాని నీ వొకటియునుఁ గావు
దండిగలగిరి ప్రతిధ్వని దోచుఁగాని యది
కొండలోపల లేదు కొండయునుఁ గాదు ॥ నీమ ॥

బలసి యిన్నిటిలోపలనుఁ జైతన్యమై
మెలఁగుదువుగాని యేమిట నీవు లేవు
పలుదెరఁగులై నదర్పణమునం దొకనీడ
వొలయుఁగా కందు దలపోయ నది లేదు ॥ నీమ ॥

వుడుగ కన్నిటిలోన నుండుటయు లేదు నీ-
వుడివోయి యందుండకుండుటయు లేదు
చెడనితేజముగాన శ్రీవేంకటేశ నీ-
వొదవు పరిపూర్ణమై వొలువొందుఁగాన ॥ నీమ ॥ 270

## మాళవి

అది నాయపరాధ మిది నాయపరాధ-
మదియు నిదియు నాయపరాధము ॥ పల్లవి ॥

నెరయ రూపములెల్ల నీరూపమేకా-
నరయనియది నాయపరాధము
పరిపూర్ణుఁడగునిన్నుఁ బరిచ్ఛిన్నునిఁగా-
నరయుట యది నాయపరాధము ॥ అది ॥

---

౧. ఇది పంబోధనము?

జీవాత్మవిఁగాఁ జింతింపఁ దలఁచుట
యావంక నది నాయపరాధము
సేవించి విను నాత్మఁ జింతింపకుండుట
ఆవల విది నాయపరాధము ॥ అది ॥

యీదెరఁగక వేంకటేశుఁడ విసుఁ గొవి-
యాడుట యది నాయపరాధము
యేడఁ జూచిన నాయెదుర నుండఁగ విన్ను-
నాడనీడ వెదకు టపరాధము ॥ అది ॥ 271

కన్నడగౌళ

సతతవిరక్తుఁడు సంసారి గాఁడు
రతిసమ్మదుఁడు విరక్తుఁడు నితఁడె ॥ పల్లవి ॥

నిత్యుఁడై నవాఁడు నిఖిలలోకములఁ-
బ్రత్యక్షవిభవసంపన్నుఁడు గాఁడు
నిత్యుఁడు నితఁడే నిరుపమానుఁడై న-
ప్రత్యక్షవిభవసంపన్నుఁ డితఁడె ॥ సత ॥

యోగియైనవాఁడు వొనర నేకాలము
భోగియై భోగిపై భోగింపలేఁడు
యోగియు నితఁడే వుడుగక భోగిపై
౧ భోగించునటువంటిపురుషుండు నితఁడె ॥ సత ॥

దేవుడై నవాఁడుఁ దెలుప లోకముల
దేవతారాధ్యుఁడై దీపింపలేఁడు
దేవుఁడు నితఁడే దివిజవంద్యుఁడై న-
శ్రీవేంకటగిరిదేవుం డితఁడె ॥ సత ॥ 272

౧. 'భోగించి' రేకు.

45 రేకు

వరాళి

ఎచ్చోటి కేఁగిన యెప్పుడూఁ దమ్మలోని-
మచ్చిక పెనుఁదెవులు మానకపోయె ॥ పల్లవి ॥

పాయపుసతులగుబ్బలపెదపొట్లాల
కాయము వడి నొత్తి కాఁచఁగను
రాయిడిచే ఘనమాయఁగాని లోని-
మాయపుపెనుఁదెవులు మానకపోయె ॥ ఎచ్చో ॥

అతివలమోహపుటధరామృతములు
యితవుగ నోరి కందియ్యఁగను
అతిమోహమే ఘనమాయఁగాని లోని-
మతకరిపెనుఁదెవులు మానకపోయె ॥ ఎచ్చో ॥

తరుణులమేనిమెత్తనిపరపులమీఁద-
నిరవుగ నిటు సుఖియించఁగను
తిరువేంకటాచలాధీశుకృపచేఁగాని
మరుచేతిపెనుఁదెవులు మానకపోయె ॥ ఎచ్చో ॥ 273

మలహరి

పండియుఁ బండదు చిత్తము పరిభవ మెడయదు కాంక్షల
యెందలనే కాఁగితి మిఁక నేలాగోకాని ॥ పల్లవి ॥

పదిగోట్లుజన్మంబులఁ బాయనికర్మపుఁబాట్లు
వదలక వాక[౧]నిమిషములో వడిఁ దీరుచు నితఁడు
చెదరనినిజదాసులకును శ్రీహరి, మా కిపు డంతక[౩]
హృదయము నిలువదు [౨]చంచల మేలాగోకాని ॥ పండి ॥

౧. 'విషయములో' వ్రా.ముప్రా. ౩. అంతక=అంతవరకు కావచ్చు.
౨. 'చెంచెల' రేకు.

[౧]కూపపుబహునరకంబుల కోట్లసంఖ్యలఁ బొరలేటి-
పాపము వొకనిమిషములోఁ బాపఁగఁగలఁ డితఁడు
కాపాడఁగఁ దలచిన[౨]యీకమలాపతి, నే మీతని-
యేపునఁ గని మనలే మిఁక నేలాగోకావి ॥ పంది ॥

జడిగొని యెన్నఁడు బాయనిసంసారపుబంధంబుల
విడుమని వొకనిమిషములో విడిపించును యితఁడు
కడుఁగొలిచినవారికి వేంకటపతి, నే మీతని-
నెడయక కొలువఁగలేమిఁక నేలాగోకావి ॥ పంది ॥ 274

వరాళి

వాడలవాడలవెంట వాఁడివో వాఁ[౩]డివో
నీడనుండి చీరలమ్మే నేఁతబేహారి ॥ పల్లవి ॥

పంచభూతములనెడిపలువన్నెనూలు
చంచలపుగంజి వోసి చరిసేసి
కొంచెపుకండెలనూలిగుణముల నేసి
మంచిమంచిచీరలమ్మేమారుబేహారి ॥ వాడ ॥

మటమాయములఁ దనమగువ పసిఁడినీరు
చిటిపొటియలుకలఁ జిలికించఁగా
కుటిలంపుఁజేఁతలు కుచ్చులుగాఁ గట్టి
పటవాళిచీరలమ్మేబలుబేహారి ॥ వాడ ॥

మచ్చికకర్మమనేటిమైలసంతలలోన
వెచ్చపుకర్మధనము వెలువచేసి
పచ్చడాలుగాఁ గుట్టి బలువేంకటపతి
ఇచ్చకొలఁదుల నమ్మే ఇంటిబేహారి ॥ వాడ ॥ 275

---

౧. 'బహునరకకూపంబులకోట్లు' అనుట సహజము. ఈ వింతసమాసములు ఈ వాఙ్మయమున గలవు. ౨. 'యాకమలా' పూ.ము.పా. ౩. 'డెవో' పూ.ము.పా. 'వాడు + ఇగో'కు వ్యావహారికము. ఇట్టివి ఈ వాఙ్మయమున గలవు. చూః 279 పాట. ౪. 'విఱువ' పూ.ము.పా.

సామంతం

తొక్కనిచోట్లు దొక్కెడిమనసు
యెక్కడ గతిలే దింక[౧]నో తెరువు ॥పల్లవి॥

పాపము వాయదు పైపై మనసున
కోపము దీరదు కొంతైనా
దీపనబాధయుఁ దీర దిన్నియును
యేపునఁ బెనఁగొనె నింకనో తెరువు ॥తొక్క॥

[౨]యెవ్వనమదమును నెడయదు కోరికె
కొవ్వును నణఁగదు కొంతైనా
రవ్వగుమమకారముఁ బెడఁబాయదు
యెవ్విధియును లే దింకనో తెరువు ॥తొక్క॥

వెఱపును విడువదు వెడమాయలఁబడి
కొఱఁతయుఁ దీరదు కొంతైనా
తెఱఁ గొసఁగేటిశ్రీతిరువేంకటపతి-
నెఱిఁగినెఱఁగలే మింకనో తెరువు ॥తొక్క॥ 276

సాళంగనాట

ఎట్టివారికినెల్ల నిట్టికర్మములు మా-
[౩]యెట్టివారికి నింక నేది తోవయ్య ॥పల్లవి॥

పాముఁజంపినయట్టిపాతకమునఁ బెద్ద-
పాముమీఁద నీకుఁ బవళించవలసె
కోమలిఁజంపినకొఱఁతవల్ల నొక్క-
[౪]కోమలి నెదఁ బెట్టుకొని యుండవలసె ॥ఎట్టి॥

---

౧. 'ఓతెరువు' వంటోదవమా? 'తెరువా' కావలె. ఇంకనో తెరువు=ఇంకానా మనకు త్రోవ? అని కావచ్చు. ౨. 'యవ్వన' పూ ము.పా. యతిభంగము. 'యెడయ' లోని యకారమునకు గూర్చిరేమో? ౩. 'యిట్టి' పూ.ము.పా. 'మాయట్టి' అనుదానికి 'మాయెట్టి' అను వ్యావహారికరూపము ఈ వాఙ్మయమున గలదు. ౪. 'గోమలి' పూ.ము.పా.

బండివిఱిచినట్టిపాతకమునఁ బెద్ద-
బండివోయిఁడవై పనిసేయవలసె
కొండవెతికినట్టిగుణమునఁ దిరుమల¹-
కొండమీఁద నీకుఁ గూచుండవలసె ॥ ఎట్టి ॥ 277

ముఖారి

అన్నిచోట్లఁ బరమాత్మ నీవు
యిన్నిరూపుల భ్రమయింతువుగా ॥ పల్లవి ॥

పాలజలనిధి నుండి బదరీవనాన నుండి
ఆలయమై గయలోఁ బ్రయాగ నుండి
భూలోకనిధివై పురుషోత్తమాన నుండి
వేలసంఖ్యలరూపై విచ్చేతుగా ॥ అన్ని ॥

వుత్తరమధురలో నయోధ్యలోపల నుండి
సత్తైనసందవ్రజాన నుండి
చిత్తగించి పంచవటి సింహాద్రిలోన నుండి
వత్తుగా లోకములు పావనము సేయఁగను ॥ అన్ని ॥

కైవల్యమున నుండి కమలజలోకాన
మోవఁగ శ్రీరంగమున నుండి
యీవల నావల నుండి యీవేంకటాద్రిపై
నీవే నీవే వచ్చి నెలకొంటిగా ॥ అన్ని ॥ 278

సామంతం

మాయపుదనుజులమదవైరి కపి-
రాయఁడు ²వీఁడివో రామునిబంటు ॥ పల్లవి ॥

---

౧ 'తిరుమలకొండ' గూడా 'వేంకటేశ' ముద్రయేనేమో ! ౨. 'వీఁడెవో' పూ.ము.పా. చూ: 275 పాట.

పెట్టినజంగయు పెంపుమిగుల మొలఁ
గట్టినకానెయు గర్వమున
నిట్టనిలిచి పూనినచేత సడిమి -
దిట్ట పీఁడువో దేవునిబంటు ॥ మాయ ॥

నవ్వుచు లంకానగరపుదనుజుల-
కొవ్వణఁచినకపికుంజరుఁడు
ముయ్వురువేల్పుల మొదలిభూతియగు-
రవ్వగు సీతారమణునిబంటు ॥ మాయ ॥

పంకజసంభవుపట్టముగట్టను
వుంకించిన తనవాదయనిచే
వొంకపుకలశాపురహనుమంతుఁడు
వేంకటగమణునివేడుకబంటు ॥ మాయ ॥ 279

46 రేకు శంకరాభరణం

పరుసము సోఁకియు బ్రదుకవద్దా
తిరిగి కర్మము లింక తీదీపులా ॥ పల్లవి ॥

పదిగాలువడియున్న ప్రాణాచారముల-
పదఁతుల నధములఁ బాలించితి
యిడుమలఁ బెడఁబాప నింకనేల తెగి కొంక
౧గడిచీటిచ్చియు నింకఁ గడ మున్నదా ॥ పరు ॥

మితిలేనిధనములు మెరసి కానుకగొని
అతిపుణ్యు లిందరి నలర్చించితి
ధృతిహీనులకునెల్ల దిక్కయి కాతువుగాక
వ్రతముచెల్లిన నింక వట్టిగట్లా ॥ పరు ॥

---

౧. 'గడియించి తెచ్చియు' పూ. ము. పా.

పాలించి నావిన్నపమున వేంకటరాయ
లాలించితివి నే నీలలనఁగానా
యీలాగుననె లోకమింతాఁ గాతువుగాక
పాలుదాగినమీఁదఁ బైతుడుపులా ॥ పరు ॥ 280

## శ్రీరాగం

భాలనేత్రానలప్రబలవిద్యుల్లతా-
కేలీవిహార లక్ష్మీనారసింహా ॥ పల్లవి ॥

ప్రళయమారుతఘోరభస్త్రికా[1]పూత్కార-
లలితనిశ్వాసడోలారచనయా
కులశైలకుంభినీకుముదహితరవిగగన-
చలనవిధినిపుణ నిశ్చలనారసింహా ॥ భాల ॥

వివరఘనవదనదుర్విధహసననిష్ఠ్యూత-
లవదివ్య[2]వరుషలాలాఘటనయా
వివిధజంతువ్రాతభువన[3]మగ్నికరణ
నవనవప్రియ[4] గుణార్ణవనారసింహా ॥ భాల ॥

దారుణోజ్జ్వలధగద్ధగితదంష్ట్రానలవి-
కారస్ఫులింగసంగక్రీడయా
వైరిదానవఘోరవంశభస్మీకరణ-
కారణ ప్రకటవేంకటనారసింహా ॥ భాల ॥ 281

## కన్నడగౌళ

ఇంత సేసెఁటో దైవ మింతలోననే అయ్యో
సంతపాకలంజఁ దెచ్చి సన్యాసిఁ జేసె ॥ పల్లవి ॥

---

1. 'ఘూత్కార' రేకు 2. 'ప్రత్న-పురాతనః;మాత్న-మాతన' శబ్దములవలె 'వర్ష-వరుష' శబ్దములా? 3. 'మగ్నికరణ' పూ.ము.పా. 'అగ్ని' శబ్దమునకు, 'అగ్నిసాత్' వరకు అర్థము చెప్పుకొని 'అగ్నికరణ' ప్రయోగించినట్లున్నది. నాయీఊహకు పై చరణములోని 'భస్మీకరణ' ప్రయోగముకూడ ఆధారము. 4. 'వివిధజంతు....ప్రియ, వరకుగల-భాగము అంత సుఘటితార్థము కాదు.

పరిగెలేరేటివానిఁ బట్టపురాజుఁగా
నిరతభోగము లిచ్చి నిలిపినట్లు
ధరలోన నతిపాతకుని నన్ను నిట్లు
అరయ నిత్తడిఁ దెచ్చి యపరంజిఁ జేసె ॥ ఇంత ॥

కుక్కలవండుకతినే కులహీనునిఁ దెచ్చి
వెక్కసపుఁబాఁపనిఁ గావించినయట్లు
దిక్కులెఱఁగఁగఁ గష్టదేహిని నన్నుఁ దెచ్చి
గక్కనఁ దెలుకపిండి కస్తూరి సేసె ॥ ఇంత ॥

చెడుగైనదోమఁ దెచ్చి సింహపుఁగొదమఁగా
బెడిదంపుఁబ్రేమతోడఁ బెంచినయట్లు
కడునధముని వేంకటపతి నను నిటు
చిడిపిరాయి దెచ్చి చింతామణి సేసె ॥ ఇంత ॥ 282

నాట

మానఁ దెన్నఁడు శరీరి దు-
ర్మానబోధితుఁడుగాన ॥ పల్లవి ॥

పంచభూతవికారంబులు
పంచేంద్రియములూ
పంచమహాపాతకములకును
పంచివేసినవిగాన ॥ మానఁ ॥

త్రైగుణ్యవికారంబులు
త్రైగుణ్యపుఁదనువులు
శ్రీగురుఁడగుశ్రీవేంకటపతి-
భోగయోగ్యములుగాన ॥ మానఁ ॥ 283

శ్రీరాగం

ఎన్నిబాధలఁ బెట్టి యేఁచెదవు నీవింక నెంతకాలముదాఁకఁ గర్మమా
మన్నించుమనుచు నీమఱఁగు చొచ్చితిమి మా మాటాలకించ వో-
కర్మమా ॥ పల్లవి ॥

ప్రతిలేనిదురితములపాలు సేయక నన్నుఁ బాలించవైతి వోకర్మమా
తతితోడ నాత్మపరితాపంబుతోడుతను తగులేల సేసి తోకర్మమా
జితకాములకుఁగాని చేతికిని లోనయి చిక్క వేకాలంబు కర్మమా
మతిహీనులైనట్టిమాకు నొకపరిపాటిమార్గంబు చూప వో-
కర్మమా ॥ ఎన్ని ॥

ఆవలనియెడితాళ్ల నంటగట్టుక విధికి నప్పగించితివిగదె కర్మమా
వాసి విడిచితిమి నీవారమైతిమి మమ్ము వన్నెచెడనీకు వోకర్మమా
కాసుకునుఁగొరగావిగతిలేనిపనికిఁగా కాలూఁదనీవేల కర్మమా
౧వోసరించొకమారు వొయ్యనే వొకరీతి నొల్లనవి తలఁగుమీ
కర్మమా ॥ ఎన్ని ॥

తిరువేంకటాచలాధిపునిమాయలచేత దెసలఁదిరిగినయట్టికర్మమా
హరిదాసులగువారి నాదరింతువుగాక అంత నొప్పింతువా కర్మమా
వరుస నేనుగమీఁదవాని సున్నం బడుగవచ్చునా నీకిట్లఁ గర్మమా
పరమపురుషోత్తమునిభ్రమతఁబడి నీవిట్ల బట్టబయలైతిగా
కర్మమా ॥ ఎన్ని ॥ 284

దేవగాంధారి

ఇన్ని నేతలకు నిది యొకటే
కన్నా మ్మన సిది కానదుగాని ॥ పల్లవి ॥

---

౧. ఓసరించి+ఒక మారు.

పాతకకోట్లు భవములు భస్మీ-
భూతము సేయఁగఁ బొడవొకటే
శ్రీతరుణీపతిచింత, నిజముగా
యేతరి చిత్తం బెఱఁగదుగాని ॥ ఇన్ని ॥

మరణభయంబులు మదములు మలిసీ-
కరణము సేయఁగఁగల దొకటే
హరినామామృత, మందుమీఁది రతి
నిరతము నా కిది నిలువదుగాని ॥ ఇన్ని ॥

కుటిలములును దుర్గుణములునుఁ దృణీ-
కృతములు సేయఁగ గురుతొకటే
పతియగు వేంకటపతి సేవారతి,
గతియని మతి గని కానదుగాని ॥ ఇన్ని ॥ 285

47 రేకు ముఖారి

ఏమీ నెఱఁగనినా కేడపుణ్యము
తామసుండఁజుమ్మీ ముందరనున్న దైవమా ॥ పల్లవి ॥

పాతకపుఁజేతులనే పట్టి నిన్నుఁ బూజించు-
ఘాతుకుఁడ నాకు నెక్కడిపుణ్యము
చేతనముఁ బోదిసేయుచిత్తము నీదేకాన
రాతిబొమ్మఁజుమ్మీ భారము నీది దైవమా ॥ ఏమీ ॥

పూనినయెంగిలినోర నొప్పగునిన్నుఁ బొగడు-
హీనజంతువునకు నా కేఁటిపుణ్యము
తేనెవూసి నీ విట్లాఁ దిప్పఁగానే తిరిగేటి-
మానిబొమ్మఁజుమ్మీ నామతిలోనిదైవమా ॥ ఏమీ ॥

జాలిఁబడి సంసారజలధిలో మునిఁగేటి-
కూళఁడ నాకేఁటితేఁకువపుణ్యము
పాలువోసిపెంచిననాపాలివేంకటేశ నే
౧తోలిబొమ్మఁజుమ్మీ కాతువుగాని దైవమా ॥ ఏమి ॥ 286

దేవగాంధారి

భారమైనవేఁపమాను పాలువోసి పెంచినాను
తీరనిచేఁదేకాక తియ్యనుండీనా ॥ పల్లవి ॥

పాయఁదీసి కుక్కతోఁక బద్దలువెట్టి బిగిసి
చాయ కెంతగట్టినాను చక్కనుండీనా
కాయపువికార మిది కలకాలముఁ జెప్పినా
పోయినపోకలేకాక బుద్ధి వినీనా ॥ భార ॥

ముంచిముంచి నీటిలోన మూల నానఁబెట్టుకొన్నా
మించినగొడ్డలి నేఁడు మెత్తనయ్యీనా
పంచమహాపాతకాలబారిఁబడ్డచిత్త మిది
దంచిదంచిచెప్పినాను తాఁకి వంగీనా ॥ భార ॥

కూరిమితోఁ దేలుఁ దెచ్చి కోకలోనబెట్టుకొన్నా
సారెసారెఁ గుట్టుగాక చక్కనుండీనా
వేరులేనిమహిమలవేంకటవిభునికృప
ఘోరమైనఆస మేలుకోర నోఁకీనా ॥ భార ॥ 287

భూపాళం

ఆకాశ మడ్డమా అవ్వలయు నడ్డమా
శ్రీకాంతుభజియించుసేవకులకు ॥ పల్లవి ॥

౧. తోలుబొమ్మకావచ్చు. 'తోలు' ఔపవిభక్తికమా ?

పాతాళ మద్దమా బలిమథనుదాసులకు
భూతలం బద్దమా పుణ్యులకును
నేతుకైలాసములు చిరభూము లిన్నియును
సైత్రోవలట పరమభాగవతులకును ॥ఆకా॥

అమరావతద్దమా హరిదాసులకు మహా-
తిమిరంబు లద్దమా దివ్యులకును
కమలాసనునిలోకం బదియు నద్దమా
విమలాత్ములై వెలుఁగువిష్ణుదాసులకు ॥ఆకా॥

పరమపద మద్దమా ౧బ్రహ్మాండధరుఁడైన-
ధర వేంకటేశ్వరునిదాసులకును
యిరవైనలోకముల విన్నిటా భోగించి
సరుసలను విహరించువరవైష్ణవులకు ॥ఆకా॥ 288

దేవగాంధారి

ఆదిదేవ పరమాతుమా
వేదవేదాంతవేద్య నమో నమో ॥పల్లవి॥

పరాత్పరా భక్తభవభంజనా
చరాచరలోకజనక నమో నమో ॥ఆది॥

గదాధరా వేంకటగిరినిలయా
సదానంద ప్రసన్న నమో నమో ॥ఆది॥ 289

భైరవి

హరిఁ గొలిచియు మరీ సపరములా
తిరముగ సతనినే తెలియుటగాకా ॥పల్లవి॥

౧. 'బ్రహ్మాండధరుఁడైనవేంకటేశ్వరుఁడు' అను సమాసమధ్యమున 'ధర' శబ్దప్రయోగము వింత. 'ధరలోనివేంకటేశ్వరుఁడు' అని ముందు సమసించి, తరువాత 'బ్రహ్మాండధరుఁడైన' అనుభాగముతో సమసింపవలెనేమో. చూ: ౩౩౬ పాట.

పంకజనాభునిపాదములు దలఁచి
యింకా మరియొకయితరములా
అంకెల నతనినే అతనిదాసులనే
కొంకక నిజముగఁ గొలుచుటగాకా ॥ హరి ॥

పన్నగశయనునిబంట్లకు బంటై
కొన్నిటిపై మరి కోరికెలా
యిన్నికోరికలు యిదియే తనకని
కొన్నదికోలై కోరుటగాకా ॥ హరి ॥

వీనుల వేంకటవిభునామామృత-
మూనిన మతి మరియును రుచులా
తేనెలుగారెడితీపు లతనినుతి
నానారుచులై ననుచుటగాకా ॥ హరి ॥ 290

లలిత

దైవమా పరదైవమా
యీవగంతలు నాకు నెట్టు దెచ్చేవో ॥ పల్లవి ॥

పాపకర్మునిఁ దెచ్చి పరమియ్యఁదలఁచిన
మేపులకే పోక మెయికొనీనా
తీపులు రూపులఁ దివిరి ¹నావెనువెంట-
నేపొద్దు నీ వేఁడఁ దెచ్చేవో ॥ దైవ ॥

అధమాధమునిఁ దెచ్చి యధికుని జేసేనంటే
విధివిషేధములు విపరించునా
విధివిధానములు విచ్చవిచ్చలఁ బెక్కు-
విధముల నెటువలె వెదచల్లెదవో ॥ దైవ ॥

౧. 'నావెంట' పూ.ము.పా. మాత్రాభంగము.

అతికష్టుఁడగునాకు నలవిగానియీయా-
మత మొసఁగిన నేను మరిగేనా
ప్రతిలేనివేంకటపతి నీదునామా-
మృత మిచ్చి నను నీవే మెరయింతుగాక ॥దైవ॥ 291

భూపాళం

ఏకులజుఁ డేమి యెవ్వఁడైన నేమి
ఆకడ నాఁతడె హరి నెఱిఁగినవాఁడు ॥పల్లవి॥

పరగినసత్యసంపన్నుఁడైనవాఁడే
పరనిందసేయఁ దత్పరుఁడుగానివాఁడు
అరుదైనభూతదయానిధియగువాఁడే
పరులుదానేయని భావించువాఁడు ॥ఏకు॥

నిర్మలుఁడై యాత్మనియతి గలుగువాఁడే
ధర్మతత్పరబుద్ధిఁ దగిలినవాఁడు
కర్మమార్గములు గడవనివాఁడే
మర్మమై హరిభక్తి మఱవనివాఁడు ॥ఏకు॥

జగతిపై హితముగాఁ జరియించువాఁడే
పగలేక మతిలోన బ్రదికినవాఁడు
తెగి సకలము నాత్మఁ దెలిసినవాఁడే
తగిలి వేంకటేశుదాసుఁడయినవాఁడు ॥ఏకు॥ 292

48 రేకు ముఖారి

సేవింతురా యితనిఁ జెలఁగి పరులిట్లనే
కావించె మమ్ము నెక్కడిదైవ మితఁడు ॥పల్లవి॥

పాలచవి యితఁడెఱుఁగు పాలఁ బవళించ గో-
పాలుఁడని నే మితని భజియించఁగా
పాలుపడి తల్లిదనుఁబాలుసహితంబు నే-
కాలమునుఁ బాపె నెక్కడిదైవ మితఁడు ॥ సేవిం ॥

పుట్టింపఁ దానె మఱి పురుషోత్తముఁడు మంచి-
పుట్టు వొసగిననుచుఁ బూజించఁగా
పట్టుకొని మముఁ దెచ్చి బలిమిఁ బుట్టువులెల్లఁ
గట్టిపెట్టించె నెక్కడిదైవ మితఁడు ॥ సేవిం ॥

కర్మకర్తారుఁడని కడలేనిపుణ్యముల-
కర్మఫలములు దనకుఁ గైకొలుపఁగా
కర్మగతిఁ దెచ్చి వేంకటవిభుఁడు మావుభయ-
కర్మములఁ జెరిచె నెక్కడిదైవ మితఁడు ॥ సేవిం ॥ 293

ముఖారి

అరిదినేఁతలే చేసి తల్లాడ విల్లాడ
సరిలేక వుండితివి జలరాశికాడ ॥ పల్లవి ॥

పొలియఁ [1]దీర్చితి వొకతిఁ బురిఁటిమంచముకాడ
నలఁచితి వొకని గగనంబుకాడ
బలిమిఁ దన్నితి వొకని బండిపోతులకాడఁ
దులిమితివి యేడుగురఁ [2]దోలి మందకాడ ॥ అరి ॥

తడవి మోదితి వొకని తాటిమాఁకులకాడ-
నడిచితివి వొకనిఁ బేయలకాడను
పిడిచివేసితి వొకని బృందావనముకాడ
వాడిసితివి వొకని నావులమందకాడ ॥ అరి ॥

౧. 'దీర్చితి' వ్రా.ము.ప్ర. 'పీల్చు' ధాతువునకు 'పీఁచు' అనియు వ్యవహారము గలదు. ౨. 'దొలి' వ్రా.ము.ప్ర.

పటపటన దిక్కులు పగుల బగతులఁ దునిమి
నటియించితివి మామనగరికాడ
కుటిలబహుదైత్యాంతకుఁడవు వేంకటరాయ
పుటమెగసితి జగంబులయింటికాడ ॥ అరి ॥ 294

## పాడి

బలువగుఁ దనరూపము చూపెన్
కలదింతయుఁ దనఘన తెఱఁగించెన్ ॥ పల్లవి ॥

౧పాండవరక్షణపరుఁడై నరునకు
నండనే తెలిపె మహామహిమ
దండి విడిచి తనదయతో నర్జునుఁ-
డుండఁగ మగటిమి నొడఁబడఁ బలికె ॥ బలు ॥

మగుడఁగ కులధర్మములుఁ బుణ్యములు
తెగి పార్థున కుపదేశించెన్
నగుచు నతనితో నానాగతులను
నిగమమునియమము నిజ మెఱిఁగించెన్ ॥ బలు ॥

వెరవుమిగుల నావిజయునిమనుమని
పరీక్షిత్తుఁ దగఁ బ్రదికించెన్
తిరువేంకటగిరిదేవుఁడు దానై
గరిమల భారతకథ గలిగించెన్ ॥ బలు ॥ 295

## సామంతం

బలువగుకర్మము లివివో జీవులప్రారబ్ధంబులు సంచితంబులును
బలిసి తీర వివి పెరుగనేకాని బ్రహ్మలబహుకల్పంబులదాఁక ॥ పల్లవి ॥

---

౧. 'పాండమరక్షక' రేకు.

పాయవిజన్మంబులకర్మంబులు పాయక జీవులప్రారబ్ధములై
యేయెడఁజూచిన నెదిటికొలుచులై[౧]యిచ్చల నిటు భుజియించఁగను
కాయపుఁబెడతటిగండఁడు విధి,దనుఁగడతేర్చిన తనకడకర్మములు
పోయి సంచితంబులఁ గలసిన, నవి పొదలుచుఁ గొండలపొడవై
పెరుగు ॥ బలు ॥

పొదలి సంచితంబులు వడిఁబెరుగను పొలియును
జీవునిపుణ్యముఁ జాలక
యెదిగినపుణ్యం బిగురును కాఁగినయినుముమీఁదిజలములవలెను;
పదిలములై కడుఁబాపకర్మములే బరువై పరగఁగఁ బ్రాణికి నెన్నఁడు
తుదయు మొదలు నెందును లేక, వడిఁ దొలఁగక భవములతోడవై
తిరుగు ॥ బలు ॥

తలఁపులో[౨] నవయఁదలఁచినజంతువు, కలుషహరుఁడు-
వేంకటగిరిపతి దను-
దలఁచుభాగ్య మాత్మకు నొసగినఁ, జిత్తము పరిపక్వంబై యెపుడు
జలజోదరుఁదలఁచఁగఁబ్రారబ్ధంబులుసంచితంబులుఁ బొలిసి పుణ్యులై
చెలువగునిత్యానందపదంబునఁ జెలఁగి సుఖించగఁ జేరుదు రపుడు
॥ బలు ॥ 296

భైరవి

చాల నొవ్వి సేయునట్టిజన్మమేమి మరణమేమి
మాలుగలపి దొరతనంబు మాన్పుటింత చాలదా ॥ పల్లవి ॥

పుడమిఁ బాపకర్మమేమి పుణ్యకర్మమేమి తనకు
కడపరానిబంధములకుఁ గారణంబులైనవి
యెడపకున్న పసిఁడిసంకెలేసు యినుపసంకెలేమి
మెడకుఁ దగిలియుండి యెపుడు మీఁదుచూడరానివి ॥ చాల ॥

---

౧. "యిచ్చట నిటు భజి" పూ.ము.పా. ౨. 'తలఁపులో మనుపఁదలఁచిన' కావచ్చు. 'స్వామి తనమనసులో కాపాడ దలచినప్రాణివి' అని అర్థము కావచ్చు.

చలముకొన్న ఆపదేమి సంపదేమి యెపుడుఁ దనకు
అలమిపట్టి దుఃఖములకు నప్పగించినట్టిది
యెలమిఁ బసిఁడిగుదియయేమి యినుపగుదియయేమి తనకు
ములుగ ములుగఁ దొలితొలి మోఁదు టింత చాలదా ॥ చాల ॥

కర్మియైనయేమి వికృతకర్మియైననేమి దనకు
కర్మఫలముమీఁదకాంక్ష గలుగు టింత చాలదా
మర్మమెరిఁగి వేంకటేశుమహిమలనుచుఁ దెలిపినట్టి-
నిర్మలాత్మ కిహముఁ బరము నేఁడు గలిగెఁ జాలదా
॥చాల॥ 297

49 రేకు కన్నడగౌళ

కాలాంతకుఁడనువేఁటకాఁ డెప్పుడుఁ దిరిగాడును
కాలంబనియెడితీవ్రపుగాలివెర వెరిఁగి ॥ పల్లవి ॥

పరమపదంబను తేనికి పసిగొనునరమృగములకును ను
తరమిడి, సంసారపుటోఁదములనె యాఁగించి,
పురవడిఁ జేసినకర్మపుటురులు దరిద్రంబనువల
వొరపుగ ౧మాయనుబోఁగులు వొకవెరవున వేసీ ॥ కాలాం ॥

కదుముకవచ్చేటిబలురోగపుఁగుక్కల నుసికొలిపి,
వదలక ముదిసినముదిమే వాకట్టుగఁ గట్టి,
పొదలుచు మృత్యువు పందివోటై నల్లెట నాడఁగ,
పదిలముగాఁ గింకరులనుచొప్పరులఁ బరవిడిచీ ॥ కాలాం ॥

ఆవోఁదంబులఁ జిక్కక, ఆవురులనుఁ దెగనురికి,
ఆవేఁటకాండ్ల నదలించాచేనే చొచ్చి,
పావనమతిఁ బొరెవొడిచి పరమానందముఁ బొందుచు
శ్రీవేంకటపతి మనమునఁ జింతించీ నరమృగము॥కాలా॥ 298

౧. మాయ+అను.

భూపాళం

ఏలవచ్చి యేలపోయీ నెందుండీఁ బ్రాణి
తోలుతిత్తిలోనఁ జొచ్చి దుంక దూరనా ॥ పల్లవి ॥

పుట్టులేక వరకాలపుంగుడై తా నుండక యీ-
పుట్టుగున కేల వచ్చి పోయీఁ బ్రాణి
పుట్టుచునే కన్నవారిఁ బుట్టినవారి నాసలఁ
బెట్టిపెట్టి దుఃఖములఁ బెడరేఁచనా ॥ ఏల ॥

భూతమై యడవిలోఁ బొక్కుచుఁ దా నుండక యీ-
బూతుజన్మమేల మోఁచెఁ బుచ్చినప్రాణి
రాతిరిఁబగలు ఘోరపుఁబాటు వడిపడి
పాతకాలు చేసి యమబాధఁబడనా ॥ ఏల ॥

కీటమై వేంకటగిరి కిందనైన నుండక యీ-
చేటువాటుకేల నోఁచె చెల్లఁబో ప్రాణి
గాటమైనసంపదల కడలేనిపుణ్యాల-
కోటికిఁ బడగెత్తక కొంచెపడనా ॥ ఏల ॥ 299

నాట

౧అయ్యో మానుపఁగదవయ్య మనుజుఁడు తన-
కయ్యపుఁగంటఁ గానఁడు ॥ పల్లవి ॥

పాపపుణ్యలంపటుఁడైనా దుష్ట-
రూపుడూ జన్మరోగి యటుగాన
పైపైనే ద్రవ్యతాపజ్వరము పుట్టి
యేపొద్దు వొడలెరఁగఁడు ॥ అయ్యో ॥

౧. ఈపాటములో విభావము సుస్పష్టముగా తోపదు.

నరకభవనపరిణతుఁడైనా కర్మ-
పురుషుఁడు హేయభోగి యటుగాన
దురితపుణ్యత్రిదోషజ్వరము పట్టి
అరవెరమాట లాడీని ॥ అయ్యో ॥

దేహమోహసుస్థిరుఁడైనా ని-
ర్వాహుఁడు తర్కవాది యటుగాన
శ్రీహరి వేంకటశ్రీకాంతునిఁ గని
వూహలఁ జేరనొల్లఁడు ॥ అయ్యో ॥ 300

నాట

ఏదియునులేని దేఁటిజన్మము
వేదాంతవిద్యావివేకి గావలెను ॥ పల్లవి ॥

పరమమూర్తిధ్యానపరుఁడు గావలె నొండె
పరమానందసంపద లొందవలెను
పరమార్థముగ నాత్మభావింపవలె నొండె
పరమే తానై పరగుండవలెను ॥ ఏది ॥

వేదశాస్త్రార్థకోవిదుఁడు గావలె నొండె
వేదాంతవిదుల సేవించవలెను
కాదనక పుణ్యసత్కర్మి గావలె నొండె
మోదమున హరిభక్తి మొగి నుండవలెను ॥ ఏది ॥

సతతభూదదయావిచారి గావలె నొండె
జితమైనయింద్రియస్థిరుఁడు గావలెను
అతిశయంబగు వేంకటాద్రీశు సేవకులె
గతియనుచు తనబుద్ధిఁ గలిగుండవలెను ॥ ఏది ॥ 301

### గుండక్రియ

కడుపెంత తాఁ గుడుచుకుడుపెంత దీనికై
పడనిపాట్లనెల్లఁ బడి పొరలనేలా ॥పల్లవి॥

పరులమనసునకు నాపదలు గలుగఁగఁజేయఁ
బరితాపకరమైనబ్రదుకేలా
సొరిది నితరులమేలు చూచి సైఁపఁగలేక
తిరుగుచుండేటికష్టదేహ మిది యేలా ॥కడు॥

యెదిరి కెప్పుడుఁ జేయుహితమెల్లఁ దనదనుచు
చదివిచెప్పనియట్టిచదువేలా
పొదిగొన్నయాసలోఁ బుంగుడై సతతంబు
సదమదంబై పడయుచవులు దనకేలా ॥కడు॥

శ్రీవేంకటేశ్వరుని సేవారతికిఁగాక
జీవనభ్రాంతిఁబడుసిరులేలా
దేవోత్తముని నాత్మఁ దెలియనొల్లక పెక్కు-
త్రోవ లేఁగినదేహిదొరతనం బేలా ॥కడు॥ 302

### సామంతం

ఘనమనోరాజ్యసంగతి చెలఁగినఁగాని
జనుల కెప్పుడు నాత్మసౌఖ్యంబు లేదు ॥పల్లవి॥

ప్రతిలేనిధైర్యంబు పదిలపరచినఁగాని
మతిలోనిపగవారిమద మణఁపరాదు
మితిలేనిశాంతమను మేఁటికైదువఁగాని
౧కృతకంబువిషయముల గెలుపెరఁగరాదు ॥ఘన॥

---

౧. 'కృతకంబు' వఱు వ్యావహారికమా?

సొరిది విరోమ్మహమనుజోడు దొడిగిననఁగాని
వెరపుడిగి మమతచే వెళ్లఁబడరాదు
యిరవై నవిజ్ఞానపింట నుందిననఁగాని
అరసి జగమెల్ల తానై యేలరాదు ॥ ఘన ॥

యిన్నియును దిరువేంకటేశుఁ డిచ్చిననఁగాని
తన్నుఁదానెరిఁగి యాతనిఁ గొలువరాదు
కన్నులను వెలి లోను గలయఁజూచిననఁగాని
సన్నంబుఘనమనెడిజాడ గనరాదు ॥ ఘన ॥ 303

50 రేకు ముఖారి

ఎఱుక గలుగునాఁ డెఱఁగఁడటా
మఱచినమేనితో మరి యెఱిఁగినా ॥ పల్లవి ॥

పటువై భవములఁ బరగేటినాఁడే
తటుకున శ్రీహరిఁ దలఁచఁడటా
కుటిలదేహియై కుత్తికఁ బ్రాణము
తటతటనదరఁగఁ దలఁచీనా ॥ ఎఱు ॥

ఆలుబిడ్డలతో మహాసుఖ మందుచు
తాలిమితో హరిఁ దలఁచఁడటా
వాలినకాలునివవసమైనప్పుడు
౧. దాలు వెండఁగాఁ దలఁచీనా ॥ ఎఱు ॥

కొఱఁతలేక తేఁకువఁ దా నుండేటి—
తఱి వేంకటపతిఁ దలఁచఁడటా
మఱలు దేహియై మఱచివున్నయడ
తఱచుటూరుపులఁ దలఁచీనా ॥ ఎఱు ॥ 304

౧. 'దాలు (??) వేఁడఁగా' పూ.ము.పా.

సామంతం

కాలము కాలముగాదు కపటాలే శఅచాయ
చాలునింక దీనితోడిజాలి మానరే ॥ పల్లవి ॥

పిన్ననాటనుండి తనపెంచినయీదేహము
మున్నిటివలెగాదు ముదిసీని
యెన్నికదినాలచేత నెప్పు దేడఁ బడునో
కన్నవారిచేతికి గక్కున నియ్యరే ॥ కాల ॥

తోలునెముకలచేత దొడ్డైనయాదేహము
గాలిచేత దాలిమీఁదఁ గాగీని
కీలుగీలు ౧యెప్పు దేడ కింద వీడిపడునో
మేలుఁగీడు లేనిచోట మేఁటిఁజేసిపెట్టరే ॥ కాల ॥

కింకపుకిసరుచేత కీడైనదేహము
వంకగంకతెరువుల వడిసీని
యింక నీవిధిచేత నెప్పు దేడఁ బడునో
వేంకటేశుఁ జేరఁ బడవేయఁగదరే ॥ కాల ॥ 305

బౌళి

ఇటువలెనేపో సకలము యించుకగన భావించిన
అటమటములసంతోషము ఆసలు నేయుటలు ॥ పల్లవి ॥

పగగొనితిరిగేటిజన్మపుబాధలు తన కేకాలము
తగుసుఖ మెక్కడ నున్నది తడతాఁకులేకాక
పొగలోపల ౨నెక గాసిన భుగభుగఁ గన్నుల నీళ్లు
నిగిడిన దుఃఖమేకాకిటు నిజసౌఖ్యము గలదా ॥ ఇటు ॥

౧. 'యిప్పు' రేకు ౨: 'శక' రేకు

పొలసినమాయపురూపులు పొలఁతులమచ్చికమాటలు
తలఁచిన తనకేమున్నది తలఁపోఁతలేకాక
బలువునఁ బారఁగ మోహపుపాశము తనమెడఁ దగిలిన
తలకిందుగఁ బడుటెల్లను తనకిది ప్రియమౌనా ॥ ఇటు ॥

చేతిపదార్థము దలఁచక చేరువనుండినవారల-
చేతిపదార్థము గోరిన చేతికి లోనౌనా
ఆతుమఁగలవేంకటపతి నాత్మఁ దలఁచి సుఖింపక
యేతరిసుఖములఁ దిరిగిన వింపులు దనకౌనా ॥ ఇటు ॥ 306

కాంబో(బో?)ది

శమముచాలనియట్టిజన్మం బిదేమిటికి
దమముచాలనియట్టితగు లిదేమిటికి ॥ పల్లవి ॥

పగయునుఁబోలె నాపై పేయునదియాస
తగిలి యేపనేకాని దయ గొంత లేదు
జగడమునఁబోలె వలసతిలేనిమమత దనూ
తెగి వేఁచనేకాని తీరుగడ లేదు ॥ శమ ॥

ఋణమునుఁబోలె తీరియుఁదీరనది కర్మ
గణనగలకాలంబు కడ మొదలు లేదు
వ్రణమునుఁబోలె విడువక రాఁగ౧ దేహంపు-
గుణము సౌఖ్యముతెరువు గొంతయును లేదు ॥ శమ ॥

నీతియుఁబోలెఁ బ్రాణికి వేంకటేశుకృప
చేతికి నిధానంబు చేరినట్లాయ
ఘాతములఁబోలె తలఁపున కితరసంస్మరణ-
భీతిపుట్టించి యప్రియభావమాయ ॥ శమ ॥ 307

---

౧. 'రాఁగ' లో అరసున్న విచార్యము. 'రాఁగు' కావచ్చు. 'రాఁగు' లో ఈ వాఙ్మయమున అరసున్న కలదు.

శ్రీరాగం

ఇదివో సంసార మెంతసుఖమోకాని
తుదలేనిదుఃఖమనుతొడవు గడియించె ॥ పల్లవి ॥

పంచేంద్రియంబులను పాతకులు దమఁదెచ్చి
కొంచెపుసుఖంబునకుఁ గూర్పఁగాను
మించి కామంబనెడిమేఁటిం౧తనయుండు జని-
యించి దురితధనమెల్ల గడియించె ॥ ఇది ॥

పాయమనియెడిమహాపాతకుఁడు తనుఁ దెచ్చి
మాయంపుసుఖమునకు మరుపఁగాను
నోయగపుమోహమనుసుతుఁ దేచి గుణమెల్లఁ
బోయి యీవరకమనుపురము గడియించె ॥ ఇది ॥

అతిశయుండగువేంకటాద్రీశుఁడనుమహా-
హితుఁడు చిత్తములోన నెనయఁగాను
మతిలోపల విరక్తిమగువ జనియించి య-
ప్రతియయి మోక్షసంపదలు గడియించె ॥ ఇది ॥ 308

బౌళి

చిత్తమో కర్మమో జీవుఁడో దేవుఁడో
వొత్తినయీచేఁత లొకరివి గావు ॥ పల్లవి ॥

పదిలమైనమోహపాశంబులు దెచ్చి
మెదలకుండఁగ నాకు మెడఁజుట్టి
యెదిరివారు నవ్వ నింటింటఁ దిరిగించి
తుదలేనియాసల దుఃఖాతురునిఁ జేసె ॥ చిత్త ॥

---

౧. 'తనయుండు' వ్రా. ము. ప్ర.

కొలఁదిమీఱు జన్మకోట్లఁ బెనగొని
తొలఁగనినాలోవిదురితము
తొలఁగింప నాలుకతుదకు నీపేరిచ్చి
తెలుపు మింతియ చాలుఁ దిరువేంకటేశా ॥ చిత్త ॥ 309

## 51 నుండి 60 వరకు గల 10 రేకులు లేవు.

61 రేకు ఛాయానాట

తలఁప ౧వెనక మయ్యి తగరు ముందట (?) దీనఁ
దొలఁగ నాకుఁ దెరువుదోపఁ దేమిసేతు ॥ పల్లవి ॥

మమకార(ము?) విముక్తి౨మార్గదూరము నీపై
మమతసేయక నాకు మనరాదు
మమత మేలో విర్మమత మేలో దీని-
క్రమమున్క్రమము నేఁ గాన నేమిసేతు ॥ తలఁ ॥

కర్మమార్గము జన్మగతికిఁ జేరువ ని-
ష్కర్మము పాతకమునకుఁ దొడవు
కర్మి గావలెనో నిష్కర్మి గావలెనో యీ-
మర్మంపు౩మదము మాన నేమిసేతు ॥ తలఁ ॥

శరణాగతరక్షకుఁడవైనయట్టి-
తిరువేంకటగిరిదేవుఁడా
పరిపూర్ణుఁడవో నీవు పరిచ్ఛిన్నుఁడవో ని-
న్నరసి భజింపలేనైతి నేమిసేతు ॥ తలఁ ॥ 310

---

౧. 'వెనకమయ్యి ముందరగొయ్యి' అని ఈనాటివాడుక. అన్నమయ్యకు 'వెనుక మయ్యి ముందు కొండ' అనునలవాటు. ఇక్కడ ముందట 'తగరు' వచ్చినది.

౨. మార్గ 'సహజమార్గము' కావచ్చు. ౩. "మదము=అజ్ఞానము" అని ఉపచారార్థమున ప్రయోగము కావచ్చు.

మలహరి

పాలదొంగవద్ద వచ్చి పాడేరు తమ-
పాలిటిదైవమని బ్రహ్మాదులు

రోలఁ గట్టించుక పెద్దంరోలలుగా వాపోవు
బాలునిముందర వచ్చి పాడేరు
ఆలకించి వినుమని యంబరభాగమునందు
నాలుగుదిక్కులనుండి నారదాదులు ॥ పాల ॥

నోరునిండా జొల్లుగార నూఁగి [1] ధూళిమేనితో
పారేటిబిడ్డనివద్దఁ బాడేరు
వేరులేనివేదములు వెంటవెంటఁ జదువుచుఁ
జేరిచేరి యింతనంత శేషాదులు ॥ పాల ॥

ముద్దులు మోమునఁగార మూలలమూలలదాఁగే-
బద్దులబాలునివద్దఁ బాడేరు
అద్దివో శ్రీతిరువేంకటాద్రీశుఁ డితఁడని
చద్దికి వేఁడికి వచ్చి సనకాదులు ॥ పాల ॥ 311

ధన్నాసి

నందనందన వేణునాదవినోద ము-
కుంద కుందదంతహాస గోవర్ధనధరా ॥ పల్లవి ॥

రామ రామగోవింద రవిచంద్రలోచన
కామ కామకలుషవికారవిదూరా
ధామ [3] ధామవిభవప్రతాపరూప (?) దనుజని-
ర్ధూమధామకరణచతుర భవభంజనా ॥ నంద ॥

---

విడురేకు 48. 1. నోర జొల్లుగారఁగను నూఁగుధూళి విమతి 2. పేయుచుమంద.
విడురేకు. 50. 3. దామ విభవ ప్రతాపరూప. ౧. 'రౌదలు' కావచ్చు.

౧కమల కమలవాస కమలారమణ దేవో-
త్తమ తమోగుణసతతవిదూర
ప్రమదప్రమదా[1]నుభవభావకరణ[2] (?)
సముఖ సుధానంద శుభరంజనా ॥నంద॥

పరమ పరాత్పర పరమేశ్వరా[3]
వరద వరదామల వాసుదేవ
చిరచిర ఘననగ శ్రీవేంకటేశ్వర
నర[4]హరినామ పన్నగశయనా - ॥నంద॥ 312

కన్నడగౌళ

౨. వెలికి వెళ్ళఁడు చలికి వెరవఁడు
పులికి మలికి సలికినయ్యా ॥పల్లవి॥

రోగియై తా రుచులఁ బాయఁడు
భోగియై రతిపొందల్లఁడు
వేగిమిగిలినవెడచీఁకటినీరు
తాగీఁ దాగీఁ దాగీనయ్యా ॥వెలి॥

తొడికీఁ దొడుకఁడు వుదికీ నుడుకఁడు
కదికీఁ గసరఁడు కతుఁజేరఁడు
మదికి గుదికి మానినమమతలఁ
బుదికీఁ బుదికీఁ బుదికీనయ్యా ॥వెలి॥

నిండీ నిండఁడు నెరసీ నెరయఁడు
పండీఁ బండఁడు బయలీఁతలా
అండనె తిరువేంకటాధిపుఁ దలఁపుచు-
నుండీ నుండీ నుండీనయ్యా ॥వెలి॥ 313

1. ప్రమదప్రమదా. 2. శరణ 3. శ్వరపరావర వరదా 4. వరనామ పన్నగరాజ ౧. ఔషధమా? వైద్యుడా? ౨. దీనిభావము స్పష్టమగుటలేదు.

ధన్నాసి

దేవదేవం భజే దివ్యప్రభావం
రావణాసురవైరిరఘుపుంగవం ॥ పల్లవి ॥

రాజవరశేఖరం రవికులసుధాకరం
ఆజానుబాహుం నీలాభ్రకాయం
౧రాజారికోదండరాజదీక్షాగురుం
రాజీవలోచనం రామచంద్రం ॥ దేవ ॥

నీలజీమూతసన్నిభశరీరం ౨ఘనవి-
శాలవక్షం విమలజలజనాభం
తాలాహినగహరం ధర్మసంస్థాపనం
భూలలనాధిపం భోగిశయనం ॥ దేవ ॥

పంకజాసనవినుతపరమనారాయణం
౩శంకరార్జితజనకచాపదళనం
లంకావిశోషణం లాలితవిభీషణం
వేంకటేశం సాధువిబుధవినుతం ॥ దేవ ॥ 314

ఆహిరి

ఎడమపురివెట్టె పరహితవివేకము, లోన
గుడుసువడెఁ జదువు, మెరుఁగులువారెఁ జలము ॥ పల్లవి ॥

లంపు మేయఁగఁదొణఁగె లలితంపుమతి లోనె,
తెంపు దిగవిడిచె యెడతెగనిమానంబు,
చంప దొరకొనియె వేసటలేవితమకంబు,
యింపు ఘనమాయ నే నింకనేమి సేతు ॥ ఎడ ॥

---

౧. 'రామునితో యుద్ధముచేసినశత్రురాజులు అతనికోదండలాఘవముతో తాము విలువిద్య నేర్చిరి' అనుభావమున ఈ సమాసమేర్పడినదేమో? అప్పుడు 'అరిరాజ' సహజము. 'రాజారి' ప్రాప నిర్బంధము. ౨. ఈ వాఙ్మయమున 'విశాలవక్షం' తప్పుగాదు. 'విశాలవక్షసం' కావచ్చు. ౩. 'అర్పిత' కావచ్చు. 'జనకార్పిత శంకర చాపదళనం' అను భావమేమో

బయలువందిలివెట్టు(ట్టి?) పనిలేనిలంపటము,
దయ విడువఁదొడఁగె చిత్తములోనికాంక్ష,
పయికొన్నమోహంబు పడనిపాట్లఁ బరచె,
లయమాయ శాంతి మెల్లనె తీరె నెరుక ॥ ఎడ ॥

చావుఁబుట్టువు మఱచె సంసారబంధంబు,
దైవమును విడిచె యా(నే?)తరికంపుఁబ్రియము
శ్రీవేంకటేశ్వరుఁడు చిత్తరంజకుఁడు యిఁకఁ
గావలసినది యతనికరుణ ప్రాణులకు ॥ ఎడ ॥ 315

62 రేకు శ్రీరాగం

ఎంతగాలమొకదా యీదేహధారణము
చింతాపరంపరలఁ జిక్కువడవలసె ॥ పల్లవి ॥

పదిగొన్నమోహంబువలలఁ దగులై కదా
కడలేనిగర్భనరకము లీఁదవలసె[1]
నడిమిసుఖములచేత నను పు సేయఁగఁగదా
తొడరి హేయపుదిడ్డిఁ దూరాడవలసె ॥ ఎంత ॥

పాపపుంజములచేఁ బట్టువడఁగాఁగదా
ఆపదలతోడిదేహము మోవవలసె
చూపులకులోనైనసుఖము గానక[2]కదా
దీపనభ్రాంతిచేఁ దిరిగాడవలసె ॥ ఎంత ॥

హితుఁడైనతిరువేంకటేశుఁ గొలువకకదా
ప్రతిలేనినరకకూపమునఁ బడవలసె
అతనికరుణారసం బబ్బకుండఁగఁగదా
బతిమాలి నలుగడలఁ బారాడవలసె ॥ ఎంత ॥ 316

---

తా. వేం. శేషాచార్యులవ్రాతప్రతిలో. (34) 1. నరకగర్భమునఁ బడవలసె.
విడు రేకు 18. 2. గోరఁగఁగదా ?

నాట[1]

తెలిసినఁ దెలియుఁడు తెలియనివారలు
తొలఁగుఁడు బ్రహ్మదులె యెరుఁగుదురు ॥ పల్లవి ॥

వరదుఁ డఖిలదేవతలకు వంద్యుఁడు
గరదుఁ డ(కరదుట?)సురలకుఁ గంటకుఁడు
పరమాత్ముఁ డంబుజ(డబ్జ?)భవశివాదులకుఁ
బరులకెల్ల ముప్వురలో నొకఁడు ॥ తెలి ॥

దేవుఁడు సనకాదిమునులకునుఁ, బర-
దైవ మఖిలవేదములకును,
కైవల్యమొసఁగుఘననిధి, విధికిమ-
హావిధి, జడులకు[2] యాదవకులుఁడు ॥ తెలి ॥

ఆద్యుఁ డచలుఁడు మహాభూత మితఁ డ-
భేద్యుఁ డసాధ్యుఁడు భీకరుఁడు
సద్యఃఫలదుఁడు సకలమునులకును
వేద్యుఁ డితఁడెపో వేంకటవిభుఁడు ॥ తెలి ॥ 317

సామంతం

ఎక్కువకులజుఁడైన హీనకులజుఁడైన
నిక్కమెరిఁగినమహానిత్యుఁడే ఘనుఁడు ॥ పల్లవి ॥

వేదములు చదివియును విముఖుఁడై హరిభక్తి[3]
యాదరించవిసోమయాజికంటె
యేదియునులేనికులహీనుఁడైనను విష్ణు-
పాదములు సేవించుభక్తుఁడే ఘనుఁడు[4] ॥ ఎక్కు ॥

---

విడురేకు 66. 1. శ్రీరాగం; 2. జనులకు. విడురేకు 70 3. హరిభక్తిల
4. పాదసేవకుఁడె పో బ్రాహ్మణోత్తముఁడు.

పరమమగు వేదాంతపఠన దొరకియు సదా
హరిభక్తి లేనిసన్యాసికంటె
పరవిమానినయంత్యజాతికులజుఁడైన-
నరసి విష్ణుని వెదకునాతఁడే ఘనుఁడు ॥ ఎక్క ॥

వివియుఁ జదివియును శ్రీవిభునిదానుఁడుగాక
తనువు వేఁపుచునుండుతపసికంటె
యెనలేనిశ్రీవేంకటేశు ప్రసాదాన్న-
మనుభవించినయాతఁ డప్పుడే ఘనుఁడు ॥ ఎక్క ॥ 318

## శ్రీరాగం

కనుఁగొనఁ [1] జీవుఁ డెరఁగఁడుగాక యెరిఁగినను
అనవరతవిభవంబు లప్పుడే రావా ॥ పల్లవి ॥

విసుగ కెవ్వరికైన వేఁశనేర్చననోరు
దెసలకును బలుమారుఁ దెరచునోరు
వసుధాకళత్రుఁ దడవదుగాక తడవినను
యెసఁగఁ గోరికలు తన [2] కిప్పుడే రావా ॥ కను ॥

ముదమంది యెవ్వరికి [3] మ్రొక్కనేర్చినచేయి
పొదిగి యధముల నడుగఁబూనుచేయి
అదన హరిఁ బూజసేయదుగాక సేసినను
యెదురెదురఁ గోరికలు యిప్పుడే రావా. ॥ కను ॥

తడయకేమిటికైనఁ దమకమందెడిమనసు
అడరి యేమిటికైన [4] నలయుమనసు
వడి వేంకటేశుఁ గొలువదుగాక కొలిచినను
బడిబడినె చెడనిసంపద లిట్లు రావా ॥ కను ॥ 319

విడురేకు 121. 1. ఘవనుభము జీవు. 2. విభవము లెల్ల నిప్పు 3. యిందరికి.
4. యొందుకునైన వల ౧. 'కాయదు' రేకు.

ముఖారి

జనులు నమరులును జయలిడఁగా
ఘనుఁడదె వుయ్యాలగంభముకాడ ॥ పల్లవి ॥

వదలక వలసినవారికి వరములు
యెదురెదురై తానిచ్చుచును
విదురలేక పెనువిధివిధానమై
కదలఁ డదే గరుడగంభముకాడ ॥ జను ॥

కోరినవారికి కోరినవరములు
వోరంతప్రొద్దు[1] నొసఁగుచును
చేరువయై కృపసేసీ విదివో
కూరిముల వడిమిగోపురమాడ ॥ జను ॥

వడి వేంకటపతి వరములరాయఁడు
మడుగఁ(గు?)గాళ్ళఁ గమ్మలు సతుల
బడిబడి నొసఁగుచు (ను?) బ్రాణచారులకు[3]
తడిమి పీడదిరుగవిచింతాడ ॥ జను ॥ 320

భవుళి

కొండ దవ్వుట యెలుక గోరిపట్టుట దీన
బండాయ సంసారబంధము ॥ పల్లవి ॥

వెలయఁ జిత్తంబునకు వేరుపురువై బుద్ధిఁ
గలఁగించె మోహవికారము
కలకాలమునకు లింగముమీఁదియెలుకయై
తలకొనియె[2] నాత్మపరితాపము ॥ కొండ ॥

౧. 'వోరంతప్రొద్దు' రేకు. ౨. 'కొనియు' రేకు. ౩. ప్రాణచారులకు కావచ్చు

అరయఁ జంచలముచే నాలజాలంబువలెఁ
దిరుగదొరకావియెఁ దనదేహము
తిరువేంకటాచలాధిపుని మన్ననఁగాని
పరిపాటిఁ బడదు తనభావము ॥ కొండ ॥ 321

63 రేకు భైరవి

౦వీఁడివో యిదె[1] వింతదొంగ
వేఁడిపాలు వెన్న [2] పెరఁజినదొంగ ॥ పల్లవి ॥

వెలయ నీటఁ జొప్పువేసేటి[3] దొంగ
తలగాననీక దాఁగుదొంగ
తలఁకక నేలదవ్వేటిదొంగ
తెలిసి సందెకాడఁ దిరిగేటి[4] దొంగ ॥ వీఁడి ॥

అడుగుకింద లోకమడఁచేటి[5] దొంగ
అడరి తల్లికినైన నలుగుదొంగ
అడవిలో నెలవై యున్న దొంగ
తొడరి నీలికానెతో నుండుదొంగ ॥ వీఁడి ॥

మోస మింతులఁ జేయుమునిముచ్చుదొంగ
రాసికెక్కినగుఱ్ఱంపుదొంగ
వేసాల కిటు వచ్చి వేంకటగిరిమీఁద
మూసినముత్యమై మురమందుదొంగ ॥ వీఁడి ॥ 322

శ్రీరాగం

త్వమేవ శరణం త్వమేవ శరణం
కమలోదర శ్రీజగన్నాథా ॥ పల్లవి ॥

---

విడురేకు. 35. 1. వోయిల. 2. వెన్నలుఁబాలు. 3. వేసిన 4. తిరుగాడు.
5. మణఁచిన. ౦. ఇందు దశావతార సమన్వయము గలదు.

వాసుదేవ కృష్ణ వామన నరసింహ
శ్రీసతీశ సరసిజనేత్రా
భూసురవల్లభ పురుషోత్తమ పీత-
కౌశేయవసన జగన్నాథా ॥ త్వమే ॥

బలభద్రానుజ పరమపురుష దుగ్ధ-
జలధివిహార కుంజరవరద
సులభ సుభద్రాసుముఖ సురేశ్వర
కలిదోషహరణ జగన్నాథా ॥ త్వమే ॥

వటపత్రశయన భువనపాలన జంతు-
ఘటకారకకరణ శృంగారాధిపా
పటుతర నిత్యవైభవరాయ తిరువేం-
కటగిరినిలయ జగన్నాథా ॥ త్వమే ॥ 323

సామంతం

ఆదిదేవుఁడనఁగ మొదల నవతరించి జలధి సొచ్చి
వేదములును శాస్త్రములును వెదకి తెచ్చె నీతఁడు ॥ పల్లవి ॥

వాలి తిరుగునట్టిదైత్యవరులమోహవతులనెల్ల
మూలమూలఁ ద్రోసి మునుఁగుపాలు సేసె నీతఁడు
వేలసంఖ్యలైనసతుల వేడుకలలరఁజేసి వొంటి-
నాలిమగనిరీతిఁ గూడి యనుభవించె నీతఁడు ॥ ఆది ॥

కడుపులోనిజగములెల్లఁ గదలకుండఁ బాఁపరేని-
పడుక నొక్కమనసుతోడఁ బవ్వళించె నీతఁడు
అడుగుకింద లోకమెల్ల నడఁచఁదలఁచి గుఱుతుమీర
పొడవు వెరిగి మిన్నుజలము పొడిచి తెచ్చె నీతఁడు ॥ ఆది ॥

కోడెవయసునాఁడు మంచి గోపసతుల మనములెల్ల
అదికెలకు నోపి కొల్లలాడి బ్రదికె నీతఁడు
వేడుకలర వేంకటాద్రి వెలసి భూతకోటి దన్నుఁ
జూడుఁడనుచు మోక్షపదము చూరవిడిచె నీతఁడు ॥ ఆది ॥324

## ముఖారి

మాదృశానాం భవామయదేహినాం
యీదృశం జ్ఞానమితి యేఽపి న వదంతి ॥ పల్లవి ॥

వాచామగోచరం వాంఛా సర్వత్ర
నీచకృత్యైరేవ నిబిడీకృతా
కేచిదపి వా విష్ణుకీర్తనం ప్రీత్యా
సూచయంతో వా శ్రోతుం న సంతి ॥ మాదృ ॥

కుటిలదుర్బోధనం కూ(కు?)హకం సర్వత్ర
విటవిడంబనమేవ వేద్మ్యధీతం
పటువిమలమార్గసంభావనం పరసుఖం
ఘటయితుం కష్టకలికాలే న సంతి ॥ మాదృ ॥

దురితమిదమేవ జంతూనాం సర్వత్ర
విరసకృత్యైరేవ విశదీకృతం
పరమాత్మానం భవ్యవేంకటానామ-
గిరివరం భజయితుం కేవా న సంతి ॥ మాదృ ॥ 325

## శ్రీరాగం

కాకున్న సంసారగతులేల
లోకకంటకములగులోభంబులేల ॥ పల్లవి ॥

---

౧. ఈ వాఙ్మయమున 'యత్,కిం' శబ్దముల ప్రయోగము శాస్త్రరీతిగా లేదు.

వినికి గనవలసినను విష్ణుకీర్తన చెవికి
వినికిచేసిన నదియే వేదాంతబోధ
మనికి గనవలసినను మధువైరిపై భక్తి
[౧]వునికి ప్రాణులకు బ్రహ్మోపదేశంబు ॥ కాకు ॥

చదువు గనవలసినను శౌరినామము దిరుగఁ
జదువుటే సకలశాస్త్రములసమ్మతము
విదుర గనవలసినను నీరజాక్షునికిఁ దన-
హృదయమర్పణ సేయుటిది యోగవిదుర ॥ కాకు ॥

ఆన వలసిన వేంకటాధీశ్వరునికృపకు-
నాన సేయుటే పరమానందసుఖము
వాసి గనవలసినను వైష్ణవాగారంబు
వాసి సేయుట తనకు వైభవస్ఫురణ ॥ కాకు ॥ 326

దేశి

జీవుఁ డెంతటివాఁడు చిత్త మెంతటిది తన-
దైవికము గడవ నెంతటివాఁడు దాను ॥ పల్లవి ॥

విడిచిపోవనియాస విజ్ఞానవాసనలఁ
[౨]గడచి మున్నాడె నెక్కడివివేకములు
వుడుగవియ్యనిమోహ ముబ్బి పరమార్థముల
మెడవట్టి నూకె నేమిటికింక నెరుక ॥ జీవుఁ ॥

పాయవియ్యనిమహాబంధ మధ్యాత్మతో
రాయడికిఁ దొడఁగె నైరణలేల కలుగు
మాయవియ్యనికోపమహిమ కరుణామతిని
వాయెత్తనియ్య దెవ్వరికిఁ జెప్పుదము ॥ జీవుఁ ॥

---

౧ 'వునికిఁ బ్రాణులకు' రేకు. ౨ 'గడచె' కావచ్చు.

సరిలేనియాత్మచంచల మంతరాత్మకుని-
నెరఁగనియ్యదు దనకు నేఁటిపరిణత(తుః)లు
తిరువేంకటాచలాధిపునిమన్ననఁగాని
వెరసి యిన్నిటి గెలువ వెరవు మఱిలేదు ॥ జీవుఁ ॥327

64 రేకు. వరాళి

ఏమిగల దిందు నెంతపెనగినఁ వృథా
కాముకపుమనసునకు కడమొదలు లేదు ॥ పల్లవి ॥

వత్తిలోపలినూనెవంటిది జీవనము
విత్తుమీఁచటిపొల్లువిధము దేహంబు
బత్తిసేయుట యేమి పాసిపోవుట యేమి
పొత్తులసుఖంబులకు పొరలుటలుగాక ॥ ఏమి ॥

ఆకాశపాకాశ మరుదైనకూటంబు
లోకరంజకము తమలోనిసమ్మతము
చాకిమణుఁగులజాడ చంచలపుసంపదలు
చేకొనిననేమి యివి చెదరినను నేమి ॥ ఏమి ॥

గాదెఁబోసినకొలుచు కర్మిసంసారంబు
వేదువిడువనికూడు వెడమాయబదుకు
వేదనల నెడతెగుట వేంకటేశ్వరుకృపా-
మోదంబు వడసినను మోక్షంబు గనుట ॥ ఏమి ॥ 328

శ్రీరాగం

* కొంచెమును ఘనముఁ గనఁగొననేల హరిఁదలఁచు-
పంచమహాపాతకుఁడే బ్రాహ్మణోత్తముఁడు ॥ పల్లవి ॥

---

* ఈ సంకీర్తన 318 వ సంకీర్తనకు, అత్యల్పభేదమతోడియనువాదమే.

వేదములుచదివియును విముఖుఁడై హరికథల-
నాదరించనిసోమయాజికంటె
యేదియునులేనికులహీనుఁడైనను విష్ణు-
పాదసేవకుఁడువో బ్రాహ్మణోత్తముఁడు ॥ కొంచె ॥

పరమమగువేదాంతపఠన దొరకియు సదా
హరిఁదలఁచలేనిసన్న్యాసికంటె
మరిగి పసుఁముఁదినెడిమాలయైనను వాఁడె
పరమాత్ముఁ గొలిచినను బ్రాహ్మణోత్తముఁడు ॥ కొంచె ॥

వినియుఁ జదివియు రమావిభునిఁ దలఁపక వృథా
తనువు వేఁపుచుఁ దిరుగుతపసికంటె
ఘనవుగలవేంకటేశ్వరుదాసులకు వెంటఁ
బనిదిరుగునధముఁడే బ్రాహ్మణోత్తముఁడు ॥ కొంచె ॥ 329

బౌళి

తెలిసియు నత్యంతదీనుఁడై తన్నుఁ
దెలియఁగఁగోరేటితెలివే పో తెలివి ॥ పల్లవి ॥

వలచినసతి దన్ను వడిఁ గాలఁదన్నిన
అలరి యెట్లా నుబ్బు నటువలెనే
తలఁక కెవ్వరు[1] గాలఁదన్నినా మతిలోన
అలుగక ముదమందునదివో తెలివి ॥ తెలి ॥

అరిదిమోహపు[2] వనిత అలిపైఁ దిట్టిన-
నరవిరై చొక్కినయటువలెనే[3]
పరులు దన్ను వెలుపల నిట్లఁ బలికిన
అరలేక రతిఁ జొక్కునదివో తెలివి ॥ తెలి ॥

---

విడురేకు. 1. కెవ్వఁడు 2. హావనిత. 3. చొక్కుట్లనవే.

తనివోక ప్రియకాంతతమ్ములపురస మాన-
ననయమును నటు గోరువటువలెనే
తనర వేంకటపతిదాసులప్రసాదంబు
అనిశము[1]ను గొనఁగోరునదివో తెలివి ॥ తెలి ॥ 330

## గుండక్రియ

పోరాక పోయి తలఁపుననున్న దైవంబుఁ
జేరనొల్లక పరులఁ జేరఁదిరిగెదము ॥ పల్లవి ॥

పడిఁబారుపెనుమృగము వలలలోపలఁ దగులు-
వడి వెడల గతిలేక వడఁకుచున్నట్లు
చెడనికర్మములలోఁ జిక్కి భవములబాధఁ
౧బడియెదముగాక యేపనికిఁ దిరిగెదము ॥ పోరా ॥

నీరులోపలిమీను నిగిడి యామిషముకై
కోరి గాలము మ్రింగి కూలఁబడినట్లు
జారిపోయిననేల సంసారసౌఖ్యవి-
కారంపుమోహములఁ గట్టువడియెదము ॥ పోరా ॥

శ్రీవేంకటేశు నాశ్రితలోకరక్షకుని
భావింప దేవతాపతియైనవాని
సేవించుభావంబు చిత్తమొదఁబడక నే-
మీవలావలిపనుల విట్లఁ దిరిగెదము ॥ పోరా ॥ 331

## శ్రీరాగం

సకలసందేహమై జరగుచున్నది యొకటి
ప్రకటింప జీవమో బ్రహ్మమో కాని ॥ పల్లవి ॥

---

1. అనయము. ౧. 'బడియద' రేకు. ఇట్లే తక్కిన స్థలముల.

వసుదేవుజఠరమను వననిధికిఁ జంద్రుఁడై
అసమానగతిఁ బొడమినాఁ డితఁడు
వసుధఁ జంద్రుఁడు నీలవర్ణుఁ డేఁటికినాయ
కసరెత్తి నునుఁగందు గలయఁగొనుఁబోలు ॥ సక ॥

ఇనవంశమున లోకహితకల్పభూజమై
అనఘుఁడై జనియించినాఁ డితఁడు
ననుపై నసురతరువు [౧]నల్లనేఁటికినాయ
పెనుఁగొమ్మలో చేఁగ పెరిగిరాఁబోలు ॥ సక ॥

తిరువేంకటాద్రిపైఁ దెలియఁ జింతామణై
అరిదివలెఁ బొడచూపినాఁ డితఁడు
గరిమె నది యిపుడు చీఁకటివర్ణమేలాయ
హరినీలమణులప్రభ లలమికొనఁబోలు ॥ సక ॥ 332

## ముఖారి

చిరంతనుఁడు [1]శ్రీవరుఁడు
పరమం భవ్యం పావనం ॥ పల్లవి ॥

వేదమయుఁడు కోవిదుఁ డమలుఁడు పరుఁ-
డాదిపురుషుఁడు మహామహుఁడు
యేదెస నేమని యేది దలఁచిన న-
ఖేద మవాద మఖిలసమ్మతం ॥ చిరం ॥

నిఖిలనిలయుఁడు మునివరదుఁ డధికుఁడు
మఖముఖభుకాభిమతరతుఁడు(?)
శిఖరం శివం సుశీలన మతిశయ-
ముఖరం ముఖ్యం మూలమిదం ॥ చిరం ॥

---

నిడురేకు 88 1. చిరతరుండు శ్రీధరుఁడు. ౨. దపరుఁడా. ౧. నల్లన+ఏఁటికి+ఆయ.

అనేకప్రదుఁ డనాదినిధనుఁడు
ఘనుఁ డీతిరువేంకటవిభుఁడు
దినందినం సముదితరవికోటిభ-
జనం (?) సిద్ధాంజనం ధనం ॥ చిరం ॥ 333

65 రేకు సామంతం

[౧]ఇందరికి నభయంబు లిచ్చుఁజేయి
కందువగుమంచిబంగారుచేయి ॥ పల్లవి ॥

వెలలేనివేదములు వెదకితెచ్చినచేయి
చిలుకుగుబ్బలికిందఁ జేర్చుచేయి
కలికియగుభూకాంతఁ గా(గౌ?)గిలించినచేయి
వలనైనకొనగోళ్ళవాఁడిచేయి ॥ ఇంద ॥

తనివోక బలిచేత దానమడిగినచేయి
వొనరంగ భూదానమొసఁగుచేయి
మొనసి జలనిధి యమ్ముమొనకుఁ దెచ్చినచేయి
యెనయ[1] నాఁగేలు ధరియించుచేయి ॥ ఇంద ॥

పురసతులమానములు పొల్లు[2] సేసినచేయి
తురగంబుఁబరపెడి దొడ్డచేయి
తిరువేంకటాచలాధీశుఁడై మోక్షంబు-
తెరువు ప్రాణులకెల్లఁ దెలిపెడిచేయి ॥ ఇంద ॥ 334

పాడి

అందరిబ్రదుకులు నాతనివే
కందువెల్ల శ్రీకాంతునిదే ॥ పల్లవి ॥

---

విడురేకు. 48' 1. యెనసి. 2. పొల్లు. ౧. ఇందు దశావతార సమన్వయము కలదు.

వేమరుఁ జదివెడివిప్రులవేదము
సోము(మః)కపై రియశోవిభవం
శ్రీ మించునమరులజీవనమెల్ల సు-
౧ధామథనునిసంతతకరుణే ॥ అంద ॥

హితవగు నిలలో నీసుఖమెల్లను
దితిసుతదమనుఁడు దెచ్చినదే
తతి తల్లిదండ్రి తానై కాచిన-
రతి ప్రహ్లాదవరదునికృపే ॥ అంద ॥

అలరినయమరేంద్రాదులబ్రదుకులు
బలిబంధనుకృపఁ బరగినవే
బలసి మునులయాపదలు వాపుటకు
బలునృపభంజను పరిణతలే ॥ అంద ॥

పూని యనాథుల పొందుగఁ గాచిన-
జానకీవిభునిసరసతలే
నానాభూభరణంబులు నందుని-
సూనుఁడు చేసినసుకృతములే ॥ అంద ॥

తలకొని ధర్మము తానై నిలుపుట
కలుషవిదూరునిగర్వములే
నిలిచి లోకములు ౨నిలిపినఘనుఁడగు-
కలియుగమునవేంకటపతివే ॥ అంద ॥ 335

కన్నడగౌళ

పాయక మతినుండి ౩పరగ మేలుఁగీడును
పేయించి కర్మిఁ దాఁ జేయు టెవ్వరిది ॥ పల్లవి ॥

---

౧. 'సుధామథముని' రేకు. ౨. 'నిలిపిన ఘనుడగు వేంకటపతి' అను సమాసమధ్యమున 'కలియుగమున' పదముచేరుట వింత. 'కలియుగమున వేంకటపతి' ముందు సమసించుకొని తరువాత పూర్వపదముతో సమసించవలెనేమో. చూ: 288 పాట. ౩. 'పరగు' రేకు.

వెలయఁ జరాచరవిభుఁడై నవిభు నాత్మఁ
దలఁచుఁగాక ప్రాణి దా నేమిసేయు
తెలిపి నిర్మలభక్తి దీపించి తనుఁజేరఁ
[1]గొలిపించుకొనలేమి కొరత యెవ్వరిది ॥ పాయ ॥

కొందరు సుఖులై కొదలేక మెలఁగఁగ
కొందరిదుఃఖపుకొరత యెవ్వరిది
అందరిమతి వేంకటాద్రివల్లభ నీవు
చెంది కర్మములఁ జేయుచేఁత యెవ్వరిది ॥ పాయ ॥ 336

## ఆహిరి

ఎండలోనినీడ యీమనసు
పండు గాయసేయఁబనిలేదు మనసు ॥ పల్లవి ॥

వానచేతక[2]ములవలెనాయ మనసు
గోనెఁబట్టినబంకగుణమాయ మనసు
మానఁజిక్కినకోలమతమాయ మనసు
తేనెలోపలియీఁగతెఱఁగాయ మనసు ॥ ఎండ ॥

గడిరాజుబదుకాయ కడలేనిమనసు
నడివీదిపెసరాయ నయమైనమనసు
గడకుఁగట్టినపాఁతగతి దోఁచె మనసు
అడుసులోపలికంబమై తోఁచె మనసు ॥ ఎండ ॥

తెరువుచూపినజాడఁ దిరుగు నీమనసు[3]
మరుగఁజేసినచోట మరుగు నీమనసు
తిరువేంకటేశుపైఁ దిరమైనమనసు
సిరిగలిగినచోటఁ జేరు నీమనసు ॥ ఎండ ॥ 337

---

౧. 'గొలిపించుకొనలేని' కావచ్చు. ౨. 'చాతక' కావచ్చు.
౩. 'తిరుగును+ఈమనసు'. తక్కిన స్థలములలో ఇంతే.

భూపాళం

అలర నుతించరో హరిని
యెలయించి మిము భ్రమయించీఁ గాలము ॥పల్లవి॥

వేయరో మనుజులార చింత హరి వీఁకనైన
రోయరో మీభుజియించురుచులమీఁద
కాయ మస్థిరము యీకలి మధ్రువము చాలఁ
బోయఁబో యెందుకుఁగాకపోయఁ గాలము ॥అల॥

మెచ్చరో మనుజులార మీరే హరికథలు
పుచ్చరో మీమదిలోనిపొరలెల్లాను
కొచ్చరో మనుజులార కోరికలెల్లను మీకు-
నిచ్చీని శుభములు యివి యెల్లకాలము ॥అల॥

కనరో వేంకటపతిఁ గన్నులుదనియఁగా
వినరో యీతనిస్తుతి వీనులు నిండ
మనరో శ్రీహరిచేతిమన్ననలు(లః) మీరు
తనమీఁదిమది బుద్ధి దాఁచీనిఁ గాలము ॥అల॥ 338

ధన్నాసి[1]

చదివెఁబో ప్రాణి సకలము యీ-
చదువుమీఁదింవిద్య చదువఁడాయఁగాని ॥పల్లవి॥

సిరులు చంచలమని చేఁత లధ్రువమని
పరగుసంసారము బయలని
తొరలినసుఖమెల్ల దుఃఖమూలమని
యెరిఁగి లోభముపీడ నెరఁగఁడాయఁగాని ॥చది॥

---

విడురేకు 34. 1. దేవగాంధారి ౧. 'చదువు' వ్రా.ము.పా.

తలకొన్న ధర్మమే [1] తలమీఁదిమోఁపని
వలసీనొల్లమి దైవవశమని
కలిమియు లేమియుఁ గడవఁగ [2] రాదని
తెలిసి లోకముపీడఁ దెలియఁడాయఁగాని ॥ చది ॥

యేచిన పరహితమెంతయుఁ దమ [3] దని
వాచవులిన్ని [4] నెవ్వగలని
యీచందమున వేంకటేశుచేఁతలని [5]
చూచి లోకముపీడఁ జూడడాయఁగాని ॥ చది ॥ 339

66 రేకు శుద్ధవసంతం

ఎందుఁ జూచినఁ దనకు నిన్నియును నిట్లనే
కందులేనిసుఖము కలనైన లేదు ॥ పల్లవి ॥

సిరులుగలిగినఫలము చింతఁ బొరలనె కాని
సొరిది సంతోష మించుకయైన లేదు
తరుణిగలఫలము వేదనలఁ బొరలుటె కాని
నెరసులేనిసుఖము నిమిషంబు లేదు ॥ ఎందు ॥

తనువుగలఫలము పాతకముసేయనె కాని
అనువైనపుణ్యంబు అది యింత లేదు
మనసుగలఫలము దుర్మతిఁబొందనే కాని
ఘనమనోజ్ఞానసంగతి గొంత లేదు ॥ ఎందు ॥

చదువుగలిగినఫలము సంశయంబే కాని
సదమలజ్ఞాననిశ్చయ మింత లేదు
యిది యెఱిఁగి తిరువేంకటేశ్వరునిఁ గొలిచినను
బ్రదుకు గలుగును భవము ప్రాణులకు లేదు ॥ ఎందు ॥ 340

1. కర్మమే 2. గడవఁగ 3. దనదని 4. వెల్ల 5. లన్ని చూచి యాతుమఁ దన్నుఁ జూడ

ఆహిరి

సతతము నేఁ జేయు ననాచారములకుఁ గడ యెక్కడ
మతి ననుఁగని కావుము రామా రామా రామా ॥ పల్లవి ॥

౧నేసిననాబ్రహ్మహత్యలు శిశుహత్యలు గోహత్యలు
ఆసలనెన్నో యెన్నో అయాజాడలను
యీసున నే నిపు డెరిఁగియునెరఁగక నేనేదురితపు-
రాసులకును గడలే దిదె రామా రామా రామా ॥ సత ॥

నమలెడినావాచవులకు నానావిధభక్షణములు
కమిలినదుర్గంధపుకాకమ్ములు దొమ్ములును
జముబాధల నరకంబుల సొరెకు నన్నె(కునెటు)టువలె శ్రీ-
రమణుఁడ ననుఁ గాచే విటు రామా రామా రామా ॥ సత ॥

కపటపునాధనవాంఛలు కలకాలముఁ బరకాంతలఁ
జపలపుఁదలఁపుల౨నేఁతలసంఖ్యము లరయఁగను
యెపుడును నిటువలెనుండెడుహీనుని నన్నెటు గాచెదొ
రపమున శ్రీవేంకటగిరిరామా రామా రామా ॥ సత ॥ 341

కన్నడగౌళ

కరుణానిధిం గదాధరం
శరణాగతవత్సలం భజే ॥ పల్లవి ॥

శుకవరదం కౌస్తుభాభరణం
అకారణప్రియ[1] మనేకదం
సకలరక్షకం జయాధికం సే-
వకపాలక మేవం భజే ॥ కరు ॥

రేకు 71 1. అకారణద మనేక
౧. 'నాసేసిన బ్రహ్మహత్యలు' అనుట పాఠము ౨. 'సఖ్యము' కావచ్చు

ఉరగశయనం మహోజ్జ్వలం తం
గరుడారూఢం కమనీయం[౧]
పరమపదేశం పరమం భవ్యం
హరిం ధనుజభయదం[1] భజే ॥ కరు ॥

లంకాహరణం లక్ష్మీరమణం
పంకజసంభవభవప్రియం
వేంకటేశం వేదనిలయం శు-
భాంకం లోకమయం భజే ॥ కరు ॥ 342

సామంతం

చాలదా బ్రహ్మ మిది సంకీర్తనం మీకు
జాలెల్ల నడఁగించు సంకీర్తనం ॥ పల్లవి ॥

సంతోషకరమైనసంకీర్తనం
సంతాప మణఁగించు సంకీర్తనం[2]
జంతువుల రక్షించు సంకీర్తనం
సంతతముఁ దలఁచుఁ డీసంకీర్తనం ॥ చాల ॥

సామజముఁ గాంచినది సంకీర్తనం
సామమున కెక్కుడీసంకీర్తనం
సామీప్య మిందరికి సంకీర్తనం
సామాన్యమా విష్ణుసంకీర్తనం ॥ చాల ॥

జముబారి విడిపించు సంకీర్తనం
సమబుద్ధి వొడమించు సంకీర్తనం
జమళిసౌఖ్యములిచ్చు సంకీర్తనం
శమదమాదులఁ జేయు సంకీర్తనం ॥ చాల ॥

---

1. దనుజహరం (శయహరం అని సరియైన పాఠమేమో) ఎడురేకు 91 .2 (రెండవ మూఁడవపాదములు వ్యత్యస్తములు) ౧. 'కమనియ్యం' రేకు.

జలజాసనునినోరిసంకీర్తనం
చలిగొండసుతదలఁచుసంకీర్తనం
చలువ గడు నాలుకకు సంకీర్తనం
చలపట్టి తలఁచుఁ డీసంకీర్తనం ॥ చాల ॥

సరవి సంపదలిచ్చు సంకీర్తనం
సరిలేని దిదియపో సంకీర్తనం
సరుస వేంకటవిభునిసంకీర్తనం
సరుగనను దలఁచుఁ డీసంకీర్తనం ॥ చాల ॥ 343

## శుద్ధవసంతం

ఎదుటనిధానమ వెటుచూచిన నీ-
వదె వేంకటగిరియనంతుఁడా ॥ పల్లవి ॥

నొగిసి భాద్రపదశుద్ధచతుర్దశి
తగునేడుక నిందరు గొలువ
పగటుసంపదలు బహుళమొసఁగు౧ నీ-[1]
వగు వేంకటగిరియనంతుఁడా ॥ ఎదు ॥

తొలుత సుశీలకు దుశ్శీలవలన
వెలయు సంపదల విముఖుఁడవై
వలెనని కొలిచిన వడిఁ గాచినమా -
యల వేంకటగిరియనంతుఁడా ॥ ఎదు ॥

కరుణఁ గాచితివి కౌండిన్యుని మును
పరగినవృద్ధబ్రాహ్మఁడవై
దొరపులు మాపులు ధ్రువముగఁ గాచిన-
హరి వేంకటగిరియనంతుఁడా ॥ ఎదు ॥ 344

---

విడురేకు. 42. 1. సఁగినిధివగు (పగుసిధి ?) ౧. తుపాళమే మలకమేమో.

శుద్ధవసంతం

ఏమి వొరలేరు యేమి మరలేరు
యీమాయలంపటం బీఁదమోఁదనేకాని ॥ పల్లవి ॥

సతులుగలమేలు దా సదిఁబొరలనేకాని
సతమైనసౌఖ్యస్వస్థానంబు లేదు
హితులుగలమేలు తా నిడుమఁబొరలనెకాని
హితవివేకము నరుల కెంతైన లేదు ॥ ఏమి ॥

తనువులెత్తినమేలు తగులాయమేకాని
కనుఁగొనఁగ యోగభోగము గొంత లేదు
ఘనముగలమేలు తా గర్వాంధమేకాని
ఘనుఁడైనశ్రీనాథుఁ గనుఁగొనఁగ లేదు ॥ ఏమి ॥

చింతగలిగినమేలు చివుకఁబట్టనెకాని
చింత వేంకటవిభునిఁ జింతించ లేదు
సంతుగలిగినమేలు సంసారమేకాని
సంతతముఁ జెడనిసద్గతిఁ జేర లేదు ॥ ఏమి ॥ 345

67 రేకు ఆహిరి

నానాదిక్కుల నరులెల్లా
వానలలోననె వత్తురు గదలి ॥ పల్లవి ॥

సతులు సుతులుఁ బరిసరులు బాంధవులు
హితులు గొలువఁగా నిందరును
శతసహస్రయోజనవాసులు సు-
వ్రతములతోడనె వత్తురు గదలి ॥ నానా ॥

---

౧. 'ఈఁత-మోఁత' అని అన్నమయ్య అలవాటు. ఇక్కడ 'ఈఁదుట-మోఁదుట' కావున రెండవపదముతో 'మోయుట' కాక 'మోఁదుట' కావలసివచ్చినది.

ముఖుపులు జాళెలు మొగిఁ దలమూఁటలు
కడలేనిధనముఁ గాంతలును
కడుమంచిమణులు కరులుఁ దురగములు
వడిగొని చెలఁగుచు వత్తురు గదలి ॥ నానా ॥

మగుటవర్ధనులు మండలేశ్వరులు
జగదేకపతులుఁ జతురులును
తగువేంకటపతి దరుశింపఁగ బహు-
వగలసంపదల వత్తురు గదలి ॥ నానా ॥ 346

నాట

ఎంత బోధించి యేమిసేసినఁ దన-
దొంతికర్మములు తొలఁగీనా ॥ పల్లవి ॥

సతతదురాచారజడునకుఁ బుణ్యసం-
గతి దలపోసినఁ గలిగీనా
అతిపాపకర్మబోధకుఁడై వెలయుదుష్టు
మతిఁ దలపోసిన మరి కలిగీనా ॥ ఎంత ॥

బహుజీవహింసాపరుఁడై నవానికి
యిహపరములు దైవ మిచ్చీనా
విహితకర్మములువిడిచినవానికి
సహజాచారము జరిగీనా ॥ ఎంత ॥

దేవదూషకుఁడై తిరిగేటివానికి
దేవతాంతరము దెలిసీనా
శ్రీవేంకటేశ్వరుఁ జింతింపకుండిన
పాపసమతుఁడై (మతియై?) బ్రతికీనా ॥ ఎంత ॥ 347

## శ్రీరాగం

ఏఁటిబ్రదుకు యేఁటిబ్రదుకు। వొక్క-
మాటలోనే యటమటమైనబ్రదుకు ॥పల్లవి॥

సంతకూటములే చవులయినబ్రదుకు
దొంతిభయములతోడిబ్రదుకు
ముంతనీళ్ళనే మునిఁగేటిబ్రదుకు
వంతఁ బొరలి కడవరం లేనిబ్రదుకు ॥ఏఁటి॥

మనసుచంచలమే మనువయినబ్రదుకు
దినదినగండాలఁ దీరుబ్రదుకు
తనియ కాసలనె తగిలేటిబ్రదుకు
వెనకముందర చూడ వెరపయినబ్రదుకు ॥ఏఁటి॥

౨తెగి చేఁదె తీపయి తినియేటిబ్రదుకు
పగవారిపంచలపాలైన[1]బ్రదుకు
తగువేంకటేశ్వరుఁ దలఁచనిబ్రదుకు
పొగకు నోపక మంటఁ బొగిలేటిబ్రదుకు ॥ఏఁటి॥ 348

## లలిత

సకలసంగ్రహము సకలసంచయము
అకృతసుకృత మిది హరినామం ॥పల్లవి॥

సకలవేదశాస్త్రములసార మిది
సకలమంత్రరాజంబు నిది
సకలపురాణరసములమధుర మిది
అకుటిలపావనం [2]హరినామం ॥సక॥

---

ఏడురేకు 58. 1. పాలిబ్రదుకు. ఏడురేకు 108. 2. అఖిలపావనం.
౧. 'కతపల' కావచ్చు. ౨. 'చెడి' వ్రా. ము. పా. ప్రాసభంగము. యతిభంగము.

సకలతత్వసంశయఖండన మిది
సకలకర్మవిశ్చయము విది
సకలవిధిరహస్యప్రధాన మిది
అకారణహితం హరినామం ॥ సక ॥

సకలదేవతాస్వామిప్రియం బిది
సకలలోకరక్షణము విది
ప్రకటం వేంకటపతినామాంకిత-
మకించనధనం హరినామం ॥ సక ॥ 349

పాడి

కటకటా జీవుఁడా కాలముదోలుకరాఁగ
సటవటలనే పొద్దు జరపేవుగా ॥ పల్లవి ॥

సమత నన్నియును జదివి కడపటను
కుమతివై అందరిఁ గొలిచేవుగా
తమిగొని ప్రేమ నెంతయును గంగకుఁ బోయి
తమకించి నూతినీరు దాగేవుగా ॥ కట ॥

తనువుఁ బ్రాయము నమ్మి దానధర్మము మాని
చెనటివై కర్మాలు సేసేవుగా
వానరఁగ మీఁదనొడ్డిన మొగులు నమ్మి
దొనలనీళ్ళు వెళ్ళఁదోసేవుగా ॥ కట ॥

యెలమితోఁ దిరువేంకటేశుఁ గొలువలేక
పొలమురాజులవెంటఁ బొయ్యేవుగా
చిలుకకువలె బుద్ధిచెప్పినఁ గానలేక
౧పలుమారుకే తోఁజుఁ బాదేవుగా ॥ కట ॥ 350

౧. పలు=చాలఁగ, మారుకే=మన్మథునికే కావచ్చు. పలు, శబ్దమును వ్యస్తముగ ధాతుజవిశేషణముగ వాడుట వింత. లేక, బలుమారుకే=బలవంతుడైన మన్మథునకే కావచ్చు.

సామంతం

అందరి కాధారమైనఆదిపురుషుఁ డీతఁడు
విందై మున్నారగించె విదురునికడ నీతఁడు ॥ పల్లవి ॥

సనకాదులుగొనియాడెడిసర్వాత్మకుఁ డీతఁడు
వనజభవాదులకును దైవంబైనతఁ డీతఁడు
యినమండలమునఁ జెలఁగేటిహితవైభవుఁ డీతఁడు
మునుపుట్టిన[1] దేవతలకు మూలభూతి యీతఁడు ॥ అంద ॥

సిరులొసఁగి యశోదయింట శిశువైనతఁ డీతఁడు
ధరనావులమందలలో తగఁ జరించె నీతఁడు
సరసతలను గొల్లెతలకుఁ జనవులొసఁగె నీతఁడు
ఆరసి కుచేలునియడుకు లా[2]రగించె నీతఁడు ॥ అంద ॥

పంకజభవునకును బ్రహ్మపద మొసఁగెను యీతఁడు
సంకీర్తన లాద్యులచే జట్టిగొనియె నీతఁడు
తెంకిగ నేకాలముఁ బరదేవుఁడయినయీతఁడు
వేంకటగిరిమీఁదఁ బ్రబల వెలసినఘనుఁ డీతఁడు ॥ అంద ॥351

68 రేకు నాట

కాయము జీవుఁడుగలనాఁడే తెలియవలె
యీయత్నములు దనకెన్నఁడు ॥ పల్లవి ॥

సతతము సంసారజడుఁడు దానట యాత్మ-
హితవు దెలుసుకొల మెన్నఁడు
రతిసరసముల వూరకే ప్రాయ మెడలంగ
యితరసుఖము దన కెన్నఁడు ॥ కాయి ॥

---

విఘరేకు 70. 1. మొట్టిన. 2. కులవార.

యెడపక ద్రవ్యమోహితుఁడై తిరుగఁ దన-
 యిడుమపాటు మాను టెన్నఁడు
కడలేనిపొలయలుకలచేతఁ దనదేహ-
 మిడియఁగ విజసుఖ మెన్నఁడు ॥ కాయ ॥

శ్రీవేంకటేశువిఁ జేరి తక్కినసుఖ-
 మేవగించుకాల మెన్నఁడు
శ్రీవల్లభునికృప సిరిగాఁ దలఁచి జీవుఁ-
 డీవైభవముఁ గాంచు టెన్నఁడు ॥ కాయ ॥ 352

సామంతం

అతఁడే సకలవ్యాపకుఁ డతఁడే యాతురబంధువుఁ -
 డతఁడు దలఁపులముంగిట నబ్బుట యెన్నఁడొకో ॥ పల్లవి ॥

సారెకు సంసారంబనుజలనిధు లీఁదుచు నలసిన -
 వారికి నొకదరిదాపగువాఁ డిఁక నెవ్వఁడొకో
పేరినయజ్ఞానంబనుపెనుఁజీఁకటి తముఁగప్పిన
 చేరువవెలుఁగై తోఁపెడిచెలి యిఁక నెవ్వఁడొకో ॥ అతఁ ॥

దురితపుకాననములలో త్రోవటుదప్పినవారికి
 తెరు విదె కొమ్మని చూపెడిదేవుఁ డి(ద ?)దెవ్వఁడొకో
పెరిగినయాశాపాశము పెడగేలుగఁ దనుఁగట్టిన
 వెరవకుమని విడిపించేటివిభుఁ డిఁక నెవ్వఁడొకో ॥ అతఁ ॥

తగిలినయాపదలనియెడిదావానలములు చుట్టిన
 బెగడకుమని వడినార్పెడిబిరు దిఁక నెవ్వఁడొకో
తెగువయుఁ దెంపునుగలిగినతిరువేంకటవిభుఁ డొక్కఁడే
 సొగిసి తలంచినవారికి సురతరువగువాఁడు ॥ అతఁ ॥ 353

ముఖారి

ఎక్కడనున్నా నీతఁడు
దిక్కయి మాదెసఁ దిరిగీఁగాక ॥ పల్లవి॥

సరసుఁడు చతురుఁడు జగదేకగురుఁడు
పరమాత్ముఁ డఖిలబంధువుఁడు
హరి లోకోత్తరుఁ డతఁడే నామతి
సిరితోఁ బాయక చెలఁగీఁగాక ॥ ఎక్క ॥

ఉన్నతోన్నతుఁ డుజ్జ్వలుఁ డధికుఁడు
పన్నగశయనుఁడు భవహరుఁడు
యిన్నిటఁగలిగిన యిందిరా(రః?)రమణుఁడు
మన్ననతో మము మనిపీఁగాక ॥ ఎక్క ॥

మమతల నలమేల్మంగకు సంతత-
రమణుఁడు వేంకటరాయఁడు
౧మశిసంపదల సరసవిభవముల
తమకంబున మముఁ దనిపీఁగాక ॥ ఎక్క ॥ 354

కన్నడగౌళ

విశ్వప్రకాశునకు వెలింయేడ లోనేడ
శాశ్వతున కూహింప జన్మ మిఁక నేడ ॥ పల్లవి ॥

సర్వపరిపూర్ణునకు సంచార మిఁక నేడ
నిర్వాణమూర్తికిని నిలయ మిఁక నేడ
పుర్వీధరునకుఁ గాలూఁద నొకచోటేడ
పార్వతీస్తుత్యునకు భావ మిఁక నేడ ॥ విశ్వ ॥

౧. 'యాడ' రేకు.

నానాప్రభావునకు నడుమేడ మొదలేడ
అననసహస్రునకు నవ్వలివ లేడ
మౌనిహృదయస్థునకు మాటేడ పలుకేడ
జ్ఞానస్వరూపునకుఁ గాన విన నేడ ॥ విశ్వ ॥

పరమయోగీంద్రునకు పరులేడ తానేడ
దురితదూరునకు సంస్తుతినింద లేడ
తిరువేంకటేశునకు దివ్యవిగ్రహమేడ
హరికి నారాయణున కవుఁగాము లేడ ॥ విశ్వ ॥ 355

వసంతం

౧ తలఁపులోపలితలఁపు దైవ మితఁడు
పలుమారుఁ బదియుమఁ బదియైనతలఁపు. ॥ పల్లవి ॥

సవతైనచదువులు సరుగఁ దెచ్చినతలఁపు
రవళిఁ దరిగుబ్బలిని రంజిల్లుతలఁపు
కవగూడఁ గోరి (రః)భూకాంతముంగిటితలఁపు
తివిరి దూషకు గోళ్ళఁ దెగటార్చుతలఁపు ॥ తలఁ ॥

గొడుగువట్టినవానిఁ గోరి యడిగనతలఁపు
తడఁబడక విప్రులకు దానమిడుతలఁపు
వొడిసి జలనిధినిఁ గడగూర్చి తెచ్చినతలఁపు
జడియక హలాయుధము జళిపించుతలఁపు ॥ తలఁ ॥

వలపించి పురసతులవ్రతము చెరిచినతలఁపు
కలికితనములు చూపఁగలిగున్న తలఁపు
యిల వేంకటాద్రిపై నిరవుకొన్న తలఁపు
కలుషహరమై మోక్షగతిచూపుతలఁపు ॥ తలఁ ॥ 356

౧. ఇందు దశావతారసమన్వయము కలదు.

పాడి

* అస్మదాదీనాం అన్యేషాం
తస్మిన్ తస్మిన్ తత్రచ పునశ్చ ॥ పల్లవి ॥

సతతాధ్యయననిష్ఠాపరాణాం దృఢ-
వ్రతినాం యతీనాం వనవాసినాం
గతిరిహ స్మర్తుం కా జగత్యాం పర-
స్థితిరియం కా విష్ణుసేవా పునశ్చ ॥ అస్మ ॥

మోహినామత్యంతముష్కరాణాం గుణ-
గ్రాహిణాం భువనైకకఠినానాం
దేహసంశోషణ విదేశకోవా సదా
శ్రీహరిస్మరణవిశేషః పునశ్చ ॥ అస్మ ॥

కింకుర్వాణదుఃఖితజీవినాం
పంకిలమనోభయభ్రాంతానాం
శంకాం నిరుణద్ధి స్వరసా కా, శ్రీ-
వేంకటాచలపతేర్వినుతిః పునశ్చ ॥ అస్మ ॥ 357

69 రేకు సామంతం

దొరకునా యితనికృప తుదిపదంబు
అరిదివిభవము లొల్లమనినాఁ బొదలు ॥ పల్లవి ॥

సొంపలర నితఁడు కృపఁజూచు టరుదనికాక
యింపు సామాన్యమా యితనికరుణ
లంపటముఘనమైనలక్ష్మికటాక్షములు
సంపదలు తోడనే చల్లువెదలాడు ॥ దొర ॥

* ఈకీర్తన సమగ్రముగా లేదు. ఇందలిది యథామూలపాఠము. నిడురేకు 2 లో రెండవచరణపుమూఁడవపాదమున 'సంశోషణవిధిశ్చ కోవా' అని కొంత మేలైన పాఠము కలదు.

తగ నితనిపై భక్తి తగులు టరుదనికాక
నగుట సామాన్యమా నవిచి యితఁడు
జగదేకహితములుగ సరసతలు సౌఖ్యములు
దిగులువాయఁగ నితఁడు దిప్ప దీరాడు ॥ దొర ॥

తిరువేంకటాద్రి సిద్ధించు టరుదనికాక
[1]మరుగఁ దను నిచ్చునా మరియొకరిని
యిరవైనభోగములు యిష్టసామ్రాజ్యములు
విరివిగొని యితనిదయ వెంటనే తిరుగు ॥ దొర ॥ ౩౫౯

ఆహిరి

౦చెలి నేఁడు తా నేమిసేయునమ్మ
చెలి యేమిసేయు నీచెలు లేమిసేయుదురు
చెలువైనవిభుమేనిచెలు వింత సేయఁగా ॥ పల్లవి ॥

సతి నేఁడు బంగారువనికెలోఁ జిత్రంపు-
గతు లెంత చూపినఁ గడకంటఁ జూడదు
అతనిఁజూచినమంచియబ్బురపుఁజూపులు
అతనివెంటనే పోయ నటుగాఁబోలును ॥ చెలి ॥

కినియలూరేటిమంచితియ్యనిమాటలు మంత్ర-
గానములుగా వినుపించి కడువేసరితిమి
వానిమాటలు విన్నవలనైనముదమున
వీనులు ముద్రించినవిధముగాఁబోలును ॥ చెలి ॥

---

పరుసేక. పా. 1. ఇరవు సామాన్యమా యిందరికిని, పరిలేని వితవములు పర పతలు సౌఖ్యములు అరిది నీతనిమహిమ వంటనే వుండు.

౧. 359, 360 పాటలు రెండూ పూర్వముద్రణమున తప్పిపోయినవి. 359వ పాట శుద్ధశృంగారసంకీర్తనములలో చేరదగినది. 360 వ పాట వేదాంతవిషయానుసంధానములతో కూడినశృంగారసంకీర్తనము.

విచ్చళపుమోమున నెయ్యము దైలువారె
బచ్చనచేఁతలు గుబ్బలపై విండనొప్పెను
అచ్చపువేడుక వేంకటాద్రీశుఁ డీరేయి
నెచ్చెలికి విచ్చినట్టినేరుపు గాఁబోలును ॥ చెలి ॥ 359

## సామంతం

ఇత్తడి బంగారుసేయ వింతకు నేరుతునంటా
కొత్తసేఁతలెల్ల దొరకొంటిగా నీవు ॥పల్లవి॥

హీనమైనవారు విన్ను నేచి కొలిచిన ఘన-
మైనపదవులఁ బెట్టేయెం(య?)టువలెనే
మానక యెవ్వతెనైన మచ్చికఁ దగిలి నాతో-
నావిపట్టి సరిసేసే వద్దిరా నీవూ ॥ ఇత్త ॥

కడుఁబాతకులు విన్నుఁ గదిసి కొలిచేరంటా-
నదరి పుణ్యులఁజేయునటువలెనే
కదఁగి యెవ్వతెనైన గాజు మాణికము సేసి
వది నన్నుఁ గెరలించవద్దురా నీవూ ॥ ఇత్త ॥

దిందుపడ మాయసేసి దేవుఁడ నేఁగానంటా-
నందరి భ్రమలఁబెట్టునటువలెనే
అందమైనతిరువేంకటాద్రీశ నీప్రేమ
చెంది నన్నుఁ గూడి దాఁచఁజెల్లునా నీవూ ॥ ఇత్త ॥ 360

## బౌళి

ఎక్కడ చొచ్చెది దీళవమేదియుఁ గదపల గానము
పుక్కనఁ బరితాపానల మూదక మండెడివి ॥ పల్లవి ॥

---

౧. యతిభంగము.

హృదయవికారము మాన్పఁగ నేతెఱఁగున నమకూడదు
మదనానందము చెరుపఁగ మందేమియు లేదు
పొదలినదేహగుణంబులఁ బోనడువఁగ గతి గానము
బ్రదికించినకోరికెలకుఁ బ్రాయము దిరిగినది ॥ ఎక్క ॥

కమలినయజ్ఞానం బిది కన్నులముందరఁ గావదు
తిమిరము పొదిగొని చూడ్కికి దెరువేమియు లేదు
తెమలనియాశాపాశము తెంపఁగ సత్వము చాలదు
మమకారము వెడలింపఁగ మతి యెప్పుడు లేదు ॥ ఎక్క ॥

దురితంబులు పుణ్యంబులు తొడిఁబడ నాత్మనుఁ బెనగొని
జరగఁగ శరీరధారికి సత్కర్మము లేదు
తిరువేంకటగిరిపతియగుదేవశిఖామణిపాదము
శరణని బ్రదుకుటదప్పను సన్మార్గము లేదు ॥ ఎక్క ॥ 361

## గుండక్రియ

ప్రాణులనేరమి గాదిది బహుజన్మపరంపరచే
ప్రాణులు సేసినతమతమపాపఫలముగాని ॥ పల్లవి ॥

హరి సకలవ్యాపకుఁడని అందరుఁ జెప్పఁగ నెరిఁగియు
పరదైవంబులఁ గొలువకపాయరు మానవులు
నరపతి భూమేలఁగ భూవరు భజియింపఁగనొల్లక
పరిసరవర్తులబెంబడిఁ బనిసేసినయట్లు ॥ ప్రాణు ॥

పొందుగ తమతమసేసినపూజలు మ్రొక్కులు గైకొను(నః)
అందముగాఁ బురుషోత్తముఁ డాతఁడే కలఁడనియు
అందరు నెరిఁగియు యితరులఁ జెందుదు రున్నతశైలము -
నందక చేరునతరువుల నందుకొనినయట్లు ॥ ప్రాణు ॥

శ్రీ వేంకటపతి యొక్కఁడె చెప్పఁగ జగములకెల్లను
దైవము నాతుమలోపలిధనమనఁగా వినియు
సేవింపరు పామరు లీదేవుని మధురంబొల్లక
వావిరిఁ బులుసులు చేఁదులు వలెనని కొనునట్లు ॥ప్రాణు॥ 362

ధన్నాసి

ఘోరదురితములచే గుణవికారములచే –
నిరితిఁబడునాకు నేది దెరువు ॥పల్లవి॥

హరి జగన్నాథు * లోకారాధ్యు-
నెరఁగనేరనివాని కేది దెరువు
పరమపురుషుని జగద్భరితు నంతర్వ్యాప్తి-
నిరవుకొలువనివాని కేది దెరువు ॥ఘోర॥

శ్రీ వేంకటేశుఁ దలఁచినసేవక సకలంబు-
నేవగింపనివారి కేది దెరువు
దేహోత్తమునిమహిమ దెలిసితెలియఁగలేని-
యావివేకంబునకు నేది దెరువు ॥ఘోర॥ 363

70 రేకు ఆహిరి

ఏపములు సేసినా విటువలెనేపో
యీపనికిఁ జొరవిపని యేటిలోపైరు ॥పల్లవి॥

హరికథలమీఁదిప్రియమబ్బ(బే?)నా తొంటితమ-
పరిపక్వమగుఁదపఃఫలముగాక
గరిమె నివిలేకున్నఁ గలకాలములుఁ జేయు-
నిరతంపుఁదపమెల్ల నీటిలో[1] వ్రాఁత ॥ఏప॥

* ఇందు 'అఖిలాత్మకుంటి' వద మొకటి యైదుమాత్రలది లోపించినది గాఁబోలును.
1. విడురేకు 47. 1. నీటిపై.

నారాయణునిభక్తి ననిచెనా ధనమెల్లఁ
బారఁజల్లిన దానఫల మదియపో
కోరి యివి[1] లేకున్న కోటిదానములైన
పేరుకాని[2] వరతఁగలపినచింతవంతు ॥ ఏప ॥

వదల కిటు వేంకటేశ్వరుఁడే దైవంబనుచుఁ
జదువఁగలిగిన మంచిచదు వదియపో
పదిలముగ నీవిధము పట్టియ్యకుండినను
చదువు లసురలు మున్న చదివేటిచదువు ॥ ఏప ॥ 364

శ్రీరాగం - జంపె

అణురేణుపరిపూర్ణుఁడైన శ్రీ వల్లభునిఁ
బ్రణుతించువారువో బ్రాహ్మలు ॥ పల్లవి ॥

హరినామములనె సంధ్యాదివిధు లొనరించు-
పరిపూర్ణమతులువో బ్రాహ్మలు
హరిమంత్రవేదపారాయణులు హరిభక్తి-
పరులైనవారువో బ్రాహ్మలు ॥ అణు ॥

యేవి చూచినను హరి యిన్నిటాఁ గలఁడనుచు-
భావించువారువో బ్రాహ్మలు
దేవకీనందనుఁడె దేవుఁడని మతిఁదెలియు-
పావనులు వారువో బ్రాహ్మలు ॥ అణు ॥

ఆదినారాయణుని ననయంబుఁ దమయాత్మఁ
బాదుకొలిపినవారు బ్రాహ్మలు
వేదరక్షకుఁడైన వేంకటగిరీశ్వరుని-
పాదసేవకులువో బ్రాహ్మలు ॥ అణు ॥ 365

1. యిది 2. కాన

దేశాక్షి

[illegible] - శోకవిఘాతక హో-
పాతాళలంకాపతివిభాళా ॥ పల్లవి ॥

హనుమంతరాయ ^౧^అంజనీతనయ హో-
వనధిలంఘనగాత్ర వాయుపుత్రా
యినకులాధిపనిజహిత జగన్నుత-
వనజోదరసేవక సత్వధనికా ॥ సీతా ॥

ప్రళయాంతకరూప బలదీప రవిఫల-
గిళనప్రతాప సుగ్రీవప్రియా
కుళకదానవసంకులవిదారణ
ఖళిఖళి జగత్ప్రతిబలుబంటా ॥ సీతా ॥

పంకజాసనదివ్యపదవైభవ హో-
లంకిణీప్రాణవిలంఘన
వేంకటేశ్వరుసేవావీర మహాధీర
కింకరరాయ సుఖీభవా ॥ సీతా ॥ 366

శ్రీరాగం

ఇన్నిజన్మము లేఁటికి హరిదాసు-
లున్నవూరఁ దా నుండినఁ జాలు ॥ పల్లవి ॥

హరిభక్తులయింటియన్నము గొనువారి-
వరువుడై వుండవలెనన్నఁ జాలు
పరమభాగవతభవనంబులఁ బెడ్డ-
పురువు దానయి పొడమినఁ జాలు ॥ ఇన్ని ॥

౧. 'అంజనీ' రేకు.

వాసుదేవునిభక్తవరులదాసులు మున్ను—
రోసినయెంగిలి రుచిగొన్నఁ జాలు
శ్రీ సతీశునిఁదలఁచినవారి <sup>౧</sup>దాసాన-
దాసుఁడై వుండఁదలఁచినఁ జాలు ॥ ఇన్ని ॥

శ్రీ వేంకటేశుఁ జూచినవారిశ్రీ పాద—
సేవకుఁడై <sup>౨</sup>యుండఁజేరినఁ జాలు
యీవిభుదాసులహితులపాదధూళి—
పావనమై సోఁకి బ్రదికినఁ జాలు ॥ ఇన్ని ॥ 367

## ముఖారి

భోగీంద్రులను నీరుఁ బోయి రందు
వేగన మీఁదటివిభవాలకు ॥ పల్లవి ॥

హరుఁడ పోయిరా; అజుఁడ నీవును బోయి
తిరిగిరా మీఁదటితిరుణాళ్లకు;
సురలు మునులును భూమరలుఁ బోయిరందు
అరవిరి విన్నాళ్ల నలసితిరి ॥ భోగి ॥

జముఁడ పోయిరా; శశియు [1] నీవును బోయి
సుముఖుఁడవై రా సురలఁ గూడి;
గుములై దిక్పతులు దిక్కులకుఁ బోయిరందు
ప్రమదాన నిన్నాళ్లు బడలితిరి ॥ భోగి ॥

నారదసనకసనందనాదులు
భూరివిభవములఁ బోయిరందు;
దూరముగాఁ బోకిట్టే [2] తొరలి వేంకటగిరిఁ
జేరి నన్నిట్లనే సేవించుఁడీ ॥ భోగి ॥ 368

విడురేకు 58 1. శవి పీ. 2. దూరంగాకిట్టే. ౧. 'దాసాను' కావచ్చు. ౨. 'వుండ'రేకు.

సామంతం

[౧]అతనికెట్ల సతమైతినో కడు-
హితవో పొందులహితవో యెఱఁగ ॥ పల్లవి ॥

హృదయము తలఁపున విరవయినఁగదా
పదిలమౌను లోపలిమాట
వెదకినచిత్తము వెర వెఱఁగదు నే-
నెదిరి నెఱఁగ నే నేమియు నెఱఁగ ॥ అత ॥

కాలూఁద మనసుగలిగికదా నా-
తాలిమి మతిలోఁ దగులౌట
మేలిమిపతితో మెలఁగుటెదో నే-
నేలో నే నిపుడెక్కడో యెఱఁగ ॥ అత ॥

నేఁడని రేపని నే నెఱిఁగికదా
పోఁడిమి మతిలో పొలుపౌట
వాఁడే వేంకటేశ్వరుఁడు రాఁగలిగె
[౨]ఆఁడుజన్మమేనౌటిది యెఱఁగ ॥ అత ॥ 369

## 71 నుండి 77 వరకుగలయేడురేకులు లేవు

78 రేకు శ్రీరాగం

[౩]ఎట్టు వేగించే దిందుకేగురే సితరకాండ్లు
వెట్టివేమి సేయుమంటా వెన్నడించే రిపుడు ॥ పల్లవి ॥

వొంటికాలఁ గుంటికుంటి వూరిబందెలకుఁ జిక్కి-
పంటదాఁకా దున్నె నొక్కపసురము
గంటుగంటులాక లొత్తి కల్లలవడిమిపంట
కుంటివాఁడు గావలుండి కుప్ప లేరుపరచె ॥ ఎట్టు ॥

౧. ఇది శృంగారకీర్తనంలో నుండదగినది. ౨. ఆఁడుజన్మము+ఏను+ఔట.
౩. దీనిభావము స్పష్టమగుట లేదు.

కలది కుక్కిమంచము కన్నవారెల్లాఁ బందేరు
తలెతో ౧దొగ్గినంబలి దావతూళ్ళు
వెలిఁగంతలకొంపలు వీడుఁబట్లు చూపేరు
తలవరులెందులోనాఁ దప్పు వెదకేరు ॥ ఎట్టు ॥

వొళ్ళుచెడ్డవాఁ డొకఁడు వుభయమార్గము గోవి
కల్లదొరపుట్టుబడి కడుఁగట్టివి
చల్లవి శ్రీవేంకటేశ సకలలోకపతివి
యిల్లిదె నీశరణంటి మిందరివి గావవే ॥ ఎట్టు ॥ 370

లలిత

తప్పదు తప్పదు దైవముకృప యిది
ముప్పిరి వింతా ముకుందుఁడే ॥ పల్లవి ॥

వెక్కసపుమతి వెలుతులుదీరిన-
నెక్కడ చూచిన నీశ్వరుఁడే
గుక్కక యాపలు గోపివేసినను
విక్క మడుగడుగు విధానమే ॥ తప్ప ॥

పొంచి శరీరపుభోగము లుడిగిన
చుంచుఁబాపములు సుకృతములే౨
౩దంచెడివిషయపుతగులమి(ము?) బాసిన
యొంచిచూచినను యిహమే పరము ॥ తప్ప ॥

౧. 'దొగ్గ' రేకు ౨. 'సుగ్రుతములే' రేకు. ౩. 'దంచేటి' రేకు.

శ్రీవేంకటపతిసేవే కలిగిన
వేవేలువగలు వేడుకలే
చేవదీరె సందియము లే దిదే *
భావమునమ్మినప్రపన్నులకును ॥ తప్ప ॥ 371

## బౌళి

దేవ నీవిచ్చేయందుకు దీనికిఁగా వింతయేల
యేవేళ మాయెరుకలు యెందుకుఁ గొలుపును ॥ పల్లవి ॥

యెవ్వరివసములు బుద్దిరిఁగినడచేమన
యివ్వల నారాయణ నీవియ్యక లేదు
దవ్వుచేరువ మనసుతనయిచ్చయితేఁగనక
రవ్వగ మృగాదులెల్ల రాజ్యమేలనేరవా ॥ దేవ ॥

సారెకు నిన్నుఁదలపించ జంతువులవసమా
కేరి నీవు జిహ్వఁ బరికించఁగాఁగాక
యీరీతి లోకమెల్లాఁ దమయిచ్చకొలఁదులనయితే
దూరానఁ గొక్కెరలు చదవవా వేదాలు ॥ దేవ ॥

యిందరిపాపపుణ్యాలు యిన్నియు నీచేఁతలే
కందువ స్వతంత్రులు గారు గాన
చందపుశ్రీవేంకటేశ శరణంటి నిదె నీకు
చెంది నీవే కాతుగాక చేఁతలూను వలెనా ॥ దేవ ॥ 372

## సామంతం

పరుస మొక్కటేకాదా పయిఁడిగాఁ జేసేది
అరయ లోహమెట్టున్నా నందుకేమీ ॥ పల్లవి ॥

---

* ఈ పాదమున యతి లేదు. 'చావదీరె సంశయము లేనిదె' అని పాఠము గాఁబోలును. 'చేవ' యే 'చావ' గా వ్రాతలోనుండుట సామాన్యము.

వనజనాభునిభక్తి వదలకుండినఁ జాలు
మనసు యెందు దిరిగినా మరియేమి
మొనసి ముద్రలు భుజముల నుండితేఁ జాలు
తను వెంతహేయమైనా దానికేమి ॥ పరు ॥

శ్రీ కాంతునామము జిహ్వఁ దగిలితే జాలు
యేకులజుఁడైనాను హీనమేమి
సాకారుఁడైనహరి శరణుచొచ్చినఁ జాలు
చేకొని పాపము లెన్ని చేసిననేమి ॥ వరు ॥

జీవుఁ డెట్టున్నానేమి జీవునిలో యంతరాత్మ
శ్రీవేంకటేశున కాచింతయేమి
యేవలనఁ బరమైన యిహమైన మాకుఁ జాలు
కైవశమాయ నతఁడు కడమలింకేమీ ॥ పరు ॥ 373

భూపాళం

మిన్నక వేసాలుమాని మేలుకోవయ్యా
సన్నల నీయోగనిద్ర చాలు మేలుకోవయ్యా ॥ పల్లవి ॥

ఆవులు పేయలకుఁగా నఱచీఁ బిదుకవలె
గోవిందుఁడ యింక మేలుకొనవయ్యా
ఆవలీవలిపడుచు లాటలు మరిగివచ్చి
త్రోవగాచుకున్నారు ప్రొద్దున మేలుకోవయ్యా ॥ మిన్న ॥

వాడల గోపికలెల్లా వచ్చి నిన్ను ముద్దాడఁ
గూడియున్నా రిదే మేలుకొవయ్యా
తోడనే యశోద గిన్నెతోఁ బెరుగు వంటకము
యీడకుఁ దెచ్చిపెట్టె నిఁక మేలుకోవయ్యా ॥ మిన్న ॥

పిలిచీ నందగోపుఁడు పేరుకొని యదె కన్నుఁ -
గొలుకులు విచ్చి మేలుకొనవయ్యా
అలరిన శ్రీవేంకటాద్రిమీఁదిబాలకృష్ణ
యిల మామాటలు వింటి విఁక మేలుకోవయ్యా. ॥మిన్న॥ 374

పాడి

ఇందునుండ మీ కెడ లేదు
సందడిసేయక చనరో మీరు ॥పల్లవి॥

నాలుక శ్రీహరినామం బున్నది
తూలుచుఁ బారరో దురితములు
చాలి భుజంబున చక్రం బున్నది
తాలిమి భవబంధము లటు దలరో ॥ఇందు॥

అంతర్యామై హరి వున్నాఁ డిదె
చింతలు వాయరో చిత్తమున
వింతలఁ జెవులను విష్ణుకథ లివిగో
పొంతఁ గర్మములు పోరో మీరు ॥ఇందు॥

కాపయి శ్రీవేంకటపతిపే రిదె
నాపై నున్నది నయమునను
కోపపుకామాదిగుణములాల మీ -
రేపున కడఁగడ నెందైనఁ బోరో ॥ఇందు॥ 375

79 రేకు రామక్రియ

నీయాజ్ఞ దలమోచి నీదేహధారి నైతి
యీయెడ గోవిందుఁడ నే నీదేరేదెట్లో ॥పల్లవి॥

తనువు వేసరినాను తలఁపు వేసరదు
ధనముగడించెడితరితీపున
చెనకి మగఁడు విడిచిన మాను విడువని -
పనియాయ హరి నాబదుకుజాడ యెట్లో ॥ నీయా ॥

పాయము ముదిసినాను భావము ముదియదు
వేయైనా సంసారవిషయాలను
వోయయ్యీ కలివోసినావుట్లదిక్కు చూచేది
మాయదాయ నీక నామనసుజాడెట్లో ॥ నీయా ॥

కడలేనినావిధులు కన్నులారఁ జూచి నీవు
నడుమ శ్రీవేంకటేశ నన్ను నేలితి
నొడుగులు దప్పినాను నోముఫలము దప్పని -
అడియాల మబ్బె నాకు నానతిచ్చి తెట్లో ॥ నీయా ॥ 376

## భూపాళం

మేదిని జీవులఁ గావ మేలుకోవయ్యా
నీదయే మాకెల్ల రక్ష నిద్ర మేలుకోవయ్యా ॥ పల్లవి ॥

తగుగోపికల కన్నుఁదామరలు ౧వికసించె
మిగుల సూర్యనేత్రుఁడ మేలుకోవయ్యా
తెగువ రాక్షసులనేతిమిరము విరియఁగ
నెగడినపరంజ్యోతి నిద్ర మేలుకోవయ్యా ॥ మేది ॥

ఘనదురితపునల్లఁగలువలు వికసించె
మినుకు౨శశివర్ణుఁడ మేలుకోవయ్యా.
పనివడి వేదాలనేపక్షులెల్లాఁ బలుకఁగ
౩జనక (?) యాశ్రితపారిజాత మేలుకోవయ్యా ॥ మేది ॥

---

౧. 'వికసించ' కావచ్చు ౨. 'శశినేత్రుఁడ' కావచ్చు. ౩. 'తంద్రీ' అనువర్తములో జనకశబ్దము కావచ్చు. వ్రా.ము.పాఠములో ప్రశ్నార్థకచిహ్నమెట్లో?

వరలక్ష్మీకుచచక్రవాకము లొందొంటి రాయ
  మెరయుదోషారహిత మేలుకోవయ్యా
  పొరపి నీవు నిత్యభోగములు భోగించ
  నిరతి శ్రీవేంకటేశ నేఁడు మేలుకోవయ్యా ॥ మేది ॥ 377

లలిత

ఆతుమ సంతసపెట్టుటది యెఱుక, తా-
  నేతెరువు నొల్లకుండు టదియే యెఱుక ॥ పల్లవి ॥

ముంచినబంధములలో మునుఁగుదువడక తా-
  వంచల విడఁదన్ను టది యెఱుక
  చంచలపువిషయాల సగ్గుడుముగ్గుడుగాక
  యెంచిఁ హరిఁదలపోయు టదియే యెఱుక ॥ ఆతు ॥

పాయవియర్థములకు బంటుబంటై తిరుగక
  ఆయతమై మోసపోని దది యెఱుక
  పాయపుఁగామినులతోఁ బలుమారుఁ జేయుపొందు
  హేయమనితలపోయు టదియే యెఱుక ॥ ఆతు ॥

ధరమీఁదఁగలప్రాణితతుల నొప్పించక
  అరయఁగ సమ్మఁదగు టది యెఱుక
  గరిమల శ్రీవేంకటపతిదాసుఁడై
  యిరవొంద సుఖించు టదియే యెఱుక ॥ ఆతు ॥ 378

రామక్రియ

ఇందిరానాయక యిదివో మాపాటు
  చెంది నీవే గతి చేకొనవయ్యా ॥ పల్లవి ॥

తీసీఁ గోరికతీదీపు లోకవంక
లాసీ సంసారలంపటము
మూసీఁ గర్మము మునుకొని పరచింత
నేసేదేమిఁకఁ జెప్పే దేమి ॥ ఇంది ॥

పంచీ నాసలు వలసినచోటికి
పొంచీ దుర్గుణభోగములు
ముంచీ యౌవనమోహాంధకారము
యెంచేదేమి సోదించే దేమి ॥ ఇంది ॥

యెఱిఁగీఁ జిత్తము యించుకించుక నిన్ను
మఱవనిసీపైభక్తి మతినుండఁగా
నెఱి శ్రీవేంకటపతి నీవే కాతువుగాక
వెఱచి నేఁజేసేవిన్నపమేమి ॥ ఇంది ॥ 379

రామక్రియ

నారాయణాయ నమో నమో నానాత్మనే నమో నమో
యీరచనలనే యెవ్వరు దలఁచిన యిహపరమంత్రము లిందరికి॥పల్లవి॥

గోవిందాయ నమో నమో గోపాలాయ నమో నమో
భావజగురవే నమో నమో ప్రణవాత్మనే నమో నమో
దేవేశాయ నమో నమో దివ్యగుణాయ నమో యనుచు
యీవరుసలనే యెవ్వరు దలఁచిన యిహపరమంత్రము లిందరికి
॥ నారా ॥

దామోదరాయ నమో నమో ధరణీశాయ నమో నమో
శ్రీమహిళాంపతయే నమో శిష్టరక్షిణే నమో నమో
వామనాయ తే నమో నమో వనజాక్షాయ నమో నమో
యీమేరలనే యెవ్వరు దలఁచిన యిహపరమంత్రము లిందరికి
॥ నారా ॥

---

౧. 'పతియేన్నమో' రేకు ౨. 'రక్షణే' రేకు.

పరిపూర్ణాయ నమో నమో ౧ప్రణవగ్రాయ (?) నమో నమో
చిరంతన శ్రీ వేంకటనాయక శేషశాయినే నమో నమో
నరకధ్వంసే (?) నమో నమో నరసింహాయ నమో నమో
యిరవుగ నీగతి నెవ్వరు దలఁచిన యిహపరమంత్రము
లిందరికి ॥ నారా ॥ 380

లలిత

అంతర్యామీ అలసితి సొలసితి
యింతట నీశర ణిదె చొచ్చితిని ॥ పల్లవి ॥

కోరినకోర్కులు కోయనికట్లు
తీరవు నీ వవి తెంచక
భారపుఁబగ్గాలు పాపపుణ్యములు
నేరుపులఁ బోనీవు నీవు వద్దనక ॥ అంత ॥

జనులసంగములఁ జిక్కరోగములు
విను విడువవు నీవు విడిపించక
వినయపుదైన్యము విడువనికర్మము
చన దది నీవిటు ౨సంతపరచక ॥ అంత ॥

మదిలోచింతలు మయిలలు మణుఁగులు
వదలవు నీవవి వద్దనక
యెదుటనె శ్రీవేంకటేశ్వర నీ వదె
అదనఁ గాచితివి అట్టిట్టనక ॥ అంత ॥ 381

80 రేకు ఆహిరి

దేవ నీమాయతిమిర మెట్టిదో నా-
భావము చూచి గొబ్బునఁ గావవే ॥ పల్లవి ॥

---

౧. 'పణవాగ్రాయ' కావచ్చు. ౨. 'సంతపరచు'=శాంతపరచు, అని అర్థము కావచ్చు.

వెడదుఃఖమపుడెల్లా వేసరుచుండుదుఁగాని
తడవి విరతిఁబొంది తలఁగలేను
అడియాసలఁ దిరిగి అలయుచుండుదుఁగాని
మడి దొసకు(గు ?)ల నివి మానలేను ॥ దేవ ॥

హేయము శ్రీ(స్త్రీ ?)సుఖమని యెఱుఁగుచుండుదుఁగాని
పాయపుమదముచేతఁ బాయలేను
పాయనిపాపాలు చూచి భయమందుచుండుఁగాని
వోయయ్య యివి సేయకుండలేను ॥ దేవ ॥

కలకాల మిన్నియును గందువిందుఁగాని మఱి
యెలమి నొక్కటనైన యెచ్చరలేను
బలిమి శ్రీవేంకటేశ బంధముక్తునిఁ జేసి
తలఁపులో నెలకొని దయఁజూడవయ్యా ॥ దేవ ॥ 382

పాడి

అభయ మభయమో హరి నీకు (వు ?)
విభుఁడ వింతటికి వెర వింక నేది ॥ పల్లవి ॥

బడిగొని మదిలో శాంతము నిలువదు
కడుఁగడుదుస్సంగతివలన
యిడుమలేనిసుఖ మించుక గానము
అడియాసల నాయలమటవలన ॥ అభ ॥

తలఁపులోన సీతత్వము నిలువదు
పలులంపటముల(భ్రమవలన
కలిగినవిజ్ఞానగతియును దాఁగెను
వెలివిషయపుపిరిపీకులవలన ॥ అభ ॥

పక్కనఁ బాపపుబంధము లూడెను
చిక్కక విను( దలఁచినవలన
చిక్కులు వాసెను శ్రీవేంకటపతి
నిక్కము నా కిదె నీ కృపవలన ॥ అధ ॥ 383

బౌళి

కొందరి కివి సమ్మతియైతే కొందరి కవి గావు
యిందరిలోపల నీవెడమాయలు యేగతిఁ దెలిసే నేనయ్యా
॥ పల్లవి ॥

దూరము కర్మమునకు జ్ఞానము; తోడనే(తొడునే?)వొండొకటికిని
దూరము; పరమునకు బ్రపంచము తొలుత విరుద్ధంబు;
దూరము విరతికి సంసారము; తుదమొదలే లేదు;
యీరీతుల నీ వెడమాయలు యేగతిఁ దెలిసెద నేనయ్యా
॥ కొంద ॥

కూడదు దేహమునకు నాత్మకు గోత్రవిరోధం ; బెన్నఁడును
కూడదు కోపమునకు శాంతము గుణావగుణములను;
కూడదు బంధమునకు మోక్షము కోరికలే కట్లుగాన;
యేడ గొలఁదిగా శ్రీహరిమాయలు యేగతిఁ దెలిసెద నేనయ్యా
॥ కొంద ॥

శ్రీవేంకటపతి నన్నిగతిఁ జిక్కించితి వీజగమునను;
భావింపఁగరాదు నీమహిమ బహుముఖములయర్థముగాన;
యేవిధమును నేఁటికి నాకిఁక యెందెందవి తగిలెద నేను
దైవికమగు నీందాసానుదాస్యము దక్కినదే నాకు
॥ కొంద ॥ 384

౧. 'దాసాన' రేకు.

పాడి

అంతయు నీవే హరి పుండరీకాక్ష
చెంత నాకు నీవే శ్రీరఘురామా ॥ పల్లవి ॥

కులమును నీవే గోవిందుఁడా, నా-
కలిమియు నీవే కరుణానిధీ,
తలఁపును నీవే ధరణీధరా, నా-
నెలవును నీవే నీరజనాభా ॥ అంత ॥

తనువును నీవే దామోదరా, నా-
మనికియు నీవే మధుసూదనా,
వినికియు నీవే విట్ఠలుఁడా, నా-
వెనకముందు నీవే విష్ణుదేవుఁడా ॥ అంత ॥

పుట్టుగు నీవే పురుషోత్తమా కొన
నట్టనడుము నీవే నారాయణా,
యిట్టె శ్రీవేంకటేశ్వరుఁడా నాకు
నెట్టన గతి యింక నీవే నీవే ॥ అంత ॥ 385

బౌళి

అన్నిటా నీ వంతర్యామివి అవుట ధర్మమే అయినాను
యెన్నఁగ నీవొక్కఁడవే గతియని [1]యెంచికొలుచుటే ప్రపన్న-
[2]సంగతి ॥ పల్లవి ॥
యేకాంతంబున నుండినపతివి యెనసిరమించుటే సతిధర్మంబు
లోకమురచ్చలోనుండినపతి లోఁగొవి పైకొవి(నః)రావట్లు;
యీ కొలఁదులనే సర్వదేవతలయిన్నిరూపులై నీ వున్నప్పుడు
కై కొని నిను బహుముఖములఁగొలుచుట గాదు పతివ్రతవ్రత
ధర్మంబు ॥ అన్ని ॥

౧. 'యేచికొలచుటే' రేకు. ౨. 'సుగతి' రేకు.

పూనినబ్రాహ్మణులలోపలనే నిను( బూజించుట వేదోక్తధర్మము
శ్వానకుక్కుటాదులలోపల నిను సరి( బూజించ(గరానట్లు,
యీనియమములనె ప్రాకృతజనులను యీశ్వర నీశరణాగత జనులను
కానక, వొక్కట సరిగా(¹జూచుట కాద(దే?)వివేకధర్మంబు ॥ అన్ని ॥

శ్రీవేంకటపతిగురువనుమతినే నేవే నాకును శిష్యధర్మము
అవలనీవల నితరమార్గములు యాత్మలోన రుచిగానట్లు,
భావింప(గ సకలప్రపంచమును బ్రహ్మం సత్యజ్ఞానమనంతము
కైవశమై యిన్నిటా వెనుతగులు కా(దే?)వివేకధర్మంబు ॥ అన్ని ॥ 386

ఆహిరి

²కోరు వంచరో ³కోటారు
అరసి మనసా అంతరాత్మకు ॥ పల్లవి ॥

కొండలపొడవులు కోరికకుప్పలు
పండినపంటలు భవము లివి
నిండినరాసులు నిజకర్మంబులు
అండనె యివె మాయారంభములు ॥ కోరు ॥

వెలిధాన్యంబులు విషయపురాసులు
⁴పొలివా రేటిపూచుపుగములు(?)
కలుషపుమదమున కావుగప్పినవి
అలవిమీర మాయారంభములు ॥ కోరు ॥

౧. 'చూచుటకాద+వివేకధర్మంబు' అని విభజింపవచ్చునేమో.
౨. కోరు+వంచరో ౩. 'కొటారు' కావచ్చు. ౪. పొలివారుట = తూర్పెత్తుట, తూర్పుపారుట కావచ్చు

బడి వింద్రియములబంతులఁ నరిపి
కడురతుల దండగట్టలతో
యెడనెడ శ్రీ వేంకటేశుమహిమ లవే
ఆదియాలపుమాయారంభములు ॥ కోరు ॥ 387

81 రేకు దేసాళం

పీనిఁ జూచియైన నేము విరతిఁబొందగలేము
పూని మాఁబ్రదు కిందుఁబోలదాయఁగా ॥ పల్లవి ॥

పరుల వేడఁగబోవు పరపిందకుఁ జొరవు
పరపురుషార్థమే ఫలవృత్తితతులెల్ల
నరులమై ఘనులమై నానాబుద్ధు లెఱిఁగి
పొరి మాఁబ్రదుకు లిందుఁబోలదాయఁగా ॥ పీనిఁ ॥

కామక్రోధాదులు లేవు కామతత్వ మెఱఁగవు
కామించినట్లవు నెక్కడనైనా శిల లివి
దీమసము గలిగియుఁ దెలివి గలిగియును
భూమిలో మాఁబ్రదు కందుఁబోలదాయఁగా ॥ పీనిఁ ॥

వొకరిఁ గొలువఁబోవు వొకపంట సేయఁబోవు
వొకమానిగూడు చేరివుండు పక్షి లాడనాడ
వొక శ్రీ వేంకటపతి నమ్మియుండలేము
౧ మొకెమో మాఁబ్రదు కిందుఁబోలదాయఁగా ॥ పీనిఁ ॥ 388

సాళఁగం

పనిమాలినట్టి వట్టిపఱఁదుగాక । మాకు
నవిచి యిదియు నొక్కనగుఁబాట్లా ॥ పల్లవి ॥

---

౧. 'ముఖ్య' శబ్దభవమా? అర్థము అదే కావచ్చు ౨. 'పఱఁదు' పూ.ము.పా.

కన్నవారినెల్లా వేఁడేకష్టమే దక్కఁటగాక
పన్ని దైవమియ్యనిది పరులిచ్చేరా
యెన్నికతోఁ దేహమిచ్చె విహమెల్లాఁ జెందవిచ్చె
వున్నవా రింతటిపని కోపఁగలరా ॥ పని ॥

బడలి తా నెందైనాఁ బడ్డపాటేదక్కెఁగాక
ంకడఁగి రానిది దే నొక్కరివసమా
కడుపులో నుండఁగానే కలవి నుదుట వ్రాసె
తడవి దైవముచేఁత దాఁటవసమా ॥ పని ॥

దెప్పరపుసంపదకుఁ దిమ్మటలే దక్కెఁగాక
యెవ్వరూ శ్రీవేంకటేశుఁడీకమానీనా
చప్పుడుగా నతవికే శరణన్నఁ జాలుఁగాక
తప్పులును వొప్పులు నాతవివేకావా ॥ పని ॥ 389

దేసాళం

పరులసేవలు చేసి బ్రదికేరటా
సిరివరుదాసులు సిరులందు టరుదా ॥ పల్లవి ॥

కోరి వొకనరునిఁ గొలిచినవారలు
ధీరులై సలిగెలఁ దిరిగేరట
కూరిమి బ్రహ్మాండకోటులేలెడివాని-
వార లింతటఁ జనవరులౌ టరుదా ॥ పరు ॥

చేకొన్న తుమ్మిదచేపడ్డకీటము-
లాకడఁ దుమ్మిదలయ్యీనట
శ్రీకాంతునిపాదసేవకులగువార-
లేకులజులయినా నెక్కుడౌ టరుదా ॥ పరు ॥

---

౧. 'కడఁగిరాని దిదే నొక్కరివసమా'. పూ.ము.పా. ౨. 'దీకమానీనా' పూ.ము.పా.

ధరణీశునాజ్ఞల తమదేశమునందు
సిరులనాణెపుముద్ర చెల్లినట
తిరువేంకటాద్రిశ్రీదేవునిముద్రలు
ధరియింపఁగా నింతటఁ జెల్లుటరుదా ॥ పరు ॥ 390

గుజ్జరి

ఇటుగన సకలోపాయము లుడిగిన యీశ్వరుఁడే రక్షకుఁడు
తటుకున స్వతంత్రముడిగినయాత్మకు తగువిశ్చింతమే
పరసుఖము ॥ పల్లవి ॥

ఆఁకటి కడుగనిశిశువుకుఁ దల్లి యడిచి పాలు ద్రాగించినరీతి,
యీకడఁ గోరికలుడిగినయోగికి నీశ్వరుఁడే రక్షకుఁడు
చేకొని బుద్ధెఱిఁగినబిడ్డలపైఁ జింతింపరు తొల్లిటివలెఁ దల్లులు
యీకొలఁదులనే స్వయత్నదేహుల కీశ్వరుఁడును వాత్సల్యము
వదలు ॥ ఇటు ॥

తతిఁ గరిరాజుఁగాచినయట్లు ద్రౌపదిమానము గాచినయట్లు,
హితమతి స్వతంత్రముడిగినయోగికి యీశ్వరుఁడే రక్షకుఁడు
అతనుఁడు భస్మంబయ్యెననాఁడుఅజునిశిరం బటు
ద్రుంచిననాఁడు,
చతురుఁడు దా నడ్డమురాఁడాయను స్వతంత్రముదుగనిజీవులు
గాన ॥ ఇటు ॥

దిక్కని యనిశముఁ జిత్తములో[౧]నఁ జింతించేటిశరణాగతజనులకు,
యిక్కడనక్కడ శ్రీవేంకటగిరియీశ్వరుఁడే రక్షకుఁడు
మక్కువతోఁ దనయంతర్యామిని మఱచినస్వామిద్రోహుల కెల్లా
అక్కరతోఁ బుట్టుగులే భోగ్యం బహంకారము విడువరుగాన
॥ ఇటు ॥ 391

---

౧. 'లోనఁ' పూ.ము.పా. రేకు.

వరాళి

రామ రామచంద్ర రాఘవా రాజీవలోచన రాఘవా
సౌమిత్రిభరతశత్రుఘ్నులతోడ జయమందుదశరథరాఘవా ॥పల్లవి॥

శిరసుకూఁకటులరాఘవా చిన్నారిపొన్నారిరాఘవా
గరిమ నావయసునఁ దాటకిఁ జంపినకౌసల్యానందనరాఘవా
అరిదియజ్ఞముగాచురాఘవా అట్టె హరువిల్లువిఱిచినరాఘవా
సిరుఁలతో జనకునియింటను జానకిఁ జెలఁగిపెండ్లాడినరాఘవా
॥ రామ ॥

మలయునయోధ్యారాఘవా మాయామృగాంతకరాఘవా
చెలఁగి చుప్పనాతిగర్వ మడఁచి దైత్యసేనలఁజంపినరాఘవా
సొలసి వాలిఁ ౧జంపి రాఘవా దండిసుగ్రీవునేలినరాఘవా
జలధిబంధించినరాఘవా లంకసంహరించినరాఘవా ॥ రామ ॥

దేవతలుచూడ రాఘవా నీవు దేవేంద్రురథమెక్కి రాఘవా
రావణాదులనుఁ జంపి విభీషణు రాజ్యమేలించినరాఘవా
వేవేగ మరలి రాఘవా వచ్చి విజయపట్టమేలి ౨రాఘవా
శ్రీవేంకటగిరిమీఁద నభయము చేరి మాకిచ్చినరాఘవా
॥ రామ ॥ 392

82 రేకు దేవగాంధారి

విధినిషేధములకు వెలవఁగఁబనిలేదు
మధుసూదన నీమన్ననదాసుఁడైతే ॥పల్లవి॥

విడువరానిధర్మ౩విధుల పురుషులను
విడిచి గోపికలు విచ్చనవిడి
బడి నిన్నుఁ దగులుటే పరమధర్మమాయ
యెడయువితరధర్మా లిఁకనేఁటికయ్యా ॥ విధి ॥

---

౧. 'జంపిన' కావచ్చు. ౨. 'మేలిన' కావచ్చు. ౩. 'విదుల' రేకు, పూ. ము. పా

మానరానికర్మమార్గము లటు మాని
పూనినయతులే పూజ్యులట
౧నీనారాయణనియతే ధర్మమాయు
యీనిజ మొకటియు నెఱఁగఁగవలయు ॥ విధి ॥

యిన్నిట శ్రీ వేంకటేశ నీదాసుఁడై-
వున్న విచారాల నొడుగనేలా
విన్నఁగూర్చినట్టినిజభక్తి గలదని
తిన్ననై తెలిపేటితెలివే కలది ॥ విధి ॥ 393

రామక్రియ

సులభుఁడు మధుసూదనుఁడు మన-
మెలమి నమ్మిన నిట్టేసుండీ ॥ పల్లవి ॥

పడుచుమాటన కాఁ౨ప్రహ్లాదునెదుట
పొడచూపె నాదిపురుషుఁడు
అడవిధేహనక ఆదంతిమొఱకును
తడవికాచినదైవమునుండీ ॥ సుల ॥

ఆఁడుమాటలనక అంతలో ద్రౌపదిని
వాఁడిమిఁ గాచినవరదుఁడు
వోఁడిమిఁ బేదనక వొందినకుచేలుని౩
వీఁడె సంపదిచ్చె విష్ణుఁడు సుండీ౪ ॥ సుల ॥

వీరువారన కిదె వేఁడినవరములు
సారెకు నిచ్చినసర్వేశుఁడు
మేరతో లోకముల మెఱసె నిప్పుడును
యీరీతి శ్రీ వేంకటేశుఁడేసుండీ ॥ సుల ॥ 394

౧. 'నారాయణ నీనియతే ధర్మమాయ' అనుట సహజము ప్రాసనిర్బంధముకాఁబోలు.
౨. 'ప్లంహ్లాదు' లేదు. ౩. 'కుచేలునికి' లేక 'కుచేలుకు' కావచ్చు. ౪. నమ్మి' లేదు.

ధన్నాసి

కింకదీం 'నద్దైవం కేశవాత్పర'మని
ఉంకువైవనాలో నీవుపమ లివే ॥ పల్లవి ॥

కంటి నీవొక్కఁడవే లోకములకు దైవమని
వొంటి మఱి విన్నుఁబోల నొకరిఁ గాన
వింటి నీవే ఘనమని వేదాంతమందు నీ-
కంటె నితరము వినఁ గరుణానిధీ ॥ కింక ॥

తోఁచె నాకు నీసేవే తుదిపదమని; మఱి
తోఁచ దీబుద్ధికి; సరితూఁగ దెందును
పూఁచి నాగురుఁడు నిన్నే బోధించేగాని మఱి
దాఁచఁడాయ నీమహిమ ధరణీధరా ॥ కింక ॥

సమ్మతించె నామతిఁ జవిఁయైనా(నీ?)కథలె
నమ్మతించ ౧ దెక్కడోరచ్చలసుద్దులు
నమ్మిక శ్రీవేంకటేశ నంటున నీపాదాలే
నమ్మితి నేమిఁయు నమ్మ నారాయణా ॥ కింక ॥ 395

రామక్రియ

ఓహో దేందేం వొగి బ్రహ్మ మిదియని
సాహసమున శ్రుతి చాటెడిని ॥ పల్లవి ॥

పరమును నపరముఁ బ్రకృతియు ననఁగా
వెరవుదెలియుచే వివేకము
పరము దేవుఁడును; అపరము జీవుఁడు,
తిరమైనప్రకృతియె దేహము ॥ ఓహో ॥

౧. 'నెక్కడో' పూ. ము. పా.

జ్ఞానము జ్ఞేయము జ్ఞానగమ్యమును
వూని తెలియుటే యోగము
౧ జ్ఞానము దేహాత్మ, జ్ఞేయము పరమాత్మ,
జ్ఞానగమ్యమే సాధించుమనను ॥ ఓహో ॥

క్షరము నక్షరమును సాక్షి పురుషుఁడని
సరవిఁ దెలియుటే సాత్వికము
క్షరము ప్రపంచ, మక్షరము కూటస్థుఁడు,
సిరిపురుషోత్తముఁడే శ్రీ వేంకటేశుఁడు ॥ ఓహో ॥ 396

శంకరాభరణం

చీచీ నరుల దేఁటిజీవనము
కాచుక శ్రీహరి నీవే కరుణింతుగాక ॥ పల్లవి ॥

అడవిలో మృగజాతియైనఁ గావచ్చుఁగాక
వడి నితరులఁ గొలువఁగవచ్చునా
వుడివోనిపక్షియై వుండనైనావచ్చుఁగాక
విడువ కెవ్వరినైనా వేఁడవచ్చునా ॥ చీచీ ॥

పసురమై వెదలేనిపాటు వడవచ్చుఁగాక
కసివో నొరులఁ బొగడఁగావచ్చునా
౨ వుసురుమానై పుట్టివుండనైనవచ్చుగాక
విసువక వీరివారి వేసరించవచ్చునా ॥ చీచీ ॥

౩ యెమ్మెలఁ బుణ్యాలు సేసి యిల యేలవచ్చుఁగాక
కమ్మి హరిదాసుఁడు గావచ్చునా
నెమ్మది శ్రీ వేంకటేశ నీచిత్తమేకాక
దొమ్ములకర్మము లివి తోయవచ్చునా ॥ చీచీ ॥ 397

౧. ఈ రెండుమూడుపాదములయర్థము అంతగా సరిపోయినట్లు తోచదు.
౨. వుసురుమాను=(ప్రకరణమునుబట్టి) మునిడిమాను (ముష్టిచెట్టు) కావచ్చునేమో.
౩. 'యెమ్మెలఁ........గావచ్చునా' ఈ రెండుపాదములు అన్నమయ్యభావమునకు విరుద్ధముగా నున్నవి.

గుజ్జరి

ఇంతే మతేమిలేదు యిందుమీఁదను
దొంతులకర్మాలు దుమ్ముదూరుపెత్తుట ॥ పల్లవి ॥

వుల్లములో నుండి దేహ మొగి రక్షించేహరి-
నొల్లకున్న తన్నుఁ దా నొల్లకుండుట
బల్లిదుఁ డాతని మాని పరుల వేఁడేదెల్లా
పొల్లకట్టు దంచిదంచి పోగు నేసుకొనుట ॥ ఇంతే ॥

[1] యెయ్యెడాఁ బుణ్యఫలము లేమి గలిగిన హరి-
కియ్యకున్న నది దైవమియ్యకుండుట
చెయ్యార నాతని కొప్పనేయనిభోగములెల్లా
చయ్యనఁ [2] జెఱకుఁబిప్పి చవిగొనుట ॥ ఇంతే ॥

శ్రీకాంతుడైనట్టిశ్రీవేంకటేశ్వరునిఁ
జేకొంటే సిరులెల్లాఁ జేకొనుట
మేకులశ్రీహరినామమే నోర నుడుగుట
కైకొన్నయమృతపుఁగండు వగుట ॥ ఇంతే ॥ 398

83 రేకు ఆహిరి

ఇతరధర్మము లందు నిందు గలవా
మతిఁ దలఁప పరము నీమతముననే కలిగె ॥ పల్లవి ॥

విదురునకుఁ బరలోకవిధి చేసెనట తొల్లి
అదె ధర్మసుతుఁడు వర్ణాశ్రమంబులు విడిచి
కదిసి నీదాసుఁడై నకతముననేకాదె యీ-
యెదురనే తుదిపదం బిహముననే కలిగె ॥ ఇత ॥

1. 'యేయడాఁ' రేకు. ప్రాసభంగము. 2. 'జఱకుఁ' రేకు.

అంటరానిగద్దకుల ౧ మంటి జటాయువుకు నీ-
౨ వంటి పరలోకకృత్యములు సేసితివి మును
వెంట నీ కైంకర్యవిధి కలిమినేకాదె
వొంటి నీహస్తమున నో(యో౩)గ్యమై నిలిచె ॥ ఇత ॥

యిరవై నశబరిరుచు లివియె నైవేద్యమై
పరగెనట శేషమను బహునిషేధములనక
ధరఁ దదీయప్రసాదపువిశేషమేకాదె
సిరుల శ్రీవేంకటేశ చెల్లుబడులాయ ॥ ఇత ॥ 399

సాళంగనాట

దేవదేవుఁ డెక్కెనదె దివ్యరథము
మావంటివారికెల్ల మనోరథము ॥ పల్లవి ॥

జగతి బాలులకై జలధులు వేరఁజేసి
వగటువఁ దోలెనదె వైఁడిరథము
మిగులఁగఁ గోపగించి మెరయురావణమీఁద
తెగి యెక్కి తోలెనదె దేవేంద్రరథము ॥ దేవ ॥

దిక్కులు సాధించి సీతాదేవితో నయోధ్యకుఁ
బక్కన మరలిచెఁ బుష్పకరథము
నిక్కి నరకాసురుపై నింగిమోవ నెక్కి తోలె
వెక్కసపురెక్కలతో విష్ణురథము ॥ దేవ ॥

బలిమి రుక్మిణిఁ దెచ్చి పరులగెలిచి యెక్కె
అలయేఁగుబెండ్లికల్యాణరథము
యెలమి శ్రీవేంకటాద్రి నలమేలుమంగఁ గూడి
కలకాలమును నేఁగె ఘనమైనరథము ॥ దేవ ॥ 400

౧, ౨. 'అంటి' 'అంటి' ఇవి పునరుక్తులు. ఇట్టి వక్కడక్కడ గలవు.
౩. 'దియ్య' రేకు

కాంబోది

ఏమిసేతు దేవదేవ యింతయును నీమాయ
కామినులఁ జూచిచూచి కామించె భవము ॥ పల్లవి ॥

చంచలపుఁగనుదోయి సతులబారికిఁ జిక్కి-
చంచలమందెను నాదిచ్చరిమనసు
కంచుఁగుత్తికలవారిగానములఁ జొక్కిచొక్కి-
కంచుఁబెంచునాయఁబో నాకడలేనిగుణము ॥ ఏమి ॥

తీపులమాటల మించి తెఱవలభ్రమఁ దరి-
తీపులపాలాయఁబో నాతెలివెల్లాను
పూఁపలనవ్వులతోడిపొలఁతులఁ జూచిచూచి
పూఁపలుఁబిందెలునై పొల్లువోయఁ దపము ॥ ఏమి ॥

కూటమి సతులపొందు కోరి కోరి కూడికూడి
కూటువ నావిర తెందో కొల్లఁబోయను
నీటున శ్రీవేంకటేశ నినుఁగని౧ యింతలోనె
జాటరినై౨ యింతలోనె సుజ్ఞానినైతి ॥ ఏమి ॥ 401

గుండక్రియ

మరిగి వీరెపో మాదైవంబులు
కెరలినహరిసంకీర్తనపరులు ॥ పల్లవి ॥

వినియెడివీనులు విష్ణుకథలకే
పనిగొందురు మాప్రపన్నులు
కనియెడికన్నులు కమలాక్షునియం-
దనువుపరతు రటు హరిసేవకులు ॥ మరి ॥

౧. ౨. ఇవి పునరుక్తములు

పలికెడిపలుకులు పరమాత్మునికై
యలవరతురు శరణాగతులు
౧ తలఁచేటితలఁపులు ధరణీధరుపై
౨ తలకొలుపుదు రాతదియ్యులు ॥ మరి ॥

కరముల శ్రీపతికైంకర్యములే
మురియుచుఁ జేతురు ముముక్షులు
యిరవుగ శ్రీవేంకటేశ్వరుమతమే
సిరుల నమ్మెదురు శ్రీవైష్ణవులు ॥ మరి ॥ 402

బౌళి

ఏమీ నడుగనొల్ల హెచ్చుకుందు లననొల్ల
కామించి నీవిచ్చితివి కైవల్యపదము ॥ పల్లవి ॥

పుట్టుగులకు వెఱవ భువిలోన హరి నీకు-
నెట్టెనీదాసుఁడ నే నైతేఁజాలు
వెట్టికి నేజాతియైన వెఱవ నీనామములు
వొట్టి నానాలికమీఁద నుంటేఁ జాలు ॥ ఏమీ ॥

దురితాలకు వెఱవఁ దుద వేయైనా హరి నీ-
కరుణఁ గైంకర్యము గలిగితేఁ జాలు
నిరతి నింద్రియాలకు నే వెఱవ నీ వాత్మఁ
బెరరేఁపకుఁడవై పెరిగితేఁ జాలు ॥ ఏమీ ॥

యేలోకమైనా వెఱవ యెప్పుడూ శ్రీవేంకటేశ
పాలించి నీకృప నాపైఁ బారితేఁ జాలు
కాలమెట్టయినా వెఱవ కర్మ మెట్టయినా వెఱవ
యేలిననీదాసులు నన్నియ్యకొంటేఁ జాలును ॥ ఏమీ ॥ 403

౧. 'తలఁచెడి' కావచ్చు. లయ కనుగుణము.
౨. 'తలకొలుపుదురా తదియ్యులు' పూ. ము. పా.

భూపాళం

కనియుఁ గానని మనసు కడమగాక
యెనలేని హరిమహిమ కిది గుఱుతుగాదా ॥పల్లవి॥

కనుకలిగి హరిఁగొలిచి ఘనులైరిగాక మును
మనుజులే కారా మహరుషులును
మనసులో నిపుడైన మరిగి కొలిచినవారు
ఘనులౌట కిదియ నిక్కపుగుఱుతుగాదా ॥కని॥

భావించి హరిఁగొలిచి పదవులందిరిగాక
జీవులే కారా దేవతలును
కావించి కొలిచినను ఘనపదవు లేమరుదు
యేవలన నిందరికి నిది గుఱుతుగాదా ॥కని॥

పన్ని హరిఁగొలిచి నేర్పరులైరిగాక ధర-
నున్నవారే కారా యోగివరులు
యెన్నికల శ్రీవేంకటేశు నమ్మినవార-
లిన్నియునుఁ జేకొనుట కిది గుఱుతుగాదా ॥కని॥ 404

84 రేకు మలహరి

వలెననువారిదె వైష్ణవము యిది
వలపుఁదేనెవో వైష్ణవము ॥పల్లవి॥

కోరిక లుడుగుచు గుఱి నిన్నిటిపై
వైరాగ్యమెపో వైష్ణవము
సారెకుఁ గోపముఁ జలమునుఁ దనలో
వారించుటవో వైష్ణవము ॥వలె॥

సుడిగొను దేహపు సుఖదుఃఖములో
పడిఁ జొరనిదెపో వైష్ణవము
ముడివడి యింద్రియములకింకరుఁడై
పడఁబడనిదెపో వైష్ణవము ॥ వలె ॥

వుడుటునఁ దనసకలోపాయంబులు
వదలుటపో నిజవైష్ణవము
యెదుటను శ్రీవేంకటేశ్వరునామము
వదనముచేర్చుట వైష్ణవము ॥ వలె ॥ 405

## పాడి

శ్రీహరి సేసినచిహ్నా లివి యీ -
మోహము విడుచుట మోక్ష మది ॥ పల్లవి ॥

మలినం బేది మఱుఁగననేది
కలుషపుమలముల కాయ మిది
కలిగిన దేది కడు లేందేది
చలనపుమాయలజన్మ మిది ॥ శ్రీహ ॥

తపసిన దేది తనియనిదేది
దినదిన మాఁకలి దీరదిది
కొవ యిందేది గుఱి మొదలేది
పనిగొనుకర్మపుబంధ మది ॥ శ్రీహ ॥

నిండిన దేది నిండనిదేది
కొండలపొడవులకోరి కది
అండనె శ్రీవేంకటాధిపు శరణవి
వుండుటె యిహపరయోగ మది ॥ శ్రీహ ॥ 406

౧. సాళంగనాట

దైవమా నీకు వెలితా తలఁపువెలితేకాక
వేవేలుకర్మాల వేసారఁగవలనె ॥ పల్లవి ॥

హరియంటేఁ బాపెటిఅన్నిపాపాలు సేసిన
పౌరి వందుపై నమ్మిక పుట్టదుగాక
నరసింహాయంటే వచ్చేనానాపుణ్యాలకు
తిరముగా ఋణములు దీర్చుకొనఁగలనా ॥ దైవ ॥

దేవ జగన్నాథయంటే తెగవిజన్మము లేవి
శైవశము నామనసు గాదుగాక
గోవిందయనియంటేఁ గూడవిపదవు లేవి
కావిరిఁ గాల మూరకె కడపేము నేము ॥ దైవ ॥

వేదనారాయణయంటే ౨పీడేటిబంధములు
ఆదిగా మూఁడులోకాలనైనా ౩నున్నదా
శ్రీదేవిపతియైనశ్రీవేంకటేశ్వరుఁడా
యేదెసా నీవే నన్ను యీడేర్తువుగాక ॥ దైవ ॥ 407

గుజ్జరి

ఎక్కడిపాపము లెక్కడిపుణ్యము-
లొక్కట గెలిచితి మోహా నేము ॥ పల్లవి ॥

ప్రపన్నులెదుటనుఁ బడినయాతుమకు
చపలత మరి నాశము లేదు
ఉపమల గురుకృపనొనరినమనసుకు
రపముల మటి నేరములే లేవు ॥ ఎక్క ॥

౧. 'సాళంగం' మూ. ము పా. ౨. 'పీడవి' కావచ్చు. ౩. 'మున్నవా' కావచ్చు.

ఘనతరద్వయాధికారగుదేహికి
మినుకుల భవభయమే లేదు
చనవుల హరిలాంఛనకాయమునకు
వెనుకొనుకర్మపువెట్టియు లేదు ॥ ఎక్క ॥

శ్రీ వేంకటేశ్వరుఁ జేరినధర్మికి
అవల మఱి మాయలు లేవు
కైవశమాయను కైవల్యపదమునుఁ
జావుముదిమితో సద్దే లేదు ॥ ఎక్క ॥ 408

లలిత

సర్వాంతరాత్ముఁడవు శరణాగతుఁడ నేను
సర్వాపరాధినైతి చాలుఁజాలునయ్యా ॥ పల్లవి ॥

వూరకున్నజీవునికి వొక్కొక్క స్వతంత్ర మిచ్చి
కోరేటియపరాధాలు కొన్ని వేసి
నేరకుంటే నరకము నేరిచితే స్వర్గమంటా
దూరువేసే వింతేకాక దోష మెవ్వరిదయ్యా ॥ సర్వా ॥

మనసు చూడవలసి మాయలు నీవే కప్పి
జనులకు విషయాలు చవులుచూపి
కనుఁగొంటే మోక్షమిచ్చి కావకుంటె కర్మమిచ్చి
ఘనము సేసే విందుఁ గర్త లెవ్వరయ్యా ॥ సర్వా ॥

వున్నారు ప్రాణులెల్లా నొక్కనీగర్భములోనే
కన్నకన్నభ్రమతలే కల్పించి
యిన్నిటా శ్రీవేంకటేశ యేలితివి మమ్ము నిట్టె
విన్ను నన్ను నెంచుకొంటే నీకే తెలుసునయ్యా ॥ సర్వా ॥ 409

రామక్రియ

భక్తికొలఁదివాఁడే పరమాత్ముఁడు
భుక్తిముక్తిఁ దానే యిచ్చు భువిఁ బరమాత్ముఁడు ॥పల్లవి॥

పట్టినవారిచేబిడ్డ పరమాత్ముఁడు
బట్టబయటిధనము పరమాత్ముఁడు
పట్టుపగటివెలుఁగు పరమాత్ముఁడు
యెట్టనెదుటనే వున్నాఁ డిదె పరమాత్ముఁడు ॥భక్తి॥

పచ్చిపాలలోనివెన్న పరమాత్ముఁడు
బచ్చనవాసినరూపు పరమాత్ముఁడు
బచ్చుచేతివొరగల్లు పరమాత్ముఁడు
యిచ్చకొలఁదివాడువో యీపరమాత్ముఁడు ॥భక్తి॥

పలుకులలోనితేట పరమాత్ముఁడు
ఫలియించు నిందరికిఁ బరమాత్ముఁడు
బలిమి శ్రీవేంకటాద్రిపరమాత్ముఁడు
యెలమి జీవులప్రాణ మీపరమాత్ముఁడు ॥భక్తి॥ 410

85 రేకు దేవగాంధారి

మిక్కిలిపుణ్యులు హరి మీదాసులే హరి
తక్కినవారు మీకృపదప్పినవారు హరి ॥పల్లవి॥

వున్నతపుసంపదల నోలలాడేయట్టివాఁడు
మున్నిటిజన్మాన నీకు మొక్కినవాఁడు హరి
పన్ని పదవిపాట్లఁ బరులఁగొలిచేవాఁడు
వున్నతి మిము సేవించనొల్లనివాఁడు హరి ॥మిక్కి॥

పూని దేవేంద్రాదులై పొడవులెక్కినవారు
శ్రీనాథ మిమ్మునే పూజించినవారు హరి
నానానరకముల నలఁగుచుండేవారు
నానాఁటే నీమహిమ నమ్మనివారు హరి ॥ మిక్కి ॥

పావనులై నిజభక్తిఁ బ్రపన్నులయ్యినవారు
శ్రీవేంకటేశ మిమ్ముఁ జేరినవారె హరి
వేవేలదేవతలవెంటఁ దగిలేటివాఁడు
కావించి మిమ్మెఱఁగనికర్మి యాతఁడే హరి ॥ మిక్కి ॥ 411

ముఖారి

చెప్పినంతపని నేఁ జేయఁగలవాఁడ నింతే
అప్పటి నపరాధమూ ఆదరించవలదా ॥ పల్లవి ॥

౧ నియ్యాజ్ఞ దేహము నే మోఁచితి నింతే
౨ యియ్యెడ విజ్ఞానమేల యియ్యవయ్యా
౩ వెయ్యేవేలై వేగుదాఁకా వెట్టిసేసి యలసితి
౪ వొయ్యయ్య కొంతైనా వూరడించవలదా ॥ చెప్పి ॥

నీపునే నేకర్మము నేఁ జేయువాఁడ నింతే
యీవల నానందసుఖ మియ్యవయ్యా
కోవరమై వెంటవెంటఁ గొలిచినబంట్లకు
కావులఁ గొంతవడైనా దప్పిదీర్చవలదా ॥ చెప్పి ॥

మతిలో శ్రీవేంకటేశ మనికైనవాఁడ నింతే
తతి నాపాటుకు దయదలఁచవయ్యా
యితవై పని సేసేటియింటిపసురమునకు
వెతదీరఁ బాలార్చి వెద్దువెట్టఁదగదా ॥ చెప్పి ॥ 412

౧. 'నీ+ఆజ్ఞ'. 'నీమీ' శబ్దములపైగూడ త్రికసంధి వింత. ఈవాఙ్మయమున యిది పలుతావుల గలదు. 'నీయాజ్ఞ' అని పూ. ము, పా. అట్లనే ౨. 'యీయెడ' ౩. 'వేయి' అని పూ.ము.పాఠములు. ప్రాసభంగము. ౪. 'వొయ్యన' కావచ్చు. లేకున్న ప్రాసభంగము.

బౌళి

వెఱ్ఱివాఁడు వెఱ్ఱిగాఁడు; విష్ణువిదాస్యము లేక
విఱ్ఱవీఁగేయహంకారి వెఱ్ఱివాఁడు ॥ పల్లవి ॥

నాలికపై శ్రీహరినామ మిట్టే వుండఁగాను
జోలితో మఱచిననీచుఁడే వెఱ్ఱివాఁడు
ఆలరియీజగమెల్లా హరిరూపై వుండఁగాను
వాలి తలపోయలేనివాఁడు వెఱ్ఱివాఁడు ॥ వెఱ్ఱి ॥

కూరిమి బ్రహ్మాండాలు కుక్షినున్నహరికంటే
కోరి వేరే కలఁడనేకుమతి వెఱ్ఱివాఁడు
చేరి తనయాత్మలోన శ్రీరమణుఁడుండఁగాను
దూరమై తిరుగువాఁడే దొడ్డవెఱ్ఱివాఁడు ॥ వెఱ్ఱి ॥

సారపుశ్రీవేంకటేశుశరణాగతి వుండఁగా
సారెఁ గర్మములం బెడిజడుడు వెఱ్ఱివాఁడు
చేరువ నాతనిముద్ర చెల్లుబడి మండఁగా
మోరతోపైపున్నవాఁడే ముందు వెఱ్ఱివాఁడు ॥ వెఱ్ఱి ॥ 413

మాళవి

నిత్యులు ముక్తులు నిర్మలచిత్తులు నిగమాంతవిదులు వైష్ణవులు
సత్యము వీరల శరణని బ్రదుకరో సాటికిఁ బెనఁగక జడులాల ॥పల్లవి॥

సకలోపాయశూన్యులు సమ్యగ్జ్ఞానపూర్ణులు
అకలంకులు శంఖచక్రలాంఛను లన్నిటఁ బూజ్యులు వైష్ణవులు
వొకటిఁ గోరరు వొరులఁ గొలువరు వొల్లరు బ్రహ్మాదిపట్టములు
అకటా వీరలసరియనఁ బాపం బారుమతంబులపూఁతకోకలఁ ॥ నిత్య ॥

మంత్రాంతరసాధనాంతరంబులు మానినపుణ్యులు విరక్తులు
యంత్రపుమాయలఁ బొరలుపరులకు యెంతైనా మొక్కరు వైష్ణవులు
తంత్రపుకామక్రోధవిదూరులు తమనిజధర్మము వదలరు
జంత్రపుసంసారులతో వీరల సరియని యెంచఁగఁ బాపమయ్య ॥నిత్య॥

తప్పరు తమపట్టినవ్రత మెప్పుడు దైవ మొక్కఁడే గతియనుచు
వొప్పగుతమపాతివ్రత్యంబున నుందురు సుఖమున వైష్ణవులు
కప్పినశ్రీవేంకటపతిదాసులు కర్మవిదూరులు సాత్వికులు
చెప్పకుఁ డితరుల సరిగా వీరికి సేవించఁగ నే ధన్యుఁడనైతి ॥నిత్య॥ 414

లలిత

మా కెల్ల ౧ 'రామానుమతో ధర్మ' యిది నీ-
యాకడఁ గలుగుట కేమరుదు ॥ పల్లవి ॥

అలగరుడగమన మహిశయనంబును
కలిసి నీయందె కలిగెనటా
వొలసినపాపముఁ బుణ్యము నరులకు
యెలమిఁ గలుగుటకు నేమరుదు ॥ మాకె ॥

యిదె నీడకన్ను యెండకన్ను మరి
కదిసి నీయందె కలిగెనట
సదరపునరులకు జననమరణములు
యెదురనె కలుగుట కేమరుదు ॥ మాకె ॥

శ్రీకాంత ఒకదెస భూకాంత ఒకదెస కదెన
కైకొని నీకిటు గలిగెనట
యీకడ శ్రీవేంకటేశ యిహపరము
యేకమై మా కగు టేమరుదు ॥ మాకె ॥ 415

౧. 'రామానుమతో ధర్మమిది' రేకు.

భైరవి

తెలియరాదు మాయదేహమా మమ్ము
సలువికారాలఁబెట్టి సవిగొన్నదేహమా ॥పల్లవి॥

దినమొక్కవయసెక్కెదేహమా సారె
పెనుమదముగురిసేటెందుదేహమా
దినదినరుచిగోరేదేహమా నన్ను
ఘనమోహపాశాలఁ గట్టేగదె దేహమా ॥తెలి॥

తెలివివిద్రలుగలదేహమా నీ-
పొలము పంచభూతాలపొత్తు దేహమా
తిలకించి పాపపుణ్యాలదేహమా
బలువుగలదాఁకా బదుకవో దేహమా ॥తెలి॥

తీరనిసంసారపుదేహమా ఇట్టె
పూరట లేనిభోగాల వోదేహమా
కూరిమి శ్రీవేంకటేశుఁ గొలిచితి వీఁక నాకు
కారణజన్మమపై కలిగినదేహమా ॥తెలి॥ 416

86 రేకు లలిత

తహతహలివ్నిటికి తానే మూలము గాన
సహజాన నూరకున్న సంతతము సుఖము ॥పల్లవి॥

భారమైనపదివేలుపనులు గడించుకొంటే
సారెసారె నలయించకపోవు
తీరనియాసోదము దేహములో నించుకొంటే
వూరూరఁ దిప్పితిప్పి వొరయకమానవు ॥తహ॥

వుండివుండి కిందుమీఁదు వుపమఁ జింతించుకొంటే
వుండుఁటో మంచముకింద వొకనూయి
కొండంతదొరతనము కోరి మీఁద వేసుకొంటే-
నండనే [1]యీయాబహురూప మాదకపోదు ॥ తహ ॥

మనసురానిపైన మంచివి చేసుకొంటే
తినఁదిన వేమైనఁ దీపవును
తనిసి శ్రీవేంకటేశు[2]దాసానదాసుఁడైతే
యెనయుచు నేపని కెదురే లేదు ॥ తహ ॥ 417

సాళంగనాట

ఇదియే మర్మము హరి యిందుఁగాని లోనుగాఁడు
పదవడి జీవులాల బదుకరో ॥ పల్లవి ॥

హరిఁ గానలేరు మీరు [3]అరసెందువెదకినా
హరిదాసు లెఱుఁగుదు రడుగరో
గరిమెఁ బ్రత్యక్షము గాఁడు దేవుఁ డెవ్వరికి
ధరఁ బ్రత్యక్షము హరిదాసులఁ గొలువరో ॥ ఇది ॥

చేత ముట్టి గోవిందుని శిరసు పూజించలేరు
చేతులార బ్రపన్నులసేవ సేయరో
జాతిగాఁగ విష్ణునిప్రసాద మేద దొరకీని
ఆతల వారిఁ బ్రసాద మడుగరో ॥ ఇది ॥

అంతరంగమున మన్నాఁడందురు విష్ణుఁడు గాని
అంతటా మన్నారు వైష్ణవాధికులు
చెంతలఁ దదియ్యులచేతియనుజ్ఞ వడసి
సంతతం శ్రీవేంకటేశుశరణముచొరరో ॥ ఇది ॥ 418

[1] 'యీబయి' రేకు. [2] 'దాసాను' కావచ్చు. [3] అరసి+ఎందున్+వెదకినా.

దేసాళి

ఎవ్వరివాఁడో యీదేహి
    యివ్వలవవ్వల నీదేహి ॥ పల్లవి ॥

కామించు నూరకే కలవియు లేనివి
    యేమి గట్టుకొనె నీదేహి
వాములాయ నిరువదియొకవావులు
    యేమని తెలిసెనో యీదేహి ॥ ఎవ్వ ॥

కందువ నిజములుఁ గల్లలు నడిపీ
    యెందుకు నెక్కెనో యీదేహి
ముందర నున్నవి మొగిఁ దనపాట్లు
    యిందే భ్రమసీ నీదేహి ॥ ఎవ్వ ॥

పంచేంద్రియములపాలాయ జన్మము
    యించుక యెఱఁగఁడు యీదేహి
అంచెల శ్రీవేంకటాధీశ నీకృప
    వంచఁగ గెలిచెను వడి నీదేహి ॥ ఎవ్వ ॥ 419

రామక్రియ

ఎంతవిచారించుకొన్నా నిదియే తత్వము హరి
    వంతుకు నీకృపగలవాఁడే యెఱుఁగు హరి ॥ పల్లవి ॥

నిన్నునమ్మినట్టివాఁడు నిఖిలవంద్యుఁడు హరి
    నిన్నునొల్లనట్టివాఁడు నీరసాధముఁడు హరి
మున్ను దేవతలు నీకు మొక్కి బదికిరి హరి
    వున్నతి నసురలు ని న్నొల్లక చెడిరి హరి ॥ ఎంత ॥

యేపున నీపేరిటివాఁ డిన్నిటా ధన్యుఁడు హరి
నీపెరొల్లనివాఁడు నిర్భాగ్యుఁడే హరి
౧ కేవుల నిన్ను నుతించి గెలిచె నారదుఁడు హరి
పైపై నిన్నుఁ దిట్టి శిశుపాలుఁడు వీఁగెను హరి ॥ ఎంత ॥

యిట్టె నీవిచ్చినవర మెన్నఁడుఁ జెడదు హరి
గట్టిగా నీవియ్యనివి కపటములే హరి
అట్టె శ్రీవేంకటేశ నీ వంతరంగుఁడవు హరి
వుట్టిపడి కానకున్న వొచ్చము దేహికి హరి ॥ ఎంత ॥ 420

మాళవి

౨ వగుమొగముతోడి వోనరకేసరి
వగరూప గరుడాద్రినరకేసరి ॥ పల్లవి ॥

అమితదానవహరణ ఆదినరకేసరి
నమితబ్రహ్మాదిసుర నరకేసరి
కమలాగ్రవామాంక కనకనరకేసరి
నమోనమో పరమేశ నరకేసరి ॥ వగు ॥

రవిచంద్రశిఖనేత్ర రౌద్రనరకేసరి
నవనారసింహ నమో నరకేసరి
భవనాశినీతీరభవ్యనరకేసరి
నవరసాలంకారనరకేసరి ॥ వగు ॥

శరణాగతత్రాణ సౌమ్యనరకేసరి
నరకమోచననామ నరకేసరి
హరి నమో శ్రీవేంకటాద్రినరకేసరి
నరసింహ జయ జయతు నరకేసరి ॥ వగు ॥ 421

---

౧. 'కైవుల' కావచ్చు ౨. భక్తిపారవశ్యమున పాడినటువంటి పాటలలో సంస్కృతాంధ్ర సంధిసమాసములు, పదములూ పెద్దలు విమర్శింపరు. 'నరకేసరి' అని దీర్ఘాంతమగుట మంచిదేమో?

లలిత

వాఁడె వేంకటాద్రిమీఁద వరదైవము
పోఁడిమితోఁ బొడచూపెఁ బొడవైనదైవము ॥పల్లవి॥

వొక్కొక్కరోమకూపాన నొగి బ్రహ్మాండకోట్లు
పిక్కటిల్ల వెలుఁగొందేపెనుదైవము
పక్కనను తనలోనిపదునాలుగులోకాలు
తొక్కి పాదానఁగొలచేదొడ్డదైవము ॥వాఁడె॥

వేదశాస్త్రిలు నుతించి వేసరి కానఁగలేని-
మోదపుపెక్కుగుణాలమూలదైవము
పోది దేవతలనెల్లఁ బుట్టించ రక్షించ
ఆదికారణంబై వఱఁగన్నదైవము ॥వాఁడె॥

సరుస శంఖచక్రాలు సరిఁబట్టి యసురల
తరగి పడవేసినదండిదయివమూ
సిరి వురమున నించి శ్రీవేంకటేశుఁడయి
శరణాగతులఁగాచేసతమయినదయివము ॥వాఁడె॥ 422

87 రేకు రామక్రియ

సులభమా యిందరికిఁ, జూడ సులభముగాక
కలిగె మీకృప నాకుఁ గమలారమణా ॥పల్లవి॥

సతతదయాచారసంపన్నుఁడై మతికదా
అతిశయవైష్ణవాన కరుహుఁడౌట
వ్రతోపవాసతీర్థవరసిద్ధుఁడై కదా
మితిమీరి నరహరి మీదాసుఁడౌట ॥సుల॥

---

౧. 'దేహము' వ్రా. ము. ప్రా.

సకలయజ్ఞఫలము సత్యము ఫలముగదా
ప్రకటించి విష్ణునామపాఠకుఁడౌట
అకలంకమతితోడ నాజన్మశుద్ధుఁడై కదా
అకుటిలమగుమీచక్రాంకితుఁడౌట ॥ సుల ॥

కెరలి సదాచార్యకృపగలిగినఁగదా
నిరతి శ్రీవేంకటేశ నిన్నుఁ గనుట
మరిగి మీపై భక్తి మతి ముదిరినఁగదా
అరయ మీకే శరణాగతుఁడౌట ॥ సుల ॥ 423

శంకరాభరణం

అదె వాఁడె యిదె వీఁడె అందు నిందు నేఁగీని
వెదకివెదకి తిరువీధులందు దేవుఁడు ॥ పల్లవి ॥

అలసూర్యవీధి నేఁగీ నాదిత్యునితేరిమీఁద
కలికికమలానందకరుఁడుగాన
తలపోసి అదియును దవ్వు చుట్టరికమని
యిలఁ దేరిమీఁద నేఁగీ నిందిరావిభుఁడు ॥ అదె ॥

చక్క సోమవీధి నేఁగీఁ జందురునితేరిమీఁద
యెక్కువై నకువలయహితుఁడుగాన
చుక్కలు మోచినదవ్వుచుట్టరిక మిదియని
యిక్కువతో వీధి నేఁగీ నెన్నికైనదేవుఁడు ॥ అదె ॥

యింతులమనోవీధి నేఁగీ మరుతేరిమీఁద-
నంతటా రతిప్రియుఁ డటుగాన
రంతుల నదియుఁ గానరావిచుట్టరికమని
వింతరీతి నేఁగీ శ్రీవేంకటాద్రిదేవుఁడు ॥ అదె ॥ 424

బౌళి

శ్రీవేంకటేశుఁడు శ్రీపతియు నితఁడే
పావనపువైకుంఠపతియును నితఁడే ॥పల్లవి॥

భాగవతములోఁ జెప్పెబలరాముతీర్థయాత్ర-
నాగమోక్తమైనదైవ మాతఁ డితఁడే
బాగుగా బ్రహ్మాండపురాణపద్ధతియాతఁ డితఁడే
యోగమై వామనపురాణోక్తదైవ మీతఁడే ॥శ్రీవేం॥

వెలయ సప్తరుషులు వెదకి ప్రదక్షిణము-
లలరఁ జేసినదేవుఁ డాతఁ డీతఁడే
నెలవై కోనేటిపొంత నిత్యముఁ గుమారస్వామి
కలిమిఁ దపముసేసి కన్నదేవుఁ డీతఁడే ॥శ్రీవేం॥

యెక్కువై బ్రహ్మాదులు నెప్పుడు నింద్రాదులు
తక్కక కొలిచియున్నతత్వ మీతఁడు
చక్క నారదాదులసంకీర్తనకుఁ జొక్కి
నిక్కినశ్రీవేంకటాద్రినిలయుఁడు నీతఁడే ॥శ్రీవేం॥ 425

బౌళి

పట్టినచోనే వెదకి భావించవలెఁగాని
గట్టిగా నంతర్యామి కరుణించును ॥పల్లవి॥

యింటిలోనిచీఁకటే యిట్టె తప్పకచూచితే
వెంటనే కొంతవడికి వెలుఁగిచ్చును
అంటి కానరానితనయాతుమ తప్పకచూచు-
కొంటేఁ దనయాతుమయు గొబ్బునఁ గావ్పించును ॥పట్టి॥

మించి కఠినపురాతిమీఁదఁ గడవ పెట్టితే
అంచెలఁ దానే కుదురైనయట్టు
పొంచి హరినామమే యేపొద్దు నాలికతుదను
యెంచి తలఁచఁదలఁచ నిరవౌ సుజ్ఞానము ॥పట్టి॥

వాక్కు-క్కయడుగే వాగి ముందరఁ బెట్టితే
యెక్కువై కొండైనా నెక్కఁ గొనకు
యిక్కువ శ్రీవేంకటేశు నిటు దివదివమును
పక్కనఁ గొలిచితే బ్రహ్మపట్ట మెక్కును ॥పట్టి॥ 426

సాళంగనాట

నాతప్పు లోఁగొనవే నన్నుఁ గావవే దేవ
చేఁత లిన్నిఁ జేసి నిన్నుఁ జేరి శరణంటిని ॥పల్లవి॥

అందరిలో నంతర్యామివై నీ వుండఁగాను
యిందరిఁ బనులుగొంటి నిన్నాళ్లును
సందడించి యిన్నిటా నీచైతన్యమై యుండఁగాను
వందులేక నేఁ గొన్నివాహనా లెక్కితిని ॥నాత॥

లోకపరిపూర్ణుఁడవై లోనా వెలి నుండఁగాను
చేకొని పూవులుఁ బండ్లుఁ జిదిమితిని
కైకొని యీమాయలు నీకల్పితమై వుండఁగాను
చౌకలేక నే వేరే సంకల్పించితిని ॥నాత॥

యెక్కడచూచిన నీవే యేలికవై వుండఁగాను
యిక్కడాఁ దొత్తుల బంట్ల నేలితి నేను
చక్కని శ్రీవేంకటేశ సర్వాపరాధి నేను
మొక్కితి నన్ను రక్షించు ముందెఱఁగ నేను ॥నాత॥ 427

నాట

పరిపూర్ణగరుడాద్రిపంచాననం
పరమం సేవే పంచాననం ॥ పల్లవి ॥

క్రూరదంష్ట్రాగ్నికణఘోరపంచాననం
పారీణచక్రధరపంచాననం
వీరపంచాననం విజయపంచాననం
భారం౧భూభారహరపంచాననం ॥ పరి ॥

దివిజపంచాననం తీవ్రవనఖకాననం
భవనాశినీతీరపంచాననం
కువలయాకాశసంఘోషపంచాననం
పవిశబ్దదంతరవపంచాననం ॥ పరి ॥

శ్రీవేంకటాఖ్యఘనశిఖరిపంచాననం
౨పావనం పంచముఖపంచాననం
సేవితప్రహ్లాదసిద్ధిపంచాననం
భావితం శ్రీయుక్తపంచాననం ॥ పరి ॥ 428

88 రేకు బౌళి

వివేకమెఱఁగనివెఱ్ఱులముగాక నేము
దివారాత్రము నిన్నే ద్రిష్టించవలదా ॥ పల్లవి ॥

మానివోడ నమ్మి వొక్కమనుజుఁడు వార్ధి దాఁటి
నానార్థములుఁ గూర్చి నటించఁగాను
దానవారికృప నమ్మి తగినసంసారవార్ధి —
లోను చొచ్చి దాఁటి గెల్వ లోకులకుఁ జెల్లదా ॥ వివే ॥

౧. 'భూభూర' రేకు. ౨. 'పావనము' రేకు.

జాబ్బెఁడుయినుము వమ్మి సౌరిది నొక్కఁడు భూమిఁ
గట్టిదిభయములెల్లఁ గడవఁగాను
నెట్టనఁ జక్రాయుధునివిజనామ మిటు వమ్మి
తట్టి భవభయములు తరి దాఁటఁజెల్లదా ॥ వివే ॥

వేలెఁడుదీపము వమ్మి వెడఁగుఁజీఁకటిఁ బాసి
పోలిమి నొక్కనరుఁడు పొదలఁగాను
ఆలించి శ్రీవేంకటేశుఁ డాత్మలో వెలుఁగఁగాను
మేలి మాతవిఁ గొలిచి మెరయంగవలదా ॥ వివే ॥ 429

గుండక్రియ

ఏమియుఁ జేయఁగవద్దు యింతలోనె మోక్షము
దీమవువిజ్ఞానమే దివ్వెతుఫలము ॥ పల్లవి ॥

పాపచింత మదిలోవఁ [1]బారకుండా విలిపితే
చేపట్టి దావములెల్లాఁ జేసినంతఫలము
కోపానలములోన కోరికలు వేల్చితేనే
యేపున యజ్ఞాలు సేసి యేచినంతఫలము ॥ ఏమి ॥

కనకముపై యాస కాదని పోదొబ్బితేనే
తనకు వేవేలుఘోరతపములఫలము
వనితలమోహములవలఁ బడకుండితేనే
దినము గోటితీర్థాలు దిరిగినఫలము ॥ ఏమి ॥

శ్రీవేంకటేశ్వరుఁ జేరి కొలుచుటే
[2]ధావతిలేనియట్టితనజన్మఫలము
భావించి యాచార్యపాదపద్మములమే
సావధానమున సర్వశాస్త్రార్థఫలము ॥ ఏమి ॥ 430

---

౧. 'బాయకుండా' పూ. ము. పా. ౨. 'దావతి' రేకు.

మలహరి

సహజాచారములెల్లా సర్వేశ్వరునియాజ్ఞే
అహమించి నమ్మకుండు టదియే పాషండము ॥పల్లవి॥

విద్దిరించువానిచేతిసన్నమువంటివలెనే
చద్దికర్మములు తానే జారితే జారె
పొద్దువొద్దు తనలోన భోగకాంక్ష యుండగాను
అద్దలించి కర్మ మొల్లనను టే పాషండము ॥సహ॥

కలగన్నవాడు మేలుకనినటువలెనే
తలగి ప్రపంచ మెందో దాగితే దాగె
యిల నీదేహము మోచి యింతా గల్లలనుచు
పలికి తప్పనడచేభావమే పాషండము

ధర నద్దముచూచేటితనరూపమువలె
గరిమతో దనయాత్మ కంటే గనె
సరుస శ్రీవేంకటేశుసాకార మటు గని
కరగి భజించలేనికష్టమే పాషండము ॥సహ॥ 431

సామంతం

తెలియక వూరక తిరిగేము
వలమరి కగునా సంతతసుఖము

హేయము కడుపున నిడుకొని యింకా
'చీ'యననిమాకు సిగ్గేది
పాయము పిడికిట బట్టుచునుండేటి-
కాయధారులకు గలదా విరతి ॥తెలి॥

అంగనలరతులయాసలనీఁదేటి-
యెంగిలిమనుజుల కెగ్గేది
ముంగిట నార్గురుముచ్చులఁగూడిన-
దొంగగురుని కిందుల నిజమేది ॥ తెలి ॥

జననమరణములు సరి గని కానని
మనుజాధమునకు మహిమేది
యెనగొని శ్రీవేంకటేశు శరణ మిటు
గని మనకుండిన గతి యిఁక నేది ॥ తెలి ॥ 432

### లలిత

౧హరి నీయనుమతో అది నాకర్మమో
పరమే యిహమై భ్రమయించీని ॥ పల్లవి ॥

కలుగదు శాంతము కటకట బుద్ధికి
చలమున నింతాఁ జదివినను
నిలువదు చిత్తము నీపై చింతకు
పలుసంపదలనుఁ బరగినను ॥ హరి ॥

తగులదు వైరాగ్యధన మాత్మకును
వొగి నుపవాసము లుండినను
అగపడదు ముక్తి ఆసలనాసల
జగమింతా సంచరించినను ॥ హరి ॥

విడువదు జన్మము వివేకముననే
జడిసి స్వతంత్రము జరపినను
యెడయక శ్రీవేంకటేశ్వర నీవే
బడిఁగాచితి విదె బ్రదికితి నేను ॥ హరి ॥ 433

౧. 'ఇహమే పరమై' అనుట న్యాయ్యమేమో?

సామంతం

ఇందిరాధిపుని సేవ యేమరకుండుటగాక
బొందితోడి జీవులకు బుద్ధు లేఁటిబుద్ధులు ॥ పల్లవి ॥

రేయెల్లా మింగిమింగి రేపే వెళ్లనుమియు
బాయట నిద్రా దేవి పలుమారును
చాయలకు నిచ్చనిచ్చాఁ జచ్చిచచ్చి పొడమేటి -
మాయజీవులకునెల్లా మని కేఁటిమనికి ॥ ఇంది ॥

కనురెప్ప మూసితేనే కడు [1]సిష్టే చీఁకటౌను
కనురెప్ప దెరచితే క్రమ్మరఁ బుట్టు
ఘనమై నిమిషమందే కలిమి లేమియుఁ దోఁచె
యెనయుజీవుల కింక యెఱు కేఁటియెఱుక ॥ ఇంది ॥

వొప్పగుఁ బ్రాణము లవి పూరుపుగాలి వెంట
యెప్పుడు [2]లోనివెలికి నెడతాఁకును
అప్పుఁడు శ్రీవేంకటేశుఁ డంతరాత్ముఁ డందరికి
తప్పక యాతఁడే కాచు; తలఁ పేఁటితలఁపు ॥ ఇంది ॥ 434

89 రేకు మలహరి

దేవ యీతగవు దీర్చవయ్యా
వేవేలకు నిది విన్నపమయ్యా ॥ పల్లవి ॥

తనువునఁ బొడమినతతి నింద్రియములు
పొనిఁగి [3]యెక్కడికిఁ బోవునయా
పెనఁగి తల్లికడ బిడ్డలు భువిలో
యెనగొని యెక్కడి కేఁగుదురయ్యా ॥ దేవ ॥

---

౧. 'సృష్టే' కావచ్చు. ౨. 'లోనికి వెలికి' అని ద్వంద్వము కావచ్చు. ౩. 'యక్క' రేకు.

పొదుగుచు మనమునఁ బొడమినయాసలు
అదన నెక్కుడికి నరుగునయా
పొదుగుచు జలములనుండుమత్స్యములు
పదపడి యేగతిఁ బాసీనయ్యా ॥ దేవ ॥

లలి నొకటొకటికి లంకెలు నివే
అలరుచు నేమని యందునయా
బలుశ్రీవేంకటపతి నాయాత్మనుఁ
గలిగితి వెక్కుడికలుషములయ్యా ॥ దేవ ॥ 435

నాట

వెక్కించీఁ గర్జములు మానిసిమెకము ౧
వెక్కువఁగరుణతో మానిసిమెకము ॥ పల్లవి ॥

కొండ తనకు గద్దెగాఁ గోరి కూచుండిన దదే
నిండురాజసమున మానిసిమెకము
గండుమీరి దానవునికండలు చెక్కుచు నూర్పు
నిండించీ నాకసము మానిసిమెకము ॥ వెక్కి ॥

కరములువేయింటాఁ గైకొని యాయుధములు
విరతి జళిపించీ మానిసిమెకము
సురలను నసురలఁ జూచిచూచి మెచ్చిమెచ్చి
నెరపీని నవ్వులు మానిసిమెకము ॥ వెక్కి ॥

యెక్కించి తొడమీఁద నిందిరతో మేలమాడీ
నిక్కువఁగాఁగిటను మానిసిమెకము
అక్కడ శ్రీవేంకటాద్రి నహోబలమునందు
నెక్కొని మమ్మేలెను మానిసిమెకము ॥ వెక్కి ॥ 436

౧. మానిసిమెకము=నరసింహుడు.

### శుద్ధవసంతం

అంతరంగమెల్లా శ్రీహరి కొప్పించకుండితే
వింతవింతవిధముల వీడునా బంధములు ॥ పల్లవి ॥

మనుజుఁడై ఫలమేది మఱి జ్ఞానియౌదాఁకా
తనువెత్తి ఫలమేది దయగలుగుదాఁకా
ధనికుఁడై ఫలమేది ధర్మము సేయుదాఁకా
పనిమాలి ముదిసితే పాసెనా భవము ॥ అంత ॥

చదివియు ఫలమేది శాంతముగలుగుదాఁకా
పెదవెత్తి ఫలమేది ప్రియమాడుదాఁకను
మదిగల్గి ఫలమేది మాధవుఁదలఁచుదాఁకా
యెదుట తారాజైతే నేలెనా పరము ॥ అంత ॥

పావనుఁడై ఫలమేది భక్తిగలిగినదాఁకా
జీవించేటిఫలమేది చింతదీరుదాఁకను
వేవేల ఫలమేది శ్రీవేంకటేశుఁ గన్నదాఁకా
భావించి తా దేవుఁడైతేఁ బ్రత్యక్షమవునా ॥ అంత ॥ 437

### సామంతం

ఆపద్బంధుఁడు హరి మాకుఁ గలఁడు
దూపిలి తలఁచినా దోషహరము ॥ పల్లవి ॥

గరుడవినెక్కినఘనరేవంతుఁడు
[౧]గరుడకేతనముగలరథుఁడు
గరుడఁడే తనకును గరియగుబాణము
గరిమె నీతఁడేపో ఘనగారుడము ॥ ఆప ॥

---

[౧]. 'గరుడకేతనము గల' వరకు అభావబహువ్రీహి. దానిపై 'రథ' శబ్దముతో బహువ్రీహి. ఇది వింత. [౨]. 'గరుడుని కేతనముగాగలరథము గలవాడు. అని భావమా? లేక గరుడుని కేతవముగ రథముగ గలవాడనియా?

పాముపరపుపైఁ బండినసిద్ధుఁడు
పాముపాశములపరిహారము
పామున నమృతముఁ బడఁదచ్చినతఁడు
వేమరు నీతఁడే విషహారము ॥ అప ॥

కమలాక్షుఁ డీతఁడు కమలనాభుఁడును
కమలాదేవికిఁ గైవశము
అమరిన శ్రీ వేంకటాధిపుఁ డీతఁడే
మమతల మా కిదే మంత్రౌషధము ॥ అప ॥ 438

లలిత

ఇరవగువారికి యిహపర మిదియే
హరిసేవే సర్వాత్మలకు ॥ పల్లవి ॥

దురితమోచనము దుఃఖపరిహారము
హరినామమెపో ఆత్మలకు
పరమపదంబును భవనిరుహారణము
పరమాత్మచింతే ప్రపన్నులకు ॥ ఇర ॥

సారము ధనములు సంతోషకరములు
శౌరికథలు సంసారులకు
కోరినకోర్కియు కొంగుబంగరువు
సారె విష్ణుదాస్యము లోకులకు ॥ ఇర ॥

యిచ్చయగుసుఖము యిరవగుపట్టము
అచ్చుతుకృప మోక్షార్థులకు
అచ్చపుశ్రీవేంకటాధిపుశరణము
రచ్చల మాపాలిరాజ్యపుసుగతి ॥ ఇర ॥ 439

బౌళి

పెరుగఁ బెరుగఁ బెద్దలుగాఁగా పెనువెట్టి వట్టు బుద్ధెటిఁగితే,
మరులు మఱచితేనే యిన్నిటిగెలిచేమర్మముసుండీ జ్ఞానులకు
॥ పల్లవి ॥

జననమందినయప్పుడు దేహి సన్యాసికంటే నిరాధారి
తనరఁ గౌపీనకటిసూత్రములంతగులములేనిదిగంబరి
తనుఁ దా నెఱఁగఁడు యెదిరి నెఱఁగఁడు తత్వధ్యానాలయ-
నిర్మలచిత్తుఁడు
పెనఁగేకోరిక యించుకంత లేదు పేరులేనివాఁడు వీఁడువో
యమ్మా ॥ పెరు ॥

నిద్దురవొయ్యేటి-యప్పుడు దేహి నిత్యవిరక్తునివంటిఘనుఁడు
బుద్ధి సంసారముపై నించుకా లేదు భోగమేమీ నొల్లఁడు
వొద్దనే యేపనులకుఁ జేయఁబోఁడు వున్నలంపటాల కేమియుఁ
జొరఁడు
కొద్దిలేనియాస యెందువోయనొకో కోప మేమి లేదు వీఁడివో
యమ్మా ॥ పెరు ॥

హరి శరణన్నయప్పుడు దేహి అమరులకంటే కడునధికుఁడు
పరమునిహము నఱచేతిదే ప్రయాస మించుక లేదు
దురితము లేదు దుఃఖములు లేవు తోడనే వైకుంఠ మెదురుగా
వచ్చు
గరిమ శ్రీవేంకటేశుఁడు వీఁడివో కానరై రిగా యిన్నాళ్లమ్మా
॥ పెరు ॥ 440

---

౧. 'తగులమి' రేకు. ౨. 'యెప్పుడు' రేకు.

90 రేకు ౧సాళంగం

ఉన్నవిచారములేల వోహో సంసారులాల
యిన్నిటి కితఁడే రక్ష యిదే మీకు మవరో ॥ పల్లవి ॥

తక్కక బ్రహ్మలఁగన్నతండ్రిఁ గొలిచి మీరు
యెక్కువ సంతతిగల్గి యీడేరరో
అక్కున లక్ష్మీనారాయణులఁ దలఁచి మీరు
చొక్కి మీమీదంపతులు సుఖమున నుండరో ॥ ఉన్న ॥

భవరోగవైద్యునిపాదములు సేవించి
భువి రోగములఁ బాసి పొదలరో
తవిలి పదిదిక్కులు తానైనవానిఁ
గవిసి పొగడి దిక్కుగలిగి బ్రదుకరో ॥ ఉన్న ॥

తల్లిదండ్రీ నీతఁడే తగఁ జుట్ట మీతఁడే
యెల్లగాఁ బుట్టించి పెంచేయేలి కీతఁడే
చల్లఁగా శ్రీవేంకటేశు శరణంటి మిదె మేము
కొల్లగా మీరెల్లా మమ్మ గుటిగా వర్ధిల్లరో ॥ ఉన్న ॥ 441

మలహరి

కలిగినది యొక్కటే కమలాపతిసేవ
తెలుప కొంగిచ్చేను దిబ్బెము దొడికేమ ॥ పల్లవి ॥

హరియే పరతత్వ మతఁడొక్కఁడే గతి
ధరలోన దేవతలెందరైనాఁ గలుగనీ
మురహరనామము మించి యొక్కటే యొక్కడు
యిరవైనమంత్రము లెన్నియైనా నుండనీ ॥ కలి ॥

౧. 'సాళంగనాట' వ్రా. ము. పా.

గోవిందుదాసులే పెక్కువఘను లిందరిలో
వేవేలుపెద్ద లటు వేలసంఖ్య లుండనీ
కైవసపువిష్ణుకైంకర్యమే సాధనము
యీవలనావల పుణ్యమెంతైనాఁ గలుగనీ ॥ కలి ॥

పట్టినశ్రీవేంకటేశుభక్తి యొక్కటే ఘనము
యిట్టే శాస్త్రజ్ఞాన మెట్లున్నాను
వొట్టినయాతనిముద్ర[1] లొక్కటికి మూలము
యెట్టిలాంఛనము లిల నెన్నియైనా నుండనీ ॥ కలి ॥ 442

సామంతం

కంటి విదే యర్థము ఘనశాస్త్రములు దవ్వి
వంటున విందుకంటెను నాణె మెందూ లేదు ॥ పల్లవి ॥

మేఁటివైరాగ్యముకంటే మిక్కిలి లాభము లేదు
గాఁటపువిజ్ఞానముకంటే సుఖము లేదు
మీఁదైనగురువుకంటే మీఁద రక్షకుఁడు లేఁడు
వాటసంసారముకంటే పగ లేదు ॥ కంటి ॥

పరపీడసేయుకంటే పాపము మరెందు లేదు
పరోపకారముకంటే బహుపుణ్యము లేదు
విరతశాంతముకంటే నిజధర్మ మెందు లేదు
హరిదాసుఁడౌకంటే నట గతి లేదు ॥ కంటి ॥

కర్మసంగము మానుకంటేఁ దేజము లేదు
అర్మిలిఁ గోరికమానేయంతకంటే బుద్ధి లేదు
ధర్మపుశ్రీవేంకటేశుఁ దగిలి శరణుచొచ్చి
నిర్మలాన [2] నుండుకంటే నిశ్చయము లేదు ॥ కంటి ॥ 443

౧. 'లొక్కటే' కావచ్చు. ౨. 'నుఁడు' రేకు.

గుజ్జరి

ఆతనినే నే గొలిచి నే నందితిఁ బో నిజసుఖము
శ్రీతరుణీపతి మాయాధవుఁడు[1]సృష్టియింతయును హరి
మూలము ॥పల్లవి॥

కోరుదుమా దుఃఖములు కోర కేతెంచు తముఁదామే
ఆరీతులనే సుఖములు యేతెంచు నందును విచార మంతేల
సారెకు దైవాధీనము లివి రెండు స్వయత్నములుగా వెవ్వరికి
కోరేటి దొరకేటి హరిశరణాగతి గోవిందుఁడే యింతకు మూలము ॥ఆత॥

కమ్మంటిమా ప్రపంచము గలిగీ స్వభావము[2]అందుకది
యిమ్మల మోక్షము యీరీతులనే యీశ్వరుఁడిచ్చిన యిది గలుగు
కమ్మి అంతర్యామికల్పితంబు లివి కాదననవుననరా దెవ్వరికి
సమ్మతించి ఆసపడియెడి దొరకేటి సర్వలోకపతి[3]నిజదాస్యము ॥ ఆత ॥

సరి నెఱఁగుదుమా పోయినజన్మము సారెకు నేమేమి చేసితిమో
యిరవుగ నట్లా నీదఁటిజన్మముయెఱుకలు మఱపులు యిఁకనేలా
నిరతమై శ్రీవేంకటేశుఁడు తనయిచ్ఛ నిర్మించిన దిది యీదేహము
గరిమెల నాతనికైంకర్యమెపో కలకాలము మాకు కాణాచి ॥ఆత॥ 444

గుజ్జరి

దైవమ నీవే గతి మాతప్పులు పనిలేదు
శ్రీవల్లభుఁడవు నీవే చేకొని కావఁగదే ॥ పల్లవి ॥

[4]జనని నీమాయా, జనకుఁడవు నీవు,
జనులము నేమిందర మొకసంతతిబిడ్డలము
వానరెడిదినభోగములు పూరేటిచనుఁబాలు
మునుకొను మానడవళ్లివి ముద్దులు మీ కివివో ॥ దైవ ॥

---

౧. 'సిష్టి' రేకు. ౨. 'దావికది' అని అర్థము కావచ్చు. ౩. నిజ=తనయొక్క (ఆతనియొక్క) ౪. 'జనని నీమాయాజనకుఁడవు' పూ. ము. పా.

ధరఁ బశుపక్షిమృగాదులు తగ తోఁబుట్టుగులు
పురుటగుమాదేహంబులు పుయ్యలతొట్టెలు
మరిగినసంసారము బొమ్మరిండ్లయాట లివి
నిరతి మాయజ్ఞానంబు నీకే నవ్వులయ్యా ॥ దైవ ॥

చావులుఁబుట్టుగు లాడెడిసరి దాఁగిలిముచ్చిములు
భావపుటారంభంబులు బాలలీలగతులు
శ్రీవశమందఁగ శ్రీవేంకటపతి నీదాస్యం బిది
మావంటివారికెల్లను నీమన్ననలాలనలు ॥ దైవ ॥ 445

## పాడి

మఱియు మఱియు నివె మాపనులు
మెఱసితి మిందే మిక్కిలిని ॥ పల్లవి ॥

నారాయణునకు నమస్కారము
ధారుణీపతికిని దండము
శ్రీరమణునకునుఁ జేరి శరణ్యము
వారిధిశాయికి వరుస జోహారు ॥ మఱి ॥

రామకృష్ణులకు రచనలబంటను
దామోదరునకు దాసుఁడను
వామనమూర్తికి వాకిటిగొల్లను
సోమార్కనేత్రునిసొరిదిలెంకను ॥ మఱి ॥

గోవిందునికే కొలువులు సేతుము
దేవోత్తముబడిఁ దిరుగుదుము
భావజగురునకు పంపునడతుము
శ్రీవేంకటపతి సేవింతుము ॥ మఱి ॥ 446

91 రేకు శ్రీరాగం

తప్పఁదోయవే దైవశిఖామణి
యిప్పుడు నీకృప నెనసితి నేను ॥ పల్లవి ॥

అనలముఁ బొడగని యటునిటు మిడుతలు
కినిసి యందు మగ్గినయట్లు
అనువగువిజ్ఞాన మాత్మ వెలుఁగఁగ
మొనసి యింద్రియములు మూఁగీ నాకు ॥ తప్పఁ ॥

అతిముతిఁ గమలము లటు వికసించిన
మెఱసి తుమ్మిదలు మించుగతి
తతి నాహృదయము తగవికసించిన
౧తఱమీ వజ్ఞానతమ మది నాకు ॥ తప్పఁ ॥

యీరీతి శ్రీ వేంకటేశ్వర యిన్నియు
నూరకే యుండఁగా నొదిఁగియుండె
నేరిచి నీభక్తి నిలుపఁగ మదిలో
చేర గతిలేక చిమిడీ నదివో ॥ తప్పఁ ॥ 447

రామక్రియ

మరలి మరలి జయమంగళము
సొరిది నిచ్చలును శుభమంగళము ॥ పల్లవి ॥

కమలారమణికిఁ గమలాక్షునకును
మమతల జయజయమంగళము
అమరజననికిని అమరవంద్యునకు
సుముహూర్తముతో శుభమంగళము ॥ మర ॥

౧. 'తఱుము' ధాతువు కావచ్చు.

జలధికన్యకును జలధిశాయికిని
మలయుచును శుభంమంగళము
కలిమికాంత కాకలికివిభునికివి
సుఖవులయారతి శుభమంగళము ॥ మర ॥

చిత్త జుతల్లికి శ్రీవేంకటపతికి క్తి
మత్తిల్లినజయంమంగళము
యిత్తలనత్తల యిరువురకాఁగిటి -
జొత్తులరతులకు శుభమంగళము ॥ మర ॥ 448

మాళవిగౌళ

చదువులోనే హరిని జట్టిగొనవలెఁగాక
మదముగప్పినమీఁద మగుడ నది గలదా ॥ పల్లవి ॥

జడమతికి సహజమే సంసారయాతన యిది
కడు విందులోఁ బరము గడియించవలెఁగాక
తొడరి గాలప్పుడు తూర్పెత్తక తాను
విడిచి మఱచిన వెనక వెదకితేఁ గలదా ॥ చదు ॥

భవబంధునకు విధిపాపపుణ్యపులంకె
తివిరి యిందునే తెలివి తెలుసుకోవలెఁగాక
అవల వెన్నెలలోనె అల్లునేరే ల్లింతే
వివిరి విన్నటివునికి నేఁటికిఁ గలదా ॥ చదు ॥

దేహధారికిఁ గలదే తెగనియింద్రియబాధ
సాహసంబున భక్తి సాధించవలెఁగాక
యూహలను శ్రీవేంకటేశుదాసులవలన
వూహించి గతిగానక వొదిఁగితేఁ గలదా ॥ చదు ॥ 449

లలిత

కలది గలట్టే కర్మఫలంబులు
　నిలిపితిమా నేము నిమ్మకుఁ బులుసు ॥ పల్లవి ॥

యెంత సేసినా యిహమున జీవికి
　చెంత నజుఁడు వ్రాసినకొలఁదే
　వంతల ముంటికి వాఁడి వెట్టితిమా
　కొంతతీపు చెఱకుకుఁ జల్లితిమా ॥ కల ॥

ఘనముగ బుద్ధులు గఱపినదేహికి
　మును నోఁచిననోముఫలంబే
　నినుపుఁ౧టెంకాయకు నీరు నించితిమా
　వొనర వేమునఁ జేఁదు నిచితిమా ॥ కల ॥

యిరవుగ శ్రీవేంకటేశుఁడే ప్రాణికి
　కెరలి భాగ్య మొసఁగినయంతే
　మరువమునకుఁ బరిమళము సేసితిమా
　పెరిగేటియడవులు పెంచితిమా ॥ కల ॥ 450

లలిత

వెలుపలెల్ల తనలోనుగాక తను విడువదు వెడమాయా
　నలువున యోగీంద్రులెల్ల మునునడచినమార్గంబు ॥ పల్లవి ॥

జీవము నిర్జీవముగాక సిద్ధించదు పరము
　వావులెల్ల నొకవావిగాక మఱి వదలదు ప్రపంచము
　భావంబెల్ల నభావముగాక పాయదు కర్మంబు
　దైవజ్ఞులు మును నడచి రిదియపో తప్పనిమార్గంబు ॥ వెలు ॥

౧. 'టెంకాయ' పూ.ము.పా. 'తెన్ + కాయ' అనుసహజవ్యుత్పత్తికి రేఖ అనుకూలము.

మాటలెల్లఁ గడమాటలుగాక మాయదు మలినంబు
కూటంబులు కాలకూటంబుగాక కొనకెక్కదు భవము
చాటుఁదృష్ణ లగచాటునఁబడక చాలదు సౌఖ్యంబు
తేటగా మును పెద్ద లివియవో తేర్చినమార్గంబు ॥ వెలు ॥

గుణములెల్ల నిర్గుణముగాక తలకూడదు శాంతంబు
అనువున కనువై అంతయుఁ దాఁగాక ఆనందము లేదు
ప్రణుతింపఁగ శ్రీ వేంకటరమణుని బహుళమహిమెల్లా
గణనకెక్కఁగా పురాతనులు మును కడకట్టినమతము ॥ వెలు ॥ 451

గౌళ

రెండుమూలికలు రేయిఁబగలు నున్నవి
అండదేహమం దొకటి ఆతుమలో నొకటి ॥ పల్లవి ॥

యిదివో ౧రసబద్ధము, యింద్రియములు మేనిలో
పదిలముగా నిలిపి బంధించుట
అదివో వేధాముఖ, మంతరంగపుమనసు
చెదరకుండాఁ జొనిపి శ్రీహరిఁదలఁచుట ॥ రెండు ॥

తారవిద్య గంటిమి; తగిలి నాసాగ్రమందు
మేరతో ద్రిష్టినిలిపి మేలుఁబొందుట
చేరువ సువర్ణవిద్య, చిత్తములోఁ బ్రణవము
ధీరత నాదము సేసిఁ దేవునిఁ బొగడుట ॥ రెండు ॥

పుటజయమాయ; నిట్టె పుణ్యపాపము లందులో
కుటిలపుఁగోరికల కొన దుంచుట
యిటులనే శ్రీ వేంకటేశుఁ డిందిరయును
అటు ౨ప్రకృతిపురుషులనుటొరవచ్చుట ॥ రెండు ॥ 452

---

౧. 'రసబంధము' కావచ్చు. ౨. ప్రకృతిపురుషులు + అనుట + ఒరవచ్చుట

92 రేకు నాట

నవనారసింహా నమో నమో
భవనాశితీర యహోబలనారసింహా ॥ పల్లవి ॥

సతతప్రతాపరౌద్రజ్వాలానారసింహా
వితతవీరసింహవిదారణా
అతిశయకరుణ యోగానందనరసింహ
మతి శాంతపుకానుగుమానినారసింహా ॥ నవ ॥

మరలి బీభత్సపుమట్టెమళ్ల నరసింహ
నరహరి భార్గోటినారసింహ
పరిపూర్ణశృంగారప్రహ్లాదనరసింహ
సిరుల నద్భుతపులక్ష్మీనారసింహ ॥ నవ ॥

వదనభయావకపువరాహనరసింహ
చెదరనివైభవాలశ్రీ నరసింహా
అదన శ్రీ వేంకటేశ అందు విందు విరవై తి
పదివేలురూపములబహుౙనారసింహ ॥ నవ ॥ 453

శంకరాభరణం

అంగనలాల మనచే నాడించుకొనెఁగాని
సంగతెఱిఁగిననెరజాణఁ డితఁడే ॥ పల్లవి ॥

వొడలులేనివాని [౧]కొక్కఁడే తండ్రాయఁగాని
తడయక పురుషోత్తముఁ డితఁడే
బడబాగ్ని జలధికిఁ బాయకల్లుఁడాయఁగాని
వెడలించె నమృతము విష్ణుఁ డితఁడే ॥ అంగ ॥

---

౧. 'కొక్కఁడె' రేకు

పులిగూడుదిన్నవానిపొం దొక్కఁటే నేసెఁగాని
నలువంక లక్ష్మీనాథుఁ డితఁడే
చలికిఁ గోవరివానిసరుస బావాయఁగాని
వలుదేవతలకెల్ల ప్రాణబంధుఁ డితఁడే ॥ అంగ ॥

యెక్కడో గొల్లసతుల కింటిమగఁడాయఁగాని
తక్కక వెదకేపరతత్వ మితఁడే
మిక్కిలి శ్రీవేంకటాద్రిమీఁద మమ్ము నేలెఁగాని
తక్కక వేదముచెప్పేదైవమీతఁడే ॥ అంగ ॥ 454

లలిత

నీ వేలికవు మాకు; నీదాసులము నేము
ఆవల నితరుల నే మడుగఁబొయ్యేమా ॥ పల్లవి ॥

పసురమై వుండి యిచ్చుఁ బక్కనఁ గామధేనువు
యెసఁగి మానై వుండి యిచ్చుఁ గల్పవృక్షము
వెస రాయైవుండి యిచ్చు వేడుకఁ జింతామణి
మనలని శ్రీపతివి మాకు నిచ్చే దరుదా ॥ నీవే ॥

గాలి యావటించి యిచ్చుఁ గారుమేఘము మింట
పీలి జీర్ణమై యిచ్చు విక్రమార్కువిబొంత
కాలిసపెంచై వుండి కప్పెర దివ్యాన్నమిచ్చు
మైలలేని శ్రీపతివి మాకు నిచ్చు టరుదా ॥ నీవే ॥

అండనే కామధేనువ వాశ్రితచింతామణివి
పండినకల్పకమవు భక్తులకెల్లా
నిండిన శ్రీవేంకటేశ నీవు మమ్ము నేలితివి
దండిగా నమ్మితే నీవు దయఁజూచు టరుదా ॥ నీవే ॥ 455

ముఖారి

అక్కరకొదగవియట్టియర్థము
లెక్క లెన్నియైనా నేమి లేకున్న నేమిరే ॥ పల్లవి ॥

దండితోఁ దనకుఁగానిధరణీశురాజ్యంబు
యెండెనేమి యది పండెనేమిరే
బెండుపడఁ గేశవునిఁ బేరుకొననినాలికె
వుండెనేమి వుండకుండెనేమిరే. ॥ అక్క ॥

యెదిరిఁ దన్నుఁ గానవియెడపులగుడ్డికన్ను
మొదలఁ దెఱచెనేమి మూసెనేమిరే
వెదకి శ్రీపతినేవ వేడుకఁ జేయనివాఁడు
చదివెనేమి చదువు చాలించెనేమిరే ॥ అక్క ॥

ఆవల నెవ్వరులేవిఅడవిలోనివెన్నెల
కావిరిఁ గాసెనేమి కాయకున్ననేమిరే
శ్రీ వేంకటేశ్వరుఁ జేరనిధర్మములెల్ల
తోవల నుండెనేమి తొలఁగిననేమిరే ॥ అక్క ॥ 456

లలిత

పట్టినదెల్లా బ్రహ్మము
దట్టపుజడునికి దైవంబేలా ॥ పల్లవి ॥

ఘనయాచకునకు కనకమే బ్రహ్మము
తనువే బ్రహ్మము తరువలికి
యెనయఁ గాముకున కింతులే బ్రహ్మము
తనలోవెలిఁగేటితత్వం బేలా ॥ పట్టి ॥

ఆఁకటివానికి నన్నమే బ్రహ్మము
లోకమే బ్రహ్మము లోలునికి
కైకొని కర్మికి కాలమే బ్రహ్మము
శ్రీకాంతునిపైఁ జింతది యేలా ॥ పట్టి ॥

భువి సంసారికి పుత్రులె బ్రహ్మము
నవ మిందరి కిది నడచేది
యివలను శ్రీ వేంకటేశుదాసులకు
భవ మతనికృపే బ్రహ్మము ॥ పట్టి ॥ 457

## గుండక్రియ

రూకలై మాడలై రువ్వలై తిరిగీని
దాకొని వున్నచోటఁ దా నుండ దదివో ॥ పల్లవి ॥

వొకరి రాజుఁజేసు నొకరి బంటుగఁ జేసు
వొకరి కన్నెకల వేరొకరికి నమ్మించు
వొకచోటనున్నధాన్య మొకచోట వేయించు
ప్రకటించి కనకమే భ్రమయించీ జగము ॥ రూక ॥

కొందరిజాశెలు నిండు కొందరికి సొమ్ములవు
కొందరి పుణ్యులఁజేసుఁ గొందరి పాపులఁజేసు
కొందరికొందరిలోన కొట్లాట పెట్టించు
పందెమాడినటువలెఁ బచరించు పసిఁడీ ॥ రూక ॥

నిగనిగమనుచుండు నిక్షేపమై యుండు
తగిలి శ్రీవేంకటేశుతరుణియై తా నుండు
తెగనిమాయై యుండు దిక్కు దెసయై యుండు
నగుతా మాపాల నుండి నటియించు బసిఁడీ ॥ రూక ॥ 458

93 రేకు గుండక్రియ

నే నేమిసేయుదును నీవు నాలోపలనుండి
శ్రీనాథుఁడవు నీచేఁత లింతేకాక ॥ పల్లవి ॥

తనువేమిసేయును తనువులోపలనున్న -
చెనఁటియింద్రియములచేఁతలుగాక
మననేమిసేయును మనసులోపలనున్న -
ఘనపుఁగోర్కులు చేసేనేరములుగాక ॥ నేనే ॥

జీవుఁడేమిసేయును జీవునిఁబొదఁగుకున్న -
భావపుప్రకృతి చేసేపాపముగాక
చేవదేరఁ బుట్టు వేమిసేయు ముంచుకొన్నట్టి-
దైవపుమాయలోనిధర్మ మింతేకాక ॥ నేనే ॥

కాలమేమిసేయును గక్కన శ్రీవేంకటేశుఁ -
డేలి మన్నించేమన్నన యిదియేకాక
యేల యేల దూర నింక నెవ్వరు నేమిసేతురు
మేలిమి నినుఁ దలఁచి మెచ్చుటేకాక ॥ నేనే ॥ 459

బౌళి

౧పొడవైనశేషగిరి బోయనాయఁడు
విడువ కిందరిఁ గాచు వెడబోయనాయఁడు ॥ పల్లవి ॥

పొలసి మీసాల పెద్దబోయనాయఁడు
మలిగి పీఁవునఁగట్టేమంకుబోయనాయఁడు
పొలమురాజై ౨తిరిగేబోయనాయఁడు
వెలయు ౩మోటుననుండేవేఁటబోయనాయఁడు ॥ పొడ ॥

౧. ఇందు దశావతార సమన్వయము కలదు. ౨. 'తిరిగి' పూ. ము. పా.
౩. మోటు=స్తంభమా?

పొట్టిపొట్టియడుగులబోయనాయఁడు యెందుఁ
బుట్టుపగసాధించేబోయనాయఁడు
బొట్టులమెకమునేసేబోయనాయఁడు
పట్టపునెమలిచుంగుబలుబోయనాయఁడు

పొంచి శిగ్గగ్గెఱఁగనిబోయనాయఁడు
మించి రాలమీఁదదాఁటేమెండుబోయనాయఁడు
అంచెల శ్రీవేంకటేశుఁడనేబోయనాయఁడు
పంచఁ గాలవేలములబలుబోయనాయఁడు ॥పొద॥ 460

## ముఖారి

౧వెదమంత్ర మీఁకనేల వేరువెల్లంకులు నేల
పుశమిధరుఁడు మాకు భువనౌషధము ॥పల్లవి॥

హరి యచ్యుతాయంటే నణఁగుఁ బాపములు
నరసింహా యనియంటే నాఁటినదుఃఖములు మాను
పురుషోత్తమాయంటేఁ బుండ్లు బూచులు మాను
పరమౌషధ మీతఁడే పాటింప మాకు ॥వెద॥

వాసుదేవ యనియంటే వదలు బంధములెల్లా
వాసికిఁ గృష్ణాయంటే వంతలరోగాలు మాను
శ్రీసతీశ యనియంటే చింతలివ్నియును మాను
గాసిదీర నితఁడేపో ఘనదివ్యౌషధము ॥వెద॥

గోవిందా యనియంటేఁ గూడును సంపదలు
యీవల మాధవయంటే నిహముఁ బరముఁ జేరు
దేవ నారాయణయంటే దేహము సుఖియై యుండు
శ్రీవేంకటేశుఁడే మాకు సిద్ధౌషధము ॥వెద॥ 461

౧. 'వేదమంత్ర' పూ.ము.పా. ప్రాసభంగము. గురుపూర్వ లఘుపూర్వ పాదకల్పన.

రామక్రియ

మహి నింతటివారువో మనవారు
బహుమహిమలవారు ప్రపన్నులు ॥పల్లవి॥

జయమంది జననపుజరామరణముల-
భయములేనివారు ప్రపన్నులు
క్రియలెల్ల నుడిగి మూఁగినకర్మపుటడవి
బయలుచేసినవారు ప్రపన్నులు ॥ మహి ॥

ధీరులై మాయాంధకారంబు నెదిరించి
పారఁదోలినవారు ప్రపన్నులు
సారమయ్యినసంసారసాగరము
పారముగన్నవారు ప్రపన్నులు ॥ మహి ॥

అంద నిన్నిటాఁ దనిసి యాసలెల్లాఁ దెగఁగోసి
పండినమనసువారు ప్రపన్నులు
దండిగా శ్రీవేంకటేశుదాసులై పరముతోవ
బండిబాట చేసినారు ప్రపన్నులు ॥ మహి ॥ 462

దేవగాంధారి

సర్వజ్ఞత్వము వెదకఁగనొల్లను సందేహింపఁగనొల్లను
సర్వజ్ఞుండును నాచార్యుండే సర్వశేషమే నాజీవనము ॥పల్లవి॥

యెఱఁగఁగనొల్లము విజ్ఞానపుగతి యెఱుకలు నే మిటు౧సోదించి
యెఱిఁగి యితరులను బోధించెదమనుయీపెద్దరికము నొల్లము
యెఱిఁగేటివాఁడును యాచార్యుండే, యెఱుకయు సర్వేశ్వరుఁడే
యెఱుకయు మఱపును మానివుండుటే యిదియేపో మావిజ్ఞానము
॥ సర్వ ॥

౧. 'బోధించి' రేకు,పూ.ము.పా.

చదువఁగనొల్లము సకలశాస్త్రములు సారెకుసారెకుఁ¹సోదించి
చదివి పరులతో యుక్తివాదములు జగడము గెలువఁగనొల్లము
చదివేటివాఁడును నాచార్యుండే, చదువును నాయంతర్యామే
చదువుకుఁ జదువమికియుఁ దొలఁగుటే, నానాసాత్వికభావమే నా తెలివి ॥సర్వ॥

అన్నిటికిని నే నధికారిననెడియహంకారము నొల్లను
కన్నులఁజూచుచు ²నందరితో నేఁ గాదని తొలఁగానొల్లను
మన్నన శ్రీవేంకటేశ్వరుకరుణను మాయాచార్యుఁడే అధికారి
వున్నరీతినే అస్తినాస్తులకు నూరకుండుటే నాతలఁపు ॥సర్వ॥ 463

బౌళి

ఇందిరానాథుఁ డిన్నిటి కీతఁ డింతే
బందెలకర్మములాల పట్టకురో మమ్మును ॥పల్లవి॥

యెఱిఁగినేసినవెల్లా నీతనిమహిమలే
యెఱఁగక చేసినది యీతనిమాయే
తెఱఁగొప్ప రెంటికిని తెద్దువంటివాఁడ నింతే
పఱచుఁగర్మములాల పట్టకురో మమ్మును ॥ఇంది॥

కాయములోపలివాఁడు ఘనుఁ డొక్కఁ డితఁడే
కాయ మీతనిప్రకృతికల్పిత మింతే
తోయరాక రెంటికిని తోడుపీడైతి వింతే
బాయటికర్మములాల పట్టకురో మమ్మును ॥ఇంది॥

యేలినవాఁడు శ్రీవేంకటేశుఁ డితఁ డొక్కఁడింతే
యేలికసానై పెంచేది యీతనిసతే
సోలి నే వీరిఁగొలిచేసూత్రపుబొమ్మ నింతే
పాలుపుఁగర్మములాల పట్టకురో మమ్మును ॥ఇంది॥ 464

---

౧. 'సోధించి' పూ.ము.పా. రేకు. ౨. 'నందరితోనేఁ గాదని' పూ.ము.పా

94 రేకు కన్నడగౌళ

బోధకు లెవ్వరు లేక భోగినైతిని
శ్రీధరుఁడే మాకు దిక్కు చింతింప నికను ॥ పల్లవి ॥

పట్టి దిగంబరినై పాలే యాహారముచేసి
తొట్టినపంచేంద్రియములతోవ విడిచి
పుట్టితి సన్యాసినై బుద్ధిజిఁగీనెఱఁగక
అట్టె నడుమ సంసారినైతి నేనూ ॥ బోధ ॥

గచ్చుల నన్నీ మఱచి గాలే అవటించుకొని
అచ్చపుఁబరమయేకాంతసమాధి
నిచ్చలు నిద్రాభ్యాసనిర్మలయోగినైతి
కచ్చుపెట్టి మేలుకొని ఘనకర్మినైతి ॥ బోధ ॥

భావము పారవిడిచి బ్రహ్మాండమెల్ల నిండి
వేవేలుఁగోరికల వేడుకతోడ
జీవన్ముక్తుఁడనైతి శ్రీవేంకటేశ్వరుఁ జేరి
ధావతు లిన్నియు మాని తన్మయుఁడనైతి ॥ బోధ ॥ 465

భైరవి

మొదలుండఁ గొనలకు మోచి నీళ్ళువోయనేల
యెదలో నీవుండఁగా నితరములేలా ॥ పల్లవి ॥

నిగమమార్గముననే నడచేనంటే
నిగమములెల్లను నీమహిమే
జగములోకులఁ జూచి జరగెదనంటే
జగములు నీమాయ౧జనకములు ॥ మొద ॥

౧. 'జనితములు' కావచ్చు.

మనసెల్ల నడ్డపెట్టి మట్టున నుండేనంటే
మనసుకోరికలు నీమతకాలు
తనువు నింద్రియములు తగ గెలిచేనంటే
తనువు నింద్రియములు దైవమ నీమహిమ ॥ మొద ॥

యింతలోనిపనికిఁగా యిందు నందుఁ జొరనేల
చెంత నిండుచెరువుండ చెలమలేలా
పంతాన శ్రీవేంకటేశ పట్టి నీకే శరణంటి
సంతకూటాలధర్మపుసంగతి నాకేలా ॥ మొద ॥ 466

బౌళి

ఛీఛీ వోబదుకా సిగ్గులేనిబదుకా
వాచవికి బతిమాలి వడఁబడ్డబదుకా ॥ పల్లవి ॥

ఆసలకుఁ జోటు గద్దు అంతరంగాన నెంతైన
పీసమంతాఁ జోటు లేదు విరతికిని
యీసున సంసారమున కెందరైనాఁ గలరు
వోసరించి మోక్షమియ్య నొకరు లేరు ॥ ఛీఛీ ॥

భోగించ వేళ గద్దు పొద్దువోదపుఁగుంకును
వేగమే హరిఁదలచ వేళలేదు
వోగులలంపటమున కోపి కెంతైనాఁ గద్దు
యోగపుసత్కర్మాన కొకయింత లేదు ॥ ఛీఛీ ॥

యెదుట ప్రపంచాన కెఱు కెంతైనాఁ గద్దు
యిదివో యాత్మజ్ఞాన మించుకా లేదు
మది శ్రీవేంకటేశుఁడు మమ్ము నిట్టె కాచెఁగాని
పదరి నానేరములు పాప మఱి లేరు ॥ ఛీఛీ ॥ 467

దేసాక్షి

సకలజీవులకెల్ల సంజీవి యీమందు
వెకలులై యిందరు సేవించరో యీమందు ॥ పల్లవి ॥

మూడులోకము లొక్కట ముంచి పెరిగినది
పోడిమి నల్లవికాంతిఁ బొదలినది
పేడుక కొమ్ములు నాల్గు పెనచి చేయివారినది
నాఁడే శేషగిరిమీఁద నాఁటుకొన్నమందు ॥ సక ॥

పదిగెలువేయింటిపాము గాచుకున్నది
కదువేదశాస్త్రముల గబ్బువేసేది
యెదయక వొకకాంత యెక్కుక వుండినది
కదలేనియంజనాద్రిగారుడపుమందు ॥ సక ॥

బలుశంఖుఁజక్రములబదనికె లున్నది
తలఁచినవారికెల్లఁ దత్వమైనది
అలరినబ్రహ్మరుద్రాదులఁ బుట్టించినది
వెలుఁగుతోడుత శ్రీవేంకటాద్రిమందు ॥ సక ॥ 468

గుండక్రియ

ముందటిజన్మములెల్లా ముంచెఁ బారుబడివడ్డి
యెందు చొచ్చినానుఁ బోనియ్య దీరుణము ॥ పల్లవి ॥

నుదుట వ్రాసినవ్రాలు నూరేండ్లపత్రము
పొదలు నాకర్మమే పూఁటకాఁపు
వెదకి సంసారము వెంటఁ బైతరపు
యిది యెందుచొచ్చినాఁ బోనియ్య దీరుణము ॥ ముంద ॥

పుట్టినప్పుడే తనువు భోగ్యమై విలిచెను.
జట్టిఁ గామినులపొందు సరియాఁకలు
నెట్టినయాహారములు నిచ్చనిచ్చ లంచాలు
దిట్టనై యెందు చొచ్చినాఁ దీర దీరుణము ॥ ముంద ॥

యెక్కువై నశ్రీవేంకటేశుమఱఁగు చొచ్చి
తెక్కుతోడ సలిగెలఁ దిరుగఁగను
అక్కరతో నప్పులెల్లా నవి మాకుఁ [1]దామచ్చి
చిక్కి యెందు చొచ్చినాఁ జేరు నీరుణము ॥ ముంద ॥ 469

దేసాళం

అన్నిటికిఁ గారణము హరియే ప్రపన్నులకు.
పన్నినలోకులకెల్ల ప్రకృతి కారణము ॥ పల్లవి ॥

తలఁపు గారణము తత్వవేత్తలకును
చలము గారణము సంసారులకును
ఫలము గారణము పరమవేదాంతులకు
కలిమి గారణము కర్ములకును ॥ అన్ని ॥

తనయాత్మ గారణము తగినసుజ్ఞానులకు
తనువే కారణము తగ జంతువులకు
ఘనముక్తి గారణము కడగన్నవారికెల్లా
కనకమే కారణము కమ్మినబంధులకు ॥ అన్ని ॥

దేవుఁడు గారణము తెలిసినవారికెల్లా
జీవుఁడు గారణము చిల్లరమనుజులకు
దేవుఁడు వేరే కాఁడు దిక్కు శ్రీవేంకటేశుఁడే
పావన మాతనికృప పరమకారణము ॥ అన్ని ॥ 470

---

౧. 'తాము+అచ్చి'.

95 రేకు                లలిత

ఎక్కఁగా రాఁగా రాఁగా యిందాఁకాఁ దగులు
    యిక్కడ శ్రీహరిమాయ నింకనెంతో తగులు ॥ పల్లవి ॥

తెగనికర్మమునకు దేహము దగులు
    తగినదేహమునకు తరుణితో తగులు
    సొగిసి యారెంటికి సుతు లొక్కతగులు
    అగడాయఁ గనకము అన్నిటితో తగులు ॥ ఎక్కఁ ॥

యింతటిసంసారికి యి ల్లొక్కతగులు
    ఇంతికి ౧నందు గలిగె పాఁడిపంట తగులు
    చెంత నీలఁపటానకు క్షేత్రము తగులు
    సంతగూడేదానదాసీజనులెల్లా దగులు ॥ ఎక్కఁ ॥

మొదల జీవుఁ డొక్కఁడే మోపులాయఁ దగులు
    వదలవిబంధములు వడ్డివారెఁ దగులు
    పుదుటిహముఁ బరము నొక్కయందె తగులు
    అదె శ్రీవేంకటపతి యంతరాత్మ తగులు ॥ ఎక్కఁ ॥ 471

గుండక్రియ

ఎవ్వరివాఁడో యెఱఁగరాదు
    అవ్వలివ్వలిజీవుఁ డాటలో పతిమే ॥ పల్లవి ॥

ధర జనించకతొలుత తనుఁ గావరాదు
    మరణమందినవెనక మఱి కానరాదు
    పురవడిదేహముతో నుండినయన్నాళ్లే
    మరలుజీవునిబదుకు మాయవో చూడ ॥ ఎవ్వ ॥

---

౧. 'నందుఁ గలిగె' కావచ్చు.

యిహములో భోగించు నిందుఁ గొన్నాళ్ల
మహిమ పరలోకమున మలయుఁ గొన్నాళ్ల
తహతహలఁ గర్మబంధములఁ దగిలినయపుడే
అహహా దేహికిఁ బదుచులాటవో బదుకు ॥ ఎవ్వ ॥

సంతానరూపమై సాగు ముందరికి
కొంత వెవకటిఫలము గుదువఁ దాఁ దిరుగు
యింతటికి శ్రీవేంకటేశుఁ డంతర్యామి
బంతి నితనిఁగన్నబదుకువో బదుకు ॥ ఎవ్వ ॥ 472

శంకరాభరణం

ఎంత భక్తవత్సలుఁడ విట్టుండవలదా
వింతలు నీనుద్దులెల్లా వినఁబోతే విట్టివే ॥ పల్లవి ॥

యిల నసురారియనేయీబిరుదు చెల్లె నీకు
బలివిభీషణాదులపాలికే చెల్లదు
కెలసి అవులే నీవు గెలుతు వెందరినైనా
తలఁచి చూడ నీదాసుల కోడుదువు ॥ ఎంత ॥

యిందరిపాలిటికివి యీశ్వరుఁడ వేలికవు
పందవై యర్జునుబండిబంట వైతివి
వందనకు నౌలే దేవతలకే దొరవు
అందపునీదాసులకు నన్నిటా దాసుఁడవు ॥ ఎంత ॥

కడుపులో లోకముకన్నతండ్రి విన్నిటాను
కొడుకవు దేవకికిఁ గోరినంతనే
తడవితే వేదములు తగిలేబ్రహ్మమవు
విడువనిమాకైతే శ్రీవేంకటాద్రిపతివి ॥ ఎంత ॥ 473

సాళంగనాట

రాముఁ డిదే లోకాభిరాముఁ డితఁడు
గోమున పతకురాముకోప మార్చెనటరే ॥ పల్లవి ॥

యీతఁడా తాటకిఁ జంచె యీపిన్నవాఁడా
ఆతల సుబాహుఁ గొట్టి యజ్ఞముఁ గాచె
చేతనే యీకొమారుఁడా శివునివిల్లు విఱిచె
సీతకమ్మఁ బెండ్లాడె చెప్పఁ గొత్త గదవె ॥ రాముఁ ॥

మనకౌసల్యకొడుకా మాయామృగము నేసె
దనుజుల విరాధుని తానే చెఱిచె
తునుమాడె నేడుదాళ్ల తోడనే వాలి నడఁచె
యినకులుఁ డితఁడా యెంతకొత్త చూడరే ॥ రాముఁ ॥

యీవయసుతానే యీయెక్కువజలధి గట్టి
రావణు జంపి సీత మరలఁ దెచ్చెను
శ్రీవేంకటేశుఁ డితఁడా సిరుల నయోధ్య యేలె
కావున నాటికి నేఁడు కంటి మిట్టె కథరే ॥ రాముఁ ॥ 474

లలిత

ఏమి నేసినా నీరుణ మెట్టు వాసును
కామితఫలద వోకరుణానిధి ॥ పల్లవి ॥

చేరి కర్మములు నన్ను చెఱవట్టుకుండఁగాను
పేరువాడి వచ్చి విడిపించుకొంటివి
సారె తగవట్టె కాదా శక్తిగలవారెల్లా
నారయ దీనులఁ గంటే నడ్డమై కాతురు ॥ ఏమి ॥

అరులు పంచేంద్రియము లందు నిందు దియ్యఁగాను
వెరపుతోడ వెనక వేసుకొంటివి
పరగ నట్టేకాదా బలువులైనవారు
అరయఁ బేదలకైనఆపద మానుతురు ॥ ఏమి ॥

పలుజన్మములే నన్ను పరి అరికట్టుకోఁగా
తొలఁగఁదోసి నాకుఁ దోడైతివి
యెలమి శ్రీవేంకటేశ యిల ఘనులైనవారు
బలుభయ మిందరికిఁ బాపుచుందురు ॥ ఏమి ॥ 475

## ముఖారి

దైవముపుట్టించినట్టితనసహజమే కాక
కోవిదునికైనా జాతిగుణమేల విడుచు ॥ పల్లవి ॥

అరయఁ బంచదార నద్దుక తినఁబోతే
చేరరానిముష్టిగింజ చేఁదేల మాను
సారమైనచదువులు సారె సారెఁ జదివినా
గోరపుదుష్టునికి కోపమేల మాను ॥ దైవ ॥

విప్పు దెచ్చి వొడిలోన నియమానఁ బెట్టుకొంటే
యెప్పుడును రాఁజుఁగాక యిది ౧యేల మాను
ముప్పిరిఁ బాతకుఁడైనమూఢుఁ డెన్నియాచారాలు
తప్పకెంత సేసినాను దయ ౨యేల కలుగు ॥ దైవ ॥

యింటిలోనఁ గొక్కు దెచ్చి యిరవుగఁ బెట్టుకొంటే
దంటయై గోడలు వడఁదవ్వ కేలమాను
గొంటరై శ్రీవేంకటేశుఁ గొలువకుండినవాఁడు
తొంటిసంసారవుఁగాక దొర యేఁటి కౌను ॥ దైవ ॥ 476

---

౧. ౨. 'యాల' రేకు.

96 రేకు నాట

ఇందులోనే కానవద్దా యితఁడు దైవమని
విందువలె నొంటిమెట్టవీరరఘురాముని ॥ పల్లవి ॥

యెందు చొచ్చె బ్రహ్మవర మిల రావణుతలలు
కందువ రాఘవుఁడు ఖండించునాఁడు
ముందట జలధి యేమూల చొచ్చెఁ గొండలచే
గొందిఁబడఁ గట్టివేసి కోపగించేనాఁడు ॥ ఇందు ॥

యేడనుండె మహిమలు యిందరి కితఁడు వచ్చి
వేడుకతో హరివిల్లు విఱిచేనాఁడు
వోడక యింద్రాదు లెందు నొదిగి రీతనిబంటు
కూడఁబట్టి సంజీవికొండ దెచ్చేనాఁడు ॥ ఇందు ॥

జముఁ డెక్కడికిఁ బోయ సరయువులో మోక్ష-
మమర జీవుల కిచ్చె నల్లనాఁడు
తెమలి వానరులై యీదేవతలే బంట్లైరి
తిమిరి శ్రీవేంకటపతికి నేఁడు నాఁడు ॥ ఇందు ॥ 477

శంకరాభరణం

ఆలవటపత్రశాయివై నరూప మిట్టిదవి
కొలువై పొడచూపేవా గోవిందరాజా ॥ పల్లవి ॥

పడఁతులిద్దరిమీఁదఁ బాదములు చాఁచుకొని
వొడికపురాజసాన నొత్తగిలి
కడలేనిజనాభికమలమున బ్రహ్మను
కొడుకుఁగాఁ గంటి విదె గోవిందరాజా ॥ అల ॥

సిరులసొమ్ములతోడ శేషునిపైఁ బవళించి
　సొరిది దాసులఁ గృపఁ జూచుకొంటాను
　పరగుదైత్యులమీఁద పాముకిషములే నీవు
　కురియించితివిగా గోవిందరాజా ॥ అల ॥

శంకుఁజక్రములతోడఁ జాఁచినకరముతోడ
　అంకెల శిరసుకిందిహస్తముతోడ
　తెంకిని శ్రీవేంకటాద్రి దిగువతిరుపతిలో
　కొంకక వరములిచ్చేగోవిందరాజా ॥ అల ॥ 478

## ముఖారి

కంటే సులభ మిది; కానక యుంటే దుర్లభ:-
　మింటిలోననే వున్న దిహముఁ బరమును ॥ పల్లవి ॥

హరిదాసులు మెట్టినక్కడే పరమపద-
　మరయ నిందుకంటె నవల లేదు
　తిరమై వీరిపాదతీర్థమే విరజానది
　సొరిది నన్నిచోట్లు చూచినట్టే వున్నది ॥ కంటే ॥

మచ్చిక వైష్ణవులమాటలెల్లా వేదములు
　యిచ్చల నిందుకంటే నింక లేదు
　అచ్చట వీరిప్రసాద మమృతపానములు
　అచ్చమై తెలిసేవారి కఱచేత నున్నది ॥ కంటే ॥

వెలఁగి ప్రపన్నుల సేవే విజ్ఞానము
　ఫల మిందుకంటే మఱి పైపై లేదు
　తలఁప శ్రీవేంకటేశుదాసులే యాతనిరూపు-
　లెలమి నెదుట నున్నా రెఱిఁగినవారికి ॥ కంటే ॥ 479

బౌళి

అరుదరుదు నీమాయ హరిహరీ
ఆరసి తెలియరాదు హరిహరీ ॥ పల్లవి ॥

అనంతబ్రహ్మాండము లవె రోమకూపముల
అనంతములై వున్నవి హరిహరీ
పొనిఁగి కుంగినవొక్కభూమి నీ వెత్తినది యే-
మని నుతింతు నిన్ను హరిహరీ ॥ అరు ॥

పొదిగి బ్రహ్మాదులు నీబొడ్డున నేకాలము
అదివో పుట్టుచున్నారు హరిహరీ
పొదలి యీజీవులను పుట్టించేయీసామర్థ్యము
అదన నేమనిచెప్పే హరిహరీ ॥ అరు ॥

పావనవైకుంఠము నీపాదమూలమం దున్నది
ఆవహించేభక్తిచేత హరిహరీ
శ్రీవేంకటాద్రిమీఁద చేరి నీ విట్టె వుండఁగా-
నావల వెదకనేల హరిహరీ ॥ అరు ॥ 480

శ్రీరాగం

జడమతిరహం కర్మజంతురేకోఽహం
జలధినిలయాయ నమో౧ సారసాక్షాయ ॥ పల్లవి ॥

పరమపురుషాయ నిజభక్తజనసులభాయ
దురితదూరాయ సింధురహితాయ
నరకాంతకాయ శ్రీనారాయణాయ తే
మురహరాయ నమో నమో నమో ॥ జడ ॥

౧. ఇట్టి సంధులు శివవాఙ్మయమునకు అలవాటైనవే.

నగసముద్ధరణాయ నందగోపసుతాయ
౧జగదంతరాత్మాయ సగుణాయ
మృగనరాంగాయ నిర్మితభవాండాయ ప-
న్నగరాజశయనాయ నమో నమో ॥ జద ॥

దేవదేవేశాయ దివ్యచరితాయ బహు-
భావనాతీతాయ పరమాయ
శ్రీవేంకటేశాయ జితదైత్యనికరాయ
భూవల్లభాయ నమో ౨పూర్ణకామాయ ॥ జద ॥ 481

మలహరి

ఎన్నఁడు పక్వము గా దిదె యింద్రియభోగంబులచే
సన్నము దొడ్డును దోఁచీ సంసారఫలంబు ॥ పల్లవి ॥

తిత్తితో నూరేండ్లకును దేహము పండఁగఁబండఁగ
చిత్తం బెన్నఁడు పండక చిక్కెను కసుగాయై
పొత్తులపుణ్యముఁబాపము పులుసును తీపై రసమున
సత్తు నసత్తును దోఁచీ సంసారఫలంబు ॥ ఎన్నఁ ॥

పెదవడి పుత్రులుపౌత్రులే విత్తులు లోలో మొలచియు
పొదిఁ గర్మపుపూ మారదు ౩పూపిందెయిన దిదే
తుద విదె సుఖమును దుఃఖము తోలును గింజయి ముదురుక
చదురము వలయము తోఁచీ సంసారఫలంబు ॥ ఎన్నఁ ॥

వినుకలిచదువుల సదలో వేమరు మాఁగఁగఁ బెట్టిన
ఘనకర్మపుటొగ రుడుగదు కమ్మర పులిగాయై
మనుమని శ్రీవేంకటేశుకు మహి నాచార్యుఁడు కానుక
చనవున నియ్యఁగ వెలసెను సంసారఫలంబు ॥ ఎన్నఁ ॥ 482

౧. 'జగదంతరాత్మనే' అని యుండవచ్చు. ౨. ఇట్టిసంధు లీవాఙ్మయమువకు అలవాటైనవే. ౩. 'పూపిందె+అయినది' 'పూపిందయిన' పూ. ము. పా.

97 రేకు లలిత

౧అమ్మెడి దొకటి ౨అసిమలోదొకటి
ఇమ్మటి నిండేటిపెద్దలమయ్యా ॥ పల్లవి ॥

సంగము మానక శాంతియుఁ గలుగదు
సంగలంపటము సంసారము
యెంగిలిదేహం బింతకు మూలము
బెంగల మిందేఁటిపెద్దలమయ్యా ॥ అమ్మె ॥

కోరికె లుడుగక కోపం బుడుగదు
కోరకుండ దిక్కువమనసు
క్రూరత్వమునకు కుదువ యీబ్రదుకు
పేరది నేమిటిపెద్దలమయ్యా ॥ అమ్మె ॥

ఫలము లందితే బంధము వీడదు
ఫలముతో తగులు ప్రపంచము
యిలలో శ్రీవేంకటేశుదాసులము
పిలువఁగ నేమిటిపెద్దలమయ్యా ॥ అమ్మె ॥ 483

లలిత

అటువంటివాఁడువో హరిదాసుఁడు
అటమటాలువిడిచినాతఁడే సుఖి ॥ పల్లవి ॥

తిట్టేటిమాటలును దీవించేమాటలును
అట్టే ౩సరెవి తలఁచినాతఁడే సుఖి
పట్టిచంపేవేళను పట్టముగట్టేవేళ
అట్టు నిట్టు చలించనియాతఁడే సుఖి ॥ అటు ॥

---

౧. 'అమ్మెదొకటి' పూ.ము.పా. ౨. 'అసిమపంది' అశ్వపంది' కి వికృతియా?
౩. 'సరి+అవి'

చేరి పంచదారిడినఁ జేఁదు దెచ్చిపెట్టినాను
    అరగించి తనివొందేయతఁడే సుఖి
    తేరకాండ్లఁ జూచిన తెగరానిచుట్టముల
    నారయ సరిగాఁజూచేయాతఁడే సుఖి ॥ అటు ॥

పొంది పుణ్యము వచ్చిన పొరిఁ బాపము వచ్చిన-
    నందలిఫలమొల్లనియాతఁడే సుఖి
    విందుగా శ్రీవేంకటాద్రివిభునిదాసులఁ జేరి
    అందరానిపద మందిననాతఁడే సుఖి ॥ అటు ॥ 484

గుండక్రియ

ఎవ్వరు గర్తలు గారు యిందిరానాథుఁడే కర్త
    నివ్వటిల్లాతనివారై నేమము దప్పకురో ॥ పల్లవి ॥

కర్మమే కర్తయైతే కడకు మోక్షము లేదు
    అర్మిలి జీవుఁడు గర్తయైతేఁ బుట్టుగే లేదు
    మర్మపుమాయ గర్తఅయితే మరి విజ్ఞానమే లేదు
    నిర్మితము హరి దింతే నిజమిదెఱఁగరో ॥ ఎవ్వ ॥

ప్రపంచమే కర్తయైతే పాపపుణ్యములు లేవు
    వుపమ మనసు గర్తైఉంటే నచారమే లేదు
    కపటపు దేహములే కర్తలయితే చావు లేదు
    నెపము శ్రీహరి దింతే నేరిచి బ్రదుకరో ॥ ఎవ్వ ॥

పలుశ్రుతులు గర్తలై పరగితే మేర లేదు
    అల బట్టబయలు గర్తైతే నాధారము లేదు
    యెలమి నిందరికిఁ గర్త యిదివో శ్రీవేంకటాద్రి-
    నిలయపుహరి యింతే నేఁడే కొలువరో ॥ ఎవ్వ ॥ 485

బౌళి

ఇరవై నయట్టుండు [౧]యెఱఁగనీ దీమాయ
తెరమఱఁగుమెకమువలె తిరుగు నీబ్రదుకు ॥ పల్లవి ॥

అనిశమును దేహమున కన్నపానము లిడిన
యినుము గుడిచిననీరు యెందుకెక్కినదో
గొనకొన్నమానినులకూటములసుఖము లివి
మనసుదాగినపాలు మట్టులేదెపుడు ॥ ఇర ॥

వొదలఁబెట్టినసొమ్ము లొగిఁ దనకుఁ గానరా-
వదవిఁ గాసినవెన్నె లది కన్నులకును
వుడివోనిపరిమళము లొకనిమిషమాత్రమే
బెడిదంపుభ్రమతోడిపెనుగాలిమూఁట ॥ ఇర ॥

చద్దిసంసారమున సరుస సుఖదుఃఖములు
యెద్దుయెనుపోతునై యేకంబు గాదు
వొద్దికై శ్రీవేంకటోత్తముఁడు యింతలో
అద్దంపునీడవలె నాత్మఁ బొడచూపె ॥ ఇర ॥ 486

భైరవి

నీవేమి సేతువయ్య నీవు దయానిధి వందువు
భావించలేనివారిపాప మింతేకాని ॥ పల్లవి ॥

పరమపద మొసఁగి పాపమడఁచేనని
చరమశ్లోకమునందు చాటితివి తొలుతనె
నిరతిని భూమిలోన నీవల్లఁ దప్పు లేదు
పరగ నమ్మనివారిపాప మింతేకాని ॥ నీవే ॥

---

౧. 'యెఱఁగవి దీమాయ' వ్రా.ము.పా.

నీపాదములకు నాకు నెయ్యమైన ౧లంకెవి
యేపున ద్వయార్థమున నియ్యకొంటివి తొలుత
దాపుగా నీవల్ల వింకఁ దప్పు లేదు యెంచిచూచి
పైపై నమ్మనివారిపాప మింతే కాని ॥ నీవే ॥

బంతిఁ బురాణములను భక్తసులభుఁడ నని
అంతరాత్మ నీమాట ఆడితివి తొలుతనే
ఇంతట శ్రీవేంకటేశ యేమి సేతువయ్య నీవు
పంతాన నమ్మనివారిపాప మింతేకాని ॥ నీవే ॥ 487

బౌళి

కాయమనేవూరికిఁ గంతలు తొమ్మిదియాయ
పాయక తిరిగాడేరు పాపపుతలారులు ॥ పల్లవి ॥

కాముఁడనియెడిరాజు గద్దెమీఁద నుండఁగాను
దీము గోపపుప్రధాని దిక్కులేలీని
కోమలపుజ్ఞానమెల్లాఁ గొల్లఁబోయ నాడనాడ
గామిడులై రింద్రియపుఁగాఁపులెల్లా నిదివో ॥ కాయ ॥

చిత్తమనేదళవాయి చింతలనేపౌఁజు వెట్టి
యిత్తలవిషయములు యెన్నికిచ్చిరి
తుత్తుమురైకోరికెల దొంగెము రేఁగఁగఁజొచ్చె
జొత్తుల వెరగుపడిచూచీఁ బుట్టుగులు ॥ కాయ ॥

బలుసంసారమనేటిభండారము ఘనమాయ
కలదీగి జవ్వనపుకై జీతము
యిలలో శ్రీవేంకటేశుఁ డింతలో జీవుఁడనేటి-
బలువుని రాజుఁ జేసి పాలించె నన్నును ॥ కాయ ॥ 488

౧. 'లంకె+అవి', 'లంకవి' పూ.ము.పా.

98 రేకు సాళంగనాట

అట్టివేళఁ గలఁగనీ దదివో వివేకము
మట్టుపడితే శాంతము మఱి యేలా ॥ పల్లవి ॥

జడధులు పొంగినట్టు సందడించు నింద్రియములు
పొడలిలో జీవునికి నొక్కొక్కవేళ
బడబాగ్ని రేఁగినట్టు పైకొనీ ముంగోపము
వుడికించు మనసెల్ల నొక్కొక్కవేళా ॥ అట్టి ॥

ఆరయఁ గొండయెత్తినట్టు వేఁగా సంసారము
వూరక కలిమిలేము లొక్కొక్కవేళ
మేరలేనిచీఁకటియై మించును దుఃఖములెల్లా
వూరబలేనికర్మికి నొక్కొక్కవేళా ॥ అట్టి ॥

పెనుగాలి వీచినట్టు పెక్కుకోరికెలు ముంచు
చొనర నజ్ఞానికి నొక్కొక్కవేళ
యెనయఁగ శ్రీవేంకటేశుదాసుఁడై నదాఁకా
వునికిఁ బాయ విన్నియు నొక్కొక్కవేళా ॥ అట్టి ॥ 489

శంకరాభరణం

నెరవాది సాహసులు నిత్యశూరులు
దురితవిదూరులు ధ్రువాదులు ॥ పల్లవి ॥

తక్కక శ్రీహరిభక్తితెపలునేసి యెక్కిరి
చక్కఁగా వైకుంఠము సనకాదులు
పొక్కట విష్ణుకథలు పోదనేసుక దాఁటిరి
పెక్కుసంసారజలధి భీష్మాదులు ॥ నెర ॥

కడువిరక్తియనేటికత్తులనే నరకిరి
నడుమ భవపాశముల నారదాదులు
బడినే హరిదాసులపౌఁజులు గూడుకొనిరి
నుడివడ కిహమందే శుకాదులు ॥ నెర ॥

పరమశాంతములనేపట్టపేనుగులమీఁద
వరుసల నేఁగేరు వ్యాసాదులు
సిరుల శ్రీవేంకటేశుఁ జేరి సుఖముఁ బొందిరి
బెరసి దాస్యమున విభీషణాదులు ॥ నెర ॥ 490

గుజ్జరి

సంసారినైననాకు సహజమే
కంసారి నే నిందుకెల్లాఁ గాదని వగవను ॥ పల్లవి ॥

నరుఁడనైననాకు నానాసుఖదుఃఖములు
సరి ననుభవించేది సహజమే
హరిని శరణాగతులైనమీఁదఁ బరాభవ-
మరయ నిన్నంటునని అందుకే లోఁగేను ॥ సంసా ॥

[1]పుట్టిననాకుఁ గర్మపు [2]పొంగుకు లోనైనవాఁడ
జట్టిగాఁ గట్టువడుట సహజమే
యిట్టే నీవారికి మోక్షమిత్తునన్న నీమాట
పట్టు [3]వోయీనోయని పంకించే నే నిపుడు ॥ సంసా ॥

మాయకులోనైననాకు మత్తుఁడనై యిన్నాళ్లు
చాయకు రానిదెల్లా సహజమే
యీయెడ శ్రీవేంకటేశ యేలితివి నన్ను నీవు
మోయరానినేను నీకు మోపని వీఁగేను ॥ సంసా ॥ 491

---

౧. కారకాన్వయ మంతగా సరిలేదు. ౨. 'పోఁగు' రేకు. ౩. 'వోయినో' రేకు, పూ.ము.పా.

సామంతం

ఇహమునఁ బరమును యిందే వున్నవి
  వహికెక్కఁ దెలియువారలు లేరు ॥ పల్లవి ॥

చట్టువంటి దీచంచలపుమనసు
  కొట్టులఁబడేది గుటిగాదు
  దిట్ట వొరులు బోధించినఁ గరఁగదు
  పట్టఁబోయితే పసలేదు ॥ ఇహ ॥

చిగురువంటి దీజీవశరీరము
  తగుళ్ల పెక్కులు తతి లేదు
  తెగనిలంపటమే దినమునఁ బెనచును
  మొగము గల దిదే మొనయును లేదు ॥ ఇహ ॥

గనివంటిది యీఘనసంసారము
  తవిసితవ్వినాఁ దగ లేదు
  ఘనుఁడగుశ్రీవేంకటపతి గావఁగ
  కొనమొద లేర్పడె కొంకే లేదు ॥ ఇహ ॥ 492

సాళంగం

నేరిచిబ్రదికేవారు నీదాసులు
  నేరమిఁ బాసినవారు నీదాసులు ॥ పల్లవి ॥

కామముఁ గ్రోధము రెంటీఁ గాదని విడిచి మంచి-
  నేమము వట్టినవారే నీదాసులు
  దోమటిఁ బాపపుణ్యాలఁ దుంచివేసి చూడఁగానే
  నీమాయ గెలిచినారు నీదాసులు ॥ నేరి ॥

కిక్కిరించినయాసలఁ గిందవేసి మోక్షము
నిక్కి నిక్కి చూచేవారు నీదాసులు
వెక్కసపుభక్తితోడ వెఱపు మఱపు లేక
నెక్కొన్నమహిమవారు నీదాసులు ॥ నేరి ॥

అట్టె వేదశాస్త్రములఅర్థము దేటపఱచి
నెట్టుకొని మించినారు నీదాసులు
యిట్టె శ్రీవేంకటేశ యితరమార్గములెల్లా
నెట్టువడఁ దోసినారు నీదాసులు ॥ నేరి ॥ 493

ముఖారి

ఇందిరాపతిమాయలు యింతులు సుండీ
మందలించి హరిఁ గొల్చి మనుదురుగాని ॥ పల్లవి ॥

అతివలచూపులే ఆయాలు దాఁకీఁ జుండీ
జితమైనపులకలఁ జిల్లులౌఁజుండీ
రతిపరవశములు రాఁగినమూర్ఛలు సుండీ
మతిలోఁ దప్పించుక మనుదురుగాని ॥ ఇంది ॥

మెఱయించేచన్నులే మించుఁబెట్లుగుండ్లు సుండీ
మెఱుఁగుమోవులే మచ్చుమేపులు సుండీ
మఱి మంచిమాటలు మాయపుటురులు సుండీ
మఱవక తప్పించుక మనుదురుగాని ॥ ఇంది ॥

బలుసంసారపుపొందు పాముతోడిపొత్తు సుండీ
వెలలేనివలపులు విషము సుండీ
యెలమితో శ్రీవేంకటేశ్వరుమఱుఁగు చొచ్చి
మలయుచు నొలయుచు మనుదురుగాని ॥ ఇంది ॥ 494

99 రేకు శ్రీరాగం

తెలిసిన బ్రహ్మోపదేశ మిదే
సులభ ౧ మనుమ విదే చూచీఁగాక ॥ పల్లవి ॥

పుట్టించినహరి పూరి ప్రేమపునా
గట్టిగా రక్షించుఁగా కతఁడు
కట్టడిజీవుఁడు కానక నోళ్ల
తెట్టఁదెరువునకు తెఱచీఁ గాక ॥ తెలి ॥

అంతరాత్మ తనునట్టే మఱచేనా
చింత లోఁ బెరరేఁచీఁగాక
పంతపుజీవుఁడు భ్రమసి సందుసుడి
దొంతులు దొబ్బుచుఁ దూరీఁగాక ॥ తెలి ॥

నొసల వ్రాసినవి నోమించుఁగా కతఁ-
డెసగినశ్రీవేంకటేశ్వరుఁడు
విసుగక జీవుఁడు వీరిఁడిమాయల -
నసురుసురయి తా నలసీఁగాక ॥ తెలి ॥ 495

బౌళి

కవినవాఁడాఁ గాను కాననివాఁడాఁ గాను
పొవిఁగి వొరులకైతే బోధించే నేను ॥ పల్లవి ॥

ధరణిఁ గర్మము గొంత తగినజ్ఞానము గొంత
సరికి సరే కాని నిశ్చయము లేదు
వొరిమె యెంచిచూచితే నొకటివాఁడాఁగాను
సరవి దెలియ కేమో చదివేము నేము ॥ కవి ॥

౧. 'మనుచు' కావచ్చు.

యీతల నిహము గొంత యింతలోఁ బరము గొంత
చేతులు రెండు చాఁచే చిక్కుట లేదు
యీతెరువులో నొకటి నేరుపరచుకోలేను
కాతరాన కతలెల్లా గఱచితి నేను ॥ కని ॥

దైవిక మొకకొంత తగుమానుషము గొంత
చేవలుచిగురువలెఁ జేసేను
యీవల శ్రీవేంకటేశుఁ డిది చూచి నన్నుఁ గాచె
భావించలేక యిన్నాళ్ళు భ్రమసితి నేను ॥ కని ॥ 496

సాళంగనాట

మించినవేడుకతోడ మొక్కుటగాక
కంచములోపలికూడు కాలఁదన్న నేఁటికి ॥ పల్లవి ॥

వేదార్థములు నీవేవిహరించినసుద్దులే
కాదని అవునని కొన్ని వాదములేల
యేది నీవు నేసినాను యిన్నియును నియ్యకోలే
సోదించనేఁటికి యందు సొట్టు లెంచనేఁటికి ॥ మించి ॥

కర్మము లిన్నియును నీకైంకర్యసాధనాలే
అర్మిలిఁ దారతమ్యము లడుగనేల
నిర్మితము నీ దింతే నెరసు లెంచంగనేల
ధర్మమందు నింక గజదంతపరీక్షేఁటికి ॥ మించి ॥

భక్తియింతా నొక ౧ ఘంటాపథము నీశావలే
యుక్తిఁ బాత్రాపాత్రములు యూహించనేల
ముక్తికి శ్రీవేంకటేశ మూలము నీపాదములు
సక్తులయి నమ్ముటగాక ౨ చలపదమేఁటికి ॥ మించి ॥ 497

---

౧. 'ఘంటాపథముఃనిశావలె' పూ.ము.పా. 'నీసేవలే' అనుటకు 'నీశావలే' వ్యావహారికము. ౨. 'చలపదము = తొట్రుపాటు' కావచ్చు.

దేసాక్షి

అంచితపుణ్యులకైతే హరి దైవ మవుఁగాక
పంచమహాపాతకులభ్రమ వాప వశమా ॥ పల్లవి ॥

కానని యజ్ఞానులకు కర్మమే దైవము
ఆనినబద్ధులకు దేహమే దైవము
మానని కాముకులకు మగువలే దైవము
పానిపట్టి వారివారిభ్రమ మాన్పవశమా ॥ అంచి ॥

యేమీ నెఱఁగనివారి కింద్రియములు దైవము
దోమటిసంసారి కూరదొర దైవము
తామసులకెల్లాను ధనమే దైవము
పామరుల బట్టినట్టిభ్రమఁ బాపవశమా ॥ అంచి ॥

ధర నహంకారులకు తాఁదానే దైవము
దరిద్రుఁడైనవానికి దాత దైవము
యిరవై మాకు శ్రీవేంకటేశుఁడే దైవము
పరులముంచినయట్టిభ్రమఁ బాపవశమా ॥ అంచి ॥ 498

మలహరి

ఎట్టయినాఁ జేయుము యిఁక నీచిత్తము
కిట్టిననీసంకీర్తనపరుఁడ ॥ పల్లవి ॥

కొందరు జ్ఞానులు కొందరు భక్తులు
కొందరు వైరాగ్యకోవిదులు
యిందరిలో నే నెవ్వఁడఁ గా నిదె
సందడి హరి నీశరణాగతుఁడ ॥ ఎట్ట ॥

జపితలు గొందరు శాస్త్రులు గొందరు
ప్రపత్తిఁ గొందరు బలువులు
వుపమించఁగ ౧వి న్నొకఁడాఁ గా విందు
కపురుల నీడింగరీఁడ నేను ॥ఎట్ట॥

ఆచార్యపురుషులు అవ్వలఁ గొందరు
యేచినసమయులై యేర్పడిరి
కాచేటిశ్రీవేంకటపతి నే నైతే
తాచి నీదాసులదాసుఁడను ॥ఎట్ట॥ 499

రామక్రియ

ఒక్కఁడే అంతర్యామి వుపకారి చేపట్టు
తక్కినవి యిన్నియును తలఁపు రేఁచెడిని ॥పల్లవి॥

యెఱఁగుమీ జీవుఁడా యింద్రియాలు సొమ్ము గావు
గుఱియై మాయలలోనఁ గూడించే వింతె
మఱవకు జీవుఁడా మనసు చుట్టము గాదు
తెఱఁగొప్ప ఆసలానే తిప్పెడి దింతె ॥ఒక్క॥

తెలుసుకో జీవుఁడా దేహమును నమ్మరాదు
వలసితే నుండుఁ బోవు వన్నెవంటిది
తలఁచుకో జీవుఁడా ధనము దనిచ్చ గాదు
పలులంపటములచేఁ బరచెడి దింతె ॥ఒక్క॥

సమ్మతించు జీవుఁడా సంసార మొకజాడ గాదు
బిమ్మటి పొద్దొకజాడ పెనచు నింతె
యిమ్మల శ్రీవేంకటేశుఁ డితనిమూలమే యింత
నెమ్మిఁ దానే గతియుంటే నిత్యమవు నింతే ॥ఒక్క॥ 500

౧. 'నేవొకఁడా' కావచ్చు.

100 రేకు శంకరాభరణం

శతాపరాధములు సహస్రదండన లేదు
గతి నీవని వుండఁగ కావకుండరాదు ॥ పల్లవి ॥

తలఁచి నీకు మొక్కఁగా దయఁజూడకుండరాదు
కొలిచి బంటననఁగా కోపించరాదు
నిలిచి ¹భయస్తుఁడనై నీయెదుట దైన్యమే
పలుకఁగఁ గావకుండఁ బాడిగాదు నీకు ॥ శతా ॥

శరణు చొరఁగ నీకు సారె నాజ్ఞ వెట్టరాదు
సరిఁ బూరి గరవఁగ చంపరాదు
అరయ జగద్రోహినౌదు నైనా నీనామము
గరిమె నుచ్చరించఁగఁ గరఁగక పోదు ॥ శతా ॥

దిక్కు నీవని నమ్మఁగా దిగవిడువఁగరాదు
యెక్కువ నీలెంకఁగాఁగా యేమనరాదు
తక్కక శ్రీవేంకటేశ తప్పులెల్లాఁ జేసి వచ్చి
యిక్కడ నీదాపనైతి నింకఁదోయరాదు ॥ శతా ॥ 501

పాడి

ఎదుట నెవ్వరు లేరు యింతా విష్ణుమయమే
వదలక హరిదాసవర్గమైనవారికి ॥ పల్లవి ॥

ముంచిననారాయణమూర్తులే యీజగమెల్ల
అంచితనామములే యీయక్షరాలెల్లా
పంచుకొన్న శ్రీహరిప్రసాద మీరుచులెల్లా
తెంచివేసి మేలు దాఁ దెలిసేటివారికి ॥ ఎదు ॥

---

౧. 'భయహస్తుఁడ' పూ.ము.పా. భయస్థుఁడు, భయస్తుఁడు=భయముగల వాడని వ్యవహారము.

చేరి పారేటినదులు శ్రీపాదతీర్థమే
భారపుయీ ౧ భూ మెతఎపాదరేణువే
సారపుఁగర్మములు కేశవునికైంకర్యములే
ధీరులై వివేకించి తెలిసేటివారికి ॥ ఎదు ॥

చిత్తములో భావమెల్లా శ్రీవేంకటేశుఁడే
హత్తినప్రకృతి ౨ యెల్లా నాతనిమాయే
మత్తిలి యీతనికంటే మరి లే దితరములు
తిత్తిదేహపుబ్రదుకు తెలిసేటివారికి ॥ ఎదు ॥ 502

లలిత

ఏల మోసపోయిరొకో యెంచి యీకాలపువారు
బాలకృష్ణునిబంట్లై బ్రదుకవద్దా ॥ పల్లవి ॥

పసులఁగాచేవాని బ్రహ్మ నుతించెనంటేను
దెసల దేవుఁడేయని తెలియవద్దా
సినువు గోవర్ధనాద్రి చేతఁబట్టి యెత్తెనంటే
కొస రీతనిపాదాలే కొలువవద్దా ॥ ఏల ॥

నరునికి విశ్వరూపున్నతిఁ జూపెనంటేను
నరహరి యితఁడని నమ్మవద్దా
పరగఁ జక్రముచేత భానుని నణఁకెనంటే
సొరి దీతని శరణుచొఁఅవద్దా ॥ ఏల ॥

అందరుసురలలోన నగ్రపూజ గొన్నప్పుడే
చెంది యీతనికృపకుఁ జేరవద్దా
అంది శ్రీవేంకటేశుఁ డట్టె ప్రత్యక్షదైవమంటే
విందులఁ బరులసేవ విడువవద్దా ॥ ఏల ॥ 503

---

౧. 'భూమితని' పూ.ము.పా. 'భూమి+అతని'ఇట్టిసంధు లీవాఙ్మయమున కొల్లలు.
౨. 'యెల్లా' రేకు

శుద్ధవసంతం

ఇంతటిదైవమవు మాకు నిటు నీవు గలుగఁగ
యెంతవారమో భాగ్య మేమిచెప్పే దిఁకను ॥ పల్లవి ॥

తలకొని వొకకొంతధనము గనినవాఁడు
వెలలేనిగర్వముతో విఱ్ఱవీఁగీని
బలువుతో వొకరాజుఁబట్టి కొలిచినవాఁడు
సలిగెతో నాకెవ్వరుసరి యనీని ॥ ఇంత ॥

వింతగా నొకపరుసవేది చేతఁగలవాఁడు
యెంతవారిఁ గైకోఁడు యెక్కుడంటాను
పొంత నొకమంత్రము పంపుసేయించుకొనేవాఁడు
అంతటికి గురుఁ౧డంటానని మురిసీని ॥ ఇంత ॥

యెగువ నొకదుర్గము నెక్కుక యేలేవాఁడు
పగవారిఁ గైకొనక బలువయ్యీని
౨అగపడి శ్రీవేంకటాద్రిమీఁదనున్న నిన్నుఁ
దగ నమ్మినట్టివాఁడ ధన్యుఁడ నేను ॥ ఇంత ॥ 504

బౌళి

సుఖమును దుఃఖమును జోడుకోడెలు
అఖిలముఁగన్నవారు అడ్డమాడ రెపుడు ॥ పల్లవి ॥

యెందాఁకా సంసార మెనసి తాఁ జేసేను
అందాఁకా లంపటము లవి వోవు
కందువ జీవుఁడు భూమిఁ గాయ మెన్నాళ్ళు మోఁచె
అందుకొన్నతనలోనియాసలూఁ బోవు ॥ సుఖ ॥

---

౧. 'అంటానని' లోని 'అని'కి ఇక్కడ అర్థము పొసగుట లేదు. ౨. అగపడి = ప్రత్యక్షమై కావచ్చు.

అప్పటిఁ దనకు లోలో ఆఁక లెంతగలిగినా
తప్పక అందుకుఁ ఎగ దాహముఁ బోదు
అప్పు దనమీఁద మోచి అదె యెన్నాళ్లు వుండే
ముప్పిరి వడ్డివారక మూలనుండినాఁ బోదు ॥సుఖ॥

దైవముపై భక్తిలేక తనకు నెన్నాళ్లుండే
దావతి కర్మపుపాటు తనకుఁ బోదు
శ్రీవేంకటేశ్వరునిసేవ దన కెప్పు డబ్బె
వోవరి సందలిమేలు వొల్లనన్నాఁ బోదు ॥సుఖ॥ 505

సాళంగం

మొఱవెట్టెదము మీకు మొగసాలవాకిటను
మఱఁగుచొచ్చితి మీకు మముఁ గావరో ॥పల్లవి॥

యేపున మనసనియేటిమా పెంపుడు ౧లేడు
పాపమనేయడవిఁ బడినది
రాపున హరికింకరపువేఁటకాండ్లాల
పైపైని మా కింకఁ బట్టియ్యరో ॥మొఱ॥

అంచెల మావిజ్ఞానమనెడికామధేనువు
పంచేంద్రియపురొంపిఁ బడినది
మించి వైకుంఠానకేఁగేమేటితెరువరులాల
దించక యెత్తెత్తి వెళ్లఁదియ్యరో ॥మొఱ॥

అందనే మోహాంధకారమనెడిమాదిగ్గజము
దండి ౨మీదయనేటివోఁదానఁ బడెను
నిండి శ్రీవేంకటేశుఁడనేటిమావటీనిచేత
గండికర్మపుకంబానఁ గట్టించరో ॥మొఱ॥ 506

---

౧. 'లేడి' కావచ్చు, ౨. 'దయయనేటి' కావచ్చు.

# 1-వ అనుబంధము

## అకారాదిగ రాగ, సంకీర్తనసంఖ్యాసూచి

| రాగములు | సంకీర్తన సంఖ్యలు |
|---|---|
| అహిరి | 24, 29, 30, 50, 59, 67, 78, 89, 90, 101, 111, 113, 119 122, 145, 162. 166, 182, 188, 211, 212, 215, 218, 219, 221, 229, 234, 249, 263, 315, 337, 341, 346, 359, 364 382, 387, 399 |
| కన్నడగౌళ | 14, 65, 71, 79, 163, 178, 194, 225, 257, 270, 272 282, 298, 313, 336, 342 355, 465 |
| కాంబో(భో)ది | 16, 135, 177, 244, 307, 401 |
| కురంజి | 267 |
| కేదారగౌళ | 130 |
| గుండక్రియ | 6, 18, 32, 49, 77, 128, 152, 153, 168, 302, 331, 362, 402, 430, 458, 459, 469, 472, 485 |
| గుజ్జరి | 108, 114, 391, 398, 408, 444, 445, 491 |
| గౌళ | 31, 69 452 |
| ఛా(చా)యానాట | 310 |

| రాగములు | | సంకీర్తనసంఖ్యలు |
|---|---|---|
| దేవగాంధారి | .... | 70, 201, 230, 236. 254, 285, 287. 289, 393, 411, 463 |
| దేశా(సా)ళి | .... | 2, 3, 27, 76, 149, 160, 208 231, 366, 419. 468 498 |
| దేశి | .... | 327 |
| దేసాళం | .... | 81, 388, 390, 470 |
| ధ(ద)న్యాశి(సి) | .... | 12, 36, 42, 137, 138, 148, 181, 200, 261, 312, 314, 339, 369, 395 |
| నాట | .... | 68, 85, 92, 97, 100, 161, 197, 198, 220, 283, 300, 301, 317. 347, 352, 428; 436, 453, 477 |
| నాదరామక్రియ | .... | 34, 93 |
| నారణి | .... | 99, 131 |
| పాడి | .... | 5, 28, 173, 183, 195, 256, 260, 295, 335, 350, 357, 375, 383, 385, 406, 446, 502 |
| బౌళి(భవుళి) | .... | 9, 39, 48, 72, 96, 102, 104, 172, 193, 214, 242, 306, 309, 321, 330, 361, 372, 384, 386, 403, 413, 425, 426, 429, 440, 460, 464, 467, 480, 486, 488, 496, 505 |
| భూపాళం | .... | 38, 54, 87, 121, 123, 139, 288, 292, 299, 338, 374, 377, 404 |

| రాగము | | సంకీర్తనసంఖ్యలు |
|---|---|---|
| భైరవి | .... | 58, 117, 186, 199, 290, 297, 322, 416, 466, 487 |
| మలహరి | .... | 141, 227, 274, 311, 405, 431, 435, 442, 452, 499 |
| మాళవి | .... | 11, 120, 155, 271, 414, 421 |
| మాళవిగౌళ | .... | 209, 449 |
| ముఖారి | .... | 19, 26, 51, 56, 83, 125, 132, 134, 158, 159, 189, 190, 191, 203, 204, 217, 228, 233, 248, 251, 264, 273, 286, 293, 294, 304, 320, 325, 333, 354, 368, 412, 456, 461, 476, 479, 494 |
| రామక్రియ | .... | 74, 84, 187, 376, 379, 380, 394, 396, 410, 420, 423, 448, 462, 500 |
| లలిత | .... | 43, 45, 46, 94, 106, 154, 156, 174, 175, 180, 255, 268, 291, 349, 371, 378, 381, 409, 415, 417, 422, 433, 439, 450, 451, 455, 457, 471, 475, 483, 484, 503 |
| వరాళి | .... | 15, 73, 105, 109, 133, 143, 147, 184, 222, 224, 250, 273, 275, 328, 392 |
| వసంతం | .... | 356 |

| రాగము | సంకీర్తనసంఖ్యలు |
|---|---|
| శంకరాభరణం | .... 13. 41. 61. 80. 82. 150. 210. 237. 253. 280. 397. 424. 454. 473. 478. 490. 501 |
| శ్రీరాగం | .... 17. 20 22. 23. 25. 37. 40. 52. 53. 57. 64. 66. 75. 88. 95. 112. 115. 126 129. 136. 140. 146. 157. 170. 176. 185. 202. 216. 235. 240. 241. 245. 247. 252. 266. 269. 281. 284. 308. 316. 319. 323. 326. 329. 332. 348. 365. 367. 370. 447. 481. 495 |
| శుద్ధవసంతం | .... 7. 8. 21. 116. 226. 265. 340. 344. 345. 437. 504 |
| సామంతం | .... 1. 4. 10. 33. 35. 44. 47. 55. 60. 62. 63. 86. 91. 98. 103 110. 118. 124. 127. 142. 144. 151. 164. 165. 171. 179. 192. 196. 205. 206. 223. 232. 238. 239. 243. 246. 258. 259. 262. 276. 279. 296. 303. 305. 318. 324 334. 343. 351. 353. 358. 360. 369. 378. 432. 434. 438. 443. 492 |
| సాళంగం | .... 107. 169. 218. 389. 407. 493. 506 |
| సాళంగనాట | .... 167. 207. 277. 400. 418. 427. 441. 474. 489. 497 |

# 2-వ అనుబంధము

## అకారాదిగ సంకీర్తన, రాగ, సంఖ్యాసూచి

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| అంగడి నెవ్వరు | శ్రీరాగం | 241 |
| అంగనలాల | శంకరాభరణం | 454 |
| అంచితపుణ్యుల | దేసాక్షి | 498 |
| అంటఁబారి | ఆహిరి | 122 |
| అంతరంగమెల్లా | శుద్ధవసంతం | 437 |
| అంతయునీవే | పాడి | 385 |
| అంతర్యామీ | లలిత | 381 |
| అందరికాధార | సామంతం | 351 |
| అందరిబ్రదుకులు | పాడి | 335 |
| అక్కడనాపాట్లు | ఆహిరి | 90 |
| అక్కఱకొదగవి | ముఖారి | 456 |
| అటుగుడువు | సామంతం | 142 |
| అటువంటివాఁడు | లలిత | 484 |
| అట్టివేళఁగ | నాళంగనాట | 489 |
| అణురేణు | శ్రీరాగం | 365 |
| అతఁడేసకల | సామంతం | 353 |
| అతని కెట్ల | సామంతం | 369 |
| అతిదుష్టుఁడ | ఆహిరి | 73 |
| అతిశయమగు | లలిత | 154 |
| అదిగాక | శ్రీరాగం | 40 |
| అదినాయపరాధ | మాళవి | 271 |
| అదివో అల్లదివో | శ్రీరాగం | 23 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| అదెచూడు | మలహరి | 227 |
| అదెవాఁడె | శంకరాభరణం | 424 |
| అనుమానపు | ముఖారి | 26 |
| అన్నలంటాఁదమ్ము | వరాళి | 224 |
| అన్నిచోట్లఁబర | ముఖారి | 278 |
| అన్నిటా నీ | బౌళి | 386 |
| అన్నిటికిఁగా | దేసాళం | 470 |
| అన్నియును | శ్రీరాగం | 20 |
| అప్పుడువో | లలిత | 43 |
| అప్పులవారె | దేసాళం | 81 |
| అప్పులేనిసంసార | గుజ్జరి | 114 |
| అభయ మభయమో | పాడి | 383 |
| అమ్మెడి దొకటి | లలిత | 483 |
| అయ్యోపోయఁబ్రాయ | సామంతం | 179 |
| అయ్యోమానుపఁగ | నాట | 300 |
| అరిచినేఁతలే | ముఖారి | 294 |
| అరుదరుదు | బౌళి | 480 |
| అలరఁజంచల | ఆహిరి | 67 |
| అలర నుతింప | భూపాళం | 338 |
| అలవటపత్ర | శంకరాభరణం | 478 |
| అస్మదాదీనాం | పాడి | 357 |
| ఆఁకటివేళల | ముఖారి | 158 |
| ఆకాశమడ్డమా | భూపాళం | 288 |
| ఆటవారిఁగూడి | కన్నడగౌళ | 163 |
| ఆతనినేనే | గుజ్జరి | 444 |
| ఆతుమసంతస | లలిత | 378 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| ఆదిదేవ | దేవగాంధారి | 289 |
| ఆదిదేవుఁడ | సామంతం | 324 |
| ఆదిదేవుఁడై | సామంతం | 127 |
| ఆదిమపూరుషుఁడ | శంకరాభరణం | 80 |
| ఆదిమునుల | ధన్నాసి | 261 |
| ఆపదలసంపదల | వరాళి | 143 |
| ఆపద్బంధుఁడు | సామంతం | 438 |
| ఆపన్నులపాలి | శ్రీరాగం | 266 |
| ఆలాగుపొందు | అహిరి | 30 |
| ఆశాబద్ధుఁడనై | లలిత | 175 |
| ఆసమీఁద | అహిరి | 212 |
| ఇంతటిదైవమవు | శుద్ధవసంతం | 504 |
| ఇంతసేసేఁటో | కన్నడగౌళ | 282 |
| ఇంతేమరేమి | గుజ్జరి | 398 |
| ఇందరికినభయంబు | సామంతం | 334 |
| ఇఁదిరవద్దించ | శ్రీరాగం | 22 |
| ఇందిరాధిపుని | సామంతం | 434 |
| ఇందిరానాథుఁడివ్విటి | బౌళి | 464 |
| ఇందిరానామ | శుద్ధవసంతం | 8 |
| ఇందిరానాయక | రామక్రియ | 379 |
| ఇందిరాపతి | ముఖారి | 494 |
| ఇందుకొరకె | మాళవి | 11 |
| ఇందునందుఁదిరుగు | అహిరి | 215 |
| ఇందునుండ | పాడి | 375 |
| ఇందులోనే | నాట | 477 |
| ఇటుగనసకలో | గుజ్జరి | 391 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఇటుగరుడని | నాట | 92 |
| ఇటువలెనే పో | బౌళి | 306 |
| ఇతఁడు నేసిన | శ్రీరాగం | 126 |
| ఇతరధర్మము | ఆహిరి | 399 |
| ఇతరము లిన్నియు | సామంతం | 86 |
| ఇతరులకు | శ్రీరాగం | 252 |
| ఇత్తడిబంగారు | సామంతం | 369 |
| ఇదియేమర్మము | సాళంగనాట | 418 |
| ఇదివో సంసార | శ్రీరాగం | 308 |
| ఇన్నిచేఁతలును | శంకరాభరణం | 210 |
| ఇన్నిజన్మము | శ్రీరాగం | 367 |
| ఇన్నియుఁగలుగు | నాదరామక్రియ | 34 |
| ఇన్నిలాగుల | ఆహిరి | 166 |
| ఇన్ని నేఁతలకు | దేవగాంధారి | 285 |
| ఇప్పుడిటు | భూపాలం | 38 |
| ఇరువగువారికి | లలిత | 439 |
| ఇరవైనయట్టుండు | బౌళి | 486 |
| ఇలయును | నాట | 85 |
| ఇహమునుఁబరము | సామంతం | 492 |
| ఈదేహవికారము | లలిత | 268 |
| ఈపాదమే కదా | శ్రీరాగం | 66 |
| ఈభవమున | శ్రీరాగం | 185 |
| ఈవిశ్వాసంబు | శ్రీరాగం | 64 |
| ఈసురలీమునులీ | నాదరామక్రియ | 93 |
| ఉన్నవిచారము | సాళంగనాట | 441 |
| ఉప్పవడము | ధన్నాసి | 148 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఊరికిఁబోయెడి | ఆహిరి | 89 |
| ఎండగాని | బౌళి | 214 |
| ఎండలోని | ఆహిరి | 337 |
| ఎంతగాలమొ | శ్రీరాగం | 316 |
| ఎంతచేసిన | సామంతం | 98 |
| ఎంతటివారలు | గుండక్రియ | 32 |
| ఎంతపాపకర్మ | భైరవి | 186 |
| ఎంతబోధించి | నాట | 347 |
| ఎంతభక్తవత్సలుఁడ | శంకరాభరణం | 473 |
| ఎంతమానుమన్నఁజింత | ముఖారి | 204 |
| ఎంత విచారించు | రామక్రియ | 420 |
| ఎంతవిభవము | ధన్నాసి | 181 |
| ఎంత సదివిన | సామంతం | 62 |
| ఎంత నేయఁగ | ముఖారి | 134 |
| ఎంత నేసినా | కన్నడగౌళ | 71 |
| ఎంతైనఁ దొలఁగవై | దేసాక్షి | 76 |
| ఎందరివెంట | దేవగాంధారి | 201 |
| ఎందాఁక | శ్రీరాగం | 88 |
| ఎందుఁజూచినఁదన | శుద్ధవసంతం | 340 |
| ఎందుఁ బొడిమితిమో | ముఖారి | 83 |
| ఎక్కడ చొచ్చెదిదీ | బౌళి | 361 |
| ఎక్కడనున్నా | ముఖారి | 354 |
| ఎక్కడి పాపము | గుజ్జరి | 408 |
| ఎక్కడి దురవస్థ | లలిత | 106 |
| ఎక్కువకులజుఁడైన | సామంతం | 318 |
| ఎక్కెఁగారాఁగా | లలిత | 471 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఎచ్చోటి కేఁగిన | వరాళి | 273 |
| ఎటువంటి రౌద్రమో | ఆహిరి | 211 |
| ఎట్లయినాఁజేయు | మలహరి | 499 |
| ఎట్టివారికినెల్ల | సాళంగనాట | 277 |
| ఎట్టు చేసినఁజేసె | బౌళి | 104 |
| ఎట్టు దరించీ | ముఖారి | 190 |
| ఎట్టువేగించే | శ్రీరాగం | 370 |
| ఎదమపురివెట్టె | ఆహిరి | 315 |
| ఎదుట నెవ్వరు | పాడి | 502 |
| ఎదుటినిధానమ | శుద్ధవసంతం | 344 |
| ఎనుపోతుతో | లలిత | 156 |
| ఎన్నఁగలుగు | సామంతం | 171 |
| ఎన్నఁడు పక్వము | మలహరి | 482 |
| ఎన్నాళ్ళదాఁకఁదా | ఆహిరి | 113 |
| ఎన్నిబాధలఁబెట్టి | శ్రీరాగం | 284 |
| ఎన్నిలేవు నా | గౌళ | 31 |
| ఎరుఁగుదు | శంకరాభరణం | 253 |
| ఎఱుక గలుగు | ముఖారి | 304 |
| ఎవ్వఁడోకాని | రామక్రియ | 74 |
| ఎవ్వరిఁగాదన్న | బౌళి | 9 |
| ఎవ్వరికైనను | ముఖారి | 233 |
| ఎవ్వరివాఁడోయీ | దేసాక్షి | 419 |
| ఎవ్వరివాఁడోయెఱఁగ | గుండక్రియ | 472 |
| ఎవ్వరు గర్తలు | గుండక్రియ | 485 |
| ఎవ్వరెవ్వరి వాఁడొ | నాట | 97 |
| ఎవ్వారు లేరూ | వరాళి | 15 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఏఁటికిఁ దలఁకెద | ఆహిరి | 101 |
| ఏఁటికి నెవ్వరి | పాడి | 195 |
| ఏఁటిబ్రదుకు | శ్రీరాగం | 348 |
| ఏఁటి విజ్ఞాన | గుండక్రియ | 77 |
| ఏఁటి సుఖము | కాంబోధి | 135 |
| ఏకులజుఁడేమి | భూపాళం | 292 |
| ఏడవలపేశ | నాట | 220 |
| ఏడసుజ్ఞాన | బౌళి | 48 |
| ఏణనయనల | నారణి | 99 |
| ఏతదఖిలంబునకు | శ్రీరాగం | 170 |
| ఏది కద దీనికేది | కన్నడగౌళ | 225 |
| ఏది చూచినఁదమ | శ్రీరాగం | 95 |
| ఏది చూచిన | శ్రీరాగం | 140 |
| ఏది చూచినా | సామంతం | 60 |
| ఏది తుద | బౌళి | 102 |
| ఏదియును లేని | నాట | 301 |
| ఏదైవము శ్రీ | నాట | 100 |
| ఏనిన్ను దూరక | సామంతం | 35 |
| ఏపనుల నేసినా | ఆహిరి | 364 |
| ఏమి కలిగెను | ఆహిరి | 218 |
| ఏమి గలదిందు | శ్రీరాగం | 112 |
| ఏమిగలదిందు | వరాళి | 328 |
| ఏమిఫలము దా | దేవగాంధారి | 236 |
| ఏమియుఁజేయఁగ | గుండక్రియ | 430 |
| ఏమి వలసిన | బౌళి | 172 |
| ఏమి వారలేరు | శుద్ధవసంతం | 345 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| ఏమి సేతు | కాంబోది | 401 |
| ఏమి సేయఁగ | ఆహిరి | 221 |
| ఏమి సేయ | సామంతం | 55 |
| ఏమి సేయువార | వరాళి | 250 |
| ఏమి సేసినా | లలిత | 475 |
| ఏమీనడుగ | బౌళి | 403 |
| ఏమీ నెఱఁగని నా | ముఖారి | 286 |
| ఏమీ నెఱఁగనిమమ్ము | ఆహిరి | 162 |
| ఏమో తెలిసెఁగా | భూపాళం | 123 |
| ఏల పొరలేవు | ముఖారి | 189 |
| ఏల మోసపోయి | లలిత | 503 |
| ఏలవచ్చి | భూపాళం | 299 |
| ఏల సమకొను | ఆహిరి | 145 |
| ఏవం శ్రుతి | సామంతం | 4 |
| ఒక్కఁడే అంతర్యామి | రామక్రియ | 500 |
| ఒప్పులై నొప్పులై | దేసాక్షి | 149 |
| ఓహో డేండేం | రామక్రియ | 396 |
| కంటిని | సామంతం | 443 |
| కంటే సులభ | ముఖారి | 479 |
| కటకటా జీవుఁడా | పాడి | 350 |
| కటకటా దేహంబు | కన్నడగౌళ | 178 |
| కటకటాయిటు | సామంతం | 239 |
| కడగనుటే | పాడి | 269 |
| కడఁగడిపి | శుద్ధవసంతం | 226 |
| కడుఁ జంచలములు | గుండక్రియ | 152 |
| కడునడుసు | ముఖారి | 251 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| కడుపెంత | గుండక్రియ | 302 |
| కనినవాఁడాఁగాను | బౌళి | 496 |
| కనియుఁగానని | భూపాళం | 404 |
| కనుఁగొనఁగ | శ్రీరాగం | 319 |
| కరుణానిధిం | కన్నడగౌళ | 342 |
| కలదిగలట్టే | లలిత | 450 |
| కలలోని సుఖమే | సామంతం | 118 |
| కలిగినది | మలహరి | 442 |
| కాకమఱి | ఆహిరి | 249 |
| కాకున్న సంసార | శ్రీరాగం | 326 |
| కాయమనే | బౌళి | 488 |
| కాయము జీవుఁడు | నాట | 352 |
| కాలము కాలము | సామంతం | 305 |
| కాలవిశేషమో | సామంతం | 63 |
| కాలాంతకుఁడను | కన్నడగౌళ | 298 |
| కింకదీర | ధన్నాసి | 395 |
| కింకరిష్యామి | శుద్ధవసంతం | 265 |
| కుడుచుగాక | రామక్రియ | 187 |
| కూడులేక | ఆహిరి | 234 |
| కూడువండుట | శ్రీరాగం | 115 |
| కొంచెమును | శ్రీరాగం | 329 |
| కొండ దవ్వట | ధవళి | 321 |
| కొండలలో | సామంతం | 151 |
| కొండోనుయ్యో | దేసాక్షి | 160 |
| కొఱదరికివి | బౌళి | 384 |
| కొనరో కొనరో | శంకరాభరణం | 237 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| కొనుట వెగ్గళము | గుండక్రియ | 49 |
| కొలువుఁడీ | సామంతం | 44 |
| కోరిక దీరుట | శ్రీరాగం | 176 |
| కోరుదు | మలహరి | 141 |
| కోరుపంచరో | ఆహిరి | 387 |
| గడ్డపారమింగితే | కాంబోది | 177 |
| గాలినే పోయ | కన్నడగౌళ | 14 |
| ఘన మనోరాజ్య | సామంతం | 303 |
| ఘనుఁడీతఁడొకఁడు | శుద్ధవసంతం | 116 |
| ఘోర దురితముల | ధన్నాసి | 363 |
| ఘోర విదారణ | నాట | 63 |
| చక్కఁదనముల | సామంతం | 103 |
| చక్రమా హరి | పాడి | 183 |
| చదివెఁటో | ధన్నాసి | 339 |
| చదువులోనే | మాళవిగౌళ | 449 |
| చలపాది | ముఖారి | 132 |
| చాలదా బ్రహ్మ | సామంతం | 343 |
| చాలదా మాజన్మ | సామంతం | 110 |
| చాలదా హరినామ | శ్రీరాగం | 52 |
| చాలదా హరిసంకీర్తన | సామంతం | 205 |
| చాలనొవ్వి సేయు | భైరవి | 297 |
| చావుతో సరిమైన | శ్రీరాగం | 157 |
| చిత్తమతి చంచలము | వరాళి | 147 |
| చిత్తములో | ముఖారి | 19 |
| చిత్తమో కర్మమో | బౌళి | 309 |
| చిరంతనుఁడు | ముఖారి | 333 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| చీ చీ నరుల | శంకరాభరణం | 397 |
| చీ చీ వో బదుకా | బౌళి | 467 |
| చూడఁజూడ | వరాళి | 133 |
| చూడ రెవ్వరు | బౌళి | 96 |
| చూడుఁడిందరికి | భైరవి | 117 |
| చెదఱక వెలుఁగే | బౌళి | 193 |
| చెప్పినంతపని | ముఖారి | 412 |
| చెప్పుడు మాటలె | దేవగాంధారి | 230 |
| చెలినేఁడు | ఆహిరి | 359 |
| చెల్లుఁగాకిటు | ఆహిరి | 182 |
| జడమతి | శ్రీరాగం | 481 |
| జనులు నమరులు | ముఖారి | 320 |
| జీవాత్మమై | ఆహిరి | 50 |
| జీవుఁ డెంతటి | దేశి | 327 |
| తన కర్మమెంఁత | సాళంగం | 213 |
| తనకర్మవశంబించుక | కన్నడగౌళ | 65 |
| తనకేడ చదువు | నాట | 198 |
| తనదీఁగాక | సామంతం | 124 |
| తనవారని | వరాళి | 222 |
| తనవారలు | ఆహిరి | 229 |
| తప్పదు తప్పదు | లలిత | 371 |
| తప్పేఁదోయవే | శ్రీరాగం | 447 |
| తలఁచిన విప్ని | దేవగాంధారి | 70 |
| తలఁపవెనక | ఛాయానాట | 310 |
| తలఁపుకామాతుర | వరాళి | 105 |
| తలఁపులోపలి | వసంతం | 356 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| తలపోఁత | శంకరాభరణం | 41 |
| తహ తహ | లలిత | 417 |
| తానే కాకెవ్వరు | సామంతం | 192 |
| తానే తెలియు | గుండక్రియ | 128 |
| తాపలేక | లలిత | 94 |
| తీపనుచు చేఁదు | బౌళి | 39 |
| తుదలేనిబంధము | గుండక్రియ | 168 |
| తెలియఁ జీఁకటి | గుండక్రియ | 18 |
| తెలియక వూరక | సామంతం | 432 |
| తెలియరాదు | భైరవి | 416 |
| తెలిసినఁదెలియుఁడు | నాట | 317 |
| తెలిసియు నత్యంత | బౌళి | 330 |
| తెలిసిన బ్రహ్మోప | శ్రీరాగం | 495 |
| తెల్లవారవియ్యె | కాంబోది | 244 |
| తొక్కనిచోట్లు | సామంతం | 276 |
| తొలుఁబాపపుణ్యాల | సాళంగం | 169 |
| తోరణములే | ఆహిరి | 119 |
| త్వమేవ శరణం | శ్రీరాగం | 323 |
| దిక్కెందరికి | ఆహిరి | 111 |
| దిబ్బలువెట్టు | కాంబోది | 16 |
| దురితదేహాలే | శుద్ధవసంతం | 21 |
| దేవదేవం | ధన్నాసి | 314 |
| దేవదేవుఁడె | సాళంగనాట | 400 |
| దేవ నీమాయ | ఆహిరి | 382 |
| దేవ నీ విచ్చే | బౌళి | 372 |
| దేవ యీ తగవు | మలహరి | 435 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| దేహము దా | శ్రీరాగం | 136 |
| దైవకృతం | కన్నడగౌళ | 79 |
| దైవమ నీవేగతి | గుజ్జరి | 445 |
| దైవమా నీకు | సాళంగం | 407 |
| దైవమా పర | లలిత | 291 |
| దైవము పుట్టించి | ముఖారి | 476 |
| దొరకునా | సామంతం | 358 |
| నంద నందన | ధన్నాసి | 312 |
| నగధర | సామంతం | 259 |
| నగుఁబాట్లఁబడే | ముఖారి | 56 |
| నగుమొగము | మాళవి | 421 |
| నదులొల్లవు | ముఖారి | 51 |
| నమోనారాయణాయ | శ్రీరాగం | 269 |
| నమోనారాయణాయనమః | శ్రీరాగం | 245 |
| నవ నారసింహా | నాట | 453 |
| నాఁటికినాఁడే | సామంతం | 91 |
| నా తప్పులోఁగొన | సాళంగనాట | 427 |
| నానాదిక్కుల | ఆహిరి | 346 |
| నాపాలిఘన | గుజ్జరి | 108 |
| నారాయణ నీ | సామంతం | 262 |
| నారాయణాయ | రామక్రియ | 380 |
| నిక్కించి | నాట | 436 |
| నిగమ నిగమాంత | సామంతం | 243 |
| నిత్యాత్ముఁడై | శ్రీరాగం | 75 |
| నిత్యానంద | శ్రీరాగం | 25 |
| నిత్యులు ముక్తులు | మాళవి | 414 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| నిన్నుఁదలఁచి | దేసాళి | 27 |
| నీ కథామృతము | భూపాళం | 54 |
| నీ మహత్త్వంబు | కన్నడగౌళ | 270 |
| నీయాజ్ఞదలమోచి | రామక్రియ | 376 |
| నీవనఁగ | సామంతం | 232 |
| నీవేకా చెప్పఁజూప | లలిత | 255 |
| నీవేకావింక | శ్రీరాగం | 17 |
| నీవేమి సేతు | భైరవి | 487 |
| నీవేలికవు | లలిత | 455 |
| నెరవాది | శంకరాభరణం | 490 |
| నేనేమిసేయు | గుండక్రియ | 459 |
| నేరిచిబ్రదికే | సాళంగం | 493 |
| నేలమిన్ను | గౌళ | 69 |
| పంకజాక్షులు | ధన్నాసి | 138 |
| పండియుఁబండదు | మలహరి | 274 |
| పటు శిష్ట | సాళంగనాట | 207 |
| పట్టవసము | భైరవి | 58 |
| పట్టినచో | బౌళి | 426 |
| పట్టినదెల్లా | లలిత | 457 |
| పదిలముకోట | శంకరాభరణం | 61 |
| పవిమాలినట్టి | సాళంగం | 389 |
| పవిశేవిధన | శంకరాభరణం | 150 |
| పరగు బహు | నారణి | 131 |
| పరదేశి | బౌళి | 72 |
| పరమపాతకుఁడ | సామంతం | 33 |
| పరమాత్ముని | కేదారగౌళ | 130 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తన సంఖ్య |
|---|---|---|
| పరిపూర్ణ | నాట | 428 |
| పరుల సేవలు | దేసాళం | 390 |
| పరుసము | శంకరాభరణం | 280 |
| పరుస మొక్కటే | సామంతం | 373 |
| పసలేని యీ | ముఖారి | 203 |
| పాపపుణ్యముల | పాడి | 28 |
| పాపములే | శంకరాభరణం | 82 |
| పాప మెఱఁగని | మాళవిగౌళ | 209 |
| పాపినైననా | సామంతం | 246 |
| పాయక మతి | కన్నడగౌళ | 336 |
| పాయని కర్మము | సామంతం | 47 |
| పాయపుమదముల | సామంతం | 238 |
| పారకుమీవో | ఆహిరి | 188 |
| పారితెంచి యెత్తి | భూపాళం | 87 |
| పాలదొంగ | మలహరి | 311 |
| పుండు జీవుల | కన్నడగౌళ | 257 |
| పుట్టుగులమ్మి | ధన్నాసి | 42 |
| పుట్టుమాలిన | సాళంగం | 107 |
| పుడమిపిందరిఁబట్టె | వరాళి | 109 |
| పెంచఁబెంచ | ఆహిరి | 29 |
| పెక్కులంపటాల | ముఖారి | 125 |
| పెరుగఁబెరుగఁబెద్ద | బౌళి | 440 |
| పొడవైనశేషగిరి | బౌళి | 460 |
| పోయఁ గాలంబు | కన్నడగౌళ | 194 |
| పోయం గాలము | గుండక్రియ | 153 |
| పోయఁబోయఁగాల | దేసాక్షి | 208 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| పోయఁబోయఁగాల | సామంతం | 206 |
| పోరాకపోయి | గుండక్రియ | 331 |
| పోరా పోరా | వరాళి | 73 |
| ప్రాణు ం నేరమి | గుండక్రియ | 262 |
| బయలు పందిలి | శ్రీరాగం | 129 |
| బలువగుఁదన | పాడి | 295 |
| బలువగు కర్మము | సామంతం | 296 |
| బాపు దైవమా | మాళవి | 120 |
| బాలులతో | పాడి | 256 |
| బోధకు లెవ్వరు | కన్నడగౌళ | 465 |
| బ్రహ్మగడిగిన | ముఖారి | 191 |
| బ్రువంతిబౌద్ధా | సామంతం | 164 |
| భక్తికొలఁది | రామక్రియ | 410 |
| భారమైన | దేవగాంధారి | 287 |
| భాలనేత్రానల | శ్రీరాగం | 281 |
| భావమునఁబర | సామంతం | 258 |
| భావయామి | ధన్నాసి | 137 |
| భోగి శయన | భూపాళం | 139 |
| భోగీంద్రులును | ముఖారి | 368 |
| మంగళము గోవిందునకు | లలిత | 46 |
| మంచిదివో | లలిత | 45 |
| మందరధర | కురంజి | 2?7 |
| మందు లేదు | నాట | 161 |
| మదమత్సరము | ఆహిరి | 59 |
| మనసిజగురుఁడితఁడో | శ్రీరాగం | 37 |
| మనసునసెప్పుడు | లలిత | 180 |

| సంకీర్తన మొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| మనుజుఁడై | సామంతం | 196 |
| మరలి మరలి | రామక్రియ | 448 |
| మరిగివీరెపో | గుండక్రియ | 402 |
| మఱియు మఱియు | పాడి | 446 |
| మలసీఁజూడరో | శంకరాభరణం | 13 |
| మహినింతటి | రామక్రియ | 462 |
| మాకెల్ల రాజా | లలిత | 415 |
| మాదృశానాం | ముఖారి | 325 |
| మానఁదెన్నఁడు | నాట | 283 |
| మానుషము | గుండక్రియ | 6 |
| మాయపుదనుజుల | సామంతం | 279 |
| మిక్కిలిపుణ్యులు | దేవగాంధారి | 411 |
| మిన్నకవేసాలు | భూపాళం | 374 |
| ముంచినవేడుక | సాళంగనాట | 497 |
| ముందటిజన్మము | గుండక్రియ | 469 |
| ముచ్చుఁగన్నతల్లి | శ్రీరాగం | 240 |
| మేదిని జీవులఁగావ | భూపాళం | 377 |
| మొదలుండఁగాన | భైరవి | 466 |
| మొఱవెట్టెదము | సాళంగం | 506 |
| మోసమున | ముఖారి | 159 |
| మోహము | అహిరి | 263 |
| రామరామ | వరాళి | 392 |
| రాముఁడిదే | సాళంగనాట | 474 |
| రూకలై మాడలై | గుండక్రియ | 458 |
| రెండు మూలికలు | గౌళ | 452 |
| లంకెలూడుచే | నాట | 197 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| లేదు బ్రహ్మ | దేవగాంధారి | 254 |
| వందే వాసుదేవం | శ్రీరాగం | 53 |
| వట్టియాసలకు | వరాళి | 184 |
| వననిధిఁ గురిసిన | ఆహిరి | 24 |
| వలచిపై కొనఁగ | సామంతం | 1 |
| వలపు లధికము | శ్రీరాగం | 146 |
| వలవని మోహా | లలిత | 174 |
| వలెనను వారిదే | మలహరి | 405 |
| వాఁడె వేంకటాద్రి | లలిత | 422 |
| వాఁడె వేంకటేశుఁడ | భూపాళం | 121 |
| వాదవాదల వెంట | వరాళి | 275 |
| వాసివంతు | సాళంగనాట | 167 |
| విడుమనవో | శ్రీరాగం | 57 |
| విధి నిషేధములకు | దేవగాంధారి | 393 |
| వివేక మెఱఁగని | బౌళి | 429 |
| విశ్వప్రకాశునకు | కన్నడగౌళ | 355 |
| వీఁడివో యిదె | భైరవి | 322 |
| వీనిఁజూచి | దేసాళం | 388 |
| వెట్టిమోపువంటి | పాడి | 173 |
| వెన్నవట్టుక | శ్రీరాగం | 202 |
| వెరపులు | ముఖారి | 217 |
| వెఱతు వెఱతు | శ్రీరాగం | 235 |
| వెఱ్ఱివాఁడు | బౌళి | 413 |
| వెలయు విన్ని | రామక్రియ | 84 |
| వెలికివెళ్లఁడు | కన్నడగౌళ | 313 |
| వెలుపలెల్ల | లలిత | 451 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
|---|---|---|
| వేదంబెవ్వని | పాడి | 5 |
| వేదనఁబొరలే | శ్రీరాగం | 216 |
| వేదమంత్ర | ముఖారి | 461 |
| వేదవేద్యులు | దేసాక్షి | 2 |
| వేసరితిమెట్ల | దేసాక్షి | 231 |
| వైష్ణవులు | ధన్నాసి | 36 |
| శతాపరాధములు | శంకరాభరణం | 501 |
| శమము చాలని | కాంబోది | 307 |
| శ్రీమన్నారాయణ | మాళవి | 155 |
| శ్రీవేంకటేశుఁడు | బౌళి | 425 |
| శ్రీశోఽయం | ముఖారి | 264 |
| శ్రీహరి సేసిన | పాడి | 406 |
| సందడివిడువుము | ధన్నాసి | 12 |
| సంసారి | గుజ్జరి | 491 |
| సకలజీవుల | దేసాక్షి | 468 |
| సకలభూతదయ | సామంతం | 223 |
| సకలశాస్త్ర | శ్రీరాగం | 247 |
| సకలసంగ్రహము | లలిత | 349 |
| సకల సందేహమై | శ్రీరాగం | 332 |
| సడిఁబెట్టె | భైరవి | 199 |
| సతతంశ్రీ | సామంతం | 165 |
| సతతము | ఆహిరి | 341 |
| సతతవిరక్తుఁడు | కన్నడగౌళ | 272 |
| సదాసకలము | శుద్ధవసంతం | 7 |
| సర్వజ్ఞత్వము | దేవగాంధారి | 483 |
| సర్వాంతరాత్ముఁడ | లలిత | 409 |

| సంకీర్తనమొదలు | రాగము | సంకీర్తనసంఖ్య |
| --- | --- | --- |
| సహజవైష్ణవాచార | సామంతం | 10 |
| సహజాచారము | మలహరి | 431 |
| సామాన్యమా | ధన్నాసి | 200 |
| సిరి దొలంకెడి | ముఖారి | 228 |
| సీతాశోక | దేశాక్షి | 366 |
| సుఖమును | బౌళి | 505 |
| సులభమా మనుజుల | సామంతం | 144 |
| సులభమా యిందరి | రామక్రియ | 428 |
| సులభుఁడు మధు | రామక్రియ | 394 |
| సేవింతురా | ముఖారి | 293 |
| సొగియునా | బౌళి | 242 |
| సొరిది సంసారంబు | ముఖారి | 248 |
| హరి గొలిచినా | భైరవి | 290 |
| హరి నీయుపమతో | లలిత | 433 |
| హరి నెఱఁగవి | ఆహిరి | 219 |
| హీన దశలఁ బొంది | దేసాక్షి | 3 |

'శ్రీరాగ' అను పెదతిరుమలాచార్యుల రేకులోని

# అధ్యాత్మ కీర్తనలు

౧ సామంతం

ఇన్నిటికి మూలము యీతనిరూపు
యెన్నఁగ నుపమలకు నిరవైనట్లుండె ॥ పల్లవి ॥

కమలనాభునికి కప్పురకాపు మేన
సముచితముగఁ బైపై చాఁతినపుడు
అమృతముదచ్చేవేళ నట్టే మేనఁ దుంపుర్లు
తమితోడ నిండుకొని దట్టమైనట్లుండె ॥ ఇన్ని ॥

దైవశిఖామణికి తట్టుపుణుఁగు మేనను
చేవమీర నించి సేవసేసేయప్పుడు
వేవేలుగా యమునలో వేమారు నీఁదులాడఁగా
కావిరి కాళిమ నిండాఁగప్పినయట్టుండె ॥ ఇన్ని ॥

అలమేలుమంగతోడ నట్టే శ్రీవేంకటపతి-
కెలమితో సొమ్ము పెట్టి యెంచినపుడు
కులికి గొల్లెతలను కూడఁగా గుబ్బలమీఁదఁ
గలపసపెల్లా వచ్చి కమ్ముకొన్నట్లుండె ॥ ఇన్ని ॥ 1

---

౧. ఈ పాటలన్నీస్వామిమజ్జనమును వర్ణించినవే. ఆస్నానవేళ స్వామిలో అక్కడక్కడ కనబడిన శృంగారరేఖలు, అధ్యాత్మమునకును సహజములే.

"కమలాకుచచూచుకకుంకుమతో, నియతారుణితాతులనీలతనో" "కుచోన్నతకుంకుమరాగశోణే" ల వంటివే.

## దేసాళం

ఇందుకేకాఁబోలు నీవు యిట్టే యవధరించేవు
కందువ లన్నియు నీమై గనియైనట్లుండె ॥ పల్లవి ॥

హరి నీవు కప్పురకా పవధరించేవేళ
విరివిగా నిందరు భావించి చూచితే
తరుణులవవ్వులెల్లా దట్టమై నీమేనిమీఁద
పెరిగిపెరిగి యట్టే పేరినయట్లుండె ॥ ఇందు ॥

భువనేశ నీవు తట్టుపుణుఁగు చాఁతుకొనఁగ
యివల నీదాసులెల్లా నెంచిచూచితే
కవగూడి నీసతులకనుచూపులెల్లాను
తివిరి నీమేనిమీఁద తిరమైనట్లుండె ॥ ఇందు ॥

శ్రీవేంకటేశ నీచెలి యలమేల్మంగతో
తావున మెరసేది నేఁ దలఁచితేను
కోవరపుగొల్లెతలగుబ్బలకుంకుమవిగ్గు
వేవేలయి నీయం దచ్చువేసినయట్టుండె ॥ ఇందు ॥ 2

## శంకరాభరణం

చేతులెత్తి మొక్కరమ్మ చేరి యారతెత్తరమ్మ
యేతులే బూమెల్లా నిండె నీదేవదేవునికి ॥ పల్లవి ॥

తతిగొని పన్నీటిధారలు పై వించివించి
సతముగాఁ బెద్దలు మజ్జనమార్చఁగా
అతివలచమఁగొండ లంగము లొత్తినందుకు
యితవులై తోఁచె నేఁడు యిందిరాపతికి ॥ చేతు ॥

కప్పురపుధూళి మేనఁ గలయఁగ గంపెఁదేసి
నెప్పున సందుసందుల నిగిడించఁగా
చొప్పులెత్తి గొల్లెతలచూపులు దాఁకినకుమ్మె-
లప్పు డన్నియునుఁ గప్పె నందువల్ల హరికి ॥ చేతు ॥

తట్టుపుణుఁ గలఁది యందపుటలమేలుమంగ-
నట్టె వురముమీఁద నమరించఁగా
నెట్టనఁ బచ్చిపేసిననెలఁతలచేఁతలలో
చిట్టకములెల్లాఁ గప్పె శ్రీవేంకటపతికి ॥ చేతు ॥ 3

బౌళి

ముగురువేలుపులకు మూల మీతఁడు
జిగిమీరి నెదుటను సేవించరే ॥ పల్లవి ॥

అంచలఁ బన్నీటిబిందె లందుకొని యిందరును
నించి మజ్జనము దేవునికిఁ జేయఁగా
వంచి సముద్రముమీఁద వానలు గురిసినట్టు
పొంచి యన్నిటాను ఉప్పొంగుచునున్నాఁడు ॥ ముగు ॥

పచ్చకప్పురము మేనఁ బలుమారు మెత్తఁగాను
తచ్చి పున్నమచంద్రుఁడే తానై వున్నాఁడు
అచ్చపుఁదట్టుపుణుఁగు ఆమీఁదఁ బయ్యఁగాను
విచ్చఁ గల్పకతరువునీడయై వున్నాఁడు ॥ ముగు ॥

అలమేలుమంగతోడ నన్ని సొమ్ములు నించఁగా
వలపంచవన్నెలసంపద యైనాఁడు
యెలమి శ్రీవేంకటేశుఁ డిన్నిటాఁ బ్రతాపించి
కలికి పుణ్యాలకెల్లా గురియైనాఁడు ॥ ముగు ॥ 4

లలిత

మహిమెల్లాఁ దొప్పఁదోఁగె మజ్జనవేళ
సహజశృంగారాలు జడిసె శ్రీపతికి ॥ పల్లవి ॥

ముత్తేలవానలెల్ల ముంచి కురిసినయట్టు
హత్తి పన్నీట జలకమాయ హరికి
తత్తరానఁ దెల్లమొయిలు తనుఁ దొడిగినయట్లు
కొత్తగాఁ గప్పురకాపు గుప్పిరి దేవునికి ॥ మహి ॥

నీలపుఁబేరులెల్లా నిండాఁ గట్టినయట్టు
తేలఁ దట్టుపుణుఁగు మెత్తిరి పతికి
అలరిమెఱుఁగుఁదీగె లలముకొనినయట్టు
కోలుముందై సొమ్ములెల్లా గుప్పిరి విష్ణునికి ॥ మహి ॥

పెక్కునవరత్నములు పెద్దరాసి వోసినట్టు
యెక్కువదండలు గట్టిరి మూరితికి
వొక్కట నలమేలుమంగ నురమునఁ గట్టిరిదె
చిక్కనినవ్వులు మించె శ్రీవేంకటేశునకు ॥ మహి ॥ 5

మలహరి

ఏకతాన వున్నవాఁడు యిదివో పీఁదె
చేకొని మొక్కరో మీరు చేతులెత్తి యిపుడు ॥ పల్లవి ॥

మంచిమంచిపన్నీట మజ్జన మవధరించి
పంచమహావాద్యాలతో పరమాత్ముఁడు
అంచలఁ గప్పురకాపు అంగముల మెత్తుకొని
కొంచక నిలుచున్నాఁడు గోణాముతోడను ॥ ఏక ॥

తట్టుపుణుఁ గామీఁద దట్టముగ నించుకొని
    తెట్టలై వేదనాదాల దేవదేవుఁడు
    గుట్టుతోడ సొమ్ములెల్లా(ఁ?)గుచ్చికుచ్చి కట్టుకొని
    వెట్టదీర సురట్ల విసరించుకొంటాను ॥ ఏక ॥

తనిసి యలమేల్మంగఁ దాళిగాఁ గట్టుకొనె
    వెనుకొని యిదెవో శ్రీవేంకటేశుఁడు
    మునుకొని యారగించి మూఁడులోకములు మెచ్చ
    చనవరిసతులతో సరసమాడుతాను ॥ ఏక ॥ 6

తిరుమల తిరుపతి దేవస్థానముల ప్రెస్, తిరుపతి. కా. 2,000.